
'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 18 | సంచిక: 318

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

SUNDAY Special

ఆదివారం 8-2-2026



నమ్మకమే బలమైన కరెన్సీ

ముఖ్య దేశాలతో భారత్ బలమైన వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం వెనుక బలమైన విశ్వాసం దాగి ఉందని మోదీ అన్నారు.

వివరాలు 6లో ▸

పప్పూ యాదవ్ అరెస్ట్

1995 నాటి ఫోర్జరీ కేసులో బిహార్‌కు చెందిన స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ అలియాస్ పప్పూ యాదవ్ అరెస్టయ్యారు.

వివరాలు 6లో ▸

భారత్ శుభారంభం

టి20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో అమెరికాపై గెలుపు

29 పరుగులతో నెగ్గిన టీమిండియా.. సూర్యకుమార్ అర్ధ సెంచరీ

సిరాజ్‌కు 3 వికెట్లు.. గురువారం నమీబియాతో పోరు

టి20 ప్రపంచకప్ టైటిల్ నిలబెట్టుకునే లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ విజయంతో మొదలు పెట్టింది. శనివారం ముంబైలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 29 పరుగుల తేడాతో అమెరికాను ఓడించింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(49 బంతుల్లో 84 నాటౌట్; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడుతో భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 161 పరుగులు చేసింది. అనంతరం అమెరికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 132 పరుగులకే పరిమితమైంది. పేసర్ మొహమ్మద్ సిరాజ్ 3 వికెట్లు పడగొట్టాడు. భారత్ తమ తర్వాతి మ్యాచ్‌లో గురువారం న్యూఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది. ఇతర మ్యాచ్‌లలో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌ను, పాకిస్తాన్ 3 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించాయి.

14లో

న్యూస్‌రీల్

89 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

గిరిజన చిన్నారుల ఆరోగ్యాలతో చంద్రబాబు సర్కార్ చెలగాటమాడుతూనే ఉంది. తాజాగా పోలవరం జిల్లా దేవరపల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 89 మంది ఉడకని ఇడ్లీ, నిల్వ చట్నీ తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

వివరాలు 5లో ▸

టెన్త్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు

పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో ప్రభుత్వం స్వల్ప మార్పు చేసింది. మార్చి 20న(శుక్రవారం) నిర్వహించాల్సిన ఇంగ్లిష్ పరీక్షను.. రంజాన్ సెలవు నేపథ్యంలో ఆ మరుసటి రోజు (21వ తేదీ)కు వాయిదా వేసింది.

వివరాలు 16లో ▸

ఆక్రమణదారులు పరిహారానికి అనర్హులు

చట్టబద్ధ యాజమాన్య పత్రాలు లేకుండా ప్రభుత్వ భూమిలో ఎన్ని దశాబ్దాలు ఉన్నా.. వారు ఆక్రమణదారులుగానే పరిగణించబడతారని హైకోర్టు స్పష్టం చేసింది. వారు 'భూ యజమానులు' నిర్వచన పరిధిలోకి రారని, పరిహారానికి అర్హులు కాలేరని కుండబద్దలు కొట్టింది.

వివరాలు 16లో ▸

స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు

రాష్ట్రంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ శరవేగంగా కసరత్తు జరుపుతోంది. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఈ ఏడాది దాదాపు అసాధ్యమేనని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

వివరాలు 3లో ▸

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర లైవ్ బర్డ్	128 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	225 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	155 కిలో	స్కిన్ లెస్	256 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

వియ్యంకులకు పోల'వరం'

అప్పుడు యనమల వియ్యంకుడు.. ఇప్పుడు రామోజీ కుమారుని వియ్యంకుడు

పోలవరం ఎడమ కాలువ ఐదో ప్యాకేజీ పనుల్లో అడ్డగోలుగా దోపిడీ

5, 5ఏ ప్యాకేజీల్లో మిగిలిన రూ.81.63 కోట్ల పని అంచనా వ్యయం రూ.293.66 కోట్లకు పెంపు

వాటిని రూ.307.41 కోట్లకు రామోజీ కుమారుని వియ్యంకుడికి చెందిన ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్‌కు అప్పగింత

నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగా లైనింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్.. దాంతో అప్పుడే కాంక్రీట్ లైనింగ్‌కు పగుళ్లు.. వాటిపై సిమెంటు పూతతో మాయ చేస్తున్న వైనం

ప్రభుత్వ పెద్దల దన్ను ఉండటంతో నాణ్యతపై ప్రశ్నించలేకపోతున్న అధికారులు.. 2014-19 మధ్య రూ.142.88 కోట్ల విలువైన పనులు ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ సంస్థకు నామినేషన్‌పై అప్పగింత

ఆ పనులకు ఇప్పుడు అదనపు బిల్లుల రూపంలో మరో రూ.53.34 కోట్లు చెల్లించిన చంద్రబాబు ప్రభుత్వం

2లో

కాకినాడ జిల్లా తుని మండలం వి.కొత్తూరు సమీపంలో పోలవరం ఎడమ కాలువకు అత్యంత నాసిరకంగా లైనింగ్ చేశారనడానికి ఈ పగుళ్లే నిదర్శనం



తమ పెరుగులో నాణ్యత లేదంటూ ఎఫ్ఎస్ఎస్ఏఐ జరిమానా విధించిందని స్వయంగా అంగీకరించిన హెరిటేజ్ సంస్థ

Heritage
HEALTH AND HAPPINESS

Form-A

Disclosure regarding receipt of communication from regulatory, statutory, enforcement or judicial authority under the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015

[Regulation 30(13) – Disclosure of communication from regulatory, statutory, enforcement or judicial authority]

Sl No	Particulars	Details
1	Name of the listed company	Heritage Foods Limited
2	Type of communication received	Notice to pay compounding amount
3	Date of receipt of communication	12-01-2026
4	Authority from whom communication Received	Adjudicating Officer-cum-Additional Deputy Commissioner, Jhajjar, Haryana (FSSAI)
5	Brief summary of the material contents of the communication received, including reasons for receipt of the communication	The sample of Heritage Total Curd collected was found to have milk fat content below the prescribed minimum limit and was therefore treated as sub-standard as per applicable FSSAI regulations.
6	Period for which communication would be applicable, if stated	Not Applicable
7	Expected financial implications on the listed company, if any	Pursuant to the order passed, the Company is required to pay a compounding fee of Rs.1,00,000/-. There is no material impact on the financials, operations, or other activities of the Company.
8	Details of any aberrations/non-compliances identified by the authority in the communication	Sub-standard milk fat content in the product sample, as per applicable FSSAI regulations.
9	Details of any penalty or restriction or sanction imposed pursuant to the communication	Imposition of penalty of Rs.1,00,000/- (Rupees One Lakh only) on the Company for alleged contravention under the Food Safety and Standards Act, 2006.
10	Action(s) taken by listed company with respect to the communication	The Company will pay the imposed compounding fee of Rs.1,00,000/- within the stipulated time.

చంద్రబాబు సొంత సంస్థ...

హెరిటేజ్ పెరుగు 'నాసిరకం'

అందులో మిల్క్ ఫ్యాట్ కనీస స్థాయిలోనూ లేదు

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్ధారణ

జరిమానా విధింపు..

కేంద్ర సంస్థ నిర్ధారణతో హెరిటేజ్ ఉత్పత్తులపై సందేహాలు

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమేంటంటూ నిపుణుల ఆందోళన

2లో

మధ్యంతర ఒప్పందానికి సై

వాణిజ్యంపై భారత్, అమెరికాల మధ్య ఫ్రేమ్‌వర్క్ ఖరారు

- భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు 18 శాతానికి తగ్గిస్తామన్న అమెరికా.. 25 శాతం ప్రతీకార సుంకాలు రద్దు.. వెంటనే అమల్లోకి
- కార్యనిర్వాహక ఉత్తర్వులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం
- రష్యా నుంచి మళ్లీ చమురు కొంటే సుంకాల మోత తప్పదని స్పష్టీకరణ
- మధ్యంతర ఒప్పందంలో భాగంగా పలు ఉత్పత్తులపై టారిఫ్‌లు రద్దు లేదా తగ్గింపు
- 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్‌లో భారత ఎగుమతిదారులకు ప్రవేశం
- భారత పారిశ్రామికవర్గాలు, ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులకు ప్రయోజనం
- ఒప్పందాన్ని చాలా వేగంగా అమల్లోకి తీసుకొస్తామన్న భారత్, అమెరికా

6లో

'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం ఖాయం: మోదీ

ఇది వంచనే

ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంపై దుమ్మెత్తిపోసిన కాంగ్రెస్

మనకు భారీ ప్రయోజనం

44 బిలియన్ డాలర్ల ఎగుమతులపై సున్నా సుంకాలు

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి

6లో

'కేసుల మాఫి'యా! బాబు ఫై'బర్‌తెగింపు'

- బాబు బంటు టెరాసాఫ్ట్ ఎండీపై కేసూ ఇక క్లోజ్..!
- ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో సీఐడీ కార్యాచరణ
- అడ్డగోలుగా కాంట్రాక్టు కొల్లగొట్టి టెరాసాఫ్ట్ టెర్రర్

3లో

'ఆమోద'ం లేకుండానే భూ కేటాయింపు!

అత్యవసరంగా టేబుల్ అజెండాగా 'ఆంధ్రజ్యోతి'కి భూ కేటాయింపుల తీర్మానం

ఆగస్టు 22న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ముందుకు ప్రతిపాదన.. వ్యతిరేకించిన కౌన్సిల్, ప్రకటన కూడా జారీ చేసిన మేయర్

అయినా డిసెంబర్ 12న భూ కేటాయింపుల ఉత్తర్వులు

10లో

ఓటుకు కోట్లు ఆధారాలు ధ్వంసం!

- హైదరాబాద్‌లోని ఎఫ్ఎస్ఎల్‌లో భారీ అగ్ని ప్రమాదం
- కీలక ఆధారాలు అగ్నికి ఆహుతి?
- పూర్తిగా కాలిపోయిన పలు కంప్యూటర్లు, హార్డ్‌డిస్క్‌లు
- ప్రమాదంలో ఆఫీస్ బాయ్‌కి అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు
- సురక్షితంగా బయటపడ్డ మరో ముగ్గురు ఉద్యోగులు
- భవనంలో అత్యంత కీలకమైన మొదటి అంతస్తులో ప్రమాదంపై భిన్నాభిప్రాయాలు

3లో

క్షమాపణ చెబితే బెటరేమో సార్.. లేకపోతే మరింత ఊబిలో కూరుకుపోతాం!!

క్లుప్తంగా...

అండర్‌-19 క్రికెట్ జట్టుకు వైఎస్ జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి: అండర్‌–19 క్రికెట్ ప్రపంచ కప్‌లో భారత యువ జట్టు చరిత్రాత్మక విజయం సాధించడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. 'మన అండర్‌–19 క్రికెట్ జట్టు ప్రపంచ కప్‌లో విజయం సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు. మైదానంలో మీరు చూపిన పట్టుదల, క్రమశిక్షణ చూసి దేశం ఎంతో గర్వించింది. ఈ యువ క్రీడాకారులు భారతదేశ భవిష్యత్తుకు వెలుగులు నింపే ప్రతిభావంతులు. ఈ విజయంతో మీరు మరిన్ని మైలురాళ్లు చేరుకోవాలని, కొత్త విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. మొత్తం జట్టుకు నా శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ శనివారం 'ఎక్స్‌'లో పోస్టు చేశారు.

పోలవరం ప్రాజెక్టులో పీపీఏ సీఈవో పర్యటన

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని ప్రాజెక్టు అథారిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) యోగేష్ పైతాన్కర్ సమీక్షించారు. శనివారం ప్రాజెక్టు క్యాంపు కార్యాలయంలో ఆయన పీపీఏ చీఫ్ ఇంజనీర్ ఎం.రమేష్ కుమార్, రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. గత నెల చివరి వారంలో విదేశీ నిపుణుల బృందం పోలవరంలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేసింది. ఆ తరువాత ఢిల్లీలో పైతాన్కర్‌తో సమావేశమైంది. అనంతరం పోలవరం పర్యటనకు వచ్చిన పైతాన్కర్ క్షేత్రస్థాయిలో ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస పనుల పురోగతిపై ఆరా తీశారు. గ్యాప్–1, 2, ఈసీఆర్ఎఫ్ పనులను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన అనుమతులను త్వరగా మంజూరు చేస్తామని పైతాన్కర్ తెలిపారు.

కేంద్ర బడ్జెట్ 25 ఏళ్ల అభివృద్ధికి రోడ్ మ్యాప్

కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్

సాక్షి, అమరావతి: కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాబోయే 25 ఏళ్ల అభివృద్ధి కోసం నిర్దేశించుకున్న ఒక శక్తివంతమైన రోడ్‌మ్యాప్ అని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడమే ఈ బడ్జెట్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌పై శనివారం బీజేపీ రాష్ట్ర శాఖ విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా, సోషల్ మీడియా సమావేశంలో జితేంద్రసింగ్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ వ్యవసాయ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. దేశ చరిత్రలో మొదటిసారిగా ఈ బడ్జెట్‌లో మానసిక ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాముఖ్యతను ఇచ్చామన్నారు. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చే దిశగా భారత్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. సబ్ కా సాత్–సబ్ కా వికాస్... అనే 3 లక్ష్యాలతో కేంద్ర బడ్జెట్‌ను రూపొందించారన్నారు.

రూ.6.59 కోట్ల నకిలీ జీఎస్టీ ఐటీసీ కుంభకోణం

నంద్యాల వ్యాపారి అరెస్ట్

సాక్షి, విశాఖపట్నం: డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ విశాఖపట్నం జోనల్ యూనిట్ అధికారులు మరో భారీ నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) కేసును ఛేదించారు. ఈ కేసులో ఒక కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. నంద్యాల జిల్లాకు చెందిన లబ్బైక్ మినరల్స్ యజమాని షేక్ షబ్బీర్.. నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా సుమారు రూ.6.59 కోట్ల మేర జీఎస్టీ ఎగవేతకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. నిందితుడు నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్ పొందిన వివిధ సంస్థల నుంచి ఎలాంటి క్రయవిక్రయాలూ లేకుండానే నకిలీ ఐటీసీ పొందినట్లు తనిఖీల్లో బట్టబయలైంది. ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొట్టినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో, నంద్యాలలో తనిఖీలు చేపట్టిన అధికారులు షేక్ షబ్బీర్‌ని అరెస్ట్ చేసి సీజీఎస్టీ చట్టం–2017 సెక్షన్ 69 కింద అరెస్ట్ చేసి విశాఖపట్నంలోని ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ కుంభకోణానికి సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతోందని సీజీఎస్టీ అడిషనల్ డైరెక్టర్లు తెలిపారు.

51 మంది మావోయిస్టుల లొంగుబాటు

వారిపై రూ.1.61 కోట్ల రివార్డు

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా, బీజాపూర్ జిల్లాల్లో శనివారం 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. సుకుమాలో 21 మంది, బీజాపూర్‌లో 30 మంది మావోయిస్టులు లొంగిపోగా వారిపై రూ.1.61 కోట్ల మేర రివార్డు ఉంది. సుక్మాలో లొంగిపోయిన వారిలో ముగ్గురు డీవీసీఎం కేడర్, ఐదుగురు ఏసీఎం కేడర్ నేతలతో పాటు 13 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. ఏకే–47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, బీజీఎల్ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. బీజాపూర్ జిల్లాలో లొంగిపోయిన 30 మంది కూడా తమ ఆయుధాలను సర్కారుకు అందజేశారు.

వియ్యంకులకు పోల'వరం'

అప్పుడు యనమల వియ్యంకుడు.. ఇప్పుడు రామోజీ కుమారుని వియ్యంకుడు

పోలవరం ఎడమ కాలువ ఐదో ప్యాకేజీ పనుల్లో అడ్డగోలుగా దోపిడీ

సాక్షి, అమరావతి: పోలవరం ఎడమ కాలువ పనుల్లో 2014–19 మధ్య నాటి చంద్రబాబు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి యనమల వియ్యంకుడు, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సంస్థ దోచేస్తే.. ఇప్పుడు 'ఈనాడు' రామోజీ కుమారుని వియ్యంకుడికి చెందిన 'ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్' సంస్థ అడ్డగోలుగా దోపిడీ చేస్తోందని సాగు నీటి రంగ నిపుణులు చెబుతున్నారు. కాలువకు అత్యంత నాసిరకంగా కాంక్రీట్ లైనింగ్ చేయడం వల్ల పనులు చేసిన కొద్ది రోజులకే పగుళ్లు రావడంతో వాటికి సిమెంటు పూతతో సరిపెట్టడమే ఇందుకు నిదర్శనం. కాంట్రాక్టర్‌కు ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండటం వల్ల పనుల నాణ్యతపై అధికారులు నోరు మెదపలేక పోతున్నారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ 5, 5ఏ ప్యాకేజీల్లో 2019 అక్టోబర్ 3 నాటికి మిగిలిన రూ.81.63 కోట్ల విలువైన పని అంచనా వ్యయాన్ని చంద్రబాబు ప్రభుత్వం రూ.293.66 కోట్లకు పెంచేసింది. వాటిని 4.68 శాతం అధిక ధరకు.. అంటే రూ.307.41 కోట్లకు కోట్ చేసిన 'ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్'కు గతేడాది అక్టోబర్ 17న కట్టబెట్టింది. అంటే.. మిగిలిన పని అంచనా వ్యయం కంటే రూ.225.78 కోట్లు (277 శాతం) ఎక్కువకు అంచనాలను పెంచేసినట్లు స్పష్టమవుతోంది. అయినా, పనులు అత్యంత నాసిరకంగా చేస్తూ పెంచేసిన అంచనా వ్యయాన్ని 'నీకింత.. నాకింత' అంటూ పచ్చ ముఠా పంచుకు తింటోందని సాగు నీటి రంగ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా 2019 ఏప్రిల్ 1న రాజమహేంద్రవరం బహిరంగ సభ వేదికగా కమీషన్ల కోసం పోలవరం ప్రాజెక్టును సీఎం చంద్రబాబు 'ఏటీఎం'గా మార్చుకున్నారంటూ ప్రధాని మోదీ చేసిన ఆరోపణలను గుర్తు చేస్తున్నారు.

అప్పట్లో అడ్డగోలు దోపిడీకి ఇప్పుడు నజరానా

- పోలవరం ఎడమ కాలువలో ఐదో ప్యాకేజీ (93.7 నుంచి 111.487 కిలోమీటర్ల వరకు) పనులను రూ.181.60 కోట్లకు సాబీర్ డ్యామ్ వాటర్ వర్క్స్ 2005 మార్చి 23న దక్కించుకుంది. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఈ పనులను అనుంగులకు అప్పగించడంపై దృష్టి సారించారు.
- 5.754 కిలోమీటర్ల కాలువ తవ్వకం, 11.001 కిలోమీటర్ల లైనింగ్, 33 కాంక్రీట్ నిర్మాణ పనులను 60–సీ కింద సాబీర్ డ్యామ్ వాటర్ వర్క్స్ నుంచి తప్పించి.. వాటిని రూ.142.88 కోట్లకు యనమల వియ్యంకుడు, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు చెందిన పీఎస్‌కే-హెచ్‌ఈఎస్ (జేవీ)కు 2016 నవంబర్ 30న నామినేషన్ పద్ధతిలో చంద్రబాబు కట్టబెట్టారు.
- వాటితోపాటు 100.3 కిలోమీటర్ నుంచి 102.5 కిలోమీటర్, 110.5 కిలోమీటర్ల నుంచి 111.487 కిలోమీటర్ వరకు కఠిన శిల (హార్డ్ రాక్)తో కూడిన భూమిని బ్లాస్టింగ్ చేసి తవ్వాలని, అందుకు 3,77,938 క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వాల్సి వస్తుందని.. క్యూబిక్ మీటర్‌కు రూ.29.21 చొప్పున రూ.1.11 కోట్లు అదనంగా చెల్లించాలని 2018 మే 22న బాబు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- కాంక్రీట్ నిర్మాణాల్లో మార్పుల వల్ల అదనంగా రూ.38.986 కోట్లు చెల్లించాలని 2018 జూలై 10న మరో ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు పీఎస్‌కే–హెచ్‌ఈఎస్ సంస్థతో పోలవరం అధికారులు సప్లిమెంటరీ అగ్రిమెంట్లు చేసుకున్నారు. దాంతో.. ఆ సంస్థకు రూ.181.866 కోట్ల విలువైన పని అప్పగించినట్లయింది.
- 2019 అక్టోబర్ 3 నాటికి ఆ సంస్థ రూ.117.05 కోట్ల విలువైన పనులు పూర్తి చేసింది. మరో రూ.64.816 కోట్ల విలువైన పనులు మిగిలాయి. పుట్టా సంస్థకు నామినేషన్ పద్ధతిలో అప్పగించిన పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసి, వాటికి రివర్స్ టెండరింగ్ నిర్వహించాలని నిపుణుల కమిటీ చేసిన సూచన మేరకు ఆ సంస్థ నుంచి ఆ పనులను తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
- ఎడమ కాలువలో 5–ఏ ప్యాకేజీలో 100.3 కిలోమీటర్ల నుంచి 102.50 కిలోమీటర్ల వరకు 2016–19 మధ్య కంట్రోల్ బ్లాస్టింగ్ విధానంలో 16,69,476 క్యూబిక్ మీటర్ల మట్టి పని చేశారని చూపి.. క్యూబిక్ మీటర్‌కు అదనంగా రూ.78 చొప్పున రూ.13,25,59,128 అదనంగా చెల్లించేందుకు 2024లో చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక గ్రీన్ సిగ్నల్ ఇస్తూ అక్టోబర్ 15న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో డీఎల్ఎస్‌సీ (డిస్ట్రిక్ట్ లెవల్ శాంక్షన్ కమిటీ) ప్రతిపాదన మేరకు చెల్లించిన రూ.9,94,19,274 పోనూ మిగిలిన రూ.3,31,39,854 చెల్లించాలని పేర్కొంది.
- 2017 ఆగస్టు 6న డీఎల్ఎస్‌సీ చేసిన ప్రతిపాదనపై గత ఏడాది జూన్ 25న అంటే.. ఎనిమిదేళ్ల తర్వాత నిర్వహించిన సమావేశంలో ఎస్ఎల్‌టీసీ (స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ) ఆమోద ముద్ర వేసిందంటూ ఆ మేరకు అదనపు బిల్లులు చెల్లించేసింది.
- ఇక కాలువ అడుగు (బెడ్) భాగం వెడల్పు పెరగడం వల్ల 2016–19 మధ్య అదనంగా మట్టి తవ్వకం, కాంక్రీట్ లైనింగ్ పనులు చేశారని చూపి.. వాటికి అదనంగా రూ.4.40 కోట్ల బిల్లు చెల్లించడానికి బాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిని పరిగణనలోకి తీసుకుంటే పుట్టా సంస్థకు అదనపు బిల్లుల రూపంలో రూ.53.34 కోట్ల మేర ప్రయోజనం చేకూర్చినట్లు స్పష్టమవుతోంది.

పనులు నాసిరకంగా చేయడం వల్ల లైనింగ్‌కు పగుళ్లు రావడంతో ఇటీవల సిమెంట్ పూత పూసి మాయ చేశారనడానికి నిదర్శనం

పోలవరం ఎడమ కాలువ తవ్వకం కోసం కుమ్మరిలోవ వద్ద కొండను కంట్రోల్ బ్లాస్టింగ్ విధానంలో కాకుండా ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్న దృశ్యం

పనులు ఇలా చేయాలి

- టెండర్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం పోలవరం ఎడమ కాలువను అడుగు (బెడ్) భాగంలో 68.5 మీటర్ల వెడల్పు, 4.9 మీటర్ల లోతుతో.. 17,500 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో తవ్వాలి.
- కఠిన శిలలతో కూడిన ప్రాంతంలో కాలువను తవ్వేటప్పుడు కంట్రోల్ బ్లాస్టింగ్ విధానంలో పనులు చేయాలి.
- ఆ తర్వాత కాలువ గట్లపై ఇరు వైపులా 5 మీటర్ల వెడల్పుతో.. 225 మిల్లీమీటర్ల మందంతో సర్వీసు రోడ్డు కోసం వరుస వేయాలి.
- దాన్ని 8 నుంచి 10 టన్నుల సామర్థ్యంతో కూడిన షీప్ ఫుట్ రోలర్ లేదా వైబ్రేటరీ రోలర్‌తో మందం 150 ఎంఎం వరకు తగ్గేలా రోలింగ్ చేయాలి.
- కాలువకు ఇరు వైపులా వాలు (స్లోప్స్)ను వైబ్రేటరీ ఇన్‌క్లయిన్డ్ రోలర్‌తో పటిష్టం చేయాలి. కాలువ అడుగు భాగాన్ని వైబ్రేటరీ రోలర్‌తో గట్టి పరచాలి.
- ఆ తర్వాత 40 ఎంఎం కంకర, ఇసుక, సిమెంటుతో కూడిన ఎం–10 కాంక్రీట్ మిశ్రమాన్ని 100 ఎంఎం మందంతో కాలువకు ఇరువైపులా వాలుకు పేవర్ యంత్రంతో లైనింగ్ వేయాలి.
- కాలువ అడుగు భాగంలోనూ అదే రీతిలో లైనింగ్ వేయాలి.

పనులు ఇలా చేస్తున్నారు

- కఠిన శిలలతో కూడిన ప్రాంతంలో కంట్రోల్ బ్లాస్టింగ్ విధానంలో పనులు చేయడం లేదు. కుమ్మరిలోవ వద్ద కాలువ కోసం కొండను ఇష్టారాజ్యంగా బ్లాస్టింగ్ చేస్తూ తవ్వేస్తుండటంతో తుని మున్సిపాలిటీలో ఒకటో వార్డులో ఇళ్లు కంపిస్తున్నాయని ఆ ప్రాంత వాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.
- కాలువకు ఇరు వైపులా సర్వీసు రోడ్డును ఇష్టారాజ్యంగా కానిచ్చేస్తున్నారు.
- కాంక్రీట్ లైనింగ్ చేయడం కోసం కాలువకు ఇరు వైపులా వాలు భాగాన్ని గట్టి పరచకుండానే అత్యంత నాసిరకం కంకర, ఇసుక, సిమెంటుతో కూడిన కాంక్రీట్‌తో చేస్తున్నారు.
- కాలువ అడుగు భాగంలోనూ ఇష్టారాజ్యంగా నాసిరకం కాంక్రీట్‌తో లైనింగ్ చేస్తున్నారు.
- దీని వల్ల కాంక్రీట్ వేసిన కొద్ది రోజులకే ఎక్కడికక్కడ పగుళ్లు వస్తున్నాయి. పగుళ్లు వచ్చిన చోట సిమెంటు పూత పూస్తూ మాయ చేస్తున్నారు.
- పనులు అత్యంత నాసిరకంగా చేస్తుండటం వల్ల కాలువలోకి పూర్తి స్థాయి మేరకు నీటిని వదిలినప్పుడు ఎక్కడికక్కడ గండ్లు పడతాయని సాగు నీటి రంగ నిపుణులు, ఇంజినీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ ఈనాడు రామోజీరావు కుమారుని వియ్యంకుడు రాయల రఘుది కావడం, ఆయనకు ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండటంతోనే పనుల నాణ్యతపై అధికారులు నోరు మెదపలేకపోతున్నారని ఇంజినీరింగ్ వర్గాలు చెబుతున్నాయి.

చంద్రబాబు సొంత సంస్థ...

హెరిటేజ్ పెరుగు నాసిరకం



Regulatory Notice Details

The company received communication from the Adjudicating Officer-cum-Additional Deputy Commissioner in Jhajjar, Haryana, concerning quality standards violation. The notice pertains to a sample of Heritage Total Curd that was found to contain milk fat content below the prescribed minimum limit as per FSSAI regulations.

Parameter	Details
Communication Type:	Notice to pay compounding amount
Date of Receipt:	January 12, 2026
Issuing Authority:	FSSAI Adjudicating Officer, Jhajjar, Haryana
Product Affected:	Heritage Total Curd
Violation:	Sub-standard milk fat content

Financial Implications and Penalty

The FSSAI has imposed a compounding fee following the quality violation findings. The penalty amount and its impact on the company's operations have been clearly outlined in the regulatory disclosure.

Financial Impact	Amount
Compounding Fee:	₹1.00 lakh
Material Impact on Financials:	None
Impact on Operations:	None
Impact on Other Activities:	None

హెరిటేజ్ పెరుగు నాసిరకమైనదిగా పేర్కొన్న ఎఫ్ఎస్ఎస్ఏఐ

తాము రూ.లక్ష జరిమానా కట్టినట్లు స్టాక్ మార్కెట్లకు తెలిపిన హెరిటేజ్ యాజమాన్యం

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కుటుంబ సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ బండారం మరోసారి బయటపడింది. ఆ కంపెనీ తయారు చేస్తున్న ఉత్పత్తుల్లో నాణ్యత డొల్లేనని అధికారికంగా ఇంకోసారి స్పష్టమయింది. 'టోటల్ కర్డ్'అంటూ హెరిటేజ్ సంస్థ విక్రయిస్తున్న పెరుగు నాసిరకమని, అందులో ఉండాల్సిన ఫ్యాట్ కనీస స్థాయిలో కూడా లేదని భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) స్పష్టం చేసింది. కనీస ఫ్యాట్ కూడా లేని హెరిటేజ్ పెరుగు నాసిరకమైనదని నిర్ధారిస్తూ 'సబ్–స్టాండర్డ్'అనే ముద్ర వేసింది. ఇలాంటి ఉత్పత్తులు విక్రయిస్తున్నందుకు రూ.లక్ష జరిమానా చెల్లించాలని హర్యానాలోని ఎఫ్ఎస్ఎస్ఏఐ డిప్యూటీ కమిషనర్ (అడ్జుడికేటింగ్ అథారిటీ) ఆదేశించటంతో విధిలేక హెరిటేజ్ సంస్థ ఆ జరిమానాను చెల్లించింది. ఈ విషయాన్ని సెబీ నిబంధనల ప్రకారం స్టాక్ మార్కెట్‌కు తెలియజేయాలి కనక... గత నెలలో హెరిటేజ్ సంస్థ స్వయంగా తెలియజేసింది.

''ఎఫ్ఎస్ఎస్ఏఐ మా పెరుగు శాంపిళ్లను పరిశీలించింది. కాకపోతే నిబంధనల ప్రకారం వాటిలో ఉండాల్సిన కనీస పాల–ఫ్యాట్ కూడా లేదని ఆ సంస్థ తేల్చింది. ఈ మేరకు మా కంపెనీకి జజ్జర్‌లోని ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి నోటీసు వచ్చింది. మాకు రూ.లక్ష జరిమానా విధించగా మేం దాన్ని చెల్లించాం''అని హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ స్టాక్ మార్కెట్లకు తెలియజేసింది. ఈ జరిమానా చెల్లించటం వల్ల తమ కంపెనీపై ఆర్థికంగా పెద్దగా ప్రభావం పడదని కూడా కంపెనీ తెలియజేసింది. ఇదంతా ఒకెత్తయితే పెరుగులో పాలకు సంబంధించిన ఫ్యాట్ కనీస స్థాయిలో కూడా లేకపోవటంతో ఇది దేంతో తయారవుతోందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ''పాల–ఫ్యాట్‌లో ఏ చిన్న తేడాలున్నా అది సీరియస్‌గా తీసుకోవాల్సిన విషయమే. అలాంటిది పెరుగులో కనీస స్థాయిలో కూడా మిల్క్ ఫ్యాట్ లేదంటే ఇది చిన్న విషయం కాదు. ఎందుకంటే పాలతోనే కదా పెరుగు తయారవుతుంది? అందుకే మేం తరచూ శాంపిళ్లు తీసుకుంటుంటాం. హెరిటేజ్ పెరుగు నాసిరకమని తేలటంతో జరిమానా కూడా విధించాం''అని ఫుడ్ సేఫ్టీ వర్గాలు తెలియజేశాయి. వాస్తవానికి జరిమానా మొత్తం చిన్నదే. దానివల్ల కంపెనీపై ఆర్థికంగా ప్రభావమేమీ ఉండకపోవచ్చు. కానీ పాలు, పెరుగు వంటివి భారీ సంఖ్యలో జనం నిత్యం వాడే ఉత్పత్తులు. ''వీటిలో నాణ్యత లేదంటే ... అది కంపెనీ ఉత్పత్తులపై నమ్మకాన్ని కూడా దెబ్బతీస్తుంది. దీర్ఘకాలంలో కంపెనీ మనుగడకు ఇలాంటి అంశాలు సవాళ్లు విసురుతాయి''అని మార్కెట్ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కంపెనీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కుటుంబానిదని, ఉత్పత్తుల్లో నాణ్యత లేకపోవటం ఏమాత్రం సమ్మతం కాదని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

చెన్నైలో వైఎస్ జగన్‌కు అపూర్వ స్వాగతం

భారీగా తరలివచ్చిన అభిమానులు

సాక్షి, చెన్నై: కుటుంబ కార్యక్రమం నిమిత్తం శనివారం చెన్నైకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. చెన్నై ఈస్ట్ కోస్ట్ మార్గం (ఈసీఆర్)లో పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి జననేతను ఆహ్వానించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాన్వాయ్ ఈంజంబాక్కం వీజీపీ లే అవుట్ చేరుకోగానే అభిమానులు మేళతాళాలతో హోరెత్తించారు. బాణాసంచా మోత మోగించారు. జననేత కాన్వాయ్‌పై పూల జల్లు కురిపించారు. అనంతరం ఈంజంబాక్కంలోని వీజీపీ లే అవుట్‌లో ఉన్న సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డి నివాసం వద్దకూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు అభిమానులు భారీగా తరలి వచ్చారు. వారందరినీ వైఎస్ జగన్ ఆప్యాయంగా పలకరించారు. కాగా అంతకుముందు విమానాశ్రయం వద్ద వైఎస్సార్ సేవాదళ్ తమిళనాడు అధ్యక్షుడు ఏకే జాహీర్ హుస్సేన్ నేతృత్వంలో అభిమానులు తరలి వచ్చి బ్రహ్మరథం పట్టారు. అలాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్‌రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, హరీష్ యాదవ్, శ్రీమత్ రెడ్డి తదితరులు విమానాశ్రయం వద్ద వైఎస్ జగన్‌కు స్వాగతం పలికారు.

చెన్నైలోని ఈంజంబాక్కంలో జగన్‌ను చూసేందుకు భారీగా హాజరైన అభిమానులు

కాపులు తమ చెప్పు కింద ఉండాలన్న భావనతో టీడీపీ వ్యవహరిస్తోంది

మాజీ మంత్రి అంబటి రాంబాబును తిట్టి ఘర్షణకు ప్రేరేపించింది టీడీపీ నేతలే

- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- టీడీపీ కూటమి ఆగడాలను ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు: కరణం ధర్మశ్రీ
- పరామర్శకు వచ్చే వారినీ అడ్డుకుంటున్నారు: అంబటి కుమార్తె మౌనిక
- అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఉత్తరాంధ్ర కాపు నేతలు

అంబటి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గుడివాడ అమర్‌నాథ్, కరణం ధర్మశ్రీ

పట్నం బజారు (గుంటూరు ఈస్ట్): టీడీపీ తొలినుంచీ కాపులు తమ చెప్పు కింద ఉండాలన్న భావనతోనే వ్యవహరిస్తోందని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ధ్వజమెత్తారు. 1988లో వంగవీటి రంగా హత్య మొదలుకుని.. ఇటీవల ముద్రగడ పద్మనాభంపై దాడి వరకు కాపులపై టీడీపీ దాష్టీకాలు చేస్తూనే ఉందని చెప్పారు. తాజాగా కాపు సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడి కూడా టీడీపీ కాపు వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. శనివారం గుంటూరు నగరంలోని సిద్ధార్థ గార్డెన్స్‌లో ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసానికి వైఎస్సార్‌సీపీ నేతలు, ఉత్తరాంధ్ర కాపు నేతలు వచ్చారు. ఇటీవల టీడీపీ గూండాల చేతిలో దాడికి గురైన అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

టీడీపీ నేతలే ఘటనలన్నిటికీ కారణం

ఈ సందర్భంగా గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. అంబటి నివాసం, ఆయన కార్యాలయం, కుటుంబ సభ్యులపై టీడీపీ నేతలు దాడి చేయటం సిగ్గుచేటన్నారు. ఘర్షణకు ప్రేరేపించింది, తిట్టింది, కార్యాలయం తగలబెట్టింది, అంబటిపై హత్యాయత్నం చేసింది టీడీపీ నేతలేనని స్పష్టం చేశారు. చివరకు అంబటిపై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై కుట్రపన్ని రాజకీయ లబ్ధి పొందాలని చంద్రబాబు చూస్తున్నారని మండిపడ్డారు. జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేశారని, కొవ్వు లేదని నివేదికలు రావటంతో తమ ప్రభుత్వంపై తిరుగుబాటు వస్తుందని ఫ్లెక్సీలు వేయించారని ఆరోపించారు. ఆ ఫ్లెక్సీలు తొలగించాలని అంబటి పిలుపునిచ్చారని, దీంతో ఉద్దేశపూర్వకంగా ఆయనపై దాడికి తెగబడ్డారన్నారు. కుటుంబ సభ్యులను తిడుతుంటే అంబటి మాట తూలారని, దానికి పొరపాటు జరిగిందని కూడా చెప్పారని గుర్తు చేశారు. అంబటిపై 17 కేసులు పెట్టి అక్రమ అరెస్ట్‌కు తెరదీశారని, తాజాగా ఆయనపై మరో 16 కేసులు పెట్టినట్టు తెలుస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఈ తరహా ఘటనలు స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. అంబటి టైగర్ అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని.. కచ్చితంగా పులి బయటకు వస్తే ఏ ఒక్కరిని ఉపేక్షించదన్నారు.

పరామర్శించేందుకు వచ్చే వారినీ అడ్డుకుంటున్నారు

అంబటి రాంబాబు కుమార్తె మౌనిక మాట్లాడుతూ.. తన తండ్రిపై టీడీపీ గూండాలు చేసిన హత్యాయత్నాన్ని నిరసిస్తూ తమకు మద్దతివ్వటానికి వస్తుంటే అడ్డుకుంటున్నారన్నారు. పరామర్శకు వస్తున్న వారి ఆస్తులు అయిపోవాల్సిందేనని ఎమ్మెల్యే గల్లా మాధవి వ్యాఖ్యానించటం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే మాధవి తిరిగి దాడి చేస్తానంటున్నారని, ఆమెను అధికార అహంకారం ఆవరించిందన్నారు. 'మీరు మొదటిసారి గెలిచారు. వ్యవస్థలను మేనేజ్ చేయటం ఎవరి వల్లా కాదు. క్షమాపణ అడగడానికి కర్రలు, రాళ్లు, మారణాయుధాలతో ఇళ్లకు వస్తారా? ఎమ్మెల్యే గల్లా మాధవి సమాధానం చెప్పాలి. కేంద్ర మంత్రి పెమ్మసాని రాజకీయాలు ప్రక్షాళన చేస్తామన్నారు. చివరకు అయనే మరింత కలుషితం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్‌కళ్యాణ్‌ను ఇటువంటి ఘటనపై స్పందించాలని అడగటం తప్పా? కేవలం దాడి విషయంలో ప్రశ్నించి, భద్రత కల్పించాలని అడిగాను' అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మేరుగ నాగార్జున, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పార్టీ నేతలు చింతలపూడి వెంకట్రామయ్య, కంది రాజీవ్ గాంధీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆగడాలను ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు

మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆగడాలను ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. అంబటిపై దాడిని చూసి రాష్ట్ర ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ చేతకాని విధానాలను ప్రశ్నిస్తే ఉక్కుపాదం మోపుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్, పవన్‌కళ్యాణ్ దుర్మార్గంగా వ్యవహరించారని, అందుకు నిలువెత్తు నిదర్శనం అంబటిపై దాడేనని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడల్లా కాపులపై దాడి చేయటం పరిపాటిగా మారిందన్నారు. కాపులపై దాడి చేయడం టీడీపీ డీఎన్ఏలోనే ఉందని దుయ్యబట్టారు. ప్రణాళిక ప్రకారమే ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ధూళిపాళ్ల నరేంద్ర కనుసన్నల్లోనే టీడీపీ గూండాలు దాడి చేశారన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్త రామచంద్రరావు లోకేశ్ ఆదేశాలతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు నేతలంతా అంబటి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

క్లుప్తంగా...

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్

మాట్లాడుతున్న జస్టిస్ రామకృష్ణప్రసాద్

గుంటూరు ఎడ్యుకేషన్: సమాజంలోని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణను బాధ్యతగా గుర్తించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ సూచించారు. గుంటూరు జేకేసీ కళాశాలరోడ్డులోని జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ (జేసీలా) కళాశాలలో 5వ జాతీయస్థాయి మూట్ కోర్టు పోటీలను శనివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మూట్ కోర్టు పోటీల ద్వారా న్యాయ విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. నిరంతర కృషితో న్యాయవాద వృత్తిలో రాణించవచ్చునన్నారు. నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు రోజులపాటు జరగనున్న జాతీయస్థాయి మూట్ కోర్టు పోటీలకు దేశంలోని తొమ్మిది రాష్ట్రాల నుంచి 28 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ గ్రేడ్-2 మెకానిక్‌లకు హైకోర్టులో ఊరట

సాక్షి, అమరావతి: ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఏఏఎస్) కింద ఏపీఎస్ఆర్టీసీ గ్రేడ్-2 మెకానిక్‌లు లీడ్ హ్యాండ్ స్కేల్‌కు అర్హులు కాదంటూ గత ఏడాది డిసెంబర్ 23న ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించింది. ఈ వ్యవహారంలో తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు పిటిషనర్ల జీతాల నుండి ఎటువంటి సొమ్మును రికవరీ చేయవద్దని అధికారులను ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి, వీసీ అండ్ ఎండీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్)కు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలంటూ విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ దొనడి రమేష్ ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

క్వాంటమ్ కంప్యూటింగ్ ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి

సాక్షి, అమరావతి: దేశానికి క్వాంటమ్ కంప్యూటింగ్ గేమ్ ఛేంజర్ కానుందని, ఈ ఏడాది చివరికి అమరావతిలో తొలి క్వాంటమ్ కంప్యూటర్ తయారవుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉద్దండరాయునిపాలెం వద్ద 50 ఎకరాల్లో ఏర్పాటు చేస్తోన్న క్వాంటమ్ వ్యాలీకి కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. 2030కి 2.5 లక్షల మంది క్వాంటమ్ కంప్యూటింగ్ నిపుణులు అవసరమవుతారని, త్వరలోనే ఇక్కడ మరో రెండు క్వాంటం కంప్యూటింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. రూ.6,000 కోట్లతో కేంద్రం క్వాంటమ్ మిషన్‌ను ఏర్పాటు చేసిందని చెప్పారు.

● 'కేసుల మాఫి'యా!

బాబు ఫైబర్ తెగింపు

బాబు బంటుపై కేసూ ఇక క్లోజ్..!

సాక్షి, అమరావతి: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి కేసుల అడ్డగోలు మూసివేతలో భాగంగా మరో కుట్ర అంకానికి సీఐడీ తెర తీసింది. 2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో యథేచ్ఛగా సాగిన ఫైబర్ నెట్ కుంభకోణాల పరంపరలో ఇంకో కేసు మాఫీకి రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే చంద్రబాబు ప్రధాన నిందితుడిగా ఉన్న ఫైబర్ నెట్ ప్రాజక్టు టెండర్ల కేసును సీఐడీ ఇటీవల మూసి వేసింది. కాగా ప్రస్తుతం చంద్రబాబు సన్నిహితుడు టెరాసాఫ్ట్ కంపెనీ ఎండీ వేమూరి హరికృష్ణ, ఆయన ముఠా దోపిడీ కేసును అడ్డగోలుగా మూసి వేసేందుకు సన్నాహాలు మొదలు పెట్టింది. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో సీఐడీ బాస్ తమ అధికారులను రంగంలోకి దించారు.

ఎల్ 1ను బెదిరించి.. అడ్డగోలుగా కాంట్రాక్టు కొల్లగొట్టి..

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ టెండర్లను టెరాసాఫ్ట్ సంస్థ ఏకపక్షంగా దక్కించుకుని యథేచ్ఛగా అవినీతికి పాల్పడిన విషయం తెలిసిందే. అప్పట్లో ఫైబర్ నెట్ కార్పొరేషన్ ద్వారా ఫైబర్ కేబుళ్ల పనులను దక్కించుకున్న టెరాసాఫ్ట్ కంపెనీ అనంతరం సెటాప్ బాక్సుల టెండర్లకు గురి పెట్టింది. ఇతర సంస్థలు బిడ్లు వేయకుండా అడ్డుకోవాలని భావించింది. కాగా దాసన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ అనూహ్యంగా పోటీలో నిలిచింది. రూ.500 కోట్ల విలువైన సెటాప్ బాక్సుల టెండర్లలో ఆ సంస్థ ఎల్ 1గా నిలిచింది. నిబంధన ప్రకారం దాసన్ ఇండియా లిమిటెడ్‌కు టెండరు కేటాయించాలి. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు సన్నిహితుడైన టెరాసాఫ్ట్ కంపెనీ ఎండీ వేమూరి హరికృష్ణ అందుకు ఏమాత్రం సమ్మతించలేదు. ఆ టెండరూ తమకే దక్కాలని పట్టుబట్టారు. దీంతో ఆయన వర్గీయులు దాసన్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులను బెదిరించారు. స్వచ్ఛందంగా కాంట్రాక్టు వదలుకోవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఆ కంపెనీ ప్రతినిధి రవిని బెదిరింపులతో బెంబేలెత్తించారు. దీనిపై దాసన్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెబుతూ చేతులెత్తేశారు. దీంతో చేసేదేమీ లేక దాసన్ లిమిటెడ్ మౌనంగా ఉండిపోవాల్సి వచ్చింది. చివరకు ఆ కాంట్రాక్టును టెరాసాఫ్ట్ కంపెనీ దక్కించుకుంది. అనంతరం దాసన్ ఇండియా లిమిటెడ్ ఈ విషయంపై సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఆ కంపెనీ లాజిస్టిక్ మేనేజర్ పోతుల సునీల్ కుమార్ ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. దాంతో టెరాసాఫ్ట్ కంపెనీ ఎండీ వేమూరి హరికృష్ణ, ఆ కంపెనీ ఈడీ తుమ్మల గోపీచంద్‌లతోపాటు ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఈడీ(ఫైనాన్స్) వెంకటేశ్వరరావు, జీఎం (మార్కెటింగ్) కెంబూరు సతీశ్, ఏజీఎం గిరి ప్రసాద్, పూర్వ ఈడీ రామారావు తదితరులను నిందితులుగా పేర్కొన్నారు.

కేసు క్లోజ్ చేయండి

కాగా 2024లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కేసు విచారణను సీఐడీ అటకెక్కించింది. తాజాగా ఆ కేసును క్లోజ్ చేయాలని ప్రభుత్వ పెద్దలు ఆదేశాలను అమలు చేసేందుకు రంగంలోకి దిగారు. ఈమేరకు సీఐడీ బాస్ ఈ కేసు దర్యాప్తు అధికారికి కర్తవ్య బోధ చేశారు. దీంతో ఆ కేసును మూసివేసే దిశగా దర్యాప్తు అధికారి చర్యలు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలోనే గతంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఆ కంపెనీ లాజిస్టిక్ మేనేజర్ పోతుల సునీల్ కుమార్ ఆ సంస్థ నుంచి వైదొలిగినట్టు తెలిసింది. కేసు మూసివేతకు ప్రతిబంధకాలు ఉండకూడదనే ఆయనను పంపించివేసినట్టు తెలుస్తోంది. ఇక గతంలో టెరాసాఫ్ట్ వేధింపుల బాధితులు ప్రస్తుతం సాక్ష్యం చెప్పడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. గతంలో ఇచ్చిన వాంగ్మూలానికి విరుద్ధంగా అబద్ధపు వాంగ్మూలాలు ఇవ్వాల్సిందేనని వారిని సీఐడీ అధికారులు బెదిరిస్తున్నారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించిన రికార్డులు సమర్పించాలని ఫైబర్‌నెట్ కార్పొరేషన్ అధికారులకు లేఖ రాశారు. ఆ రికార్డులు వచ్చిన తరువాత కేసును అడ్డగోలుగా మూసివేయాలని సీఐడీ భావిస్తోంది. ఈమేరకు 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్'గా ముద్ర వేస్తూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయాలన్నది సీఐడీ ఉద్దేశం. అందుకు ప్రస్తుత ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు వత్తాసు పలుకుతారు. అనంతరం కేసు మూసివేతే తరువాయని ఫైబర్ నెట్ కార్పొరేషన్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

ఓటుకు కోట్లు ఆధారాలు ధ్వంసం!

హైదరాబాద్‌లోని ఎఫ్ఎస్ఎల్‌లో భారీ అగ్ని ప్రమాదం

సాక్షి, హైదరాబాద్/నాంపల్లి: హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (టీజీ ఎఫ్ఎస్ఎల్)లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఇందులో ఓటుకు కోట్లు కేసు, ఎమ్మెల్యే కొనుగోలు కేసుతోపాటు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు సైతం కాలి బూడిదైనట్టు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనలో పలు కీలక కేసుల ఫైళ్లు, కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లు అగ్నికి ఆహుతయ్యాయి. ఎఫ్ఎస్ఎల్ భవనం మొదటి అంతస్తులో జరిగిన ఈ ప్రమాదంలో దాదాపు 50 కంప్యూటర్లు, తీవ్రమైన నేరాల్లో పోలీసులు సేకరించిన సాంకేతిక ఆధారాలు, సీజ్ చేసిన హార్డ్‌డిస్కులు, కేసు రికార్డులు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతోపాటు చర్లపల్లి రైల్వే ట్రాక్‌పై ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయశాంతిరెడ్డి కేసులో ఆమె వినియోగించిన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పరీక్షల కోసం ఉన్నట్లు తెలిసింది. ఇలాంటివే ఇటీవలి కాలంలో వివిధ కేసుల్లో సేకరించిన ఫింగర్ ప్రింట్స్, బ్లడ్ శాంపిల్స్, హార్డ్‌డిస్కులు, సెల్‌ఫోన్లు, ఆడియో, వీడియో రికార్డులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ భద్రంగా ఉందా..? లేదా అగ్ని ప్రమాదంలో కాలిపోయిందా? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. రెండు అంతస్తులున్న ఈ భవనం మొదటి అంతస్తులోనే ఆధారాలను భద్రపర్చేగదితోపాటు, పలు కేసుల్లో ఆధారాల విశ్లేషణ తర్వాత నివేదికలను భద్రపరుస్తారు. రెండో అంతస్తులో ఫోరెన్సిక్ పరికరాలు, కెమికల్ ల్యాబ్ మెటీరియల్ ఉంటుంది. ఈ ల్యాబ్‌లోకి మంటలు వ్యాపించలేదు. అలాగే కింది అంతస్తులోకి మంటలు పోలేదు. ప్రమాదంలో కేవలం ఒకటో అంతస్తు పూర్తిగా దగ్ధమవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఉదయం 10.20 గంటలకు..

అగ్ని ప్రమాదం శనివారం నాంపల్లి శాంతిభద్రతల పోలీసు స్టేషన్ పరిధిలోని ఏసీ గార్డ్స్‌లో జరిగింది. ఉదయం 10.20 గంటల ప్రాంతంలో ప్రయోగశాల మొదటి అంతస్తు నుంచి పొగలు రావడాన్ని ఆఫీస్ బాయ్ క్రిష్ణ చూశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. అప్పటికే ఆఫీసులో ఉన్న ముగ్గురు సిబ్బందితో కలిసి దట్టంగా వ్యాపించిన మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పొగధాటికి తట్టుకోలేక క్రిష్ణ అస్వస్థతకు గురికాగా, చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మిగిలిన సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఐదు ఫైరింజన్లు, ఒక రోబో, రెండు వాటర్ ట్యాంకులతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఎంతో శ్రమించి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. నార్త్ జోన్ డీఐజీ శ్వేతా, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పగటి పూట అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ప్రమాదం సంభవించిన భవనం పక్కనే నవజాత శిశు సంరక్షణా కేంద్రం నిలోఫర్ ఆసుపత్రి ఉంది. మరొకవైపు అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. రాత్రి వేళలో జరిగి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని అంటున్నారు. ఎఫ్ఎస్ఎల్ అధికారుల ఫిర్యాదుతో నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తోనే జరిగిందా..? లేక ఇంకా ఏదైనా కారణమా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. కాలిపోయిన వస్తువుల్లో ఓటుకు కోట్లు కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసు, ఫోన్‌ట్యాపింగ్ కేసులకు సంబంధించి మొత్తం సమాచారం ఎఫ్ఎస్ఎల్‌లోనే ఉందా? అవన్నీ ఒరిజినల్స్ ఉన్నాయా..? లేదా ఎఫ్ఎస్ఎల్‌లో ఉన్నవి కేవలం నమూనా కాపీలా..? అన్నది అధికారులు స్పష్టం చేస్తే కానీ బయటకు వచ్చే అవకాశం లేదు.

ఆ సమయంపైనే అనుమానాలు

ప్రభుత్వ కార్యాలయాలు సరిగ్గా ఉదయం 10 గంటలకు తలుపులు తెరుచుకుంటాయి. అప్పుడే ఒక్కొక్కరు లోనికి వస్తుంటారు. ఉద్యోగులు వచ్చే సమయంలోనే అగ్ని ప్రమాదం సంభవించింది. కార్యాలయం తలుపులు తెరుచున్న సమయంలోనే ఇతరులు ఎవరైనా లోనికి ప్రవేశించారా? ప్రవేశిస్తే ఆ సమయంలో పోలీసు సెక్యూరిటీ ఆఫీసర్లు ఎక్కడున్నారు? అదే సమయంలోనే షార్ట్‌సర్క్యూట్ జరిగిందా లేక అంతకు ముందే జరిగిందా అనే కోణంలోనూ విచారణ చేపడుతున్నారు.

ఆధారాలు మాయం చేసేందుకే..: కేటీఆర్

ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. 'ఓటుకు కోట్లు కేసులో వాయిస్ రికార్డింగ్‌లు తొలగించడంతోపాటు, ఫోన్ ట్యాపింగ్ వంటి కల్పిత రాజకీయ కేసుల్లో సాక్ష్యాధారాల కొరతను కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదంతో ఏ కేసులో ఆధారాలు చెరిపేసేందుకు మీరు ప్రయత్నిస్తున్నారు రేవంత్‌రెడ్డి అంటూ బీఆర్ఎస్ నాయకుడు క్రిశాంక్ పెట్టిన పోస్ట్‌ను రీట్వీట్ చేస్తూ కేటీఆర్ పైవిధంగా స్పందించారు.

కిషన్‌రెడ్డి అనుమానాలు

ఈ అగ్నిప్రమాదంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. కీలకమైన ఓటుకు కోట్లు కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులకు సంబంధించి కీలక ఆధారాలు అగ్నికి ఆహుతయ్యాయా? లేదా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు

- గ్రామాలు, పట్టణాల్లో వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాల తయారీకి నోటిఫికేషన్ జారీ
- వచ్చేనెల 9 కల్లా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలంటూ కలెక్టర్లకు ఆదేశాలు
- గడువులోగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) శరవేగంగా కసరత్తు చేస్తోంది. ఎన్నికల నిర్వహణకు వీలుగా గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా.. మున్సిపాలిటీలు, నగరాల్లోనూ వార్డులు, డివిజన్ల వారీగా కొత్త ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని శుక్రవారం మూడు వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేశారు. 2026 జనవరి 1వ తేదీకి 18ఏళ్లు నిండిన వారికీ ఓటు హక్కు కల్పించేలా కొత్త ఫొటో ఓటర్ల జాబితాలను మార్చి 9 నాటికి ప్రచురించాలని కలెక్టర్లకు, డీపీఓలు, మున్సిపల్, నగర కార్పొరేషన్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో 17 నగర కార్పొరేషన్లు ఉండగా, అందులో 13 కార్పొరేషన్లలో పాలకవర్గాలు కొనసాగుతుండగా, వాటిలో 11 చోట్ల పదవీ కాలం మార్చి 17తో ముగుస్తుంది. 106 మున్సిపాలిటీలు ఉండగా, అందులో ప్రస్తుతం 87 మున్సిపాలిటీల్లో పాలకవర్గాలు కొనసాగుతుండగా.. 75 మున్సిపాలిటీల్లో వాటి పదవీ కాలం మార్చి 17తోనే ముగియనుంది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, నగర కార్పొరేషన్ అన్నీ కలిపి 123 ఉండగా.. అందులో ప్రస్తుతం 100 మున్సిపాలిటీల్లో పాలకవర్గాలు కొనసాగుతుండగా, మిగిలినచోట్ల వివిధ రకాల కోర్టు కేసులు తదితర కారణాలతో ఎన్నికలు జరగని విషయం తెలిసిందే. ప్రస్తుతం పాలకవర్గాలు ఉన్న మరో 13 మున్సిపాలిటీలు, నగర కార్పొరేషన్లలో ఈ ఏడాది నవంబర్ నాటికి పదవీకాలం ముగియనుంది. వీటికి తోడు 2021లో ఎన్నికలు జరిగిన పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనుంది.

ముందస్తు ప్రణాళికతో ముందుకు..

స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం ముగియనున్నందున గడువులోపే ఎన్నికలు జరిపేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని గత ఏడాది సెప్టెంబరు 3నే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించి వివిధ సందర్భాల్లో ఆమె మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులతోనూ భేటీ అయ్యారు. తాజాగా శుక్రవారం మరో విడత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మున్సిపాలిటీలో వార్డుల పునర్ వర్గీకరణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కొత్త పంచాయతీల ఏర్పాటు వంటి ప్రక్రియ అమలుపై వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఈ సమావేశం తర్వాత మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాల రూపకల్పనపై ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేసినట్టు అధికారవర్గాలు వెల్లడించాయి.

చలనం లేని సర్కారు

ఇదిలా ఉండగా.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఈ ఏడాది దాదాపు అసాధ్యమేనని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. నిర్ణీత గడువులోగా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చేపడుతున్న చర్యలకు ప్రభుత్వ పరంగా తగిన సహకారం లేకపోవడం గమనార్హం. రిజర్వేషన్ల ఖరారులో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక రూపకల్పననూ పూర్తి చేయకపోవడంతో స్థానిక ఎన్నికలు ఈ ఏడాది అనుమానమేనని సమాచారం. అయితే, నిర్ణీత గడువులోగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ తన వంతుగా కసరత్తు చేపడుతోంది. దీనిలోభాగంగానే ఓటర్ల జాబితా తయారీకి ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

హెలిప్యాడ్ స్థలంపై సీఎం చంద్రబాబువి పచ్చి అబద్ధాలు

- ఆ భూమి దశాబ్దాలుగా రైల్వే అధీనంలో ఉంది
- ఏ రైతూ సాగుచేసిన ఆధారాల్లేవు
- వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

సాక్షి, అమరావతి: తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ హయాంలో హెలిప్యాడ్ కోసం రైతు భూమిని బలవంతంగా లాక్కున్నారంటూ సీఎం చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి స్పష్టం చేశారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా రైల్వే అధీనంలో ఉన్న ఆ భూమిని ఏ రైతూ సాగుచేసిన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న వైఎస్సార్‌సీపీపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అబద్ధాలతో ఎంతకాలం ప్రజలను మభ్యపెడతారని నిలదీశారు. 'తాడేపల్లిలో పుట్టి పెరిగిన వ్యక్తిగా హెలిప్యాడ్ నిర్మించిన ఆ భూమి చరిత్ర నాకు పూర్తిగా తెలుసు. హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన స్థలం రైల్వే సంస్థకు చెందినది. ఆ తర్వాత దానిని ఈఐడీ ప్యారీ లిమిటెడ్ అనే ఎరువుల కంపెనీకి లీజుకు ఇచ్చారు. ఆ కంపెనీ మూతపడ్డాక ఆ స్థలాన్ని వేలంలో వేరొకరు పాడుకున్నారు. రికార్డుల ప్రకారం అది ఇప్పటికీ రైల్వే, ప్రభుత్వ భూమిగానే ఉంది. అక్కడ ఎప్పుడూ వ్యవసాయం జరగలేదు. రైతులు సాగు చేయలేదు. సర్వే నంబర్ 223/226/సీ2లోని 10.04 ఎకరాల స్థలం 2015లోనే (టీడీపీ హయాంలో) కలెక్టర్ ఆధీనంలో ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి. 2015లో ఆర్‌సీ నంబర్ 22/7 ప్రకారం ఈ భూమి ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాకముందే అది ప్రభుత్వ భూమిగా ఉన్నప్పుడు మేం రైతును మోసం చేశామని చెప్పడం సిగ్గుచేటు. ముఖ్యమంత్రి భద్రత, ప్రయాణ అవసరాల కోసం ఏవియేషన్ కార్పొరేషన్ నిబంధనలను అనుసరించి వైఎస్ జగన్ ప్రభుత్వంలో అన్ని అనుమతులతోనే తాడేపల్లిలో హెలిప్యాడ్ నిర్మించాం. మా హయాంలో ఎవరి భూమినీ ఆక్రమించలేదు. ఎవరికీ అన్యాయం చేయలేదన్నది పచ్చి నిజం' అని వేమారెడ్డి స్పష్టం చేశారు.

నిందితుల హక్కుల పరిరక్షణపై 'సుప్రీం' కీలక ఆదేశాలు

న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేనివారు ఉచిత న్యాయ సహాయం పొందొచ్చు

సాక్షి, అమరావతి: నిందితుల ప్రాథమిక హక్కుల పరిరక్షణ నిమిత్తం క్రిమినల్ కేసులను విచారించే దిగువ కోర్టులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. సొంతగా న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేని నిందితులకు లీగల్ ఎయిడ్ కింద ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని నిందితులకు తప్పనిసరిగా తెలియజేయాలని దిగువ కోర్టులను ఆదేశించింది. సాక్షుల విచారణ ప్రారంభం కావడానికి ముందే నిందితులకు న్యాయ సహాయం గురించి చెప్పాలంది. ఇందుకు నిందితులు ఏం చెప్పారు? న్యాయ సహాయానికి అంగీకరించారా?, న్యాయ సహాయం పొందేందుకు అంగీకరిస్తే అందుకు తీసుకున్న చర్యలు ఏమిటనే విషయాలను రికార్డ్ చేయాలని స్పష్టం చేసింది. అలా రికార్డ్ చేసిన వివరాలను సాక్షుల విచారణ మొదలు కావడానికి ముందే కోర్టు ఉత్తర్వుల్లో పొందుపరచాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను అన్ని కింది కోర్టులు కచ్చితంగా పాటించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని దేశంలోని అన్ని హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు స్పష్టం చేస్తూ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

ఉత్తర్వుల నేపథ్యం ఇదీ..

మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద నమోదైన కేసులో నిందితురాలిగా ఉన్న రెజినామేరీ చెల్లమణికి మద్రాస్ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. తన తరఫున వాదించేందుకు న్యాయవాది లేకపోవడంతో విచారణ ప్రారంభ దశలో సాక్షులను క్రాస్ ఎగ్జామినేషన్ చేయలేకపోయిన విషయాన్ని నిందితురాలు గుర్తించింది. దీంతో ఆ మహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సాక్షులను తిరిగి విచారించాలని పెట్టుకున్న దరఖాస్తును సుప్రీంకోర్టు అనుమతించిన తర్వాతే.. ఆమెకు సాక్షులను ప్రశ్నించే అవకాశం లభించింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సొంతగా న్యాయవాదులను నియమించుకునే స్థోమత లేని నిందితులకు, తమ తరఫున వాదించుకోవడానికి న్యాయవాదిని పెట్టుకునే హక్కు ఉందన్న విషయాన్ని వారికి కింది కోర్టులు తప్పనిసరిగా తెలియజేయాలని ఆదేశించింది.

ప్రశ్నిస్తే నాయకులను చంపేస్తారా?

ప్రభుత్వ తీరుపై బొత్స సత్యనారాయణ ఫైర్

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిల్స్‌తో దాడులు చేసి చంపేయాలనుకోవడం దుర్మార్గమని వైఎస్సార్‌సీపీ నేత, శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. టీడీపీ గూండాలు దాడికి దిగి ధ్వంసం చేసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిని శనివారం ఆయన పరిశీలించారు. జోగి కుటుంబాన్ని పరామర్శించి ఘటన వివరాలు తెలుసుకున్నారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల ప్రతిష్టను దిగజార్చేలా చంద్రబాబు, పవన్ దుష్ప్రచారం చేస్తుంటే వైఎస్సార్‌సీపీ చూస్తూ ఊరుకోదన్నారు. తమ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ చార్జిషీట్‌తో తేటతెల్లం అయ్యిందన్నారు. అయినా చంద్రబాబు, పవన్ దిగజారి చేస్తున్న వ్యాఖ్యలను ప్రజలు చీదరించుకుంటున్నారని మండిపడ్డారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రభుత్వమే దాడులను ప్రేరేపించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి దాడులను ఎదుర్కొనే అన్ని న్యాయ మార్గాలను ఉపయోగించుకుంటామని బొత్స స్పష్టం చేశారు.

దాడులకు పవన్ ఏం సమాధానం చెబుతారు?

కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని బొత్స చెప్పారు. పోలీసులను అడ్డం పెట్టుకుని వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ, రౌడీలతో దాడులు చేయించి ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్నారన్నారు. పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిల్స్ విసురుతుంటే పోలీసులు చోద్యం చూస్తూ కూర్చున్నారని, పోలీసులే టీడీపీ నాయకులతో కుమ్మక్కై నిందితులకు ఎస్కార్టుగా వ్యవహరించడం ఏ సంస్కృతి అని ప్రశ్నించారు. ఇంత జరుగుతుంటే బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారు? గొప్ప గొప్ప కబుర్లు చెప్పే డిప్యూటీ సీఎం పవన్ ఈ దాడులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారారు.

ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ ఇంటి వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బొత్స

అనుకూలంగా లేదనే ఏకసభ్య కమిషన్

ప్రభుత్వం విఫలమైన ప్రతిసారీ తిరుమల లడ్డూ అంశాన్ని తెరపైకి తెచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే కూటమి నాయకులు పనిగా పెట్టుకున్నారని బొత్స చెప్పారు. సీబీఐ సిట్ ఛార్జిషీట్ అనుకూలంగా లేదనే ఆవేదనతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు పచ్చిగోళ్ల పండు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు మీద చంద్రబాబుకి నమ్మకం లేదా?

తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లో పేర్కొన్న తర్వాత కూడా చంద్రబాబు, లోకేశ్ తప్పుడు ప్రచారం ఆపలేదన్నారు. కలియుగ దైవం వేంకటేశ్వరుడిని రాజకీయాల్లోకి లాగడం మానుకోవాలని, జంతువుల కొవ్వు కలవలేదని చెప్పిన తర్వాతైనా తప్పుడు ప్రచారం ఆపాలని మంత్రి లోకేశ్‌కి హితవు పలికారు. సీబీఐ సిట్ చార్జిషీట్ తర్వాత కూడా దిగజారిపోయి చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు చూస్తే లోకేశ్‌తోపాటు చంద్రబాబుకి కూడా చిప్ చెడిపోయిందేమో అని ప్రజలంతా అనుకుంటున్నారని బొత్స వ్యాఖ్యానించారు. జోగి రమేష్ వ్యాఖ్యల్లో ఏం తప్పుందని ఆయన ఇంటి మీద దాడికి టీడీపీ గూండాలను ఉసిగొల్పారని ప్రశ్నించారు.

యెహోవా యందు భయభక్తులు కలిగి ఉండుట
తెలివికి మూలము. మూర్ఖులు జ్ఞానమును,
ఉపదేశమును తిరస్కరించుదురు.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** బ.సప్తమి తె.5.34 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి అష్టమి, **నక్షత్రం:** స్వాతి తె.5.53 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి విశాఖ, **వర్జ్యం:** ఉ.9.53 నుండి 11.35 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.24 నుండి 5.09 వరకు, **అమృత ఘడియలు:** రా.8.18 నుండి 10.01 వరకు.

సూర్యోదయం : 6.35
సూర్యాస్తమయం : 5.54
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

జెఫ్ బెజోస్ (వ్యాపార దిగ్గజం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

సంతకం పెడుతున్నప్పుడు చేయి వణికిందంటే చేయకూడని పని ఏదో చేస్తున్నట్లు! లేదా, జరగవలసిన పనే ఏదో జరుగుతున్నట్లు!!

'వాషింగ్టన్ పోస్ట్'లో ఒకేసారి 300 మంది జర్నలిస్టులను తొలగిస్తూ నేను చేసిన సంతకం ... చేయక తప్పనిదా? చేసినా తప్పవనిదా?

సిబ్బందిని తగ్గిస్తూ, నేను సంతకం చేస్తున్నప్పుడు నా వేలికి అంటిన ఫౌంటైన్ పెన్ ఇంకు నాకు భారంగా తోచింది. అయితే, నా గుండెను బరువెక్కించిన విషయం వేరే ఉంది.

ఏ పత్రికలోని ఉద్యోగులనైతే తొలగించటానికి నేను సంతకం చేయవలసి వచ్చిందో సరిగ్గా ఆ పత్రికే, నా తొలగింపుల సంతకపు కాగితానికి 'ఒత్తు'గా ఉండటం నా మనసును కలవరపరిచిన కో–ఇన్సిడెన్స్!

తొలగింపుల జాబితాలో తమ పేరు కనిపించిన ఉద్యోగులకు కూడా నాలాగే గుండె బరువెక్కి ఉంటుంది. కాళ్ల కింద భూమి కదిలే ఉంటుంది. కానీ, చెట్టును బతికించటానికి కొమ్మలను నరికేయక తప్పని స్థితి.

ఈ ఏడాది మళ్లీ మరొక 100 మిలియన్ డాలర్ల నష్టాల్లోకి పేపర్ వెళ్లబోతోంది. పోయిన సంవత్సరం వంద మిలియన్ల నష్టం! ఆ ముందు ఏడాదీ వంద మిలియన్ల నష్టం! పన్నెండేళ్ల క్రితం నేను 'వాషింగ్టన్ పోస్ట్'ను కొన్నదే 250 మిలియన్ డాలర్లకు!



పేరున్న ఒక న్యూస్ పేపర్‌గా మాత్రమే ఆనాడు నేను ఈ 148 ఏళ్ల చరిత్ర కలిగిన 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికను కొనలేదు. ప్రజాస్వామ్య మూలస్తంభాన్ని కొన్నట్లుగా కొన్నాను. లాభాలు చూసుకోలేదు. కానీ ఇప్పుడు నష్టాలను చూసుకోవలసి వస్తోంది.

'వాషింగ్టన్ పోస్ట్'లో న్యూస్ రూమ్‌లు, న్యూస్ బ్యూరోలు ఎక్కువైపోయాయి. న్యూస్ పేపర్ చదివేవాళ్లు తక్కువైపోయారు. 'న్యూయార్క్ టైమ్స్'కూ, 'వాల్‌స్ట్రీట్ జర్నల్'కూ... 'వాషింగ్టన్ పోస్ట్' పోటీ ఇవ్వలేకపోతోంది.

"ఏం చేద్దాం, మిస్టర్ మ్యాక్" అని అడిగాను ఒకరోజు. ఆయన మౌనంగా ఉండిపోయారు! మ్యాక్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్.

ఆయన పక్కనే సీఈవో విలియం ఉన్నారు. "మీరు చెప్పండి మిస్టర్ విలియం" అన్నాను. ఆయనా మౌనంగా ఉన్నారు!!

ఆ ఇద్దరి మౌనాల తర్వాత నేను తీసుకోవలసి వచ్చిన కఠినమైన నిర్ణయమే... 'వాషింగ్టన్ పోస్ట్'లోని కొన్ని డెస్క్‌లను, కొన్ని బ్యూరోలను ఎత్తివేయటం, మూకుమ్మడిగా కొందరు జర్నలిస్టులను తొలగించటం.

270 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులున్న జెఫ్ బెజోస్‌కు 100 మిలియన్ డాలర్ల నష్టం ఒక లెక్కా అని ఎవరికైనా అనిపించవచ్చు. ఇది లెక్కల విషయం కాదు. నెలనెలా తన బిలియనీర్ యజమాని జేబులోంచి వచ్చే డబ్బుతో ఏ సంస్థా నడవకూడదు. 'వాషింగ్టన్ పోస్ట్' వంటి దిగ్గజమైతే తన ఇంజిన్‌తోనే రన్ అవ్వాలి. అలా నడవటమే పత్రికకు, పత్రికలోని ఉద్యోగులకు గౌరవం.

అమెజాన్ ఆఫీస్ బిల్డింగ్‌కు నేను పెట్టుకున్న పేరు 'డే–1'. కొత్తగా పెట్టిన కంపెనీ తొలి రోజు ఎంత ఎనర్జిటిక్‌గా ఉంటుందో, పదివేల ఏళ్ల తర్వాత కూడా ఆ కంపెనీ, తొలి రోజు ఉన్నట్లే ఉండాలన్నది 'డే–1' వెనుక నా ఫిలాసఫీ.

కంపెనీ 'డే–2' లోకి వచ్చిందంటే... స్తబ్ధత, అసంబద్ధత, క్షీణత తప్ప ఇక అక్కడేం లేవని!

'వాషింగ్టన్ పోస్ట్' ప్రస్తుతం 'డే–2' లో ఉంది. తిరిగి 'డే–1'లోకి తెచ్చేందుకే ఈ తొలగింపులు, ఎత్తివేతలు అంటే ఎవరైనా ఎందుకు సంతోషిస్తారు? ఆఖరికి మ్యాక్, విలియమ్ కూడా సమ్మతంగా లేరు.

18 సొంత కంపెనీలు ఉండొచ్చు, 31 కంపెనీల్లో వాటాలు ఉండవచ్చు. బిలియన్ల కొద్దీ ఆస్తులు ఉండవచ్చు. లక్షలాది మంది వర్కర్లు ఉండవచ్చు. కానీ, కొద్దిమంది ఉద్యోగులను తొలగించవలసి వచ్చినప్పుడు మాత్రం... అన్నన్ని కంపెనీలు, అన్నన్ని వాటాలు, అన్నన్ని ఆస్తులు, అంతంత మంది వర్కర్లు ఉన్న ఏ బిజినెస్ టైకూన్‌కైనా ఒక్క అపరాధ భావన మాత్రమే తోడుగా ఉంటుందేమో!

కూటమి కోరల్లో కాలకూటం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

''ఆత్మశుద్ధి లేని ఆచారమదియేల, భాండశుద్ధి లేని పాకమేల, చిత్తశుద్ధి లేని శివపూజలేలరా, విశ్వదాభిరామ వినురవేమ''. చిత్తం శివుడి మీద – భక్తి చెప్పుల మీద నిలుపుకొనే దొంగ భక్తుల ముసుగుల్ని మహాకవి వేమన ఏనాడో తొలగించాడు. ఇప్పుడు సమస్య కొందరు వ్యక్తులు, కొందరు భక్తులు వేసుకునే ముసుగుల గురించి కాదు. ఏకంగా ప్రభుత్వ వ్యవస్థే వేసుకున్న ప్రమాదకరమైన ముసుగు గురించి! ముసుగులు వేసుకున్న ప్రభుత్వం చిత్తశుద్ధి లోపం కంటే దారుణమైన చెత్తబుద్ధి తాపంతో బుసకొడుతున్నది. రాజకీయంగా స్థిరపడటానికి మతాన్ని అస్త్రంగా మలుచుకోవాలనే నిశ్చయానికి కూటమి వచ్చేసిందని మొన్నటి కూటమి ప్రెస్‌మీట్, అందులో ముఖ్య నేత మాటలు రుజువు చేస్తున్నాయి.

ఎన్నికల హామీలు వెక్కిరిస్తున్నాయి. పాలనా వైఫల్యం వెన్నాడుతున్నది. అప్పుల పర్వతం పెరిగిపోతున్నది. అభివృద్ధి పేరుతో జపిస్తున్న తూతూమంత్రానికి తుప్పిళ్లు తప్ప చింతకాయలు రాలడం లేదు. అదానీ – గూగుల్ డేటా సెంటర్‌కు మనం ఇరవై వేల కోట్లు రాయితీలిస్తే గూగుల్ వాళ్లు బెంగళూరులో 20 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నట్టు ప్రకటించారు. ఒకటి రెండు పెద్ద కంపెనీల పేర్లు చెప్పి అదే వరసలో ఊరూ పేరూ లేని 'ఉర్సా'లకు భూసంతర్పణ చేస్తున్నాం. దానివల్ల సాధించబోయే అభివృద్ధి దృశ్యం త్వరలోనే ముందుకు రాబోతున్నది. అమరావతి పేరుతో తలపెట్టిన లక్షల కోట్ల జూదం ఒక 'మాన్యుమెంటల్ ఫెయిల్యూర్'గా అల్లంత దూరంలో భయపెడుతున్నది. ఈ పరిస్థితుల్లో కూటమి సర్కార్‌కు కిం కర్తవ్యం? ''లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె.... రావే ఈశ్వరా కావవే వరద''. ఇక దేవుడే దిక్కని కూటమి నిర్ణయానికి రావడంలో ఆశ్చర్యమేమున్నది!

'పరిత్రాణాయ సాధూనాం... సంభవామి యుగేయుగే' అన్నాడు కృష్ణపరమాత్ముడు. సన్మార్గులను రక్షించడానికీ, దుర్మార్గులను శిక్షించడానికీ తాను వస్తానని చెప్పాడు. ఈ విషయాన్ని సన్మార్గులూ విశ్వసిస్తారు. దుర్మార్గులూ నమ్ముతారు. కూటమి సర్కార్‌కు ఇక్కడ దేవుడు దిగిరావలసిన అవసరం లేదు. దేవదేవుని పేరు, ఆ పేరు చుట్టూ ఉండే మతవిశ్వాసాలను కబ్జా చేసుకుంటే చాలు! కూటమి సర్కార్ ప్రస్తుతం అదే పనిలో ఉన్నది. తిరుపతి లడ్డూ ప్రసాదం గురించి వివిధ సందర్భాల్లో వివిధ రకాలుగా చంద్రబాబు వ్యాఖ్యానాలు చేశారు. పంది కొవ్వు, జంతువుల కొవ్వు కలిసిన నెయ్యితో తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేశారని మొదట ఆరోపించారు. ఆయన ఆరోపణపై అప్పట్లోనే సుప్రీంకోర్టు అభ్యంతరం చెప్పింది. ఒకవైపు 'సిట్'ను ఏర్పాటు చేసి, దాని దర్యాప్తు ప్రాథమిక దశలో ఉండగానే నిరాధారమైన ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించింది. కోట్లాదిమంది మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాన్ని ఇలా రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం మంచిది కాదని మందలించింది.

ముఖ్యమంత్రి రాజకీయ ఉద్దేశాలను గ్రహించిన సర్వోన్నత న్యాయస్థానం నిష్పాక్షిక దర్యాప్తునకు స్వతంత్ర బృందమే మేలని భావించింది. సీబీఐ పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు కూడా ఉండే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) నియమించింది. ఈ బృందం దర్యాప్తు చేసి ఈమధ్యనే అభియోగ పత్రాన్ని (ఛార్జిషీట్) న్యాయస్థానం ముందుంచింది. చంద్రబాబు, ఇతర కూటమి పెద్దలు, యెల్లో మీడియా కలిసి భువన భువనాంతరాల్లో చాటింపు వేయించినట్టుగా జంతు కొవ్వు కలవలేదని తమ దర్యాప్తులో తేలినట్టు 'సిట్' స్పష్టం చేసింది. అయినా సరే, జంతు కొవ్వు కలిసినట్టు తేలిందనే ప్రచారాన్ని కూటమి ఆపలేదు. పైగా ఊరూరా, వాడవాడనా ఫ్లెక్సీలు కూడా వేసింది. ఇది నూటికి నూరుపాళ్లు కోర్టు ధిక్కరణ! వేంకటేశ్వర స్వామినే రాజకీయాల్లోకి లాగడానికి భయపడనివాళ్లు కోర్టు ధిక్కరణకు భయపడతారా? తాజాగా ఆ నెయ్యిని బాత్‌రూమ్‌లు కడిగే కెమికల్‌తో తయారు చేశారనే ప్రచారాన్ని చంద్రబాబు ప్రారంభించారు. ఆ దివ్యక్షేత్రం పవిత్రతను కాపాడే పద్ధతి ఈ విధంగానే ఉంటుందా?

సుప్రీంకోర్టు నియమించిన 'సిట్' తన ఆకాంక్షల మేరకు ఛార్జిషీట్ వేయలేదు కనుక ఆ కర్తవ్యాన్ని నెరవేర్చడం కోసం మరో కమిషన్ వేస్తామని చంద్రబాబు చెబుతున్నారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తిరుమల లడ్డూ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతు కొవ్వు, దాంతోపాటు బాత్‌రూమ్‌లు కడిగే కెమికల్ కలిసిందనే రిపోర్టు వచ్చేవరకు చంద్రబాబు కమిషన్లను, కమిటీలను నియమిస్తూనే ఉంటారన్న మాట! అయితే ఇప్పుడు వివాదానికి కారణమైన నెయ్యి శాంపిల్ మాత్రం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తీసుకున్నదే! అదే విచిత్రం. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత వచ్చిన నెయ్యి శాంపిల్‌ను పరీక్షిస్తే జగన్ కాలంలో జరిగిన కల్తీ కనిపించాలని కూటమి సర్కార్, యెల్లో మీడియా కోరుకుంటున్నాయి.

వివాదానికి కేంద్ర బిందువైన భోలేబాబా డెయిరీ వాళ్లు అంతకుముందు చంద్రబాబు సర్కార్ ఉన్నప్పటి నుంచే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో (ఇతర డెయిరీల ద్వారా) తిరుమలకు నెయ్యి సరఫరా చేస్తున్నారు. ఇది ఆన్ రికార్డ్! చంద్రబాబు కాలంలో కిలో నెయ్యికి రూ. 297 వసూలు చేసేవాళ్లు. ప్రభుత్వం మారిన తర్వాత 319 నుంచి 348 రూపాయల వరకు ధర పెరిగింది. ఇంత తక్కువ ధరకు నెయ్యి ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ ఈ విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. నెయ్యి ట్యాంకర్లు తొలుత తిరుమలకు వెళ్లకుండా తిరుపతిలోని మార్కెటింగ్ గోడౌన్‌కు చేరుకుంటాయి. మార్కెటింగ్, విజిలెన్స్, ప్రొక్యూర్‌మెంట్ అధికారుల సమక్షంలో శాంపిల్ తీస్తారు. ఈ శాంపిల్‌ను తిరుమలలోని నాణ్యతా పరీక్ష కేంద్రానికి పంపిస్తారు. వారు ఓకే అన్న తర్వాతనే నెయ్యి ట్యాంకర్ తిరుమలకు బయల్దేరుతుంది. నాణ్యత లేదని తేలితే ట్యాంకర్‌ను వెనక్కు పంపిస్తారు. చాలాకాలంగా ఇటువంటి పకడ్బందీ విధానం అక్కడ అమల్లో ఉన్నది.

వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ నెయ్యి ట్యాంకర్లను నాణ్యత లేని కారణంగా 16 సార్లు వెనక్కు పంపినట్టు రికార్డులు చెబుతున్నాయి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఓ నాలుగు ట్యాంకర్లను తిరస్కరించి వెనక్కు పంపారు. దర్యాప్తులో తేలిన ఆందోళనకరమైన విషయం ఏమిటంటే – ఇలా వెనక్కు వెళ్లిన నాలుగు ట్యాంకర్లు ఒకచోట మాటువేసి ఉండి, కంపెనీ పేరు మార్చుకొని 'పరీక్షలు' నెగ్గి తిరుమలకు చేరుకున్నాయి. ఈ ట్యాంకర్లలో తీసిన శాంపిల్సే ఇప్పుడు దేశవ్యాప్త సంచలనాలకు కారణమయ్యాయి. చంద్రబాబు తొలిదఫా అధికారంలో ఉన్న సమయంలోనే బోలేబాబా టెండర్‌ను అనిల్ సింఘాల్ అనే ఐఏఎస్ అధికారి ఖాయం చేసుకొచ్చారు. అయనప్పుడు టీటీడీ ఈవోగా పని చేశారు. ఈ శాంపిల్స్ వివాదాస్పదమైన నేపథ్యంలో కూడా మరోసారి ఆయన్నే ఈవోగా నియమించారు. దీని భావమేమి తిరుమలేశా? వైసీపీ సర్కార్ హయాంలో తిరస్కరించిన 16 ట్యాంకర్లలో ఏ ఒక్కటీ తిరిగి కంపెనీ పేరు మార్చుకొని వచ్చిందనే దాఖలా లేదు. అప్పుడు లడ్డూల్లో వాడిన నెయ్యి శాంపిల్స్‌ను పరీక్షించకుండానే మరి ఆ కాలమంతా కల్తీ జరిగిందని ఎలా చెబుతారు?

చంద్రబాబు హయాంలో భోలేబాబా టెండర్ ఖరారైంది. ఈ టెండర్‌ను ఖరారు చేసిన అధికారి అప్పుడు ఈవోగా పని చేశారు. అప్పుడు కేవలం 297 రూపాయలకే ఆ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది. నాణ్యత లేని నెయ్యి ట్యాంకర్లను వైసీపీ హయాంలో 16 సార్లు వెనక్కు పంపించారు. చంద్రబాబు హయాంలో శాంపిల్ తీసి వెనక్కి పంపిన ట్యాంకర్లు మళ్లీ వచ్చి తిరుమలకు వెళ్లాయి. దాని శాంపిల్స్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిన తర్వాత అప్పుడు టెండర్ ఖరారు చేసిన అధికారే మళ్లీ ఈవోగా వచ్చారు. ఈ పరిణామాలన్నీ గమనిస్తే ఏమర్థమవుతుంది? చూపుడు వేలు ఏ వైపు తిరుగుతుంది? తిరుమల లడ్డూను వివాదాస్పదం చేయడం ద్వారా ప్రతిపక్షానికి బురద పూయాలనే సంకల్పం తప్ప మరోటి కన్పించడం లేదు. మొన్న గురువారం నాటి ఓ శుభముహూర్తాన, కూటమి నేతలంతా కొలువుదీరిన మీడియా సమావేశంలో ఎటువంటి దాపరికం లేకుండా ఈ సంకల్పాన్ని చంద్రబాబు కుండబద్దలు కొట్టారు.

తిరుమల క్షేత్రం పవిత్రతను దెబ్బతీయడానికి ఒక మహాకుట్ర జరిగిందని, అందులో భాగంగానే లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ చేశారని తాను కనిపెట్టినట్టుగా ఆయన చెప్పుకున్నారు. దీన్ని హిందూ ధర్మంపై జరుగుతున్న దాడిగా ఆయన భావించారు. తిరుమల పవిత్రతను, హిందూ ధర్మాన్ని కాపాడే బాధ్యతను స్వయంగా శ్రీవేంకటేశ్వరస్వామే తనకు అప్పగించారని ఆయన చెప్పారు. ఖతమ్. బారా ఖూన్ మాఫ్. అఖిలాంధ్ర జనులారా... చంద్రబాబు నుంచి ఇంకేమీ ఆశించకండి. ఆయన స్వామివారి ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను, హిందూ ధర్మాన్ని కాపాడే పనిలో నిమగ్నమై ఉంటారు. హిందూ ధర్మాన్ని ప్రస్తావిస్తూ ఈ సమావేశంలో ఆయన ఒకే ఒక్క నిర్వచనాన్ని ప్రవచించారు. ''మన ధర్మం ప్రకారం పెళ్లిళ్లు స్వర్గంలో జరుగుతాయి. మనకు కుటుంబ విలువలుంటాయి. పెళ్లయిన తర్వాత విడాకులివ్వడం మన ధర్మం ప్రకారం సరైంది కాదు'' అంటూ మాట్లాడారు. ఈ నిర్వచనానికి కూటమిలో ఏకాభిప్రాయం ఉన్నదో లేదో తెలియదు.

తిరుమల పవిత్రతపై, హిందూ ధర్మంపై ప్రతిపక్ష పార్టీ కుట్ర చేస్తున్నదని ఆయన సారాంశం. దానికి వ్యతిరేకంగా కూటమి తోడ్పాటుతో పోరాటం చేస్తారట! ఎనభై ఐదు శాతం మంది హిందువులున్న రాష్ట్రంలో ఏ పార్టీ అయినా సరే, హిందూ దేవుళ్ల పవిత్రతను దెబ్బతీయడానికి పనిచేస్తుందా? ఇంగిత జ్ఞానమున్నవాళ్లెవరైనా ఇలా మాట్లాడతారా? మాట్లాడితే నమ్ముతారా? ప్రతిపక్ష నేతకు లభిస్తున్న జనాదరణను తట్టుకోలేక నిస్పృహతో కూడిన మాటలుగానే వాటిని భావించాలి. ఈ నిస్పృహలో ఆయన ప్రజాస్వామిక విలువల్నీ, రాజ్యాంగ ధర్మాన్నీ తుంగలో తొక్కుతున్నారు.

విజయవాడ నగరంలో డజన్లకొద్దీ ఆలయాలను చంద్రబాబు కూల్చివేస్తే వాటిని పునర్నిర్మించిన ధార్మికుడు, దేశ

సుప్రీంకోర్టు నియమించిన 'సిట్' తన ఆకాంక్షల మేరకు ఛార్జిషీట్ వేయలేదు కనుక ఆ కర్తవ్యాన్ని నెరవేర్చడం కోసం మరో కమిషన్ వేస్తామని చంద్రబాబు చెబుతున్నారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తిరుమల లడ్డూ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతు కొవ్వు, దాంతోపాటు బాత్‌రూమ్‌లు కడిగే కెమికల్ కలిసిందనే రిపోర్టు వచ్చే వరకు చంద్రబాబు కమిషన్లను, కమిటీలను నియమిస్తూనే ఉంటారన్న మాట! అయితే ఇప్పుడు వివాదానికి కారణమైన నెయ్యి శాంపిల్ మాత్రం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తీసుకున్నదే! అదే విచిత్రం. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత వచ్చిన నెయ్యి శాంపిల్‌ను పరీక్షిస్తే జగన్ కాలంలో జరిగిన కల్తీ కనిపించాలని కూటమి సర్కార్, యెల్లో మీడియా కోరుకుంటున్నాయి. వివాదానికి కేంద్ర బిందువైన భోలేబాబా డెయిరీ వాళ్లు అంతకుముందు చంద్రబాబు సర్కార్ ఉన్నప్పటి నుంచే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో (ఇతర డెయిరీల ద్వారా) తిరుమలకు నెయ్యి సరఫరా చేస్తున్నారు.ఇది ఆన్ రికార్డ్!

వ్యాప్తంగా వందలాది శ్రీవారి ఆలయాలను నిర్మించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి. వేలాది గోవుల్ని అక్రమ రవాణా చేస్తుంటే, వాటిని వధించి గోమాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తుంటే, ఈ వ్యాపారంలో ఆయన పార్టీ వారే భాగస్థులుగా ఉన్నా కఠిన చర్యలకు పూనుకోని వ్యక్తి చంద్రబాబు. వివిధ ప్రాంతాల నుంచి దేశవాళీ గోసంపదను సమీకరించి తిరుమలలో గోశాలను ఏర్పాటు చేసి, స్వయంగా తన నివాసంలోనే గోవుల్ని పోషించిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఓ ఆలయ రథం కాలిపోతే పట్టించుకోని పాలకుడు చంద్రబాబు. అంతర్వేదిలో ఓ రథాన్ని ఎవరో దుండగులు తగలబెడితే, వెంటనే సరికొత్త రథాన్ని తయారు చేయించడమే కాక, ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐకి లేఖ రాసిన పారదర్శక పాలన జగన్‌ది. ఇలా చెప్పుకుంటూ పోతే హిందూ ధర్మం విషయంలో జగన్ చిత్తశుద్ధిపై డజన్‌కొద్దీగా ఉదాహరణలివ్వవచ్చు. చంద్రబాబు పోటీయే కాదు.

ఒక దేవుడిని విశ్వసించేవాడు, నమ్మేవాడు అందరు దేవుళ్లనూ ఆరాధిస్తాడు. ఇది ప్రాథమిక సూత్రం. అన్యమతస్థులెవరూ ఇతరుల ఆరాధనా స్థలాలపై దాడులు చేయరు. ఎక్కడో నూటికో కోటికో ఒక్కరుండే ఉన్మాదులు తప్ప! ఆకతాయిలు తప్ప! దొంగలు తప్ప!! ఇటువంటి వాళ్లు అన్ని చోట్లా, అన్ని మతాల్లో, అన్ని సమూహాల్లో ఉండవచ్చు. వాళ్లు చేసే చెదురుమదురు ఘటనల్ని గుదిగుచ్చి మతంపై దాడిగా ప్రచారం చేయడం దుర్మార్గమైన రాజకీయం. ప్రజల్ని రెచ్చగొట్టి లాభం పొందాలనే ఎత్తుగడ. రాజకీయ మనుగడ కోసం విసిరే ఆఖరి పాచిక. ఇటువంటి ఎత్తులకు ఆంధ్ర ప్రజలు పడిపోతారనుకోవడం అవివేకం.

అన్యమతస్థుల ఆలయ ప్రవేశానికి ఆంక్షలుండాలనీ, షరతులుండాలనీ, అన్య మతస్థులెవరూ అక్కడ పనిచేయకుండా చూస్తామనీ కూడా చంద్రబాబు చెప్పారు. ఇదేం గొప్ప విషయమా? సుప్రసిద్ధ షెహనాయి విద్వాంసుడు బిస్మిల్లా ఖాన్‌కు కాశీ విశ్వేశ్వరునితో ఉన్న అనుబంధం లోకానికి తెలిసిందే కదా! 'అమెరికాలో స్థిరపడితే జీవితాంతం సకల సౌకర్యాలు కల్పిస్తాన'ని ఓ సంపన్నుడు బిస్మిల్లా ఖాన్‌ను అడిగాడట! 'సరే, గంగానదిని, విశ్వనాథుడినీ కూడా ఇక్కడికి తేగలవా? అలా అయితే ఇక్కడే ఉంటా'నని చెప్పాడట! సిరిసంపదల కంటే విశ్వనాథుడే మిన్నగా ఆయన భావించాడు. మన తెలుగువాడు నాదస్వర బ్రహ్మ షేక్ చిన మౌలానాను శ్రీరంగం దేవస్థానం ఆస్థాన విద్వాంసుడిగా గౌరవించిన సంగతి మరిచిపోదామా? గంధర్వ గాయకుడు యేసుదాసు 'హరివరాసనం స్వామి విశ్వమోహనం' అని పాడుతుంటే తన్మయత్వానికి లోనుకాని హిందూ భక్తులుంటారా? గంగా – యమునా తెహజీబ్... భారతీయ సంస్కృతి. దాన్ని కాపాడుకోవడంలోనే దేశ పురోగతి దాగి ఉన్నది. దీన్ని ధ్వంసం చేయడానికి స్వయంగా పాలకులే ప్రయత్నిస్తే అది క్షమించరాని నేరమే అవుతుంది.

vardhelli1959@gmail.com

వికృత 'కాస్టింగ్ కౌచ్' క్రీడకు మూలం!

సినిమా రంగం అంటే సామాన్య ప్రజలకు అదొక రంగుల ప్రపంచం, కలల సౌధం. వెండితెరపై కనిపించే తారల వెలుగుల వెనుక ఎన్ని కన్నీళ్లు ఉన్నాయో, ఎన్ని అవమానాలు దాగి ఉన్నాయో బయటి ప్రపంచానికి ఎప్పుడూ ఒక మిస్టరీగానే ఉంటుంది. ప్రతిభ ఉంటే చాలు, ఆకాశమే హద్దుగా ఎదగవచ్చనే ప్రచారం ఈ పరిశ్రమలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటుంది. ఒక అగ్ర కథానాయకుడు మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో 'కాస్టింగ్ కౌచ్' అనే సంస్కృతే లేదనీ, నటీనటులు క్రమశిక్షణతో 'స్ట్రిక్ట్'గా ఉంటే ఎవరూ ఇబ్బంది పెట్టరనీ ఉద్బోధించారు. తన కుమార్తెను కూడా ఈ రంగంలోకి రావాలని ప్రోత్సహించానని ఆయన ఉదాహరించారు. అయితే, ఈ వ్యాఖ్యలపై క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా నటీమణుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. వెనుక అండదండలు ఉన్న వారసులకూ, ఏ అండా లేని సాధారణ యువతులకూ మధ్య ఉండే వ్యత్యాసాన్ని వారు ఎత్తిచూపారు. ప్రతిభ ఉన్నా 'కమిట్‌మెంట్', 'అడ్జస్ట్‌మెంట్' పేరుతో శారీరక లొంగుబాటు కోరడం ఇక్కడ నిత్యకృత్యమనీ, అది లేకుండా అవకాశాలు రావడం దాదాపు అసాధ్యమనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. 'స్ట్రిక్ట్'గా ఉండటం అంటే వచ్చిన అవకాశాన్ని వదులుకుని వెనక్కి వెళ్లిపోవడమే తప్ప మరో మార్గం లేదని వారు కుండబద్దలు కొట్టారు.

అసలు ఈ 'కాస్టింగ్ కౌచ్' అనే మాటకూ అర్థం ఏమిటి? 'కాస్టింగ్' అంటే సినిమా నిర్మాణంలో నటీనటులను, ఇతర సాంకేతిక నిపుణులను ఎంచుకునే ప్రక్రియ. 'కౌచ్' అంటే ఆ ఎంపిక సమయంలో చర్చలు జరిపే పెద్ద సోఫా. అది పడుకోవడానికి కూడా వీలుగా ఉంటుంది. అమెరికన్ భాషా శాస్త్రవేత్త బెంజమిన్ జిమ్మెర్‌మ్యాన్ వివరణ ప్రకారం, సినిమాలో అవకాశం ఇవ్వాలంటే పడక సుఖం కోరడం అనే వికృత ధోరణే ఈ పేరుతో పిలవబడుతోంది. పైకి మాత్రం చాలా మర్యాదగా 'కమిట్‌మెంట్' ఉండాలనీ, కొంత 'అడ్జస్ట్' కావాలనీ అంటుంటారు. ఇది 1910–1920 కాలంలో హాలీవుడ్, బ్రాడ్‌వే నాటక రంగాల్లోనే ప్రబలంగా ఉండేదని చరిత్ర చెబుతోంది. నిర్ణయాత్మక స్థానాల్లో ఉన్న వ్యక్తులు తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసే ఈ దోపిడీకి 'కాస్టింగ్ కౌచ్' అనే పేరు స్థిరపడిపోయింది.

సినిమా రంగంలోని ఈ అనారోగ్యకర ధోరణులను, దానిపట్ల ఉన్న ఆకర్షణ గురించి 80 ఏళ్లనాడే చలం, తన 'సినిమా జ్వరం' అనే వ్యాసంలో సినిమా జాడ్యం ముసలివాళ్ల దగ్గిర్నించీ పసిపిల్లల దాకా గట్టిగా పట్టుకుందనీ, ఇది మరింతగా విస్తరించబోతోందనీ

జోస్యం చెప్పారు. పూర్వం యోగుల కటాక్షం కోసం శిష్యులు వేచి చూసినట్లు, నేటి యువతీ యువకులు ఒక్క అవకాశం కోసం దర్శకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సేవ చేస్తున్నారని ఆయన విమర్శించారు. సినిమా రంగం అత్యంత పవిత్రమైనదనీ, ఇక్కడ శీలానికి భయం లేదనీ చెప్పే దొంగ రాతలు ప్రజలను వంచించడమేనని చలం ఘాటుగా స్పందించారు. 'అడవిలో పాములు, పులులు ఉన్నాయని హెచ్చరించడం న్యాయం. జాగ్రత్తగా వెళ్ళు అనడం ధర్మం. కానీ పులిని బ్రహ్మస్వరూపంగా భావించమని, అడవిలో ఏమీ లేవని చెప్పి పంపడం ఘాతుకం' అని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవాలను దాచిపెట్టి అబద్ధపు పేర్లతో లోకాన్ని మోసం చేయడం వల్లే సగం సమస్యలు పుడుతున్నాయని ఆయన ఆనాడే స్పష్టం చేశారు.

హిందీ నుంచి తెలుగు దాకా...

ఈ జబ్బు కేవలం మన ప్రాంతానికే పరిమితం కాదు. హాలీవుడ్ చరిత్రకారుడు కారీ రిక్కే రాసిన దాని ప్రకారం... ఆనాటి సుప్రసిద్ధ నటి మార్లిన్ మన్రో హాలీవుడ్‌ను ఒక 'కిక్కిరిసిన వేశ్యావాటిక'గా అభివర్ణించింది. హారీ కోహ్న్ వంటి బడా నిర్మాతలు నటీమణులను పడక గదిలో పరీక్షించకుండా అవకాశాలు ఇచ్చేవారు కాదని ప్రతీతి. హాలీవుడ్‌లో ఈ జాడ్యంపై 2018–2020 కాలంలో ప్రపంచవ్యాప్తంగా 'మీ టూ' ఉద్యమం పెల్లుబికింది. తెలుగు చిత్రసీమలో కూడా 2017లో ఫిలింనగర్ సాక్షిగా ఒక నటి చేసిన అర్ధనగ్న నిరసన ప్రదర్శన పరిశ్రమలో పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనల తర్వాత వాస్తవాలను తేల్చడానికి, ఇటువంటి దుర్మార్గాలు జరగకుండా చూడటానికి కొన్ని కమిటీలు ఏర్పాటైనట్లు వార్తలు వచ్చినా, ఆశించిన మార్పు మాత్రం అగుపించలేదు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దకుండా కేవలం కమిటీలు వేయడం వల్ల ప్రయోజనం ఉండదని కాలం నిరూపించింది.

సినిమా అనే విచిత్రమైన సరుకును తయారుచేసే పెట్టుబడిదారీ విధానంలోనే ఈ దోపిడీ మూలాలు ఉన్నాయి. సినిమాల ప్రారంభం నుండి స్త్రీ దేహాన్ని కేవలం ఒక భోగ వస్తువుగా, సెక్స్ సింబల్‌గా చూపే ధోరణి పెరిగింది. మహిళలను కేవలం లాభాలు తెచ్చిపెట్టే సరుకులుగా ('కమోడిఫికేషన్') మార్చే ఈ వ్యవస్థలో మార్పు రానంత కాలం ఎన్ని నిరసనలు తెలిపినా ఫలితం శూన్యం. చలం తన వ్యాసంలో చెప్పినట్లు, స్టూడియోలు, దర్శకులు ఉన్నతమైన ఆశయాలు, ప్రజల మీద ప్రేమ గలవారైతే తప్ప పరిస్థితులు మారవు. సినిమా అంటే కేవలం వ్యాపారం కాదు, అదొక కళ అనీ, అందులో పనిచేసే వారు మనుషులనీ గుర్తించినప్పుడే ఈ 'కాస్టింగ్ కౌచ్' అనే వికృత క్రీడకు ముగింపు లభిస్తుంది.

– బి.ఆర్. బాపూజీ
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్

చరితను మార్చిన వనిత

వైజ్ఞానిక వేగుచుక్కలు-37

భారత దేశంలో ఇంజినీరింగ్ విజ్ఞాన చరిత్రలో ఓ ప్రముఖమైన వ్యక్తి శకుంతలా భగత్. అప్పటివరకు పురుషుల రాజ్యంగా సాగుతున్న ఇంజినీరింగ్ విజ్ఞానశాస్త్ర శాఖలో ఆమె ప్రవేశించడమే కాదు; వంతెనల నిర్మాణంలో నేటికీ కీలకంగా నిలిచివున్న యూనిషియర్ కనెక్టర్, క్వాడ్రికాన్ మాడ్యులర్ స్టీల్ బ్రిడ్జి వంటి వాటిని తొలిసారి రూపొందించి పలు దేశాలలో 11 పేటెంట్లు సాధించిన ధీశాలి. మహిళగా సివిల్ ఇంజినీరింగ్‌లో 1953లో పట్టా పొందడమే కాకుండా, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో మాస్టర్స్ డిగ్రీని సాధించారు. బొంబాయి ఐ.ఐ.టి.లో సివిల్ ఇంజినీరింగ్ – హెవీ స్ట్రక్చర్స్ ల్యాబ్ హెడ్‌గా చరిత్రాత్మక కృషి చేశారు.

భారతదేశంలో ఆధునిక కాలంలో వంతెనల నిర్మాణానికి కీలకమైన వ్యక్తిగా పరిగణించే 'బడే ఎస్.బి. జోషి' కుమార్తె ఈమె. 1933 ఫిబ్రవరి 6న బొంబాయిలో జన్మించారు. తండ్రి ప్రభావంతో సివిల్ ఇంజినీరింగ్ రంగాన్ని ఎంచుకున్నారు. బొంబాయి ఐ.ఐ.టి.లో సివిల్ ఇంజినీరింగ్ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి హెవీ స్ట్రక్చర్స్ లేబరేటరీ అధిపతిగా కొనసాగారు. ఈ సమయంలోనే వంతెనల నిర్మాణానికి ఎంతో ముఖ్యమైన 'యూనిషియర్ కనెక్టర్' రూపొందించారు. దీనిని ప్రీకాస్ట్ కాంక్రీట్ నిర్మాణాలలో రెండు కాంక్రీట్ భాగాలను కలిపి ఉంచడానికి ఉపయోగిస్తారు. ఖర్చు, నిర్మాణ సమయం తగ్గించడమే కాకుండా; మెరుగైన నాణ్యత, తద్వారా భద్రతను కూడా పెంచారు. తర్వాత దశలో క్వాడ్రికాన్ మాడ్యులర్ స్టీల్ బ్రిడ్జిని రూపొందించి మరింత సులభతరం చేశారు. ఖర్చు తక్కువ,



శకుంతలా భగత్

బరువు తక్కువ, నిర్మాణ వేగం ఎక్కువ. విపత్తు నిర్వహణ ఇంకా రక్షణ సంబంధించిన వంతెనల నిర్మాణాలతో పాటు గ్రామీణ, గిరిజన గూడాల నిర్మాణాలలో దీనిని విరివిగా ఉపయోగిస్తారు. అవసరమైతే ఈ బ్రిడ్జిలను ముందే తయారు చేసుకొని తీసుకువెళ్లి అక్కడ బిగించడం కూడా పరిపాటి.

మెకానికల్ ఇంజినీర్ అనిరుధ్ శివప్రసాద్ భగత్‌ను శకుంతల ఇష్టపడి 1957లో పెళ్లి చేసుకున్నారు. 1970లో భర్తతో కలిసి 'భగత్ ఇంజినీరింగ్ అండ్ క్వాడ్రికాన్ ప్రైవేట్ లిమిటెడ్'ను స్థాపించి పెద్ద ఎత్తున వంతెనల నిర్మాణంలోకి దిగారు. 2012 అక్టోబర్ 14న శకుంతలా భగత్ 79వ ఏట కన్నుమూసినా; 'స్టెమ్'గా పిలువబడే సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ విభాగాల్లో మహిళలు రాణించరనే మాట కేవలం అపప్రథ అని అప్పట్లోనే రుజువు చేసి చూపించారు.

– డా॥ నాగసూరి వేణుగోపాల్ । ఆకాశవాణి మాజీ ఉన్నతాధికారి

క్లుప్తంగా...

రాష్ట్రవ్యాప్తంగా 'సపోర్ట్ పర్సన్స్' నియామకం

సాక్షి, అమరావతి: లైంగిక వేధింపులకు గురైన బాలలకు అండగా నిలవడంతో పాటు న్యాయ పరమైన సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆంధ్రప్రదేశ్ బాలల సంక్షేమం, వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకుడు ఎం.వేణుగోపాల్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోక్సో చట్టం -2012 సెక్షన్ 39 ప్రకారం. కేసు విచారణకు ముందు, విచారణ సమయంలో బాధితులకు మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ ఇచ్చేందుకు 'సపోర్ట్ పర్సన్స్'ను నియమించనున్నట్లు తెలిపారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఈ నియామకాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 28 మంది సపోర్ట్ పర్సన్స్‌ను నియమిస్తారని తెలిపారు.

కొండవీడు ఫెస్ట్ ప్రారంభం

ఉత్సవాలను ప్రారంభిస్తున్న పెమ్మసాని

యడ్లపాడు: ప్రభుత్వం వద్ద నిధులు లేవని, ప్రైవేటు భాగస్వామ్యంతో టూరిజం అభివృద్ధికి తోడ్పాటు ఇస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పల్నాడు జిల్లా కొండవీడులో శనివారం కొండవీడు కోట ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కొండవీడు ఫెస్ట్–2026 పేరిట నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ప్రారంభించారు. ముందుగా కొత్తపాలెం వాసులు ఘాట్‌రోడ్డుకు వెళ్లే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన అరకు కాఫీ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. కొండపై స్వాగత ద్వారం వద్ద కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, మంత్రి ఆనం, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కోటలోకి ప్రవేశించి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. కొండపై ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. ముందుగా నరసరావుపేట, యడ్లపాడు ప్రాంతాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అసత్య ప్రచారాలు చేయొద్దు

కోవూరులో బాలిక మృతిపై డీఎస్పీ శ్రీనివాసరావు

నెల్లూరు (క్రైమ్): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులో మైనర్ బాలిక మృతిపై అసత్య ప్రచారాలు చేయొద్దని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 12 ఏళ్ల బాలికను ఇద్దరు మైనర్ బాలురు తీసుకెళ్లి గుర్తు తెలియని ద్రవం తాగించినట్లు బాలిక తల్లి ఫిర్యాదు చేయగా, కోవూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. బాలిక చికిత్స పొందుతూ ఈ నెల 6న మృతి చెందిందని తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు బాలురను అదుపులోకి తీసుకుని జువైనల్ హోమ్‌కు పంపామని చెప్పారు. మెడికల్ రిపోర్టు, పోస్టుమార్టం నివేదిక, ఆర్ఎస్ఎల్ రిపోర్టు రావాల్సి ఉందన్నారు. బాలికపై గ్యాంగ్ రేప్ జరిగినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమన్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి వార్త ప్రచురించిందనే కారణంతో బాలిక తాత ఫిర్యాదు మేరకు కోవూరు పోలీసులు 'సాక్షి' ఎడిటర్‌పై కేసు నమోదు చేశారు. ఇద్దరు 'సాక్షి' రిపోర్టర్లకు నోటీసులు ఇచ్చారు.

15 ఎకరాల్లో అరటి పంట తొలగింపు

- గిట్టుబాటు కాని ధర
- ప్రభుత్వం నుంచి సాయం కరువు

కృష్ణగిరి: కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలంలోని బాపనదొడ్డి, కోయిలకొండ, కర్లకుంట గ్రామాల్లో రెండేళ్లుగా 50కి పైగా ఎకరాల్లో రైతులు అరటి పంట సాగు చేశారు. ఎకరాకు లక్ష వరకూ ఖర్చు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంట కాపు వచ్చే సరికి గిట్టుబాటు ధర, మార్కెట్ సౌకర్యం లేక వారు ఆందోళన చెందుతున్నారు. రెండేళ్ల కిందట టన్ను రూ.25వేల వరకు పలికిన ధర గత ఏడాది, ఈ ఏడాది అమాంతం పడిపోయింది. మార్కెటింగ్ సౌకర్యం లేక వ్యాపారులు కన్నెత్తి కూడా చూడటం లేదని రైతులు వాపోతున్నారు. నాణ్యమైన గెలలు టన్ను రూ.12వేల నుంచి రూ.15వేల వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో చేసేది లేక పంటను తొలగిస్తున్నారు. బాపనదొడ్డి గ్రామంలోని కృష్ణతో పాటు మద్దయ్య, తిమ్మయ్య, వెంకటస్వామి తదితర రైతులు దాదాపుగా 15 ఎకరాల్లోని పంటను ట్రాక్టర్ సీడర్‌తో తొలగించారు.

పుడమి విషమెక్కుతోంది

- పోషకాల లోపంతో నిస్సారమవుతున్న నేలలు
- ఏటా పెరుగుతున్న సల్ఫర్, జింక్, ఇనుము, మెగ్నీషియం లోపం
- నేలల్లో సగానికి పైగా క్షీణించిన సేంద్రియ కర్బనం
- సూక్ష్మ పోషకాలు అందించడంలో విఫలమవుతున్న ప్రభుత్వాలు
- టాప్-10లో తెలుగు రాష్ట్రాలు ఉండడం ఆందోళనకరం
- ఐసీఆర్ఐఈఆర్ అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు
- హీలింగ్ సాయిల్స్ ఇన్ ఇండియా నివేదికలో వెల్లడి

సాక్షి, అమరావతి: నేలతల్లి నిస్సారమైపోతోంది.. సూక్ష్మపోషకాల లోపంతో.. క్షీణిస్తున్న సేంద్రియ కర్బనంతో భూసారం పూర్తిగా దెబ్బతింటోంది. దేశమంతటా కనిపిస్తోన్న ఈ ప్రభావం వ్యవసాయ పంటల సాగుపైనే కాదు.. ప్రజారోగ్యానికి పెనుముప్పుగా మారబోతుందని ఇండియన్ కౌన్సిల్‌ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్(ఐసీఆర్ఐఈఆర్) ఆందోళన వ్యక్తం చేసింది. జనవరి 27వ తేదీన విడుదల చేసిన హీలింగ్ సాయిల్స్ ఇన్ ఇండియా నివేదికలో పలు ఆసక్తికరమైన అంశాలను వెల్లడించింది.

ఆహారంలో కొరవడుతున్న పోషకాలు

దేశవ్యాప్తంగా 34.59 కోట్ల ఎకరాల భూములు సాగులో ఉన్నాయి. ఇది దేశభౌగోళిక విస్తీర్ణంలో 42 శాతంగా ఉంది. ఇందులో 50 శాతం వర్షాధారం కాగా, మిగిలిన 50 శాతం భూములు కాలువలు, బోర్లు, వివిధ పద్ధతుల ద్వారా సాగునీటి వనరులపై ఆధారపడి సాగవుతున్నాయి. మరో 3.20 కోట్ల ఎకరాల సాగు యోగ్యమైన భూములు అందుబాటులో ఉన్నాయి. సాగు భూముల్లో ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తుండడంతో నేలల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటోందని ఐసీఆర్ఐఈఆర్ నివేదిక తేల్చింది. అందులో సల్ఫర్, జింక్, ఇనుము, మెగ్నీషియం వంటి సూక్ష్మపోషక లోపాలు ఏటా పెరగడంతో పాటు సేంద్రియ కర్బనాలు క్షీణించిపోతున్నాయని.. ఈ కారణంగా ఆహారధాన్యాల ఉత్పత్తి రికార్డుస్థాయిలో ఉన్నప్పటికీ, ఆహారంలో ఉండాల్సిన పోషకాలు దారుణంగా పడిపోతున్నాయని నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. దీన్నే 'అదృశ్య ఆకలి'(హిడెన్ హంగర్) అని పిలుస్తారని పేర్కొంది.

తెలుగు రాష్ట్రాల్లో 0.5 శాతం కంటే తక్కువగా..

2009–10లో 4.3:2:1గా ఉన్న ఎన్‌పీకే నిష్పత్తి, 2024–25 నాటికి 10.9:4.4:1కి పడిపోయింది. సేంద్రియ కర్బనమైతే(ఓసీ) సగానికి పడిపోయింది. ఆరోగ్యకరమైన నేలల్లో కనీసం 1.5 శాతంగా ఉండాల్సిన సేంద్రియ కర్బనం దేశంలోని 75 శాతం రాష్ట్రాల్లో 0.75 శాతం కంటే తక్కువగా ఉంది. కొన్ని చోట్ల 0.5 శాతం కంటే తక్కువకు పడిపోయింది. ఈ కారణంగా ఏటా సుమారు 5.3 బిలియన్ టన్నుల పైపొర మట్టిని భూమి కోల్పోతుంది. 2024–25లో దేశవ్యాప్తంగా నిర్వహించిన భూసార పరీక్షల్లో నాలుగింట మూడొంతుల నేలల్లో సేంద్రియ కర్బనం క్షీణించిందని, దక్షిణాది రాష్ట్రాల్లో సల్ఫర్, జింక్ లోపాలు అధికంగా ఉన్నట్టుగా గుర్తించారు. సూక్ష్మ పోషకాల్లో కీలకమైన జింక్ లోపం అత్యధికంగా బీహార్ రాష్ట్రంలో 67 శాతం ఉంటే.. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌లో 55 శాతం, రాజస్థాన్‌లో 50 శాతంగా ఉంది. మన ఆంధ్రప్రదేశ్‌లో 32 శాతం జింక్ లోపం ఉన్నట్టుగా గుర్తించారు. సేంద్రియకర్బనం 0.5 శాతం కంటే తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో హర్యాన, పంజాబ్, రాజస్థాన్ ఉన్నాయి. ఈ జాబితాలో నాలుగో స్థానంలో తెలంగాణ, 8వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొటాషియం వంటి ఇతర పోషకాల వాడకం 80 శాతం కంటే తక్కువగా ఉన్నట్టుగా గుర్తించారు.

ఎరువుల సబ్సిడీ విధానాలే కారణం

ఎరువుల సబ్సిడీ విధానాలే ఇందుకు ప్రధాన కారణమని తేల్చింది. నైట్రోజన్ (యూరియా)కు ఇస్తున్న సబ్సిడీ సూక్ష్మపోషకాలు, మిశ్రమ ఎరువులకు ఇవ్వడం లేదు. యూరియాపై 85–90 శాతం సబ్సిడీ ఇస్తుండగా, ఫాస్పరస్, పొటాషియం ఎరువులపై నామమాత్రంగానే సబ్సిడీలు ఇస్తున్నారు. దీనివల్ల మెజార్టీ రైతులు తక్కువ ధరకు లభించే యూరియాపై ఆధారపడే పంటలు సాగు చేస్తున్నారు. వాడిన నైట్రోజన్‌లో కేవలం 35–40 శాతం మాత్రమే మొక్కలకు అందుతోంది. మిగిలింది భూగర్భ జలాల్లో కలిసి 'నైట్రేట్' కాలుష్యానికి దారితీస్తోంది. ఫలితంగా నేలల్లో ఉండాల్సిన ఎన్‌పీకే (నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం) నిష్పత్తి దెబ్బతింటోంది.

పరిష్కార మార్గాలివే..

- ఏటా వ్యవసాయ సీజన్‌కు ముందుగానే మట్టి నమూనాలు సేకరించి, భూసార పరీక్షల ద్వారా కేవలం రసాయన పరీక్షలే కాకుండా, నేల భౌతిక, జీవసంబంధమైన లక్షణాలను కూడా పరీక్షించాలి.
- ప్రతి రైతుకు సాయిల్ హెల్త్‌కార్డులు ఇవ్వడంతో పాటు ఏ భూమిలో ఏ పోషక లోపాలు ఉన్నాయో గుర్తించి సూక్ష్మ పోషకాలను సబ్సిడీపై అందించాలి.
- సబ్సిడీ విధానంలో మార్పులు తీసుకురావాలి. సమతుల్య ఎరువుల వాడకం ద్వారా అన్ని రకాల పోషకాలు నేలకు అందేలా చూడాలి.
- బయో-ఫర్టిలైజర్స్ (జీవ ఎరువులు), రీజనరేటివ్ ఫార్మింగ్ (పునరుత్పాదక వ్యవసాయం), పోషకాలు అధికంగా ఉండే పంట రకాలను ప్రోత్సహించాలి.
- జీలుగ, జనుము, వంటి పంటలను సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బనాన్ని పెంచాలి.
- రసాయన ఎరువులతో పాటు పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, బయో ఫర్టిలైజర్స్ వాడకం ద్వారా సమీకృత పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలి.
- రైతులకు నేల ఆరోగ్యంపై శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి.

పెట్రోల్ పోసి యువకుడి హత్య

మద్యం మత్తులో గొడవపడ్డ యువకులు

సుహేబ్(ఫైల్)

హిందూపురం: శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం నింకంపల్లి సమీపంలోని శ్మశాన వాటిక వద్ద సుహేబ్(25) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నింకంపల్లి సమీపంలోని పాడుబడిన బావి నుంచి దుర్వాసన రావడంతో శనివారం సమీప ప్రాంతాల వారు వెళ్లి చూశారు. కాలిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గమనించి టూటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని వెలికి తీయించి విచారణ చేపట్టారు. హతుడు హిందూపురం పట్టణం సమీపంలోని హస్నాబాద్‌కు చెందిన సుహేబ్‌గా గుర్తించి..తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. రెండు, మూడు రోజుల కిందట కొందరు యువకులు మద్యం మత్తులో గొడవపడి సుహేబ్‌ను గొంతుకోసి హత్య చేసి మృతదేహాన్ని పాడుబడిన బావిలో పడేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు పోలీసులు భావిస్తున్నారు. టూటౌన్ పోలీసులు అనుమానితులైన యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

'వీబీ జీ రామ్ జీ' చట్టం రద్దుకు తీర్మానం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి: గ్రామీణ పేదల 'ఉపాధి'ని దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్–గ్రామీణ(వీబీ జీ రామ్ జీ) చట్టాన్ని రద్దు చేయాలంటూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

కన్నుల పండువగా శిడిబండి ఉత్సవం

కృష్ణాజిల్లా ఉయ్యూరులోని శ్రీకనక చింతయ్య సమేత వీరమ్మతల్లి తిరునాళ్లలో 11వ రోజు నిర్వహించే ప్రధాన ఘట్టం శిడి బండి ఉత్సవం. శనివారం రాత్రి ప్రత్యేకంగా తయారు చేసిన శిడి బండికి భక్తులు పసుపు నీరు ఓరబోసి గుమ్మడికాయలు కట్టి పూజలు చేశారు. భక్తుల కోలాహలం నడుమ శిడి బండిని ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయం ఎదుట నిలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్త జనం శిడిబండి ఉత్సవాన్ని కనులారా వీక్షించారు. శిడిపై అరటిపండ్లు విసురుతూ భక్తిపారవశ్యం చెందారు. – ఉయ్యూరు

రెడ్‌బుక్ రాజ్యాంగానికి అధికారులే బలి

నెల్లూరు జైల్లో పిన్నెల్లి సోదరులను కలిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి, కాటసాని

జైల్లో పిన్నెల్లి సోదరులను పరామర్శించి బయటకు వస్తున్న చెవిరెడ్డి, కాటసాని

నెల్లూరురూరల్: 'కూటమి నేతల రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అధికారులు ఎగిరెగిరి పడుతున్నారు. మూడేళ్ల తర్వాత ఈ నాయకులు ఎక్కడుంటారో తెలియదు. బలయ్యేది తామేనని గుర్తుంచుకుని అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి' అని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. అధికారులు టీడీపీ నేతల్లాగా వ్యవహరిస్తున్నారని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చెప్పారు. అన్యాయంగా ఇరికించిన అక్రమ కేసులో అరెస్టయి నెల్లూరు జైల్లో రిమాండ్‌లో ఉన్న పిన్నెల్లి సోదరులతో వారు శనివారం ములాఖత్ అయ్యారు. అనంతరం చెవిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నియంతలాగా పరిపాలిస్తూ అక్రమ కేసులు, అరెస్టులకు తెగబడుతోందని చెప్పారు. కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటుకు చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు. పిన్నెల్లి సోదరులకు స్పెషల్ కేటగిరీ సదుపాయాలు కల్పించాలని కోర్టు చెప్పినా జైలు అధికారులు కనీస సౌకర్యాలు కూడా కల్పించటంలేదని చెప్పారు. తప్పుచేస్తున్న అధికారులు తర్వాత పశ్చాత్తాపపడినా ఉపయోగం లేదని హెచ్చరించారు. కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలను ఆ పార్టీవాళ్లే చంపితే.. పిన్నెల్లి సోదరులపై అక్రమంగా కేసులు బనాయించారని చెప్పారు. పిన్నెల్లి సోదరులను ఇబ్బంది పెడుతున్న అధికారులపై తమ ప్రభుత్వం వచ్చిన తరువాత చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నూతన కౌలు చట్టం తేవాలి.. లేదంటే ఉద్యమిస్తాం

ఏపీ కౌలు రైతుల సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నూతన కౌలు చట్టం తేవాలని.. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏపీ కౌలు రైతుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.కాటమయ్య, పి.జమలయ్య శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికలప్పుడు కౌలు రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయలేదని మండిపడ్డారు. ఏటా రూ.20 వేలు చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అమలు చేసిన ఉచిత పంట బీమాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు.

నేటి నుంచి శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం టెంపుల్: శ్రీశైలంలో ఆదివారం నుంచి 11 రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఉదయం 9 గంటలకు యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవ క్రతువులు ప్రారంభమవుతాయి. సాయంత్రం ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం తరపున స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పిస్తారు. ప్రతిరోజు భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు వాహనసేవలు నిర్వహిస్తారు. 15న మహా శివరాత్రి రోజున ప్రభోత్సవం, నందివాహన సేవ, రాత్రి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ, కల్యాణోత్సవం చేస్తారు. 16న స్వామి అమ్మవార్లకు రథోత్సవం, తెప్పోత్సవం, 17న పూర్ణాహుతి, ధ్వజావరోహణం, 18న అశ్వ వాహనసేవ, శయనోత్సవం, ఏకాంత సేవను నిర్వహిస్తారు.



ఆలయం వెలుపల జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి, జస్టిస్ హరిహరనాథ శర్మ

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

తిరుమల శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి, జస్టిస్ హరిహరనాథ శర్మ శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. – తిరుమల

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

తిరుపతమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ఎన్టీఆర్‌జిల్లా పెనుగంచిప్రోలులోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం ఈవో అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. – పెనుగంచిప్రోలు

టీడీపీ కార్యకర్త చేతిలో దివ్యాంగుడి దారుణ హత్య

- ఇంటికి వెళ్తున్న దివ్యాంగుడు ప్రసన్నకుమార్‌పై కట్టెతో విచక్షణారహితంగా దాడి
- అధిక రక్తస్రావమై అక్కడికక్కడే మృతి
- శ్రీసత్యసాయి జిల్లా ఎం.రాయాపురంలో దారుణం



మృతుడు ప్రసన్నకుమార్

నిందితుడు నాగరాజప్ప

రొళ్ల: రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వంలో హత్యల పరంపర కొనసాగుతోంది. తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో ఓ దివ్యాంగుడిని టీడీపీ కార్యకర్త నాగరాజప్ప పట్టపగలే దారుణంగా హత్య చేశాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. రొళ్ల మండలం ఎం.రాయాపురం గ్రామానికి చెందిన వీరశైవలింగాయత భద్రమ్మ, తిప్పేస్వామి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. దివ్యాంగుడైన పెద్ద కుమారుడు ప్రసన్నకుమార్(40) గ్రామంలోనే తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్నాడు. ఇతను గ్రామస్తులతో కలివిడిగా ఉండేవాడు. రెండో కుమారుడు ప్రభాకర్ ఉపాధి నిమిత్తం బెంగళూరుకు వలస వెళ్లాడు. కుమార్తెకు వివాహమైంది. ప్రసన్న కుమార్‌పై టీడీపీ కార్యకర్త నాగరాజప్ప ఓ విషయమై కక్షపెంచుకున్నాడు. శనివారం సాయంత్రం గ్రామంలోని అశ్వర్థకట్ట వద్ద నుంచి ఇంటికి వెళ్తున్న ప్రసన్నకుమార్‌ను టీడీపీ కార్యకర్త నాగరాజప్ప దారి మధ్యలో అటకాయించి.. కట్టెతో తలపై విచక్షణారహితంగా కొట్టాడు. అధిక రక్తస్రావం కావడంతో ప్రసన్నకుమార్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. హత్య విషయం తెలిసిన వెంటనే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో ఎం.రాయాపురానికి చేరుకున్నారు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే గ్రామంలో హత్య జరగడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఎస్ఐ గౌతమి సిబ్బందితో కలసి ఘటనా స్థలాన్ని పరిశీలించి టీడీపీ కార్యకర్త నాగరాజప్పను అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో చాలామందితో వివాదాలు పెట్టుకున్నట్లు సమాచారం. ప్రసన్నకుమార్‌కు భార్య దీపికతో పాటు కుమార్తెలు సించన, వర్షిణి, కుమారుడు తరుణ్ ఉన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉడకని ఇడ్లీ, నిల్వ చట్నీ..

89 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

- రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో 70 మందికి చికిత్స
- ఒకే మంచంపై నలుగురైదుగురికి సెలైన్లు
- ఆశ్రమ పాఠశాలల్లో మరణమృదంగం మోగుతున్నా.. తీరు మారని బాబు సర్కారు
- గిరిజన విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం

ఒకే మంచంపై చికిత్స పొందుతున్న విద్యార్థులు

రంపచోడవరం: ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అనారోగ్యం బారిన పడి విద్యార్థులు మరణిస్తున్న ఘటనలు వరుసగా జరుగుతున్నా.. చంద్రబాబు సర్కారులో చలనం కనపడడం లేదు. గిరిజన చిన్నారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూనే ఉంది. పర్యవసానంగా తాజాగా పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శనివారం ఉదయం ఉడకని ఇడ్లీ, నిల్వ శనగపిండి చట్నీ తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో మొత్తం 277 మంది విద్యార్థులు ఉండగా వారిలో 89 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 70 మంది రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో 18 మంది మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్నారు. బొరగ బుజ్జిబాబుదొర అనే విద్యార్థి వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడడంతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆస్పత్రిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. చంద్రబాబు ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం గురించి శ్రద్ధ పెట్టడం లేదని ధ్వజమెత్తారు. ఇప్పటికే ఏజెన్సీ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు అనేక మంది అనారోగ్య కారణాలతో మరణించినా సర్కారులో చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఐటీడీఏ పీఓ స్మరణ్‌రాజ్‌తో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇదిలా ఉంటే రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో బెడ్లు సరిపోక ఒకే మంచంపై నలుగురైదుగురిని కూర్చోబెట్టి సెలైన్లు ఎక్కించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మధ్యంతర ఒప్పందానికి సై

వాణిజ్యంపై భారత్, అమెరికాల మధ్య ఫ్రేమ్‌వర్క్ ఖరారు

ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఫైల్)

భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు 18 శాతానికి తగ్గిస్తామన్న అమెరికా

- 25 శాతం ప్రతీకార సుంకాలు రద్దు.. వెంటనే అమల్లోకి
- కార్యనిర్వాహక ఉత్తర్వులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం
- రష్యా నుంచి మళ్లీ చమురు కొంటే సుంకాల మోత తప్పదని స్పష్టీకరణ
- మధ్యంతర ఒప్పందంలో భాగంగా పలు ఉత్పత్తులపై టారిఫ్‌లు రద్దు లేదా తగ్గింపు
- 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్‌లో భారత ఎగుమతిదారులకు ప్రవేశం
- భారత పారిశ్రామికవర్గాలు, ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులకు ప్రయోజనం
- ఒప్పందాన్ని చాలా వేగంగా అమల్లోకి తీసుకొస్తామన్న భారత్, అమెరికా

వాషింగ్టన్/న్యూఢిల్లీ: భారత్, అమెరికా మధ్య పూర్తిస్థాయి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా మరో ముందడుగు పడింది. ఇరుదేశాల పారిశ్రామి కవర్గాలు, ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులకు తీపి కబురు అందింది. భారత్, అమెరికాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేసుకున్నాయి. ఈ మేరకు ఇరుదేశాలు శనివారం ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. ప్రస్తుతం భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు వసూలు చేస్తుండగా.. మధ్యంతర ఒప్పందంలో భాగంగా వాటిని 18 శాతానికి తగ్గించినట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు గత ఏడాది ఆగస్టులో విధించిన 25 శాతం అదనపు సుంకాలను రద్దు చేసినట్లు వెల్లడించింది. సంబంధిత కార్యనిర్వాహక ఉత్తర్వులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. 25 శాతం అదనపు సుంకాలను శనివారం నుంచే రద్దు చేస్తున్నట్లు అమెరికా తేల్చిచెప్పింది. రష్యా నుంచి చమురు కొనడం ఆపేసి, అమెరికా నుంచి ఇంధన ఉత్పత్తులను భారత్ కొంటుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ప్రస్తావించారు. రాబోయే పదేళ్లలో అమెరికాతో రక్షణ సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి ఫ్రేమ్‌వర్క్‌కు కట్టుబడి ఉంటామని భారత్ అంగీకరించిందని పేర్కొన్నారు.

వచ్చే నెలలో సంతకాలు!

ఒప్పందంలో భాగంగా పలు ఉత్పత్తులు, వస్తువులపై సుంకాలు రద్దు చేయడం లేదా తగ్గించడం జరిగినట్లు ఉమ్మడి ప్రకటనలో ఇరుదేశాలు పేర్కొన్నాయి. తద్వారా రెండు దేశాల నడుమ ద్వైపాక్షిక వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని, పరిశ్రమలకు, ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలియజేశాయి. ఇది పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే, ఉమ్మడిగా ప్రయోజనం పొందే ఒప్పందమని అభివర్ణించాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఇది తొలిదశ అని ఉద్ఘాటించాయి. పూర్తిస్థాయి ఒప్పందంపై చర్చలను మరింత వేగవంతం చేస్తామని తెలిపాయి. మధ్యంతర ఒప్పందం వల్ల అమెరికాలో 30 ట్రిలియన్ డాలర్ల విలువైన మార్కెట్ భారత ఎగుమతిదారులకు అందుబాటులోకి వస్తుందని భారత ప్రభుత్వం ఆశాభావం వ్యక్తంచేసింది. మధ్యంతర ఒప్పందంపై వచ్చే నెల రెండో వారంలో సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. ఈ ఒప్పందాన్ని చాలా వేగంగా అమల్లోకి తీసుకొస్తామని భారత్, అమెరికా ప్రకటించాయి.

భారత్, రష్యాల చమురు వాణిజ్యంపై నిఘా

అమెరికా ఆహార, వ్యవసాయ ఉత్పత్తులతోపాటు కొన్ని రకాల పారిశ్రామిక ఉత్పత్తులు, వస్తువులపై సుంకాలను రద్దు చేశామని, మరికొన్నింటిపై తగ్గించామని భారత ప్రభుత్వం వెల్లడించింది. పశువుల దాణాగా ఉపయోగించే ఎర్రజొన్నలు, ట్రీ నట్స్, శుద్ధి చేసిన పండ్లు, సోయాబీన్ ఆయిల్, వైన్, స్పిరిట్స్, మద్యం తయారీలో వాడే ధాన్యాల వంటివి ఇందులో ఉన్నట్లు పేర్కొంది. అమెరికా నుంచి వచ్చే ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధన ఉత్పత్తులు, ఎయిర్‌క్రాఫ్టులు, విమాన విడిభాగాలు, అరుదైన లోహాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోబోతున్నట్లు స్పష్టంచేసింది. రష్యా నుంచి ప్రత్యక్ష లేదా పరోక్ష చమురు దిగుమతులను భారత్ నిలిపివేస్తుందని తాము ఆశిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. ఒకవేళ రష్యా నుంచి ఎప్పటిలాగే చమురు కొంటున్నట్లు తేలితే భారత్‌పై మరోసారి 25 శాతం అదనపు సుంకాలు విధించడంతోపాటు మరికొన్ని ఆంక్షలు ఉంటాయని కార్యనిర్వాహక ఉత్తర్వులో తేల్చి చెప్పడం గమనార్హం. భారత్, రష్యాల మధ్య చమురు వాణిజ్యంపై నిఘా వేస్తామని అమెరికా సర్కార్ వెల్లడించింది.

అతిపెద్ద మార్కెట్ అమెరికా

మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంబాసిడర్ జెమీసన్ గ్రీర్ హర్షం వ్యక్తంచేశారు. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య బంధం మరింత బలపడుతుందని చెప్పారు. అమెరికా ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని, దానివల్ల తమ పరిశ్రమలు, కార్మికులకు మేలు జరుగుతుందని చెప్పారు. భారత్‌తో ఈ ఒప్పందం విషయంలో ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఇండియాపై 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ప్రతీకారంగా 25 శాతం అదనపు సుంకాలు విధించింది. మొత్తం సుంకాలు 50 శాతానికి చేరుకోవడంతో భారత్‌కు ఇబ్బందులు ఎదురయ్యాయి. భారత ఎగుమతిదారులు నష్టాలు చవిచూశారు. భారత ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అమెరికా. మధ్యంతర ఒప్పందంతో మొత్తం సుంకాలు ఏకంగా 18 శాతానికి దిగిరావడం భారీ ఊరటగా చెప్పుకోవచ్చు. భారత్ నుంచి వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, చెప్పులు, ప్లాస్టిక్, రబ్బర్, ఆర్గానిక్ రసాయనాలు, ఇంటి అలంకరణ సామగ్రి, కొన్ని రకాల యంత్రాలు, హస్త కళాకృతుల ఎగుమతులు ఇక ఊపందుకోనున్నాయి. భారత జనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలపై టారిఫ్‌లను రద్దు చేస్తామని అమెరికా తెలియజేసింది.

మనకు భారీ ప్రయోజనం

- 44 బిలియన్ డాలర్ల ఎగుమతులపై సున్నా సుంకాలు
- కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి

అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం వల్ల మన దేశానికి భారీగా ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టంచేశారు. మన దేశం నుంచి 44 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తుల ఎగుమతులపై ఎలాంటి సుంకాలు ఉండవని తెలిపారు. సున్నా టారిఫ్‌లు అమలవుతాయని అన్నారు. శనివారం ఒప్పందం ఖరారైన తర్వాత పీయూష్ గోయల్ స్పందించారు. లేబర్ ఇంటెన్సివ్ రంగాలకు సంబంధించిన వస్త్రాలు, తోలు, పాదరక్షలు, హస్త కళాకృతుల ఎగుమతులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడించారు. 2030 నాటికి అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పారదర్శకమైన, సమతూకంతో కూడిన ఒప్పందానికి వచ్చామని స్పష్టంచేశారు. మన జనరిక్ ఫార్మాస్యూటికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్, ఆటో విడిభాగాలకు సైతం జీరో టారిఫ్ వర్తిస్తుందన్నారు. 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్ మనకు అందుబాటులోకి వస్తుందని వివరించారు. యువత, మహిళలు, నిపుణులకు అద్భుతమైన అవకాశాలు రాబోతున్నాయని స్పష్టంచేశారు. మనదేశంలో కొత్తగా లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. మన రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు మంచి ధరలు లభిస్తాయన్నారు. వస్త్రాలు, వజ్రాలు, రత్నాలు, యంత్ర విడిభాగాలు, బొమ్మలు, తోలు, పాదరక్షలు, హోమ్ డెకార్, స్మార్ట్ ఫోన్ల పరిశ్రమల వృద్ధికి చక్కటి అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై మనం సుంకాలు రద్దు చేయడం గానీ, తగ్గించడం గానీ చేయడం లేదని తేల్చిచెప్పారు. మన రైతాంగం ప్రయోజనాలు కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని పీయూష్ గోయల్ వివరించారు. మొత్తానికి మధ్యంతర ఒప్పందం వల్ల 'మేక్ ఇన్ ఇండియా'కు మరింత ఊపు వస్తుందన్నారు.

అమెరికా బైక్‌లపై జీరో టారిఫ్!

అమెరికా నుంచి దిగుమతి అయ్యే బైక్‌లపై సున్నా టారిఫ్‌లను భారత ప్రభుత్వం ప్రకటించబోతోంది. ఇంజన్ కెపాసిటీ 800 సీసీ నుంచి 1,600 సీసీ దాకా ఉన్న బైక్‌లకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. జీరో టారిఫ్‌ల వల్ల అమెరికా బ్రాండ్ అయిన హార్లీ–డేవిడ్సన్ బైక్‌లకు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు. 1,600 సీసీదాకా ఇంజన్ సామర్థ్యం కలిగిన బైక్‌లపై దిగుమతి సుంకాన్ని గతేడాది 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గించారు. 1,600 సీసీకి మించి ఇంజన్ సామర్థ్యం ఉన్న బైక్‌లకు సుంకాన్ని 50 శాతం నుంచి 30 శాతానికి తగ్గించారు. ఇకపై దాన్ని సున్నాగా మార్చబోతున్నారు. అమెరికా కార్లు, డీజిల్ వాహనాలు, పెట్రోల్ వాహనాలకు భారత ప్రభుత్వం పన్ను మినహాయింపులు ఇవ్వబోతోంది.

- ➤ మధ్యంతర ఒప్పందంలో భాగంగా అమెరికా యాపిల్ పండ్లకు కోటా ఆధారిత పన్ను మినహాయింపులు ఇవ్వాలని భారత ప్రభుత్వం నిర్ణయానికొచ్చింది. కిలోకు రూ.100 కంటే తక్కువ ధర ఉన్న అమెరికా యాపిల్స్‌ను ఇండియాలోకి అనుమతించరు. ప్రస్తుతం దిగుమతి చేసుకున్న యాపిల్స్‌కు 50 శాతం సుంకం విధిస్తున్నారు. దీన్ని 25 శాతానికి తగ్గించబోతున్నారు. భారత్ ప్రతిఏటా అమెరికా నుంచి 6 లక్షల టన్నుల యాపిల్స్ దిగుమతి చేసుకుంటోంది.
- ➤ అమెరికా వైన్స్, స్పిరిట్స్, డ్రైఫ్రూట్స్‌పై సున్నా టారిఫ్‌లు లేదా టారిఫ్‌ల తగ్గింపు అమల్లోకి రాబోతోంది. దీనివల్ల ఆయా సరుకులు చౌకగా భారతీయులకు అందుబాటులోకి వస్తాయి. అమెరికా వాల్‌నట్స్, బాదం, పిస్తా సహా ఇతర ఎండు ఫలాలు, పప్పుల ధరలు తగ్గబోతున్నాయి. వీటిపై సుంకాల మినహాయింపులు ఇవ్వనున్నారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే పండ్లు, కూరగాయలు, మసాలాలు, టీ, కాఫీ, బేకరీ ఉత్పత్తులపై టారిఫ్‌లు రద్దు చేయడానికి అమెరికా అంగీకరించింది.

ముఖ్యాంశాలు

- ➤ భారత ఉత్పత్తులపై సుంకాలు 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గిపోతాయి.
- ➤ భారత ఎగుమతిదారుల కోసం 30 ట్రిలియన్ డాలర్ల విలువైన అమెరికా మార్కెట్‌లోకి ద్వారాలు తెరుచుకుంటాయి. ప్రధానంగా భారత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్ఎంఈ), రైతులకు, మత్స్యకారులకు లాభం చేకూరుతుంది.
- ➤ ఎగుమతులు పెరిగితే సహజంగానే పరిశ్రమల్లో ఉత్పత్తిని పెంచాల్సి ఉంటుంది. దానివల్ల యువతకు, మహిళలకు కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.
- ➤ ఎగుమతులపై ఆధారపడిన భారత్‌లోని ముఖ్యమైన రంగాలకు మేలు జరుగుతుంది.
- ➤ సెక్షన్ 232 కింద విమాన విడిభాగాలపై భారత్‌కు కొన్ని మినహాయింపులు ఇవ్వడానికి అమెరికా అంగీకరించింది. ఆటో విడిభాగాలపై టారిఫ్ రేట్ కోటా అమలు చేస్తామని తెలిపింది.
- ➤ అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు రద్దు చేసే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. తమ రైతుల ప్రయోజనాలు కాపాడే విషయంలో రాజీ పడబోమని ప్రకటించింది.
- ➤ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రభావితం చేసే నాన్–టారిఫ్ అవరోధాలను, డిజిటల్ ట్రేడ్ అవరోధాలను పరిష్కరించుకుంటామని భారత్, అమెరికా తెలిపాయి.
- ➤ గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు సహా టెక్నాలజీ ఉత్పత్తుల వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని వెల్లడించాయి. ఉమ్మడి టెక్నాలజీ సహకారాన్ని ముందుకు తీసుకెళ్తామని ఉద్ఘాటించాయి.

అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు నో రిలీఫ్

తమ రైతుల ప్రయోజనాలు పణంగా పెట్టలేమని, అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులను తమ దేశంలోకి అనుమతించబోమని భారత్ తేల్చేసింది. అమెరికా నుంచి వచ్చే ఆయా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించే ప్రసక్తే లేదని స్పష్టంచేసింది. అమెరికా మొక్కజొన్న, గోధుమ, బియ్యం, సోయా, పౌల్ట్రీ, పాలు, చీజ్, ఇథనాల్, పొగాకు, కొన్ని రకాల కూరగాయాలు, మాంసంపై సుంకాలు యథాతథంగా వసూలు చేస్తామని, మినహాయింపులేవీ ఉండవని పేర్కొంది. భారత్‌లో కోట్లాది మంది రైతులు వ్యవసాయ, పాడి పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది చిన్న, సన్నకారు రైతులే. అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే అవి చౌకగా వచ్చిపడే అవకాశం ఉంటుంది. దానివల్ల భారత రైతులు నష్టపోవడం ఖాయం. ఇతర దేశాలతో కుదుర్చుకునే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో మన రైతులు ప్రయోజనాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, పాడి రంగాలే వెన్నెముక అనడం అతిశయోక్తి కాదు.

'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం: మోదీ

న్యూఢిల్లీ: అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం కావడం తథ్యమని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఈ ఒప్పందంతో మనకు నూతన అవకాశాలు వస్తాయన్నారు. రైతులు, వ్యాపారవేత్తలకు మేలు జరుగుతుందని, యువతకు ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఈ మేరకు మోదీ శనివారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. భారత్, అమెరికాల మధ్య సంబంధాల బలోపేతం కోసం వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటున్నందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మధ్యంతర ఒప్పందం రెండు దేశాలకు ఒక గొప్ప శుభవార్త అని పేర్కొన్నారు. భారత్, అమెరికాల భాగస్వామ్యంలో లోతైన విశ్వాసానికి ఇదొక ప్రతీక అని అభివర్ణించారు. రాబోయే రోజుల్లో ఇన్వెస్ట్‌మెంట్, టెక్నాలజీ భాగస్వామ్యం మరింత బలపడుతుందన్నారు. సప్లై చెయిన్లకు ప్రోత్సాహం లభిస్తుందని, ప్రపంచానికి సైతం ఆర్థికంగా మేలు జరుగుతుందని మోదీ వివరించారు. మన ప్రజల సాధికారత, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇతర దేశాలతో ఒప్పందాలు, భాగస్వామ్యాలు కుదుర్చుకుంటున్నామని ఉద్ఘాటించారు. ఉమ్మడి ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.

నమ్మకమే బలమైన కరెన్సీ

- అమెరికా, ఈయూలతో వాణిజ్య ఒడంబడికలు అలాగే సాధ్యమయ్యాయి
- మలేసియాలో భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం

కౌలాలంపూర్: అగ్రరాజ్యం అమెరికా మొదలు యురోపియన్ యూనియన్ దాకా ముఖ్యదేశాలు, కీలక కూటములతో భారత్ బలమైన వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం వెనుక అంతకంటే బలమైన విశ్వాసం దాగి ఉందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా శనివారం కౌలాలంపూర్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి భారతీయసంతతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ''బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్, న్యూజిలాండ్ మొదలు ఈయూదాకా అన్ని దేశాలు భారత్‌ను విశ్వసనీయమైన అభివృద్ధి భాగస్వామిగా చూశాయి. అందుకే భారత్‌తో ఒప్పందాలు చేసుకున్నాయి. ఇక్కడ భారత రూపాయి కంటే భారత్ అనే విశ్వసనీయతే బలమైన కరెన్సీగా ఎదిగింది. ఇక మలేసియా విషయానికొస్తే ఇక్కడ 30 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఈ లెక్కన అత్యధిక మంది భారతీయులున్న రెండో అతిపెద్ద దేశంగా మలేసియా అవతరించింది. ఇది ఇరుదేశవాసుల మదులను దోచుకుంటోంది. ఇదొక్కటే కాదు మలేసియాలో సర్వసాధారణంగా ఆరగించే రోటీ కనాయ్, మలబార్ పరోటా, కొబ్బరితోపాటు సుగంధ ద్రవ్యాలు, వేడివేడి తేహ్ టరిక్ టీ.. కౌలాలంపూర్‌లో అయినా కొచ్చిలో అయినా ఒకేలా గుబాళిస్తాయి. తమిళనాడు మూలాలున్న వ్యక్తులు మలేసియాలో చాలా ఎక్కువగా ఉన్నారు''అని అన్నారు.

ప్రధానికి ఎంజీఆర్ పాటలంటే ఇష్టం

''మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, నేనూ ఎప్పట్నుంచో మంచి స్నేహితులం. మలేసియా ప్రధాని పీఠంపై అధిరోహించకముందే ఈయన నాకు తెలుసు. ఈయనకు రాజకీయ చతురతే కాదు పాటలు పాడటంలోనూ ప్రావీణ్యం ఉంది. ఇటీవలే ఆయన ఓ పాట కూడా పాడారు. ఆయనకు తమిళ దిగ్గజం ఎంజీ రామచంద్రన్(ఎంజీఆర్) పాటలంటే ఎంతో ఇష్టం. భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు ఎస్.జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్.మురుగన్ కూడా తమిళులే. మలేసియాలో శతాబ్దాలుగా తమిళులు స్థిరనివాసం ఏర్పర్చుకున్నారు. ఈ చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని మలయ విశ్వవిద్యాలయ తిరువల్లువార్ పీఠాన్ని ఇక్కడ ఏర్పాటుచేసుకోవడం మనకు గర్వకారణంగా ఉంది. ఈ ఏడాది తొలి విదేశీ పర్యటనను మలేసియాతో మొదలెట్టడం ఆనందంగా ఉంది. అంతర్జాతీయంగా భారత్ విజయం సాధించిందంటే మలేసియా సైతం గెలిచిట్లే. ఆ లెక్కన ఆసియా గెలుపొందినట్లే. ఇరుదేశాల అభివృద్ధి దిశాపదం ఇంపాక్ట్(ఇండియా మలేసియా పార్ట్‌నర్‌షిప్ ఫర్ అడ్వాన్సింగ్ కలెక్టివ్ ట్రాన్స్‌ఫార్మేషన్–ఐఎంపీఏసీటీ)''అని మోదీ అభివర్ణించారు.

మోదీకి ఘన స్వాగతం

అంతకుముందు ఢిల్లీ నుంచి కౌలాలంపూర్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి మలేసియా ప్రధాని ఇబ్రహీం ఘన స్వాగతం పలికారు. ఎర్ర తివాచీ పరచి స్వయంగా ఎదురొచ్చి ఆలింగనం చేసుకున్నారు.

కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో మోదీని ఆలింగనం చేసుకుంటున్న ఇబ్రహీం

పాక్‌కు అమెరికా చురక!

ఒప్పంద మ్యాప్‌లో పీఓకేను ఇండియాలో భాగంగా చూపిన అమెరికా

వాషింగ్టన్: భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంతర్జాతీయ ఒడంబడిక సంబంధ వేదికగా పాకిస్తాన్‌ను ట్రంప్ ప్రభుత్వం ఘోరంగా అవమానించింది. దశాబ్దాలుగా పరోక్షంగా పాకిస్తాన్ ఏలుబడిలో ఉన్న పాక్ ఆక్రమిత కశ్మీర్(పీఓకే) భూభాగం మొత్తం భారత్‌కు చెందుతుంది అనే భావన కలిగేలా అమెరికా ప్రభుత్వం వ్యవహరించడంతో పీఓకే అంశం మరోసారి చర్చనీయాంశమైంది. అమెరికా వాణిజ్య విభాగ కార్యాలయం(యూఎస్‌టీఆర్) శనివారం ఒక మ్యాప్‌ను తమ అధికారిక 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేసింది. అందులో అమెరికా నుంచి భారత్‌లోకి ధాన్యాలు, వైన్, స్పిరిట్, గింజలు, విత్తనాలు, తాజా పండ్లు దిగుమతి కాబోతున్నాయని రాసి మధ్యలో భారత భౌగోళిక చిత్రపటాన్ని పెట్టారు. అయితే అందులో ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్(పీఓకే) సైతం భారత ప్రధాన భూభాగంలోనే కలిసిపోయి ఉంది, అది కూడా భారత్‌దే అన్నట్లుగా మ్యాప్ కన్పిస్తోంది. గతంలో పాకిస్తాన్ ఆక్రమించుకున్న చైనాకు ధారాదత్తంచేసిన అక్సాయ్ చిన్ ప్రాంతం సైతం భారత్‌కే చెందుతుంది అన్నట్లుగా దానినీ ఇండియా మ్యాప్‌లో విలీనంచేస్తూ చిత్రపటం పెట్టారు. దీంతో అగ్రరాజ్యం అమెరికా ఉద్దేశపూర్వకంగా పాకిస్తాన్‌ను అవమానించేలా ఈ మ్యాప్‌ను అధికారిక 'ఎక్స్'ఖాతాలో పెట్టిందని పలువురు అంతర్జాతీయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో అమెరికా విడుదలచేసిన వాణిజ్య, ఇతర సంబంధ కార్యక్రమాల్లో భాగంగా విడుదలచేసిన మ్యాప్‌లలో పీఓకేను భారత్ నుంచి వేరుచేస్తూ అమెరికన్ ప్రభుత్వ మ్యాప్‌లు ఉండేవి. వాటికి పూర్తి భిన్నంగా పీఓకే, అక్సాయ్‌చిన్‌లను కలుపుతూ సంపూర్ణ భారతదేశ మ్యాప్‌ను విడుదలచేయడం వెనుక భారత్–అమెరికా సత్సంబంధాలు బలపడ్డాయనే సంకేతాలే అసలు కారణాలని పలువురు విశ్లేషిస్తున్నారు.

ఇది వంచనే: కాంగ్రెస్

న్యూఢిల్లీ: భారతీయ రైతులు, సూక్ష్మచిన్నమధ్యతరహా పరిశ్రమలు, ప్రజల ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీసేలా మోదీ సర్కార్ ట్రంప్ ప్రభుత్వం ఎదుట సాగిలపడిందని కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తంచేసింది. భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగ సారథి పవన్ ఖేడా శనివారం మీడియాతో మాట్లాడారు. ''తాజాగా కుదిరింది ఎన్డీఏ ప్రభుత్వం, ట్రంప్ సర్కార్‌ల మధ్య వాణిజ్య ఒప్పందంగా లేదు. అగ్రరాజ్యం ముందు మోదీ ప్రభుత్వం ఒంగి సలామ్ చేసినట్లుగా ఉంది. ఈ ఒప్పందం అమలైతే అమెరికా నుంచి పెద్ద ఎత్తున అమెరికన్ ఉత్పత్తులు భారత్‌ను ముంచెత్తుతాయి. ఇవి మన రైతులు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సాధారణ ప్రజానీకం ప్రయోజనాలను నాశనంచేస్తాయి. గత 75 ఏళ్లుగా భారత్ అవలంభిస్తున్న విధానాలను పూర్తిగా తుంగలో తొక్కి వంచనతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం అంటే ఇరుపక్షాలు సమస్థాయిలో సమావేశమై కుదుర్చుకునేది. అంతేగానీ నీ తలపై తుపాకీ గురిపెట్టి, బ్లాక్‌మెయిల్ చేసి కుదుర్చుకునేది ఒప్పందం అనిపించుకోదు. అది కేవలం సరెండర్ అవడం అవుతుంది. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ ఏమాత్రం సహించట్లేదు. ఇది నిజంగా దురదృష్టం''అని ఖేడా వ్యాఖ్యానించారు.

రైతన్నల వెన్ను విరిచారు

''అమెరికా నుంచి విపరీతంగా సాగు సంబంధ ఉత్పత్తుల దిగుమతికి మోదీ సర్కార్ ఇప్పుడు అనుమతించింది. దీంతో ఇక్కడ రైతుల వెన్ను విరగనుంది. దీంతో భవిష్యత్తులో వ్యవసాయం అనేది కష్టాలపాలుకానుంది. ఈ ఒప్పందం భారత్‌లో వ్యవసాయాన్ని ఎంతగా నాశనం చేయనుందో త్వరలోనే కళ్లకుకడుతుంది. ఒప్పందం కారణంగా ఎన్ని రకాల ఉత్పత్తులు భారతీయ విపణికి విపరీతంగా పోటెత్తనున్నాయో వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ చెప్పట్లేరు. దిగుమతి కాబోయే వస్తూత్పత్తుల జాబితాను ఆయన తెలివిగా దాచేశారు. ఏఏ ఉత్పత్తుల ధరలు తగ్గుతాయో అవి మాత్రమే ఘంటాపథంగా చెబుతున్నారు''అని ఖేడా వెల్లడించారు. గోయల్‌నుద్దేశిస్తూ.. ''మన రూపాయి భవితవ్యం, మన ఆర్థికవ్యవస్థ తాజా పరిస్థితి మీకు తెలుసా? ప్రస్తుతం అమెరికా నుంచి దిగుమతుల విలువ ఏటా 40 లేదా 42 బిలియన్ డాలర్లు ఉంటే ఇకపై ఏటా అది 100 బిలియన్ డాలర్లకు పెరిగిపోనుంది. అంతగా విదేశీమారకద్రవ్యాలను ఎక్కడి నుంచి తెచ్చి కడతాం?''అని నిలదీశారు.

హగ్‌లు, ఫొటోలు పనిచేయలేదు

''ఏ దేశాధినేత, ప్రధాని, అగ్రనేతను కలిసినా మోదీ ఆలింగనం చేసుకుంటూ తెగ ఫొటోలు దిగుతారు. ఈ హగ్‌లు చేసుకునే హగ్లోమసీ, ఫొటోలు దిగే ఫొటో–ఆప్స్ ఏమాత్రం భారత అనుకూల ఒప్పందాన్ని సాకారంచేయలేదు. పేరుకే ఆయన నరేంద్ర మోదీ. పని మాత్రం సరెండ్ కావడం అంటూ 'నామ్ నరేందర్, కామ్ సరెండర్'అని వ్యంగ్య వ్యాఖ్యలుచేశారు. ''హౌడీ మోదీ నినాదం కంటే నమస్తే ట్రంప్ నినాదమే ఆధిపత్యం కనబర్చింది''అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ''అమెరికన్ రైతులపై భారత్ దిగుమతి సుంకం ఎత్తేసింది. దీంతో వాళ్లు భారత్‌లోకి విపరీతంగా తమ సరుకులను దిగుమతిచేయడం ఖాయం''అని జైరాం అన్నారు.

స్పీకర్ ఛాంబర్‌లో ప్రతిపక్ష ఎంపీల దౌర్జన్యం: రిజిజు

పట్నా: ప్రధాని మోదీ ముగింపు ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభ ఆమోదం తెలపడానికి దారి తీసిన పరిణామాలపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 5వ తేదీన లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగించాల్సి ఉంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముగింపు ప్రసంగమది. అయితే, అంతకంటే కొద్దిసేపటికి ముందు ప్రతిపక్షాలకు చెందిన 40–50 మంది ఎంపీలు స్పీకర్ ఛాంబర్‌లోకి దౌర్జన్యపూరితంగా ప్రవేశించారు. ఆయనతో అసభ్యంగా మాట్లాడారు. ఆ సమయంలో నేను అదే ఛాంబర్‌లో ఉన్నా. ఈ పరిణామాలను సీరియస్‌గా తీసుకున్నాం. సభలో ఇబ్బందులు సృష్టించే ప్రమాదముందని అనుమానించాం. అందుకే, ప్రధాని ఆ సమావేశానికి రాకపోవడమే మంచిదని భావించాం'అని రిజిజు వివరించారు.

స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ అరెస్ట్

పట్నా: బిహార్‌కు చెందిన స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ అలియాస్ పప్పూ యాదవ్‌కు శుక్రవారం పట్నాలోని కోర్టు రెండు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అనుమతించింది. 1995నాటి ఫోర్జరీ కేసులో ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు ఆయనపై 2025 జూలైలో నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. పోలీసులు శుక్రవారం రాత్రి మందిరి ప్రాంతంలోని నివాసంలో ఉన్న యాదవ్‌ను అరెస్ట్ చేసి, అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ చేపడతామన్న మేజిస్ట్రేట్ రెండు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అనుమతించారు. అయితే, పప్పూయాదవ్ పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు లాయర్ తెలపడంతో అప్పటివరకు పట్నా మెడికల్ కాలేజీ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించాలని ఆదేశించారు. స్వచ్ఛందంగా లొంగిపోతానని ఆయన చెప్పిన తర్వాత కూడా పోలీసులు ఉద్దేశపూర్వకంగానే ఆయన్ను అరెస్ట్ చేశారని లాయర్ ఆరోపించారు. జెహానాబాద్‌కు చెందిన నీట్ అభ్యర్థి మృతి ఘటనపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడమే తాజా పరిణామానికి కారణమన్న అనుమానాలున్నాయి. పప్పూ యాదవ్ అరెస్ట్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎక్స్‌లో స్పందించారు. 'నీట్ అభ్యర్థిని మృతి విషయంలో న్యాయం కోరినందుకు, ప్రభుత్వం తీరును ప్రశ్నించినందుకే పప్పూ యాదవ్‌ను అరెస్ట్ చేశారు. ఇది కచ్చితంగా రాజకీయ కక్ష సాధింపే'అని పేర్కొన్నారు. నీట్ అభ్యర్థిని మరణం వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉన్నట్లు దీన్నిబట్టి అవగతమవుతోందని వ్యాఖ్యానించారు. జెహానాబాద్‌కు చెందిన ఓ విద్యార్థిని పట్నాలోని చిత్రగుప్త నగర్ కాలనీలోని హాస్టల్‌లో అచేతన స్థితిలో ఉండగా ఆస్పత్రికి తరలించారు. కోమాలో ఉండగానే జనవరి 11వ తేదీన తుదిశ్వాస విడిచారు. ఆమెపై లైంగిక దాడి జరిగిందని, అధికారులు ఈ విషయాన్ని బయట పడకుండా కుట్ర పన్నారని మృతురాలి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఘటనపై రాజకీయ దుమారం చెలరేగడంతో ఇటీవలే ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించింది.

సూరజ్‌కుండ్ మేళాలో అపశ్రుతులు..

పోలీసు అధికారి మృతి, 13 మందికి గాయాలు

ఫరీదాబాద్: సూరజ్‌కుండ్ ఫెయిర్‌గ్రౌండ్స్‌లో చేతివృత్తుల మేళాలో శనివారం రెండు వేర్వేరు ప్రమాద ఘటనల్లో ఒక పోలీసు అధికారి నేలకొరగ్గా, 13 మంది గాయపడ్డారు. సాయంత్రం 6 గంటల వేళ దాదాపు 15 మంది కూర్చుని ఊగుతున్న ఊయల తెగి వేగంగా నేలను తాకింది. ఘటనలో ఊయలలో కూర్చున్న వారితోపాటు, నేలపై ఉన్న వారు సైతం గాయపడ్డారు. హుటాహుటిన వారిని రక్షించేందుకు వెళ్లిన ఇన్‌స్పెక్టర్ జగదీశ్ ప్రసాద్ ముఖం, తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగానే ఆయన తుదిశ్వాస విడిచారు. ప్రసాద్ మార్చిలో రిటైరవ్వాల్సి ఉందని అధికారులు తెలిపారు. మేళాలో విధుల్లో ఉన్న ఆయన తన భద్రత గురించి ఆలోచించకుండా, క్షతగాత్రులను కాపాడాలనే లక్ష్యంతోనే తెగువ చూపారని కొనియాడారు.

సాక్షి గుంటూరు

ఆదివారం I 8 I ఫిబ్రవరి I 2026

వేంకటేశ్వరస్వామి వ్రతాలు

వినుకొండ: శ్రీనివాసనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో శనివారం స్వామివారికి సామూహిక వ్రత మహోత్సవాలు జరిపారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి దిగువకు 2400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నిల్వ 36.1837 టీఎంసీలు.

నిమ్మకాయల ధరలు



తెనాలి:తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.5800, గరిష్ట ధర రూ.7000, మోడల్ ధర రూ.6400 వరకు పలికింది.

న్యూస్‌రీల్

11 నుంచి సూరేపల్లిలో శివపార్వతుల కల్యాణోత్సవాలు

సూరేపల్లి(భట్టిప్రోలు): మహా శివరాత్రిని పురస్కరించుకుని భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో కొలువైన కేదారేశ్వర వాయులింగ ఆలయంలో శివపార్వతుల కల్యాణం, తిరునాళ్ల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విశ్వేశ్వరబాబు ఆధ్వర్యంలో సన్నాహాలు ముమ్మరం చేస్తున్నారు. ప్రత్యేకంగా ప్రభను, గూడు బండ్లను అందంగా తీర్చిదిద్దారు. ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు ప్రతి రాత్రి 7 నుంచి 12 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. 15వ తేదీ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు స్వామి వారికి భక్తులచే స్వయంగా అభిషేకాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.

ఘనంగా నెల్లెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

చెరుకుపల్లి: గ్రామ దేవత నెల్లెమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవం అంగరంగ వైభవంగా శనివారం ఆరుంబాక గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రావూరు నాగేశ్వరరావు, డేగల పాపారావు, రావూరి వెంకట సుబ్బయ్య దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పసుపు కుంకుమ గాజులు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా ఒప్పిచర్ల బ్రహ్మంగారి తిరునాళ్ల

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి రెండు రోజుల తిరునాళ్ల వైభవంగా జరుగుతోంది. రెండవ రోజు శనివారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. బ్రహ్మంగారి గుడి ఆవరణలో ఉన్న శివపార్వతుల గుడిలో శివపార్వతుల కల్యాణాన్ని దంపతులు పీటలపై కూర్చుని జరిపించారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి ప్రభలు కట్టి స్వామి వారికి మొక్కులు చెల్లించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం వీరబ్రహ్మేంద్రస్వాములు గోవిందమాంబల కల్యాణాన్ని జరిపించారు. గ్రామస్తులు భారీగా తరలివచ్చి బ్రహ్మంగారికి గోవిందమాంబలకు పూజలు చేశారు.

జాతీయస్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు

తెనాలి టౌన్: జాతీయస్థాయిలో ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు పొందడం అభినందనీయమని ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ కొనియాడారు. తెనాలి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అభినందన సభలో నందివెలుగు సర్పంచ్ ధూళిపాళ్ల పవన్‌కుమార్, ఎంపీటీసీ తిన్నలూరి విజయలక్ష్మి, గ్రూప్–1 పరీక్షల్లో విజయం సాధించి డీఎస్పీగా ఉద్యోగం పొందిన నాగేశ్వరరావులను దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అత్తోట దీప్తి, సీడీపీవో విజయగౌరి, డిప్యూటీ ఎంపీడీవో వైవిడి ప్రసాద్, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

అడ్డగోలుకు అడ్డుకట్ట

రూ.కోట్లాది విలువైన పనులకు ముందస్తు అనుమతులు

- స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని మరోసారి బహిష్కరించిన వైఎస్సార్ సీపీ సభ్యులు
- రూ.కోట్లాది పనులను ఏకపక్షంగా ఆమోదించడంపై నిరసన
- ప్రభుత్వం నుంచి స్టాంప్ డ్యూటీ నిధులు తెచ్చుకోలేని దుస్థితి
- జెడ్పీ చైర్‌పర్సన్‌తో విభేదించిన వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీలు
- బడ్జెట్ ప్రతిపాదనలు మినహా ప్రణాళిక–ఆర్థికాంశాల అజెండాలకు తిరస్కరణ

సమావేశపు అజెండాను తిరస్కరిస్తూ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినాకు లేఖ అందజేస్తున్న ఒకటో స్థాయీ సంఘ సభ్యులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాపరిషత్‌లో పాలకుల తీరు మారలేదు. జెడ్పీటీసీలకు తెలియకుండా, వారి ప్రమేయం లేకుండా స్వప్రయోజనాల కోసం ఏకపక్షంగా కొనసాగుతున్న ముందస్తు అనుమతులను వైఎస్సార్ సీపీ సభ్యులు వ్యతిరేకించారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన ఆమె చాంబర్‌లో శనివారం ఏర్పాటుచేసిన స్థాయీ సంఘ సమావేశాన్ని వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీలు బహిష్కరించారు. ప్రణాళిక–ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలకమైన ఒకటో స్థాయీ సంఘంలో సభ్యులుగా ఉన్న జెడ్పీటీసీలు జెడ్పీ చైర్‌పర్సన్ అవలంభిస్తున్న పక్షపాత ధోరణి, ఏకపక్ష విధానాలను నిరసిస్తూ అజెండాను తిరస్కరించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వి.జ్యోతిబసుతోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అజెండా తిరస్కరణ

జెడ్పీ కార్యాలయంలో ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం శనివారం ఆరు స్థాయీ సంఘాలు భేటీ అయ్యి, అజెండాలో పొందుపర్చిన అంశాలపై చర్చించి ఆమోదించాల్సి ఉంది. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన ఆమె ఛాంబర్‌లో నిర్వహించిన ప్రణాళిక–ఆర్థిక స్థాయీ సంఘంలో సభ్యులుగా ఉన్న జెడ్పీటీసీ సభ్యులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, పదముత్తం చిట్టిబాబు, పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న దృష్ట్యా, ప్రస్తుత ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్‌తోపాటు వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాలను ఆమోదం పొందాల్సి ఉంది. ముందుగా 1వ స్థాయీ సంఘంలో బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదం పొందితేనే సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టేందుకు అర్హత ఉంటుంది. దీంతో 2025–26 సవరణ బడ్జెట్‌తో పాటు 2026–27 అంచనా బడ్జెట్ ప్రతిపాదనలను స్థాయీ సంఘంలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ స్వరూపాన్ని సమగ్రంగా ఆలకించిన సభ్యులు ముందస్తు అనుమతుల పేరుతో ఇష్టారాజ్యంగా కేటాయింపులు, జెడ్పీటీసీల ప్రమేయం లేకుండా రూ.కోట్లాది పనులకు అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. తాము అజెండాలో పొందుపర్చిన అంశాలను ఆమోదించడం లేదని ప్రకటించారు. చైర్‌పర్సన్‌తోపాటు సీఈవో వి.జ్యోతిబసు సభ్యులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన సభ్యులు స్థాయీ సంఘ అజెండాతోపాటు అనుబంధ అజెండాలను తిరస్కరిస్తున్నట్లు (డీటైన్) చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినాకు లేఖ అందజేశారు. అనంతరం వారు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.

జెడ్పీలో ఆర్థిక సంక్షోభం

ఉమ్మడి గుంటూరుజిల్లా పరిషత్ ఆర్థిక సంక్షోభంలో ఉందని రొంపిచర్ల జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.19.50 కోట్లు రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.ఎనిమిది కోట్లు వచ్చాయని అన్నారు. రూ.35.22 కోట్లతో పనులు చేపట్టేందుకు ముందస్తు అనుమతులు ఇచ్చారని చెప్పారు. మొత్తం నిధులు రూ.19.50 కోట్లు కాగా అదనంగా రూ.16 కోట్ల మేరకు అనుమతులు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. జనరల్ ఫండ్స్ నుంచి రూ.14.22 కోట్ల విలువైన పనులకు ముందస్తు అనుమతులు ఇచ్చారని చెప్పారు. స్టాంప్ డ్యూటీ కింద రూ.35 కోట్లు రావాల్సి ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో కేవలం రూ.40 లక్షలు విడుదల చేశారని చెప్పారు. స్థాయీ సంఘ సభ్యుల ఆమోదం తీసుకుని పనులు చేపట్టాల్సిన పరిస్థితుల్లో, కమీషన్లు తీసుకుని పనులు ఆమోదిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. జెడ్పీని సొంత జాగీరుగా మార్చుకుని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జెడ్పీలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు.

బిల్లులు ఎలా చెల్లిస్తారు?

వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ సభ్యుల ప్రశ్న

సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం నాదెండ్ల, నరసరావుపేట జెడ్పీటీసీలు సభ్యులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, పదముత్తం చిట్టిబాబు మీడియాతో మాట్లాడుతూ జెడ్పీటీసీ సభ్యుల ప్రమేయం లేకుండా ఏకపక్షంగా పనులు ఆమోదించడంతో గతంలో తాము ఇదేవిధంగా బహిష్కరించామని చెప్పారు. రూ.10 కోట్లు ఉన్న నిధులకు రూ.30 కోట్లతో అనుమతులు ఇచ్చేస్తున్నారని, ఫలితంగా నిధులు లేకుండా పనులు కేటాయించడం వలన బిల్లులు ఏవిధంగా చెల్లింపులు జరుపుతారని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులుగా గెలిచి నాలుగేళ్లు అయినా సొంత మండలంలో పనులు చేయించుకోలేకపోతున్నామని, రెండేళ్లుగా ముందస్తు అనుమతుల పేరుతో చైర్‌పర్సన్ ఏకపక్షంగా పనులు ఆమోదిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, కోడె సుధారాణి, ఎం.పెద్ద మల్లుస్వామి, ఆరిక శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ సభ్యులు

జెడ్పీ బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం

- ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఆదాయం రూ. 53.85 కోట్లు
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.54.10 కోట్లుగా అంచనా
- స్థాయీ సంఘ సమావేశంలో ఆమోదం

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనలపై ఆమోదం లభించింది. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన ఆమె ఛాంబర్‌లో శనివారం జరిగిన ప్రణాళిక–ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన స్థాయీ సంఘ సమావేశంలో 2025–26 సవరణ, 2026–27 అంచనా బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులు ఆమోదించారు. ప్రణాళిక–ఆర్థిక స్థాయీ సంఘ సమావేశానికి హాజరైన సభ్యులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, పదముత్తం చిట్టిబాబు, పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి బడ్జెట్ ప్రతిపాదనలకు అంగీకారం తెలియజేశారు. ఒకటో స్థాయీ సంఘ సమావేశ అనంతరం ఏర్పాటు చేసిన 2వ స్థాయీ సంఘ సమావేశంలో పాల్గొన్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పనుల కేటాయింపులకు సంబంధించి చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాతో చర్చించారు. స్థాయీ సంఘ సమావేశంలో ఆమోదం పొందిన బడ్జెట్ ప్రతిపాదనలను త్వరలో జరగనున్న సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టి, ఆమోదించాల్సి ఉంది.

జెడ్పీ రాబడులు, ఖర్చుల స్వరూపం

- ఉమ్మడి జెడ్పీ 2025–26 వార్షిక అంచనా బడ్జెట్‌లో ఆదాయం, రాబడుల్లో నిర్దేశించుకున్న రూ.71,11,57,000 లక్ష్యానికిగానూ వివిధ నిధుల్లో కోతల అనంతరం సవరణ బడ్జెట్ రూ.53,85,75,000లుగా ఖరారు చేశారు. వీటిలో ఖర్చులు రూ.69,10,87,000లకుగానూ సవరణ అనంతరం రూ.50,45,75,000గా ఖరారు చేశారు. మిగులు బడ్జెట్ రూ.2.70 కోట్లుగా చూపారు.
- 2026–27 ఆర్థిక సంవత్సరానికి ఆదాయం, రాబడులు రూ.54,10,05,000లతో అంచనాలు వేశారు. ఇందులో వ్యయం, ఖర్చులు కలిపి రూ.51,40,15,000 పోనూ మిగులు బడ్జెట్ రూ.రెండుకోట్ల 69లక్షల 90వేలుగా చూపారు.

ఎంబుక్ కనిపించడం లేదు

- విచారణలోనూ అదే సమాధానం
- అందరి స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన డీఎల్‌పీవో
- ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో విచారణ

సాక్షి ఎఫెక్ట్

ప్రత్తిపాడు: ఎంబుక్ లేకుండా నిధులు డ్రా చేయడంపై అధికారులు విచారణ చేపట్టారు. ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో ఎంబుక్ లేకుండా రూ. లక్షల్లో అధికారులు బిల్లులు డ్రా చేశారంటూ ఈ నెల 6వ తేదీన 'సాక్షి'లో ప్రచురితమైన 'ఎంబుక్ లేకుండా నిధులు డ్రా?' కథనంపై జిల్లా పంచాయతీ అధికారి బీవి.నాగసాయికుమార్ స్పందించారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని గుంటూరు డీఎల్‌పీవో కె. శ్రీనివాసరావును ఆదేశించారు. దీంతో శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో విచారణ చేపట్టారు. తీర్మానం పుస్తకాలు, ఎంబుక్‌లు, చెక్ మెమోలను పరిశీలించారు. అనంతరం ఈవోపీఆర్డీ షేక్ ఆదం షఫీ, జూనియర్ అసిస్టెంట్ విజయవర్ధిని, కంప్యూటర్ ఆపరేటర్ తిరుమల నుంచి విడివిడిగా స్టేట్‌మెంట్లు రికార్డు చేసుకున్నారు. ఎంబుక్ లేకుండా నిధులు ఎలా డ్రా చేశారని డీఎల్‌పీవో ప్రశ్నించడంతో వారి నుంచి సమాధానం కరువయ్యింది. తరువాత సర్పంచ్ వి.రమాదేవితో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా డీఎల్‌పీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ విచారణ ఇంకా పూర్తి కాలేదన్నారు. రెండు మూడు రోజుల్లో పంచాయతీ తీర్మానం పుస్తకం తీసుకుని తమ కార్యాలయానికి రమ్మని చెప్పామని తెలిపారు. నివేదికను డీపీవోకు అందిస్తామని వివరించారు.

ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్న డీఎల్‌పీవో కె.శ్రీనివాసరావు

విచారణ తీరుపై అభ్యంతరం..

ఇదిలా ఉంటే విచారణ సమయంలో అక్కడకు వచ్చిన కొందరు వార్డు సభ్యులు, మీడియా ప్రతినిధులను విచారణ జరిగేటప్పుడు ఉండకూడదని, బయటకు వెళ్లాలని డీఎల్‌పీవో చెప్పడం పట్ల పంచాయతీకి చెందిన కొందరు వార్డు సభ్యులు అభ్యంతరం తెలిపారు. అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన ఘటనపై చేస్తున్న విచారణలో గోప్యత ఎందుకని మీడియా ఎదుట వాపోయారు. అలానే ఇక్కడ జరిగిన నిధుల దుర్వినియోగంపై ఇక్కడే విచారించకుండా గుంటూరులోని తమ కార్యాలయానికి డీఎల్‌పీవో రమ్మనడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

వైభవంగా మల్లేశ్వరుడి గ్రామోత్సవం

గ్రామోత్సవంలో స్వామివారు

గ్రామోత్సవంలో కోలాటం ఆడుతున్న మహిళలు

మంగళగిరి టౌన్: మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజులో భాగంగా ఉదయం స్వామివారికి పెళ్లికుమారుడి ఉత్సవం శోభాయమానంగా నిర్వహించారు. గణపతిపూజ, పంచామృత అభిషేకం చేశారు. అనంతరం ఉత్సవ మూర్తిని పెళ్లి కుమారుడిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు మల్లేశ్వరుడి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామోత్సవంలో పెళ్లి కుమారుడిని దర్శించిన భక్తులకు పవిత్ర చేకూరి సకల శుభాలు అందుకుంటారనేది భక్తుల నమ్మకం. పట్టణానికి చెందిన జంజనం నాగేంద్రరావు, విజయలక్ష్మి దంపతులు పెండ్లి కుమారునికి మధుపర్కాలు సమర్పించారు. మంగళగిరికి చెందిన అంబటి వెంకట సుబ్బారావు కుమారుడు విశ్వేశ్వరరావు, జక్కా వెంకటరత్నం కుమారుడు నాగ వెంకట గోపాలరావు స్వామివారి గ్రామోత్సవ కైంకర్యపరులుగా వ్యవహరించారు. కార్యక్రమ ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి పర్యవేక్షించారు.

పదోన్నతులకు మోకాలడ్డు

- నోటిఫికేషన్‌లు ఇచ్చి ప్రమోషన్లు ఇవ్వడం లేదు
- కింది స్థాయి ఉద్యోగుల ప్రమోషన్‌లలో పక్షపాతం
- ఏళ్ల తరబడి కొన్ని పోస్టులు భర్తీ చేయటం లేదు
- పరిపాలన అధికారుల తీరుతో నష్టపోతున్న చిరు ఉద్యోగులు
- జీజీహెచ్ ఏడీ, వైద్య కళాశాల ఏడీ పనితీరుపై విమర్శలు

గుంటూరు జీజీహెచ్

గుంటూరుమెడికల్: గుంటూరు జీజీహెచ్ (పెద్దాసుపత్రి)లో కింది స్థాయి ఉద్యోగులకు ప్రమోషన్లు ఇస్తామని అధికారులు రెండు నోటిఫికేషన్లు విడుదల చేశారు. సంవత్సరాలు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో కింది స్థాయి ఉద్యోగులు ఏళ్ల తరబడి ఒకే సీటులో పనిచేస్తూ ఆర్థికంగా నష్టపోతూ మానసికంగా కుంగిపోతున్నారు. గుంటూరు జీజీహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ పూసల శ్రీనివాసరావు, గుంటూరు వైద్య కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ పి.రాజేంద్రప్రసాద్‌లు ఒకరిపై ఒకరు నెపాలు వేసుకుంటూ కింది స్థాయి ఉద్యోగుల పదోన్నతులకు మోకాలడ్డుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

- గుంటూరు జీజీహెచ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఆస్పత్రి అధికారులు పక్షపాతం చూపిస్తున్నారని పలువురు ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఏడేళ్లుగా ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుండిపోయారు. ఆరేళ్లగా రికార్డు అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉన్నా, అర్హులైన అభ్యర్థులు ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్నా, ఆసుపత్రి అధికారులు వాటిని భర్తీ చేయకుండా కాలయాపన చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పోస్టులు ఎగిరిపోయాయి

- గుంటూరు జీజీహెచ్‌లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టుల్లో కొన్నింటిని ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. సుమారు ఏడేళ్లుగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయకుండా ఆస్పత్రి అధికారులు మిన్నకుండిపోయారు. సదరు పోస్టులను అర్హత ఉండి తమకు ఇవ్వడం లేదని కొంత మంది ఉద్యోగులు కోర్టుకు వెళ్లడంతో ఖాళీ పోస్టు ఉన్నప్పుడు ఇస్తామని కోర్టుకు వివరణ ఇచ్చారు. తీరా నేడు ఖాళీగా ఉన్న మూడు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కనుమరుగైపోయాయని పోస్టులు ఖాళీ వస్తే భర్తీ చేస్తామని ఆసుపత్రి అధికారులు చెబుతున్న సమాధానాలతో కింది స్థాయి ఉద్యోగులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

అడ్మినిస్ట్రేటర్లు ఉండి కూడా ..

- గుంటూరు జీజీహెచ్‌లో పరిపాలనా పరమైన విషయాల్లో సలహాలు అందించి పరిపాలన సజావుగా సాగేందుకు పలువురు అడ్మినిస్ట్రేటర్లు ఉన్నారు. అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కోర్సులు చదివి ఆసుపత్రిలో పనిచేస్తున్నా, కింది స్థాయి ఉద్యోగుల పదోన్నతుల ఫైల్ ఎందుకు ముందుకు కదలడం లేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.
- జిల్లా కలెక్టర్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ.తమీమ్ అన్సారియా ఈ విషయంపై దృష్టి సారించి ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్‌ల విషయంలో న్యాయం చేయాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

ఇరువురు ఏడీలు ప్రమోషన్‌ల కోసం పోటీ పడ్డారు ...

గుంటూరు జీజీహెచ్‌లో ప్రస్తుతం అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పూసల శ్రీనివాసరావు, గుంటూరు వైద్య కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్‌లు గతంలో గుంటూరు జిల్లాలో ఆఫీస్ సూపరింటెండెంట్లుగా, పరిపాలనా అధికారులుగా (ఏఓ)లుగా పనిచేశారు. వీరివురు అసిస్టెంట్ డైరెక్టర్‌ల పదోన్నతుల కోసం పోటీ పడ్డారు. ఇరువురు కూడా పదోన్నతులు పొంది ఇతర జిల్లాలకు వెళ్లి తిరిగి గుంటూరు జీజీహెచ్‌కు, గుంటూరు వైద్య కళాశాలకు అసిస్టెంట్ డైరెక్టర్లుగా వచ్చారు. వీరివురు ఏఓలుగా పనిచేస్తున్నప్పటి నుంచి రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్‌ల నోటిఫికేషన్లు విడుదలవుతూనే ఉన్నాయి. ఏవో క్యాడర్‌లో ఉండి, ఏడీ క్యాడర్‌లో ఉండి కూడా కింది స్థాయి ఉద్యోగుల ప్రమోషన్‌లకు ఏమాత్రం చొరవ చూపించడం లేదనే విమర్శలు వీరిపై ఉన్నాయి.

కాపు కాస్తాం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపైన హత్యాయత్నం చేయడంతోపాటు, ఇంటిని, ఆఫీసుపైన ఇటీవల టీడీపీ గూండాలు దాడి చేసి ధ్వంసం చేసిన విషయం విదితమే. ఉత్తరాంధ్రకు చెందిన కాపు నాయకులు శనివారం వందలాది వాహనాలలో గుంటూరులోని అంబటి ఇంటికి వచ్చారు. అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంఘీభావం తెలిపారు. టీడీపీ గూండాల దాడిని ఖండించారు. - గుంటూరు

కొనసాగిన భారత్ రంగ్ మహోత్సవ్

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా/ వేదిక (తెలుగు నాటక పరిషత్ సంఘం) సంయుక్తంగా మార్కెట్ కూడలిలోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్న భారత్ రంగ్ మహోత్సవ్– అంతర్జాతీయ నాటక ఉత్సవం శనివారం రెండో రోజుకి చేరింది. అంతరించిపోతున్న చెక్క భజన, బుర్రకథను విద్యార్థులు ప్రదర్శించారు. బాల కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం జరిగిన సభకు వేదిక అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొని ప్రసంగించారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, గబల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. పోలాండ్ దేశం వారు ప్రదర్శించిన ఉమెడిద అబసర్డస్ వాండా డైనోస్కా ప్రేక్షకులను భావోద్వేగాలకు గురిచేసింది. పోలాండ్‌కు చెందిన థియేటర్ మలబార్ హోటల్ బృందం ఈ నాటకాన్ని ఆంగ్లం–పోలిష్ భాషల్లో ప్రదర్శించగా, రచన, దర్శకత్వ బాధ్యతలను టోజెక్ వోటెకిన్ నిర్వహించారు.

ఉన్నత విద్యను విధ్వంసం చేసే బిల్లును రద్దు చేయాలి

ఏఎన్‌యూ(పెదకాకాని): రాష్ట్ర హక్కులను కాలరాస్తూ ఉన్నత విద్యను విధ్వంసం చేసే బిల్లును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండు శివ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎస్ఎఫ్ఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్–2025 బిల్లును వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, యూనివర్సిటీల అభివృద్ధి కోసం ఏర్పడిన యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈలను రద్దు చేసి, వీటిని హెచ్ఈసీఐ పేరుతో ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా విద్య కేంద్రీకరణకు కేంద్రం పాల్పడుతోందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్‌లు మాట్లాడారు.

విజ్ఞాన్ మహోత్సవ్ గెజిట్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నందిని అగసారా, చైర్మన్ లావు రత్తయ్య తదితరులు

విద్యార్థులతో కలిసి డాన్స్ చేస్తున్న సినీ నటుడు దీక్షిత్ శెట్టి

సంకల్పం ఉంటే.. సక్సెస్ మీ వెంటే

- ఏషియన్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్, భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా
- విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన మహోత్సవ్–2కే26
- ప్రతిభ చాటిన విద్యార్థులకు రూ.15లక్షల నగదు బహుమతులు

మాట్లాడుతున్న భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా

విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ క్రీడల్లో ఓటమి అనేది బలంగా ఎదిగేందుకు లభించే గొప్ప అవకాశమని, ప్రతి అపజయం ఒక విజయానికి పునాది అని, రేపటి గెలుపునకు సిద్ధం చేస్తుందన్నారు. చదువులో రాణించే తెలివైన విద్యార్థులు ఒక్కోసారి ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని, కానీ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు ఎప్పుడూ మానసిక ఉల్లాసంతో ఉంటారని తెలిపారు. కుంగుబాటుకు లోనైనప్పుడు పాటలు పాడటం, డ్యాన్స్ చేయడం లేదా క్రీడల్లో పాల్గొనడం ద్వారా తిరిగి ఉత్తేజాన్ని పొందవచ్చన్నారు.

చేబ్రోలు: 'జీవితంలో ఏదైనా సాధించాలనే బలమైన సంకల్పం ఉంటే రాణించవచ్చు, చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ చాటాలి' అని 2025 ఏషియన్ చాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్, భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా పిలుపునిచ్చారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన 19వ ఎడిషన్ జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ శనివారం వైభవంగా ముగిసింది. ఆఖరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏషియన్ చాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్, భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా విచ్చేశారు.

■ నందిని అగసారా మాట్లాడుతూ క్రీడల్లో ఉంటే చదువును అశ్రద్ధ చేస్తారనేది కేవలం అపోహ మాత్రమేనన్నారు. క్రీడాకారులకు క్రమశిక్షణ, సమయ పాలన ఎక్కువగా ఉంటాయన్నారు. దీనివల్ల వారు చదువులో కూడా ఇతరుల కంటే మెరుగ్గా రాణించగలరన్నారు. విద్యార్థులు తమ కెరీర్‌లో విజయం సాధించడానికి ఏకాగ్రత, అంకితభావం, కఠిన శ్రమ ఈ మూడింటిని పాటించాలన్నారు.

■ ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు నవ్వుతూ పాజిటివ్‌గా ఆలోచిస్తూ పక్క వారితో సంతోషంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు. ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగంలోకి వెళ్లి రాణించాలని సూచించారు.

■ విజ్ఞాన్ మహోత్సవ్ 2కే26లో నిర్వహించిన మొత్తం 80 ఈవెంట్లకు చెందిన విజేతలకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు.

■ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తిరుపతికి చెందిన మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) జట్టు విజేతగా నిలిచి రూ.50 వేల నగదు బహుమతి సాధించింది. రన్నరప్‌గా విజయవాడకు చెందిన సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ జట్టు నిలిచింది.

■ మహోత్సవ్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన 250కు పైగా కళాశాలల నుంచి 20 వేల మందికి పైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు.

■ సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు రూ.15 లక్షల విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

■ చివరిగా విజ్ఞాన్ మహోత్సవ్–2కే26 గెజిట్ పుస్తకాలను ఆవిష్కరించారు.

కార్యక్రమాలలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

విద్యతో పాటు నైతికత ముఖ్యం

ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు

చాగంటి కోటేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధరరావు, తదితరులు

ఏఎన్‌యూ(పెదకాకాని): ప్రతి విద్యార్థి విద్యతో పాటు నైతిక విలువలు కలిగి ఉండాలని ప్రముఖ ప్రవచనకర్త, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శనివారం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం – నైతిక విలువలు అనే అంశంపై ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఏఎన్‌యూ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విలువలతో కూడిన జీవితం ప్రతి విద్యార్థి విజయానికి మార్గమన్నారు. గురువు గౌరవాన్ని కాపాడలేని చదువు వ్యర్థమన్నారు. విలువలతో కూడిన విద్య అభ్యసించిన వారు తప్పక విజయం సాధిస్తారన్నారు. కష్టపడిన వారు ఎప్పటికీ నష్టపోరని.. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్, గొప్ప ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నెల్సన్ మండేలా, బెనారస్ యూనివర్సిటీ స్థాపనకర్త మదన్‌మోహన్ మాలవ్య వంటి మహనీయులు సమాజంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని విజేతలుగా నిలిచారని గుర్తు చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యాసంస్థ, గురువులను గర్వించేలా సమాజంలో ఉత్తమ గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె.గంగాధరరావు, రిజిస్ట్రార్ జి.సింహాచలం, రెక్టార్ ఆర్.శివరాంప్రసాద్‌లు ప్రసంగించారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

పట్టాభిపురం బ్రాంచి - 50880

ఫస్ట్ ఫ్లోర్, శ్రీ మ్యాన్షన్, మెయిన్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్–522006. ఫోన్: 0863-2230722. Email: ubin0550884@unionbankofindia.bank.in

ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ–వేలం ప్రకటన. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సహ–ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తాకట్టు/ఛార్జ్ చేయబడిన, క్రింద వివరించిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనత తీసుకున్నారు. సదరు ఆస్తిని ది.13-03-2026న క్రింద పేర్కొన్న ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సహ–ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)ల నుండి సురక్షిత ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రాబట్టుకొనుటకు గాను "ఉన్నది ఉన్నట్లుగా", "ఏ స్థితిలో ఉన్నదో అలానే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తుకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

ఇ–వేలం తేది మరియు సమయం : 13-03-2026 మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ–హామీదారు(లు): శ్రీ గుడిపూడి లక్ష్మయ్య చౌదరి, తండ్రి : హనుమయ్య, చిరునామా : ఫ్లాట్ నెం.1ఎస్, హనీ హోమ్స్ అపార్ట్‌మెంట్, హనుమయ్య కాలనీ వెనుకవైపు, గుంటూరు–522006.

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.31-01-2026 నాటికి రూ.38,47,952.28 పై॥ (అక్షరాల ముప్పైఎనిమిది లక్షల నలభైఏడు వేల తొమ్మిది వందల యాభైరెండు రూపాయలు మరియు పైసలు ఇరవైఎనిమిది మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

దిగువ వివరించిన ఆస్తులకు రిజర్వు ధరను క్రింద పేర్కొన్న విధంగా నిర్ణయించడం జరిగినది మరియు ధరావత్తు దిగువ పేర్కొన్న విధంగా రిజర్వుధరలో 10% ఉంటుంది.

స్థిరాస్తి వివరములు

... "బ్లూ బెల్స్" పేరుగల అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులోని ... తో కలుపుకొని ఆస్తి.

రిజర్వుధర: రూ.20,76,000/– ధరావత్తు సొమ్ము: రిజర్వుధరలో 10%

పూర్వ భారముల యొక్క పట్టిక: ఏమీలేవు

విక్రయమునకు సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం క్రింద తెలిపిన లింక్ https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx or https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం : గుంటూరు, తేది: 06-02-2026 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచి, గుంటూరు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

బృందావన్ గార్డెన్స్ బ్రాంచి-13591

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 నిబంధనలతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ–వేలం అమ్మకం నోటీసు.

ఈ వేలం తేదీ మరియు సమయము: 13-03-2026, మ. 12.00 గం. నుండి సా. 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

బకాయి మొత్తం: రూ. 31.01.2026 నాటికి రూ. 56,97,273.46

రిజర్వు ధర (రూ.): రూ. 48,72,000/- ధరావత్తు ధర : రిజర్వుధరపై 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/-

రిజర్వు ధర (రూ.): రూ. 58,52,000/- ధరావత్తు ధర : రిజర్వుధరపై 10% బిడ్ పెంపుదల మొత్తం: రూ. 60,000/-

బకాయి మొత్తం: ది. 31.01.2026 నాటికి రూ. 9,01,485.80

డోర్ నెం. 63-8-944 (పాత డోర్ నెం. 16-8-346), అసెస్‌మెంట్ నెంబర్: 1021073764.

రిజర్వు ధర (రూ.): రూ. 68,78,000/-, ధరావత్తు ధర : రిజర్వుధరపై 10%, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 70,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి: https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx. or https://baanknet.com. లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 07.02.2026 అధీకృత అధికారి

ప్రదేశము: గుంటూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచి

డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్.వి.ఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వి.ఐ.పి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 98312 00669, 96409 33383.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా/లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్ తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో" "అది ఎలా ఉన్నదో" అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదీలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వుధర, జమ చేయవలసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచి పేరు: అరండల్‌పేట, గుంటూరు.

ఈ–వేలం తేది మరియు సమయం: 25-02-2026, ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 25.02.2026 మ. 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీ మేకల బాలకృష్ణ, (అకౌంట్ నెం: 423800NC00002093), డి.నెం. 1-126, పమిడిపాడు, నూజెండ్ల, గుంటూరు-522660 మరియు శ్రీమతి పటపంతుల శేషరత్నం, డి.నెం. 1-126, పమిడిపాడు, నూజెండ్ల, గుంటూరు-522660. డిమాండ్ నోటీసు తేదీ: 07-05-2024, బకాయి మొత్తం: 01.05.2024 నాటికి రూ. 30,82,942.70 (అక్షరాలా ముప్పై లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది ...) ... స్వాధీనం తేదీ: 09-08-2024, స్వాధీన స్వభావం: 17.11.2025

... బిడ్ పెంపుదల మొత్తం: రూ.0.10 లక్షలు

రిజర్వుధర: రూ.25.00 లక్షలు ధరావత్తు: రూ.2.50 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఎన్కంబరెన్స్ ప్రకారం పరిధమైన ఎన్కంబరెన్స్ లేవు.

... https://BAANKNET.COM ... www.pnbindia.in ...

SARFAESI చట్టం 2002 లోని రూల్ 8(6) R/W9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది: 06-02-2026, ప్రదేశము: విశాఖపట్నం అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

గంజాయి విక్రయించే ముఠా అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ భానోదయ, చిత్రంలో వెనుక ముసుగుల్లో నిందితులు

గుంటూరు రూరల్: గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను కాకుమాను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నగరంలోని సౌత్ సబ్‌డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ భానోదయ తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి వినియోగం విక్రయాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్దనుంచి 3.95 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి సంబంధిత అక్రమ కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా పాత నేరస్తులు, గంజాయి కేసుల్లో పాల్గొన్న నిందితులు, ఇతర అనుమానితుల కదలికలపై జిల్లా పోలీసులు కఠిన నిఘా పెట్టి దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో గతంలో గంజాయి కేసులో పట్టుబడి, జువైనల్ హోంలో ఉన్న ఓ మైనర్ ఇచ్చిన సమాచారం మేరకు దేవరకొండ వెంకటరంజిత్‌కుమార్, మరికొంత మంది గంజాయి వ్యాపారంలో పాల్గొంటున్నట్లు నిర్ధారించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిఘా కొనసాగించామన్నారు. నిఘాలో శుక్రవారం కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపట్ల పెదనందిపాడు రహదారిలో ఉన్న డంపింగ్ యార్డు వద్ద గంజాయి కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి లభ్యమైందన్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, వారు విశాఖపట్నం, ఒడిశా ప్రాంతాల నుంచి గంజాయిని అక్రమంగా తెచ్చి బాపట్ల, మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు అంగీకరించారన్నారు. నిందితులు బాపట్లకు చెందిన దేవరకొండ వెంకట రంజిత్‌కుమార్, బాపట్లకు చెందిన జూటు చైతన్య పరమేశ్వరరావు, మచిలీపట్నంకు చెందిన జొన్నకూటి ఉదయ కిరణ్, బాపట్లకు చెందిన మల్లెల ఆరాధన రాజా, పొట్లూరు గణేష్ అలియాజ్ బుద్ధ గణేష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రత్తిపాడు సీఐ శ్రీనివాసరావు, కాకుమాను ఎస్ ఏకానాథ్ సిబ్బంది నరసింహ, అశోక్, ప్రసాద్, శ్రీను, చిరంజీవి తదితరులను డీఎస్పీ అభినందించారు.

నకిలీ పురుగు మందులు గుర్తించడం కీలకం



కొరిటెపాడు(గుంటూరు): నకిలీ పురుగు మందులు గుర్తించడంలో లాబొరేటరీలు కీలకంగా పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు మనజీర్ జిలాని సుమూన్ కోరారు. గుంటూరులోని పురుగు మందుల పరీక్ష కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. పురుగుమందుల శాంపిల్స్ పరీక్షా విధానం, విశ్లేషణ ఫలితాలు ఇన్‌సైట్ యాప్‌లో నమోదు చేయడంపై ఏడీఏ సీహెచ్ తిరుమలాదేవి, యనలిస్ట్‌లను అడిగి తెలుసుకున్నారు. మనజీర్ జిలాని సుమూన్ మాట్లాడుతూ పురుగుమందుల శాంపిల్స్‌ను తప్పిదాలు లేకుండా పరీక్ష చేసి, నకిలీ పురుగుమందులను అరికట్టాలని సూచించారు. గుంటూరు పురుగుమందుల ల్యాబ్‌కు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్(ఎన్ఏబీఎల్) వచ్చేలాగా కృషి చేయాలని ఆయన సూచించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

SPOKEN ENGLISH

■ స్పోకెన్ ఇంగ్లీష్ కేవలం 35 రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. బిశ్వా.అశోక్ కోచింగ్ సెంటర్ 4/17 బ్రాడీపేట, గుంటూరు. సెల్ : 7780618307, 9440181408

REAL ESTATE

■ ఎర్రచందనం పెంపకానికి అనువైన నేలలున్న ప్రకాశం జిల్లాలో ఎర్రచందనం ఫామ్‌ల్యాండ్‌ను కొన్ని వేలమంది ఇప్పటికే కొనియున్నారు. మరి మీరు కూడా ఆలోచించండి, చూడండి తరువాత నిర్ణయం తీసుకోండి. సంప్ర॥ 9908822077

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైన ప్లాట్స్ అ/కొ॥ సంప్ర॥ జన చైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770139

BUILDING CONSTRUCTION

■ చిర్రావూరులోని పాత భవనాన్ని(చర్చిని) తొలగించువారు మరియు రద్దు (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు బంగళాపెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తి గల వారు సంప్ర॥ 9533486482, 8886732208

FLAT FOR SALE

■ శ్యామలనగర్, 8వలైనులో స్మృతిశిల్పం హోమ్స్ లో 3BHK, 1500Sft ఈస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్ అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9515940259

■ గుంటూరు నగరంపాలెం మెయిన్‌రోడ్ opp రిలయన్స్ స్మార్ట్ ముళ్ళపూడి ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం. 304 అమ్మకమునకు కలదు. 9603053455, 9177399776

■ గుంటూరు, నల్లపాడు రోడ్డులోని సీతారామ టౌన్‌షిప్‌లో తూర్పు ముఖంగా కొన్ని లగ్జరీ ఫ్లాట్‌లు అమ్మకానికి కలవు. సంప్రదించండి. 7893817275, 9849115045

HOUSE FOR SALE

■ చీరాల కొత్తపేట RTC కాలనీలో 9సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ 91776 44898, 70933 21399.

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, అపార్ట్‌మెంట్‌లు, రేకుల షెడ్ లు, పెంకుటిల్లు పగలగొట్టి నేలమట్టం చేసి ఇవ్వబడును. పాత కలప, రేకులు కొనబడును. సంప్ర॥ 8639394993

■ పాతబిల్డింగ్‌లు పెంకుటిల్లు రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

■ కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, BPCL పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు అమ్మకానికి భూమి. ఫోన్ నంబర్ : 9553322091, 9553322081.

PLOT FOR SALE

■ నల్లపాడు మరియు కొప్పురావూరు రోడ్లలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. కొప్పురావూరులో చ॥గ॥ 14,000 & నల్లపాడులో 17000 అమ్మకానికి కలవు. డైరెక్ట్ పార్టీ సంప్ర॥ 9347815466

■ Hyd హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, కుంట్లూర్ మెట్టు బాటసింగారం శ్రీమిత్ర జనచైతన్య వెంచర్స్ ప్లాట్ కొన. 9553973999, 6303049720

■ BRTS రోడ్డుకి 3 బిట్, గాంధీనగర్, సీతన్నపేట మూడు వైపుల రోడ్స్ 706 చ॥గ॥ ఓపెన్ ప్లాట్ అమ్మబడును. Ph: 8712458054, 8309022578

SERVICES

BABY CARE CENTER

■ సంతోష్ బేబీకేర్ సెంటర్ 4 నెలల నుండి 4 సం॥ వరకు మీ పాప/ బాబులను జాగ్రత్తగా చూడబడును. 2వ లైను అంకమ్మనగర్, గుంటూరు. 8686209090, 8686309090

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ రజక కన్వర్ట్ క్రిస్టియన్, బి.టెక్ సాఫ్ట్‌వేర్ జాబ్, 25సం., 5'.5", వరుడికి రజక కన్వర్ట్ క్రిస్టియన్ అమ్మాయి కావలెను. సంప్ర. 86394 58719

WANTED

■ Wanted Data Entry Operators Male -15, Female-2, Sal: 10,000/- TA + DA Work Location - All over AP. Cont: 9063912997

■ M.S.M ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, Guntur. ఇంటర్యూ : ఇంటర్ (MPC) & M.P.H.W, MLT వెటర్నరీ, B.Sc Comp, B.Com Comp అన్ని సబ్జెక్టులకు లెక్చరర్స్& స్కూల్స్ ప్రీ ప్రైమరీ మదర్ టీచర్స్ ప్రైమరీ సబ్జెక్ట్ టీచర్స్ కావలెను. 7386706839

■ గాయత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్స్, ANM / GNM నర్సులు, PRO's, రిసెప్షనిస్ట్ కావలెను.కొత్తపేట, ఓల్డ్ క్లబ్ రోడ్. 8008999100

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు రిసెప్షన్ మేనేజర్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. జీతం: 13000/- ఫోన్: 7794946666

■ మా ఫుడ్ ప్రొడక్ట్స్ సేల్ చేయుటకు (P/F) అభ్యర్థులు కావలెను. అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. సంప్ర॥ OSR ఫుడ్స్, బ్రాడీపేట, గుంటూరు. 80748 39053

■ ఓల్డ్ క్లబ్ రోడ్‌లో ఆపిల్ డెంటల్‌లో పని చేయుటకు Chair Side Assistant కావలెను. వయస్సు: 18–30సం॥, గుంటూరు లోకల్ వారికి మాత్రమే. సంప్ర॥ 6302243437

■ ఇండస్ ఇండ్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ తెనాలి బ్రాంచ్‌కు మహిళా ఉద్యోగులు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. వయస్సు: 21– 50, తెనాలికి 5.కి.మీ వారు. 9246417319

■ విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో పేషంట్‌లని, పెద్దవారిని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కాంపౌండర్లు, నర్సులు (M/F) కేర్‌టేకర్స్ కావలెను. Sal: 24K. వాట్సప్ / కాల్. ✆ 98850 25559, 91608 35559

3BHK Full Finished Ready to Occupy FLATS FOR SALE



- North & East Facing Flats
- A.c, Geyser, Chimney
- Gypsum Ceiling • Wardrobes
- Car & Bike Parking

2nd Lane, Pattabhipuram, Guntur. ✆ 9666618459

■ కేర్ టేకర్స్, నర్సులు విజయవాడ లోని పేషంట్ ఇంటి వద్దనే ఉండి చూసు కొనుటకు కావలెను. ఆంధ్ర హోమ్ కేర్, మంచి జీతం.✆ 9701857559 / 7815835561.

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం: 20,000 - 31,000/- ఫో + వసతి + ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

■ గుంటూరులో ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10thపాస్, జీతం: 15వేలు వరకు + బోనస్. సంప్ర॥ 9440870099

■ Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Loc: Guntur. 7799960199,149.

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు ఇన్‌ఛార్జ్‌స్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33372

■ గుంటూరు హాస్పిటల్ నందు ఆయా కావలెను. ANM, GNM, నర్సింగ్ అనుభవం కలిగిన స్టాఫ్ మరియు ఇంగ్లీష్‌లో O.P రాయగలిగిన లేడి రిసెప్షనిస్ట్ లోకల్ వారు కావలెను. 7997777108

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు బ్యాచ్ ఇన్‌ఛార్జ్‌స్, క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45సం వత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 92487 13335

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22సంవత్సరాలు నుండి 40 సంవత్సరములు వరకు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 9248733320

■ ప్రభుత్వ గుర్తింపు పొందిన సోలార్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.జీ: 10,000+ అడ్వాన్స్:5,000+కమీషన్:5,000(ప్రతి కనెక్షన్‌కు) నెలకు కనీసం 5 కనెక్షన్లు టార్గెట్. ఆదాయం: 10,000 + 20,000 = 30,000 (సుమారు) నెలకు. ఆ.డిగ్రీ/ITI/డిప్లొమా/ఇంటర్(P/F) విద్యార్థులు, LIC ఏజెంట్లు & ఆసక్తిగల వారు కూడ అర్హులు. ఇంటర్వ్యూ 08.02.2026 - 09.02.2026 వరకు, 9 A.M-4P.Mవరకు.స్థలం:హౌస్‌నెం.B1, బృందావన్ కాలనీ, పొన్నంపల్లి, చెరుకూరు (మం), బాపట్ల జిల్లా. 9618209171, 7842949608

■ శ్రీ త్రినేత్ర టీవీ ఛానల్‌లో పని చేయుటకు సిబ్బంది కావలెను. యాంకర్లు, కెమెరామెన్, టెలికాలర్లు, స్క్రిప్ట్ రచయితలు, విలేఖరులు గ్రాఫిక్ డిజైనర్లు, జిల్లా వారీగా మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి. సెల్ : 93928 04200.

■ సేల్స్ రిప్రజెంటేటివ్స్ మరియు సేల్స్ ఇంజనీర్స్ ప్రముఖ ఇంజనీరింగ్ కంపెనీ (ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్) వారికి ఉమ్మడి నెల్లూరు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లాలలో పనిచేయుటకు కావలెను. వసతి సౌకర్యం కలదు. అనుభవం గలవారు మరియు ఫ్రెషర్స్. ✆ 98481 13083, 77805 26322, coastguru@gmail.com

■ నరసరావుపేట దగ్గర ప్రముఖ ఆక్వా కంపెనీలో పనిచేయుటకు బాయిలర్ ఆపరేటర్ కావలెను. ITI / డిప్లొమా ఎలక్ట్రికల్ క్వాలిఫికేషన్ కలిగిన యువకులు కావలెను బయోడేటా పంపవలసిన mail.id admin@valvin.in సంప్రదించండి: ✆ 9618157339 /96639 09856 / 9441484802

■ శివకార్తికేయ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను, పిల్లలను చూసుటకు వర్కర్స్ /నర్సులు కావలెను.ఫ్రీవసతి భోజనం.జీ: 20K. Ph:9912011499, 9912011899.

■ Vishal Singh Bais Security Agency Required Ex-servicemen Gunmen with Gun and License to work at PGCIL Chilakaluripeta on DGR Minimum Wages C city, Interested persons Cont : 9246812289, 9246812250

■ శ్రీ మంజునాథ హోమ్‌కేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు ఆయాలు, నర్సులు(M/F)కావలెను. జీ. 18,000 to 30,000/- రూం+మీల్స్ ఫ్రీ. 9347335969, 8977182524

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో లేడి కేర్‌టేకర్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్,హౌస్‌కీపింగ్, వాచ్‌మెన్ & భార్యాభర్తలు కావలెను.Ph:8985114453, 9391036931

■ నరసరావుపేట గుంటూరు బ్యాంక్ వాలుయార్ ఆఫీస్‌లో పనిచేయుటకు డిప్లొమా సివిల్ ఇంజనీర్ కావలెను. ఫోన్ : 95057 99599

గుంటూరు 7075167663 7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారు చెప్పే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేసేటప్పుడు పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

మహిళల ప్రత్యేక సమావేశం

దుగ్గిరాల: సమాజంలో దురాగతాలపై స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం దుగ్గిరాల మండలం ఈమని గ్రామంలో రక్షణ సైన్యం ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. లెఫ్టినెంట్ కల్నల్ ఆనం దరాణి మాట్లాడుతూ... దేవుని వాక్యం వినిపించారు. సమాజంలోని దురాగతాల నుంచి ప్రజలను శక్తివంతంగా చేయాలని సూచించారు. సాత్వికమ్మ, సీమోనుకుమారి, సువర్ణకుమారి, నాగలీల, సుజాత, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు తీరు పరిశీలన

ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాద్ యూనిట్ వేములూరిపాడులో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటలను ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం ప్రాంతీయ పరిశోధన స్థానం లాం శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో శనివారం పరిశీలించారు. పాటించిన పద్ధతుల గురించి, వ్యవసాయ పెట్టుబడుల గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతర పంటల వివరాలు పీఎండీఎస్ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే దిగుబడి, లాభాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లాం శాస్త్రవేత్తలు డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీలతావాణి, మోడల్ మేకర్ ఇర్ల వెంకటేశ్వర్లు, రైతులు నాగచంద్రిక, కె.సాంబశివరావు, టి.నరసింహారావు పాల్గొన్నారు.

క్రీడలతో ఎంతో మేలు

ఫిరంగిపురం: యువతకు క్రీడలతోనే శారీరకంగా, మానసికంగా మేలు చేకూరుతుందని సెయింట్‌పాల్స్ హైస్కూల్ హెచ్ఎం పి.శౌరిరాజు అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ పాల్స్ గ్రౌండ్‌లో శనివారం జి. అనిల్‌కుమార్, ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు జిల్లాల స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమాన్ని హెచ్ఎం ప్రారంభించి మాట్లాడారు. జయాపజయాలతో పనిలేకుండా క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొనాలని చెప్పారు. క్రమశిక్షణతో ఆడితే విజయాలు సాధించవచ్చన్నారు. గొల్లపాలెం సర్పంచ్ డి.మెల్కియా మాట్లాడుతూ క్రీడాకారులు కష్టపడి గెలుపొందాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌కు 30 టీములు నమోదు చేయించుకున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డి.సాంబిరెడ్డి, బి.తోమాస్, పి.రమేష్‌లు తెలిపారు.

కొనసాగిన కార్మికుల దీక్షలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు తమకు రావాల్సి బకాయిల కోసం నిర్వహిస్తున్న దీక్షలు శనివారం 431వ రోజుకు చేరుకున్నాయి. శిబిరాన్ని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, సాంబశివరావు, సూర్యప్రకాషలు ప్రారంభించి మద్దతు తెలిపారు. నాయకులు డి. నాగేశ్వరరావు, గురవయ్య, సుభాని, పిచ్చయ్య, మల్లేశ్వరి, జాన్సి, సాంబయ్య, సుభాని పాల్గొన్నారు. దీక్షల్లో లక్ష్మి, స్వర్ణకుమారి, శారద, నవనీతం, శారమ్మ తదితరులు కూర్చున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

దుగ్గిరాల: మోరంపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం మధ్యాహ్నం మోరంపూడి వద్ద ఎదురెదురుగా వేగంగా వస్తున్న రెండు బైకులు అదుపు తప్పి ఢీకొన్నాయి. తెనాలి మారీసుపేటకు చెందిన అద్దేపల్లి నాగేశ్వరరావుకు ఈ ప్రమాదంలో కాలుకు, తలకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించడంతో సిబ్బంది వచ్చి క్షతగాత్రుడిని వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ

దుగ్గిరాల: నిర్ణీత వయస్సు వచ్చిన తర్వాతే పిల్లలకు వివాహం జరిపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి అన్నారు. శనివారం దుగ్గిరాల మండల కేంద్రంలోని శివాలయం సెంటర్ నందు బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వాణి మాట్లాడుతూ రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామని చెప్పారు. వివాహ వయస్సు రాకుండా పెళ్లి చేయటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమిస్తే రెండేళ్ల జైలు, రూ. లక్ష జరిమానా, అవసరమైతే రెండూ విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, స్థానికులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులు

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

దుగ్గిరాల: పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం దుగ్గిరాల మండల కేంద్రంలోని లూథరన్ చర్చి ఆవరణలో సెంట్రల్ వేర్ హౌస్ ముఠా కార్మికులతో, రిక్షా కార్మికులతో నాయకులు సమావేశం అయ్యారు. కార్మికులను సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా పేదలు, కార్మికుల పట్ల ప్రవర్తిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 12న రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాలలో ప్రదర్శన, ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెట్టి బాలరాజు, జి.శ్రీనివాసరావు, రత్నాకర్, వందనం, వెంకటేశ్వర్లు, శేషగిరి, బుజ్జి, సురేష్,పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పోలీసులకు కాల్పులపై శిక్షణ

మేడికొండూరు: మేడికొండూరు పోలీస్ స్టేషన్‌లో గుంటూరు జిల్లా సాయుధ పోలీసు దళాల పోరాట సంసిద్ధతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో వార్షిక కాల్పుల శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పేరేచర్ల ఫైరింగ్ రేంజ్‌లో అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఎ. హనుమంతు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 150 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

రహదారుల వెంట గడ్డి తొలగించండి

మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు

తెనాలిఅర్బన్: రోడ్ల వెంట ఉన్న పిచ్చిగడ్డిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ జె.ఆర్.అప్పలనాయుడు సూచించారు. 29వ వార్డు సుగాలి కాలనీ సుల్తానాబాద్‌లో శనివారం ఆయన పర్యటించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. మురుగు కాల్వలపై ఇసుక, కంకరు వంటి వాటిని పోసిన ముగ్గురు యాజమానులకు రూ.200 చొప్పున అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వల్లో ఎటువంటి వ్యర్థాలు వేయవద్దని సూచించారు. ప్రతిరోజు కాల్వలను బాగు చేయాలన్నారు. ఆయన వెంట ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు, ఏఈ కళ్యాణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దారా రాజేష్, తదితరులు ఉన్నారు.

పనులు పరిశీలిస్తున్న అప్పలనాయుడు

యువతకు స్ఫూర్తి గ్రూప్–1 విజేతలు

అభినందన సభలో తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ

తెనాలి: ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షల్లో పట్టుదలతో చదివి ఉద్యోగాలను సాధించిన తెనాలి విజేతలు నేటి విద్యార్థి లోకానికి స్ఫూర్తిదాయకమని మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ అన్నారు. ప్రభుత్వం 2023లో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్–1 పరీక్షల ఫలితాలు ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో తెనాలి నాజరుపేటకు చెందిన అడపాల ఓంకార వెంకట నాగేశ్వరరావు డీఎస్పీగా, జయప్రకాష్ నగర్ నివాసి అమర్తలూరి స్పందన ఎంపీడీవోగా ఎన్నికయ్యారు. ఏపీఎన్జీవో అసోసియేషన్, తెనాలి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వీరిద్దరి అభినందన సత్కారాన్ని ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, ఎంపీడీవో అత్తోట దీప్తి, ఎన్జీవో, తెనాలి యూనిట్ అధ్యక్షుడు వి.భిక్షాలు, కార్యదర్శి సాయికృష్ణ, కోశాధికారిఅనిల్, కిషోర్, వేణు, జనార్ధన్, రామకృష్ణ, కృష్ణమోహన్, సచివాలయం ఉద్యోగులు శేషు, వికాస్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెనాలి: ఏపీపీఎస్సీ గ్రూప్–1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికైన అడపాల ఓంకార శివనాగేశ్వరరావును ఆయన చదువుకున్న శ్రీ రోజరి కాన్వెంట్ పాఠశాలలో శనివారం ఘనంగా సత్కరించారు. తమ కాన్వెంటులో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన శివనాగేశ్వరరావు డీఎస్పీగా ఎంపిక కావటం గర్వకారణమని పాఠశాల డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, లక్ష్యంపై ఏకాగ్రత ఉంటే ఏ స్థాయికైనా చేరుకోవచ్చని తెలిపారు. ప్రిన్సిపల్ వెంకట మహాలక్ష్మి మాట్లాడుతూ, నాగేశ్వరరావు విజయం ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సత్కారగ్రహీత నాగేశ్వరరావు మాట్లాడుతూ, తన జీవితానికి పునాది వేసింది శ్రీ రోజరి కాన్వెంట్ పాఠశాలేనని చెప్పారు. గురువుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి, పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

విజేతలను సత్కరిస్తున్న నిర్వాహకులు

వీనులవిందుగా వేంకటేశ్వరస్వామి గానామృతం

తెనాలిటౌన్: స్థానిక బాలాజీ రావు పేట లోనీ ప్రియా థియేటర్ ఎదురు గల కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడుకొండలస్వామికి ఏడు శనివారములు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం శనివారం 5వ పర్యాయం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. తొలుత స్వామివారికి విశేష పూజాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృత్వంలో బృంద సభ్యులు, మహిళా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతాన్ని వీనులవిందుగా ఆలపించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు భూదాన విరాళాల దాతలకు ట్రస్ట్ సభ్యులు జ్ఞాపిక ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు ఆర్. వి . కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం ఏడు శనివారాలు పాటు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఏడు పర్యాయాల పాటు నిర్వహించే గానామృతం ఐదో పర్యాయం కొనసాగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో సుందర మనోహరంగా నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం నిర్మించనున్నట్లూ వెల్లడించారు. దివ్య క్షేత్రం నిర్మాణానికి భక్తుల నుండి భూదాన విరాళం సేకరించడం జరుగుతుందని, దాతలు తోచిన విరాళం అందజేసి సహకరించాలని కోరారు. గానామృతం అయిదో పర్యాయం ముగింపు సందర్భంగా ఫిబ్రవరి 21వ తేదీన శ్రీ మహా సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు వివరించారు. పలువురు భక్తులు సుమారు 14 అడుగుల మేర భూదాన విరాళమును ట్రస్టుకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వర రావు, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, గుడివాడ బాలకృష్ణ, కోట బద్రీనాథ్ గుప్తా, రొంపిచర్ల సురేష్, మాజేటి వెంకటేష్ , గోలి సోమశేఖర్, వెచ్చా కిషోర్, బచ్చు లీలా ప్రసాదరావు, కోట రవిశంకర్, ,సంకీర్తన బృందం సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న మహిళలు

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

మంగళగిరి టౌన్ : మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు టీడీపీ నాయకులు శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సాంబశివరావు, విజయ, సామ్రాజ్యం, వెంకట సాయివరప్రసాద్, తిరుపతయ్యలకు చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. మొత్తం రూ. 5,31,640 ఆర్థిక సాయం పంపిణీ చేసినట్లు నేతలు పేర్కొన్నారు.

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరానికి చెందిన బడిపాటి సిసింద్రీ కుమార్తెకు రూ. 6,53,694, ముత్తె సుబ్రహ్మణ్యంకు రూ.36,387, ముళ్ళపూడి ప్రశాంతికి రూ. 20 వేల సాయాన్ని చెక్కుల రూపంలో తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఈ సాయం మంజూరు అయిందని టీడీపీ నేతలు తెలిపారు. నాయకులు ముమ్మిడి సత్యనారాయణ, దాసరి కృష్ణ, ఈపూరి బాబు, కాట్రగడ్డ మధుసూదనరావు, పాస్టర్ శాంసన్, షేక్ నాగూర్ వలి, బాబూరావు, భీముడు, రాజా, వడ్డేశ్వరం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

తప్పని యూరియా తిప్పలు

దుగ్గిరాల: యూరియా కోసం సొసైటీ వద్ద రైతులు పడిగాపులు పడుతూ, భారీ క్యూ లైనులో ఉదయం నుంచి వేచి ఉండి అవస్థలు పడ్డారు. శనివారం దుగ్గిరాల మండలం పెదపాలెంలోని సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు ఉదయం ఏడు గంటలకు చేరుకుని వేచి ఉన్నారు. అధికారులు సరిపడా అందుబాటులో ఉందంటున్నా, ఎందుకు అందించడం లేదని రైతులు ప్రశ్నించారు. రోజువారీ పనులు పక్కన పెట్టి యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నామని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారుల స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

తాడేపల్లి రూరల్: ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించండి

కొల్లిపర: గ్రామాల్లో ప్రజలు కుటుంబ సర్వేకు సహకరించాలని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులపై ఎంపీడీవో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 20516 గృహాలను 327 క్లస్టర్లుగా విభ జించి సచివాలయం సిబ్బంది ద్వారా వేగవంతంగా సర్వే చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 45శాతం సర్వే పూర్తియిందన్నారు.

సెలూన్‌లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

తెనాలిటౌన్: నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తుందని విద్యుత్‌శాఖ తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు అక్కల సత్యనారాయణ తెలియజేశారు. నిరుపేదల నాయీబ్రాహ్మణుల కోసం ప్రభుత్వం ఈ వెసులుబాటును తీసుకొచ్చిందని చెప్పారు. స్థానిక చెంచుపేటలోని విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు అక్కల సత్యనారాయణ శనివారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జీవో ప్రకారం కేవలం నాయి బ్రాహ్మణ సెలూన్లలో 200 యూనిట్లు కంటే తక్కువ విద్యుత్ వినియోగించుకుంటే వారికి బిల్లు ఉండదని చెప్పారు. పట్టణాల్లో రూ.75 వేలు, గ్రామాల్లో రూ.60 వేలు ఆదాయం కలిగినవారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. సంబంధిత సెలూన్ల నిర్వాహకులు సంబంధిత మండల తహసీల్దారు నుండి ఆదాయ ధృవీకరణ పత్రం తీసుకుని ఆధార్, కులధృవీకరణతో సహా సమర్పిస్తే ప్రభుత్వ రాయితీ వర్తిస్తుందని వివరించారు.షాప్ కాకపోతే ఇంటి యజమాని నుండి అగ్రిమెంట్ పత్రాన్ని ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

20న మహాధర్నాను జయప్రదం చేయండి

రజక సంఘం నాయకులు పిలుపు

తాడేపల్లి రూరల్: రజకుల సమస్యల పరిష్కారం కోసం సామాజిక రక్షణ చట్టం తెస్తామన్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చాలని ఈ నెల 20వ తేదీ జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని రజక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని చిట్యాల ఐలమ్మ కల్యాణ మండపం వద్ద మహా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర కోశాధికారి బొజ్జ సుబ్బారావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా నేటికీ సమాజంలో వెనుకబడిన తరగతుల ప్రజలపై కులవివక్ష వివిధ రూపాల్లో కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రజకవృత్తి అంతరించడంతో నేడు రజకులు జీవనోపాధి కోసం అపార్ట్‌మెంట్ల వద్ద వాచ్‌మెన్ కం ఇస్త్రీదారులుగా ఉంటుందన్నారని తెలిపారు. ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా సర్వే నిర్వహించి గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని, కనీస వేతన చట్టం అమలు, విధుల నిర్వహణకు నిర్ణీత కాలపరిమితి కూడా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలా రజకులకు సామాజిక రక్షణ చట్టం తేవాలని కోరారు. 2024 ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలన్నారు. రజకుల సంక్షేమానికి 90 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని కోరారు. యాభై ఏళ్లు దాటిన రజకులకు పెన్షన్లు మంజూరు చేయాలని, రజక లాండ్రీ వృత్తిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సబ్సిడీపై మంజూరు చేయాలని కోరారు. ఇవే డిమాండ్లతో ఫిబ్రవరి 20వ తేదీ తాడేపల్లి మెయిన్‌రోడ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాగోలు శ్రీనివాసరావు, ఉండవల్లి పార్థసారథి, తాడేపల్లి సాంబశివరావు, ధరణికోట వీరాంజనేయులు, యానాదిరావు, కె. శ్రీనివాసరావు, నరసింహారావు, బాబూరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 20 ఫిర్యాదులు

తాడికొండ: సీఆర్డీఏ శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో రాజధాని రైతుల నుంచి 20 అర్జీలు వచ్చినట్లు కమిషనర్ కె.కన్నబాబు తెలిపారు. శనివారం రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను అధికారులకు అందజేశారు. సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అమరావతిలో భూ వ్యవహారాలు 12, సామాజిక సంక్షేమానికి సంబంధించి 3, ప్లానింగ్‌కు సంబంధించి 2, సామాజిక సంక్షేమం (ఇంజినీరింగ్)కి చెందినవి 2, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన ఒక ఫిర్యాదు అందాయి.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

విద్యతోనే ఉన్నతస్థాయి సాధ్యం

ప్రిన్సిపల్ పాటిబండ్ల శ్రీనివాసరావు

తెనాలిఅర్బన్: విద్యతో ఉన్నత స్థితికి చేరుకోవచ్చని వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాటిబండ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. వైష్ణవి జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ డే వేడుకలను కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. టెక్నాలజీని అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల సెల్‌ఫోన్లను పరిశీలిస్తూ వారిపై ప్రత్యేక దృష్టి నిలపాలన్నారు. అనంతరం గత ఏడాది నిర్వహించిన ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు, నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

12న సమ్మెను విజయవంతం చేయండి

కొల్లిపర: కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, కార్యదర్శి జి.రమణ విజ్ఞప్తి చేశారు. శనివారం కొల్లిపరలోని పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ప్రచార యాత్రలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్ని మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు, వీఓఏ లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే ఇప్పుడు ఉన్న హక్కులు కూడా హరించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి ములకా శివసాంబి రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పంచాయతీ కార్మికుల టెండర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని నూతన విత్తనం చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జయప్రద, నిర్మల జ్యోతి, సంతోష్ కుమారి, లావణ్య రమేష్ రామయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో నాయకులు

అసంఘటిత కార్మికులకు తీవ్ర అన్యాయం

ప్రచారజాత ముగింపులో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ

తెనాలి: కేంద్రప్రభుత్వం అమల్లోకి తెస్తున్న నాలుగు లేబర్‌కోడ్లతో అసంఘటిత కార్మికులకు అన్యాయం జరుగుతుందని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ అన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఈనెల 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా కొనసాగిన కార్మికసంఘాల ప్రచారజాత శనివారం సాయంత్రం తెనాలి చేరుకుంది. సీఐటీయూ నాయకులు షేక్ హుస్సేన్‌వలి స్వాగతం పలికారు. డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసి గ్రామీణ పేదలకు కూడా కేంద్రం అన్యాయం చే స్తోందని విమర్శించారు. జిల్లా వర్కింగ్ విమెన్ నాయకురాలు జి.రమణ మాట్లాడుతూ, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు అతి తక్కువ వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నా, పాలకులకు కనికరం లేదన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని ఆదేశాలున్నా అమలు చేయటం లేదని విమర్శించారు. ఫిబ్రవరి 12 సమ్మె లో మహిళా కార్మికులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు కేబీ ప్రసాద్ మాట్లాడుతూ 12వ తేదీ ఉదయం 9 గంటలకు మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద నుండి కార్మిక ప్రదర్శన ప్రారంభం అవుతుందని గాంధీ చౌక్ మీదుగా బోసురోడ్డులోని జీడీసీసీ బ్యాంకు వరకు కొనసాగుతుందని చెప్పారు. కుటుంబాలుగా ర్యాలీకి తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఏవీఎన్ కుమారి, ఎస్.సుబ్రహ్మణ్యం, జి.వెంకటసుబ్బయ్య, సీహెచ్ శేషగిరిరావు, పవన్‌తేజ రెడ్డి, ఎం.సాంబశివరావు, ములకా శివసాంబిరెడ్డి, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి, కె.సాంబశివరావు పాల్గొన్నారు.

తెనాలి చేరుకున్న ప్రచారజాతలో నాయకులు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

ఏఐ పెట్టుబడుల్లో.. భారత్ @ 8

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దేశాల మధ్య పోటీ వేగంగా పెరుగుతున్న వేళ.. పెట్టుబడుల పరంగా భారత్ కూడా ఈ రేసులో ముందంజలోనే ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వెల్లడించింది. 2010 నుంచి 2024 వరకు ఏఐలో అత్యధిక పెట్టుబడులు (జీడీపీలో శాతంగా లెక్కించినప్పుడు) పెట్టిన 11 దేశాల జాబితాలో భారత్‌కు 8వ స్థానం దక్కింది. మరో పక్క.. ఏఐ మనదేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా తెలిపింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి సుమారు రూ.50 లక్షల కోట్లు అదనంగా చేరే అవకాశం ఉందని అంచనా వేసింది.

- సాక్షి, స్పెషల్ డెస్క్

అగ్రస్థానాల్లో అమెరికా, సింగపూర్

- వరల్డ్ ఎకనమిక్ ఫోరం తాజా నివేదిక
- 2035 నాటికి భారత జీడీపీకి ఏఐ ఊతం
- జీడీపీలోకి రానున్న రూ.50 లక్షల కోట్లు
- పీడబ్ల్యూసీ ఇండియా అంచనా

ఇటీవల దావోస్‌లో.. ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బెయిన్ అండ్ కంపెనీతో కలిసి వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఓ శ్వేత పత్రం విడుదల చేసింది. దాని ప్రకారం.. 2010 నుంచి 2024 వరకు ఏఐలో పెట్టుబడుల పరంగా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, చైనా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇదే సమయంలో.. భారత్‌లో ఏఐ పెట్టుబడులు జీడీపీలో 1.2 నుంచి 1.8 శాతం వరకు ఉన్నాయి. అమెరికాలో ఇది రికార్డు స్థాయిలో 3.4 నుంచి 5.1 శాతం, సింగపూర్‌లో 3.1 నుంచి 4.6 శాతం వరకు ఉంది.

అమెరికా, చైనా దూకుడు

2010–2024 మధ్య కాలంలో ఏఐ రంగంలో పెట్టుబడులు ఏడాదికి సగటున 33 శాతం చొప్పున పెరిగాయని శ్వేతపత్రం తెలిపింది. ఏఐ రంగం అత్యంత ఖరీదైనదనీ, భారీగా పెట్టుబడులు అవసరమైనప్పటికీ తక్షణ లాభాలపై స్పష్టత లేదని పేర్కొనడం విశేషం. కానీ, అమెరికా, చైనా ఈ రంగంలో భారీ పందాలు కాస్తున్నాయి. 2010 నుంచి ఇప్పటి వరకు పెట్టిన మొత్తం ఏఐ పెట్టుబడుల్లో 65 శాతం ఈ రెండు దేశాలదే కావడమే అందుకు నిదర్శనం.

మూడేళ్లలో రూ. 6 లక్షల కోట్లు

భారత్‌లో వచ్చే మూడేళ్లలో రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఏఐ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చనున్నాయని వరల్డ్ ఎకనమిక్ ఫోరం అంచనా వేసింది. అలాగే ఏఐకి అవసరమైన అధునాతన చిప్‌లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, హార్డ్‌వేర్ రంగంలో పెట్టుబడులు ఏటా 15 నుంచి 25 శాతం వరకు పెరిగే అవకాశముందని తెలిపింది.

ఆర్థిక వ్యవస్థకూ ఊతం

భారత్ ఆర్థిక వ్యవస్థకు ఏఐ భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా అంచనా వేసింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి రూ.50 లక్షల కోట్లకుపైగా అదనంగా వచ్చి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీ రంగాల్లో ఏఐ వినియోగం వేగంగా పెరిగితే ఈ వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. 2050 నాటికి 160 కోట్ల జనాభాకు ఆహారం అందించాలంటే వ్యవసాయ ఉత్పత్తిని 70 శాతం వరకు పెంచాల్సి ఉంటుందని, దీనికి డిజిటల్ సాంకేతికతలు, ముఖ్యంగా ఏఐ అవసరమని పేర్కొంది. అలాగే విద్య, వైద్య రంగాల్లోనూ ఏఐ కీలకపాత్ర పోషించనుందని వివరించింది.

ఏఐ.. పెట్టుబడులు ఇంతింతై!

	దేశం	జీడీపీలో పెట్టుబడి శాతం
1	అమెరికా	3.4 - 5.1
2	సింగపూర్	3.1 - 4.6
3	దక్షిణ కొరియా	2.2 - 3.3
4	చైనా	1.7 - 2.6
5	యూఏఈ	1.5 - 2.3
6	జపాన్	1.5 - 2.2
6	కెనడా	1.5 - 2.2
7	యూకే	1.4 - 2
8	భారత్	1.2 - 1.8
9	యూరప్ (యూకే మినహా)	1.1 - 1.6
10	బ్రెజిల్	0.7 - 1.1

ఆధారం: వరల్డ్ ఎకనామిక్ ఫోరం శ్వేతపత్రం

ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ల వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం ఇప్పటివరకు మొత్తంగా రూ.55 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'భారీ డేటా సెంటర్ల' సంఖ్య 1,136 కాగా 2030 నాటికి ఇది 2,000 దాటొచ్చని అంచనా.

ఆధారం: వరల్డ్ ఎకనమిక్ ఫోరం శ్వేతపత్రం

క్లుప్తంగా...

అంబటిపై మరో అక్రమ కేసు

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణ పోలీసుస్టేషన్‌లో అక్రమ కేసు నమోదైంది. ముఖ్యమంత్రిని, ఆయన కుటుంబ సభ్యులను అంబటి దూషించారంటూ న్యాయవాది టి.దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బీఎన్ఎస్ 196 (1), 79, 292 సెక్షన్ల కింద అక్రమ కేసు నమోదు చేశారు.

మా నివాసంలో ఎటువంటి వస్తువులు పోలేదు

అంబటి రాంబాబు కుమార్తె మౌనిక

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): గుంటూరులో ఉంటున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంలో బంగారం, వెండి ఆభరణాలు పోయాయని వస్తున్న వదంతులను ఆయన కుమార్తె మౌనిక ఖండించారు. అవన్నీ అవాస్తవాలని ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. 'మా ఇంట్లో ఎలాంటి దొంగతనం జరగలేదు. బంగారం, వెండి పోయిందన్నది పచ్చి అబద్ధం. దిగజారిన టీడీపీ రాజకీయాలకు ఇది పరాకాష్ట. ఐటీడీపీ నిర్వహిస్తున్న ఓ సోషల్ మీడియా చానల్ చేసిన ప్రసారం అవాస్తవం. కేవలం అంబటి కుటుంబ ప్రతిష్టను దిగజార్చడం కోసం, ఇది ఐటీడీపీ సోషల్ మీడియా చేసిన దుష్ప్రచారం' అని మౌనిక స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు బకాయిలు విడుదల చేయాలి

- ప్రభుత్వానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల డిమాండ్

సాక్షి, అమరావతి/కృష్ణలంక(విజయవాడ తూర్పు): ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కూటమి ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.700 కోట్లను తక్షణం విడుదల చేయాలని, లేనట్లయితే భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు హెచ్చరించాయి. శనివారం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఇన్సెంటివ్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రధాన రాజకీయ పార్టీలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల పట్ల చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తూర్పారబట్టారు. గత బడ్జెట్‌లో పారిశ్రామిక రాయితీల కింద రూ.3 వేల కోట్లు ప్రకటించి కేవలం రూ.1000 కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిందని, సమస్యలపై సీఎం చంద్రబాబుతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సంప్రదించాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని 36 మంది ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలను కలిసి విజ్ఞప్తి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ఈదుపుగంటి అనార్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన రాజకీయ పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి.

వక్ఫ్ భూములు కొల్లగొట్టే కుట్రలు సాగనివ్వం

ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మిర్జా షంషీర్ అలీబేగ్

సాక్షి, అమరావతి/మార్కాపురం: ముస్లిం సమాజం ప్రయోజనాల కోసం దాతలు అల్లా పేరుతో ఇచ్చిన వక్ఫ్ భూములను కొల్లగొట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను సాగనివ్వబోమని ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మిర్జా షంషీర్ అలీబేగ్ హెచ్చరించారు. చినకాకాని, మల్లాయపాలెంలో వక్ఫ్ భూములను అన్యాక్రాంతం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మంగళగిరి మండలం చినకాకానిలోని 71.57 ఎకరాల వక్ఫ్ భూమిని ఏపీఐఐసీ స్వాధీనం చేసుకునేందుకు యజమానులైన అంజుమన్–ఇ–ఇస్లామియా అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినా ప్రభుత్వం చట్టబద్ధమైన ప్రక్రియ పాటించకుండా పేపర్ నోటిఫికేషన్ జారీ చేయడం సరికాదన్నారు. వక్ఫ్ భూమిని రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా మార్పు చేయడం దుర్మార్గమన్నారు. మల్లాయపాలెం ప్రాంతంలో 232 ఎకరాల భూమిని కూడా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కు పేరుతో వక్ఫ్ భూములను కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు చేయడం విరమించుకోవాలన్నారు.

పుణ్యక్షేత్రాలన్నీ కలుషితం అయ్యాయని చెప్పాలనుకుంటున్నారా?

- మరుగుదొడ్లలో వాడే రసాయనాలతో తయారైన లడ్డూ తింటే మనిషి చావడా ?
- తిరుమల లడ్డూ తిని ఎంతమంది ఆరోగ్యం దెబ్బతిన్నదో హోంమంత్రి చెప్పాలి ?
- మొన్నటి వరకు ఆవు, పంది కొవ్వు..ఇప్పుడు బాత్రూం కెమికల్స్ కలిపారని ప్రచారం చేస్తారా ?
- రాజకీయాల కోసం హిందూ ధర్మాన్ని అవమానిస్తున్నారు
- చంద్రబాబు ప్రభుత్వంపై ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ఫైర్

సాక్షి, అమరావతి: పరమ పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై జరుగుతున్న దుష్ప్రచారంపై మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేంకటేశ్వరస్వామి భక్తులు మనో వేదనకు గురవుతుండగా, లడ్డూలో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదంటూ సిట్ చార్జ్‌షీట్‌లో పేర్కొనడం వారికి ఊరటనిచ్చింది. కానీ ఆ వెంటనే శ్రీశైలం దేవస్థానం లడ్డూ ప్రసాదం బాత్రూం కెమికల్స్‌తో తయారు చేశారని, అలా ఐదేళ్లపాటు విషాన్ని కలిపి భక్తులకు ఇచ్చారని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మీడియా, సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన స్పందించారు. పాలకులు హిందూమత పుణ్యక్షేత్రాలన్నీ కలుషితమయ్యాయని చెప్పాలనుకుంటున్నారా అంటూ నిలదీశారు. మరుగుదొడ్లలో వాడే రసాయనాలతో తయారైన లడ్డూ తింటే మనిషి చావడా..ఫినాయిల్ తాగితేనే ఆస్పత్రి పాలవుతారు.. మరి ఎందుకొచ్చిన అబద్దాలు ఇవన్నీ అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఆయన చివాట్లు పెట్టారు. తిరుమల లడ్డూ తిని ఆరోగ్యం దెబ్బతిందంటున్న హోంమంత్రి ఇంత వరకూ అలాంటివి ఎన్ని కేసులు నమోదయ్యాయో చెప్పాలని ఆయన నిలదీశారు. లడ్డూ ప్రసాదం తింటే ఆవు కొవ్వు తిన్నట్లు, పంది కొవ్వు తిన్నట్లు, బాత్రూం కెమికల్స్ తిన్నట్లు అంటూ ఏంటీ దరిద్ర ప్రచారం అంటూ చంద్రబాబు, హోం మంత్రి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.

సీఎం స్థాయి వ్యక్తి అలా మాట్లాడవచ్చా ?

శ్రీశైలం ప్రసాదంలోనూ కల్తీ జరిగిందని సీఎం అంటున్నారని, ఆ స్థాయి వ్యక్తి అలా మాట్లాడడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కల్తీ జరిగిందనేదానికి ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. ఇంతవరకూ ఏదైనా సిట్ వేశారా ? ఎఫ్ఐఆర్ నమోదు చేశారా ? అని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. జంతువుల కొవ్వు కలిసే అవకాశాలు ఉన్నాయని, అయితే దానిపై ఖచ్చితమైన సమాచారం లేదని, అనుమానాలేనని ఎన్‌డీడీబీ రిపోర్టులో ఉందని పవన్ కళ్యాణ్ చెబుతుంటే.. చంద్రబాబు మాత్రం జంతువుల కొవ్వు కలిసిందని కచ్చితంగా ఎలా చెబుతున్నారో తెలియడం లేదన్నారు. తిరుమల లడ్డూ విషయంలోనూ ఇలాగే ఎలాంటి విచారణ, ఎఫ్ఐఆర్ లేకుండా మాట్లాడారని, ఇప్పుడు శ్రీశైలం విషయంలోనూ అదే చేస్తున్నారని చివాట్లు పెట్టారు. వైఎస్సార్‌సీపీ మీద దాడి చేస్తున్నామని అనుకుంటున్నారని, కానీ తిరుమల, శ్రీశైలం ప్రసాదాలపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది హిందూమతానికి.. ధర్మానికి అవమానం కాదా ? దీనిపై హిందూ సంఘాలు కూడా ఎందుకు మాట్లాడడం లేదని నాగేశ్వర్ ప్రశ్నించారు.

లడ్డూ రాజకీయాలకు స్వస్తిపలకండి

- పాలకులు వ్యాపారులైతే.. ప్రజలు బిచ్చగాళ్లవుతారు..
- ఆంధ్రప్రదేశ్ రూ.16 లక్షలకోట్ల అప్పుల ఊబిలో ఉంది
- పాలన చట్టబద్ధంగా కాకుండా రాజకీయ కోణంలో సాగుతోంది
- రాష్ట్ర రాజకీయాలు–చట్టబద్ధ పాలనపై చర్చాగోష్టిలో పౌరసంస్థల ప్రతినిధులు
- విద్వేష రాజకీయాలు వీడి మెరుగైన పాలన అందించాలని చంద్రబాబుకు హితవు

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

సాక్షి, అమరావతి: లడ్డూ రాజకీయాలకు స్వస్తిపలికి మెరుగైన పాలన అందించాలని చంద్రబాబు ప్రభుత్వానికి పౌరసంస్థల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అప్పుల ఊబిలోని ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడంతోపాటు విద్య, వైద్యరంగాలను బలోపేతం చేసేదిశగా ప్రభుత్వం దృష్టిపెట్టాలని హితవు పలికారు. విజయవాడ దాసరిభవన్‌లో శనివారం పౌరసంస్థల ఆధ్వర్యంలో 'రాష్ట్ర రాజకీయాలు–చట్టబద్ధపాలన' అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ చర్చాగోష్టిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పాలకులు వ్యాపారులైతే ప్రజలు బిచ్చగాళ్లుగా మారతారనే గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ సూక్తిని చంద్రబాబు ప్రభుత్వం నిజం చేస్తోందని విమర్శించారు. సమస్యలు కానివాటిని సమస్యలుగా చిత్రీకరిస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ నడపడం బాధాకరమని చెప్పారు. ఏపీ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పి.వి.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రం దాదాపు రూ.16 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతి పౌరుడిపై రూ.3 లక్షలకు పైగా రుణభారం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్షరాస్యతలో 36వ స్థానంలో, తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాల్లో అట్టడుగున ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్వేష రాజకీయాలకు స్వస్తి పలికి, దూషణలు, ఘర్షణలను వీడి విద్య, వైద్యరంగాల్లో ముందంజలో ఉన్న కేరళ, తమిళనాడుతో పోటీపడాలని హితవు పలికారు.

మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికే పదేపదే లడ్డూ రాజకీయాలు

మాజీ ఐఏఎస్ అధికారి, లిబరేషనల్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు జి.ఎస్.ఆర్.కె.ఆర్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ, చట్టబద్ధంగా కాకుండా రాజకీయంగా సాగుతోందన్నారు. ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి లడ్డూ రాజకీయాలను పదేపదే తెరపైకి తెస్తున్నారన్నారు. ఒకనాడు బిహార్, ఉత్తరప్రదేశ్‌లో ఆటవికరాజ్యం గురించి చర్చించుకునే వాళ్లమని, నేడు ఏపీని ఆ కోవలోకి తెచ్చారని విమర్శించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ చర్చాగోష్టి లో మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి దేవీప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజీ, బీపీ మండల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆలా వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.హనుమంత రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు వినయ్‌కుమార్, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి మాట్లాడారు.

వైఎస్ జగన్‌కు భద్రత కల్పనలో ప్రభుత్వం విఫలం

మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ధ్వజం

సాక్షి, అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి భద్రత కల్పించడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ధ్వజమెత్తారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైఎస్ జగన్ పర్యటన గురించి పోలీసులకు రెండు రోజుల ముందుగానే రూట్ మ్యాప్‌తో సహా సమాచారం ఇచ్చాం. అయినా పోలీసులు నింపాదిగా వైఎస్ జగన్ పర్యటనకు ముందు రోజు రాత్రి విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యను సాకుగా చూపి రూట్ మార్చుకోవాలని నోటీస్ ఇచ్చారు. దానికి అంగీకరించిన వైఎస్ జగన్ మంగళగిరి బైపాస్, కాజ వెస్ట్ బైపాస్, నల్లగుంట, గుంటుపల్లి మీదుగా దాదాపు 50 కి.మీ. ప్రయాణించి ఇబ్రహీంపట్నం చేరుకున్నారు. అయినా తాడేపల్లి నుంచి ప్రతి చోటా పోలీసులు అడ్డంకులు సృష్టించారు. తిరుగు ప్రయాణంలో రాత్రి వేళ ఇబ్రహీంపట్నం నుంచి విజయవాడ మీదుగా నేరుగా తాడేపల్లిలోని నివాసానికి వచ్చే అవకాశం ఉన్నా పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న వైఎస్ జగన్‌ను ఎటు తీసుకువెళ్తున్నారో కనీసం ఆయన వ్యక్తిగత సిబ్బందికి కూడా చెప్పలేదు. భద్రతకు ఏ మాత్రం అనువుగా లేని ప్రాంతాల మీదుగా, ఇరుకు రోడ్లలో రాత్రి వేళ అత్యంత జనాదరణ కలిగిన, జడ్‌ప్లస్ భద్రత ఉన్న వైఎస్ జగన్‌ను తీసుకురావడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. ఏకపక్షంగా వైఎస్ జగన్ కాన్వాయ్‌ని మళ్లించడం ప్రభుత్వ కుట్రగా భావిస్తున్నాం. ఇకనైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలి.' అని గోరంట్ల మాధవ్ స్పష్టం చేశారు.

'ఆమోద'ం లేకుండానే భూ కేటాయింపు!?

- అత్యవసరంగా టేబుల్ అజెండాగా 'ఆంధ్రజ్యోతి'కి భూ కేటాయింపుల తీర్మానం
- ఆగస్టు 22న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ముందుకు ప్రతిపాదన
- వ్యతిరేకించిన కౌన్సిల్, ప్రకటన కూడా జారీ చేసిన మేయర్
- అయినా డిసెంబర్ 12న భూ కేటాయింపుల ఉత్తర్వులు
- కౌన్సిల్ తీర్మానం లేకుండానే ఇలా ఎలా? రికార్డులు తారుమారయ్యాయా?



ఆంధ్రజ్యోతికి భూకేటాయింపుపై కౌన్సిల్ సమావేశంలో టేబుల్ అజెండా 67వ అంశంగా పేర్కొన్న కాపీ

పరదేశిపాలెంలో ఆంధ్రజ్యోతికి కేటాయించిన భూమి

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం : గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కౌన్సిల్ తీర్మానం లేకుండానే 'ఆంధ్రజ్యోతి'కి భూ కేటాయింపులు జరిగాయా? కౌన్సిల్ ఆమోదించనప్పటికీ ఆమోదించినట్టుగా రికార్డుల్లో మార్పులు చేశారా? తాజాగా ఆంధ్రజ్యోతికి భూమి కేటాయింపులపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల నేపథ్యంలో జీవీఎంసీలో ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఆంధ్రజ్యోతికి (ఆమోద పబ్లికేషన్స్) భూ కేటాయింపుల అంశాన్ని అత్యవసరంగా, టేబుల్ అజెండాగా.. సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా 2025 ఆగస్టు 22న జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టారు. అయితే, ఆ తీర్మానాన్ని కౌన్సిల్ స్పష్టంగా తిరస్కరించినట్టు స్వయంగా మేయర్ కూడా అధికారిక ప్రకటన విడుదల చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం 2025 డిసెంబర్ 12న ఆంధ్రజ్యోతికి భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా జీవీఎంసీ కౌన్సిల్ తీర్మానం లేకుండా భూ కేటాయింపులపై ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సాధ్యం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, కౌన్సిల్ ఆమోదం లేకుండానే జారీ చేసిన ఉత్తర్వుల చెల్లుబాటుపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కౌన్సిల్ ఆమోదించనప్పటికీ, ఆమోదించినట్టుగా రికార్డుల్లో మార్పులు చేశారా? అనే అనుమానాలు కూడా వెల్లువెత్తుతున్నాయి. గీతం యూనివర్సిటీ ఆక్రమించిన భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం జీవీఎంసీ కౌన్సిల్‌లో 'జంగిల్ రాజ్' ప్రయోగించి ఆమోదం తెచ్చుకున్నట్టు హడావుడిగా ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు జ్యోతికి భూ కేటాయింపుల విషయంలో కూడా అసలు కౌన్సిల్ నిర్ణయం లేకుండానే బుల్డోజర్ రాజకీయాలు నడిపి ఉత్తర్వులు జారీ చేశారా? ఏకంగా రికార్డులనే మార్చివేశారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కేటాయింపులు రద్దయినప్పటికీ..!

వాస్తవానికి, తన పాత్రికేయ మిత్రునికి మేలు చేసేందుకు గతంలోనే చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆంధ్రజ్యోతికి భూమిని కేటాయించారు. 2017 జూన్ 28న అప్పటి ప్రభుత్వం ఎకరానికి కేవలం రూ.50.50 లక్షల చొప్పున భూమి కేటాయించాలని నిర్ణయించింది. అయితే, కలెక్టర్ నిర్ణయించిన ధరకు భిన్నంగా అతి తక్కువ ధరకు భూమిని కేటాయించడం అప్పట్లో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ ప్రాంతంలో (హౌసింగ్ బోర్డు భూమి) భూమి విలువ ఎకరానికి రూ.7.26 కోట్లుగా ఉంటుందని అప్పటి విశాఖ కలెక్టర్ యువరాజ్ 2016 ఆగస్టు 10న ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అనంతరం వచ్చిన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కూడా 2016 అక్టోబర్ 4న అదే ధరను నిర్ధారిస్తూ నివేదిక ఇచ్చారు. అయినప్పటికీ, పరదేశిపాలెంలోని సర్వే నెంబర్లు 191/10, 191/14లలో ఉన్న అర ఎకరం భూమిని కేవలం రూ.50.50 లక్షలకే కేటాయిస్తూ 2017 జూన్ 28న అప్పటి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ జీవో ఎంఎస్ నంబర్ 25 జారీ చేశారు. ఈ అడ్డగోలు వ్యవహారంపై 2019 అక్టోబర్ 16న జరిగిన కేబినెట్ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆ భూ కేటాయింపులను రద్దు చేసింది. ఆ భూమిని గూడులేని పేదలకు కేటాయించాలని నిర్ణయించింది. అయితే, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అదే భూమిని ఆంధ్రజ్యోతికి కేటాయించేందుకు బరితెగించింది.

అత్యవసర టేబుల్ అజెండా

భూ కేటాయింపులు వంటి కీలక అంశాలను సాధారణంగా రెగ్యులర్ అజెండాలో చేర్చాల్సి ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే టేబుల్ అజెండాగా అంశాలను ప్రవేశపెట్టడం పరిపాటి. అయితే, ఈ తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి తెరవెనుక ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. ముందుగా సమాచారం ఇస్తే అడ్డంకులు ఎదురవుతాయనే భయంతోనే దీనిని అత్యవసర టేబుల్ అజెండాగా చివరి అంశంగా (67వ అంశం) ప్రవేశపెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'మార్కెట్ ధరకు కేటాయింపు' అని మాత్రమే పేర్కొని, అసలు ధర ఎంతన్నది స్పష్టం చేయలేదు. పరదేశీపాలెంలోని సర్వే నెంబరు 203/2పీ లోని ఈ భూమి ధర 2016లోనే ఎకరానికి రూ.7.26 కోట్లుగా ఉండగా, ప్రస్తుతం జాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో ఎకరానికి రూ.20 కోట్లకు పైగా విలువ ఉంటుందని అంచనా. అంటే అర ఎకరం భూమి ధర కనీసం రూ.10 కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. అయినప్పటికీ మార్కెట్ ధర పేరుతో అతి తక్కువ ధరకే భూమిని ఆంధ్రజ్యోతికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం కావడం గమనార్హం.

తీర్మానాన్ని మార్చేశారా?

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో టేబుల్ అజెండా 67వ అంశంగా ఆమోద పబ్లికేషన్స్‌కు భూ కేటాయింపుపై ప్రతిపాదన వచ్చింది. అయితే, చర్చకు వచ్చినప్పటికీ ఆ అంశాన్ని కౌన్సిల్ ఆమోదించలేదు. ఈ విషయాన్ని స్వయంగా మేయర్ ప్రకటిస్తూ, ఆ అంశాన్ని వాయిదా వేసినట్టు స్పష్టం చేశారు. ఆగస్టు 22న జరిగిన సమావేశం తర్వాత ఈ అంశం మరో జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో చర్చకు రాలేదు. అయినప్పటికీ 2025 డిసెంబర్ 12న ప్రభుత్వం భూ కేటాయింపులపై ఉత్తర్వులు జారీ చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. నిజంగా కౌన్సిల్ తీర్మానం లేకుండానే ఉత్తర్వులు జారీ చేశారా? లేక ఆమోదం పొందినట్టుగా రికార్డులను మార్చేశారా? అన్న ప్రశ్నలు జీవీఎంసీలో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో యోగా డే సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీలో పెద్ద బండరాళ్లు తొలగించేందుకు నామినేషన్ పద్ధతిలో లక్షల రూపాయలు వెచ్చించిన వ్యవహారంలో కూడా ఇలాగే స్టాండింగ్ కమిటీ ఆమోదం లేకుండానే రికార్డులు మార్చినట్టు ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు ఆంధ్రజ్యోతికి భూ కేటాయింపుల విషయంలో కూడా అదే తరహా అక్రమాలు జరిగాయా? అన్నది తేలాల్సి ఉంది. కౌన్సిల్ తీర్మానం లేకుండా ఉత్తర్వులు జారీ చేస్తే అవి చెల్లవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అదే విధంగా, ఆమోదం లేనప్పటికీ, ఉన్నట్టుగా రికార్డులు మార్చితే సంబంధిత అధికారులు తీవ్ర ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

2018లో చంద్రబాబు హయాంలోనే 87,750 కిలోల సింథటిక్ ఘీ కొనుగోలు

మాజీ ఎంపీ మార్గాని భరత్

సాక్షి, అమరావతి : తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు. ఏడాదిన్నరగా లడ్డూ ప్రసాదంలో జంతుకొవ్వు కలిసిందంటూ చంద్రబాబు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేసిన సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ లడ్డూ ప్రసాదంలో జంతుకొవ్వు లేదని చార్జిషీట్‌లో స్పష్టంగా పేర్కొన్నా.. మళ్లీ ఫ్లెక్సీలతో దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆయన శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 28-08-2018న లడ్డూ ప్రసాదంలో నెయ్యి వాసన కోసం సుమారు 87,750 కిలోల సింథటిక్ ఘీ కొనుగోలు చేశారని చెప్పారు. ఈ సింథటిక్ ఘీలో చంద్రబాబు నిన్న చెప్పిన ప్రొపిలీన్, బీటా కెరోటిన్, మాడిఫై ఘీ వంటి కృత్రిమ రసాయనాలన్నీ వాడారని తెలిపారు. 'పరాగ్ మిల్క్ ఫుడ్ లిమిటెడ్ సంస్థ కిలో రూ.385కు ఎల్–1 కింద కాంట్రాక్టు దక్కించుకుంది. కేవలం నెయ్యి ఫ్లేవర్ కోసమే దాదాపు 87 వేల కిలోలకుపైగా సింథటిక్ ఘీ కొనుగోలు చేశారు. చంద్రబాబు హయాంలో రూ.3.74 కోట్లతో ఆర్టిఫిషియల్ ఘీ ఫ్లేవర్ ఎందుకు కొనుగోలు చేశారు? ఇది మీ ప్రభుత్వంలో జరిగిన తప్పిదం కాదా? మీరే సింథటిక్ ఘీ కొనుగోలు చేసి దాన్ని ప్రసాదాల తయారీలో వాడి ఇప్పుడు తిరిగి మాపై నిందలు వేస్తున్నారా? స్వామి ప్రసాదం కోసం కల్తీ నెయ్యి మీ హయాంలోనే వాడుతూ రాష్ట్ర ప్రతిష్టను మంటగలిపే కార్యక్రమానికి పూనుకున్నారన్న విషయం స్పష్టమవుతోంది. కేవలం రాజకీయ లబ్ధికోసం శ్రీవేంకటేశ్వర స్వామిని పావుగా వాడుకుంటున్న విషయాన్ని హిందూ సమాజం, కోట్లాదిమంది భక్తులు గమనించాలి. సిట్ నివేదిక వచ్చేలోపు కోర్టు పరిధిలో ఉన్న అంశంపై మాట్లాడవద్దని కోర్టు స్పష్టం చేసినా చంద్రబాబునాయుడు కనీసం ఇంగితం లేకుండా వ్యవహరిస్తున్నాడు. తిరుమల లడ్డూలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వుతో తయారుచేసిన సింథటిక్ ఘీ వినియోగించారంటూ రాష్ట్రవ్యాప్తంగా పోస్టర్లతో దుష్ప్రచారం చేస్తున్నాడు. అంటే చంద్రబాబే తన రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తూ హిందువుల ప్రతిష్టను మంటగలుపుతున్నాడు.

వెనక్కిపంపిన నెయ్యిని మళ్లీ ఎందుకు వాడారు?

జూలై 2024లో ఏఆర్ డెయిరీ నుంచి వచ్చిన నాలుగు ట్యాంకర్ల నెయ్యిని నాణ్యత లేదని రిజెక్ట్ చేసిన తర్వాత రెండురోజుల్లోనే వైష్ణవి డెయిరీ పేరుతో వచ్చిన అదే నెయ్యిని ప్రసాదంలో ఎందుకు వాడారు. నెయ్యి కల్తీ అని తెలిసినా ఆ నెయ్యిని వాడిన అధికారులపై, టీటీడీ బోర్డుపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు. వైఎస్సార్‌సీపీ నేతలు నెయ్యి కల్తీ జరిగిందని అంగీకరించారంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ప్రసాదంలో జంతుకొవ్వులు లేవు.. వెజిటబుల్ ఆయిల్ కలిసిందన్న సీబీఐ నివేదికలో అంశాలనే మా పార్టీ నేతలు చెప్పారు. వైఎస్సార్‌సీపీకి శ్రీవేంకటేశ్వరస్వామిపై అపారమైన భక్తిశ్రద్ధలున్నాయి. అందుకే వైఎస్ జగన్ హయాంలో శ్రీవాణి ట్రస్టు ఏర్పాటు చేసి దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ఆలయాలు నిర్మించారు' అని చెప్పారు. స్వామి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ నివేదికలో స్పష్టమైన నేపథ్యంలో.. చంద్రబాబు తన వ్యాఖ్యలను వెనక్కితీసుకుని క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

WHY DO WE USE FUSES IN HOUSEHOLD CIRCUITS?

Physical Science

ELECTRICITY

KEY WORDS

- **Series circuit:** A circuit in which resistors are arranged in a chain so the current has only one path to take.
- **Parallel circuit :** A circuit in which the resistors are arranged with their heads connected together and their tails connected together The current in such circuits Can take multiple paths.
- **Potential difference:** Electric potential difference between two points in an electric circuit is the work done to move unit charge from one point to other.
- **Electric current:** Electric current is expressed as the amount of charge flowing through a particular area in unit time.
  Charge electric current
  $= \frac{\text{Charge}}{\text{Time}}$ (or) $I = \frac{q}{t}$
- **Multi-meter:** A multi meter is an electronic measuring instrument that combines several measurement functions in one unit.
- **Ohm's law:** The current through a conductor element is proportional to the potential difference applied between it ends, provided the temperature remains constant. Mathematically V = IR.
- **Resistance:** Resistance is the opposition that a substance offers to the flow of electric current. SI unit of resistance is Ohm (Ω).
- **Resistivity:** Resistivity of the material is the resistance per unit length of unit cross section of the material.
- **Electric Power:** The electric power is the product of potential difference and the current. SI unit of power is watt (w). P= V×I

1 Mark Questions

1. Define Resistance.
A. Resistance is the opposition that a substance offers to the flow of electric current.

2. What is electric current? How do you express it?
A. Electric current is expressed as the amount of charge flowing through a particular area in unit time. $I = \frac{q}{t}$

3. Define Resistivity.
A. Resistivity of the material is the resistance per unit length of a unit cross section of the material.

4. Define Ohmic conductors.
A. The materials which obey Ohm's law are called 'Ohmic conductors'.

5. What is the SI unit of electric current?
A. Ampere.

6. What is the S.I. unit if potential difference.
A. Volt (or) V

7. What is the S.I. unit of resistance?
A. Ohm.

8. What is the S.I unit of electric power?
A. watt (or) w

9. What is the S.I unit of resistivity?
A. ohm-metre

10. What is commercial unit of electrical energy?
A. 1 KWH.

11. If two resistors 4 Ω, 6 Ω are connected in parallel then what is the equivalent resistance of combination resistors.
R1= 4 Ω
R2= 6 Ω
$R = \frac{R_1 \times R_2}{R_1 + R_2} = \frac{4 \times 6}{4 + 6} = \frac{24}{10} = 2.4\Omega$

12. If three resistors $2\Omega, 4\Omega, 6\Omega$ are connected in series then what is the equivalent resistance of combination of resistors.
A. $R = R_1 + R_2 + R_3 = 2+4+6=12\ \Omega$

13. Write the mathematical expression for ohm's law.
A. V = IR

14. 1 KHW how many joules?
A. 3.6×10^6J

15. A piece of wire of resistance R is cut into five equal parts. These parts are then connected in parallel. If the equivalent resistance of this combination is R', then the ratio R/R' is :
a) 1/25 b) 1/5
c) 5 d) 25
A. d

16. Which of the following terms does not represent electrical power in a circuit?
a) I2R b) IR^2
c) VI d) v2/R
A. b

17. An electric bulb is rated 220 V and 100 W. When it is operated on 110V, the power consumed will be :
a) 100 W b) 75 W
c) 50 W d) 25 W
A. d

18. Two conducting wires of the same material and of equal lengths and equal diameters are first connected in series and then parallel in a circuit across the same potential difference. The radio of heat produced in series and parallel combinations would be :
a) 1 : 2 b) 2 : 1
c) 1 : 4 d) 4 : 1
A. c

19. Which uses more energy, a 250 W TV set in 1 hr, or a 1200 W toaster in 10 minutes?
A. Energy used by 250 W TV set in 1 hour = 250 W x 1 h = 250 Wh
Energy used by 1200 W toaster in 10 minutes = 1200 W x 10 min
$1200 \times \frac{10}{60} = 200\,Wh$
Thus, the TV set uses more energy than the toaster.

20. An electric heater of resistance 8Ω draws 15 A from the service mains in 2 hours. Calculate the rate at which heat is developed in the heater.
A. Here, R = 8Ω , I = 15 A, t = 2h
The rate at which heat is developed in the heater is equal to the power.
Therefore, P = I2R = $(15)^2$ x 8 = 1800 Js^{-1}

2 Marks Questions

1. How many 176 Ω resistors (in parallel) are required to carry 5 A on a 220V line.
A.
$$Rp = \frac{176}{n}\Omega$$
$$I = 5A, \qquad v = 220v$$
$$\text{According to ohm's law } v = I \times Rp = 220 = 5 \times \frac{176}{n}$$
$$\Rightarrow n = \frac{5 \times 176}{220} = 4$$
Therefore four resistors of 176 Ω are required to draw the given amount of current.

2. What are the commercial unit and SI unit of electrical energy? Derive the relation between them.
A. The commercial unit is kilowatt hour (kwh) and the SI unit is Joule (J)
1kwh = 1000W x 60 x 60s
= 3.6 x 10^6ws = 3.6×10^6J

3. An electric bulb with a 60w rating operates for 10 hours and an electric fan with 100w can run for 7 hours calculate the total units consumed in one day.
A. we know, E=Pt
Total energy consumed in one day
= 60x10+100×7
= 600+700
= 1300 Wh
= 1.3 kwh
= 1.3 units

4. List the differences between a voltmeter and an ammeter.
A. Voltmeter
i. Voltmeter is used to measure the potential difference across two points in an electric Circuit.
ii. Its resistance is very high
iii. It is connected in parallel in an electric circuit.

Ammeter
1. Ammeter is used to measure electric current in an electric Circuit.
ii. Its resistance is very low.
iii. It is connected in series in an electric circuit.

5. *(i)*. List three factors on which the resistance of a conductor depends
***(ii)*. Write the SI unit of resistivity.**
A. ***(i)*** Resistance of a conductor depends upon the following factors
1) Length of the conductor: Greater the length (*l*) of the conductor, more will be the resistance (R).
2) Area of cross section of the conductor: Greater the cross-sectional area of the conductor, less will be the resistance R α 1/A
3) Nature of conductor.
(ii) SI unit of resistivity is Ω - m.

6. Write any two differences between Ohmic and non Ohmic conductors.

Continued on next page..

A. Ohmic conductors

i) The conductors which obey the ohm's law are ohmic conductors.

ii) V-I graph of Ohmic conductors is a straight line.

iii) Eg: Metals are Ohmic conductors.

Non-ohmic conductors

i) The conductors which do not obey the ohm's law are non ohmic conductors.

ii) V-I graph of non ohmic conductors is a curved line.

iii) Eg: semi conductors, diodes, electrolytes.

7. Explain overloading of household circuits.

A. In our house potential difference: 240 V

Current: 5-20A

This means the line wires that are entering the meter have a potential difference of 240V. The minimum and maximum limit of current that can be drawn from the mains is 5-20 A.

When the current drawn from mains is more than 20A, overheating occurs and may cause a fire, this is called 'over loading'.

8. Why do we use fuses in household circuits?

A. i) To prevent damages due to overload we connect an electric fuse to the household circuits.

ii) Fuse is a thin wire of low melting point.

iii) When the current in the fuse exceeds, the fuse wire will be heat up and melt. Then circuit become open and prevent the flow of current into the household circuit.

iv) Hence all the electric devices are saved from damage that could be caused by overload.

9. Two bulbs have rating 100W, 220V and 60W, 220V. Which one has the greatest resistance?

A. We know that power $(P)=\frac{V^2}{R}$

Given

I^st Bulb	*II^nd Bulb*
$P = 100\ W$	$P = 60\ W$
$V = 220\ V$	$V = 220\ V$
$P=\frac{V^2}{R_1}$	$P=\frac{V^2}{R_2}$
$R_1=\frac{V^2}{P}=\frac{220\times 220}{100}$	$R_2=\frac{V^2}{P}=\frac{220\times 220}{60}$
$R_1 = 484\Omega$	$R_2 = 806.66\Omega$

$\therefore$Second bulb has greatest resistance.

10. Prepare two questions to understand the differences between series and parallel connections of resistors in circuits.

A. 1) How do you calculate equivalence resistance of resistors which are connected in series?

2) In which type of connection is same in all resistors?

11. Pose any two questions to understand the Concept of Ohm's law?

A. 1) what is Ohm's Law?

2) what is the formula for Ohm's law?

3) what is the definition of 1 Ohm's law?

4) what are the applications of ohm's law?

5) Does Ohm's law apply to all materials?

6) when does Ohm's law not apply?

12. When a 12 V battery is connected across an unknown resistor, there is a current of 2.5 mA in the circuit. Find the value of the resistance of the resistor.

A. Here, $V = 12\ V$ and $I = 2.5\ mA = 2.5 \times 10^{-3}\ A$

Resistance,

$$R=\frac{V}{I}=\frac{12}{2.5\times 10^{-3}}=4.8\times 10^{3}\Omega$$

13. A battery of 9V is connected in series with resistors of 0.2 Ω, 0.3Ω, 0.4Ω, 0.5Ω and 12Ω, respectively. How much current would flow through the 12Ω resistor?

A. Total resistance, R = 0.2Ω +0.3Ω +0.4Ω +0.5Ω +12Ω =13.4Ω

Potential difference , V = 9 V

14. What is the potential difference between the terminals of a battery if 250 joules of work is required to transfer 20 coulombs of charge from one terminal of battery to the other?

A. Potential difference = $\frac{\text{Work done}}{\text{Charge}}$

$$V=\frac{W}{Q}=\frac{250}{20}=12.5\Rightarrow V=12.5\,V$$

15. What are the limitations of Ohm's law?

A. Limitations of Ohm's law :

1. Ohm's law is valid for metal conductors, provided the temperature and other physical conditions remain constant.
2. Ohm's law is not applicable to gaseous conductors.
3. Ohm's law is also not applicable to semi-conductors such as Germanium and Silicon.

16. Define ohmic and non-ohmic conductors and give two examples for each of them.

A. Ohmic conductors : The conductors which do not obey Ohm's law are called non-ohmic conductors e.g: Semi-conductors, electrolytes, silicon, germanium.

17. Resistance of two resistors are 6W, 12W respectively. Find the resultant resistance if the resistors are connected in series and in parallel.

A. In series connection

$R_1 = 6\Omega;\ R_2 = 12\Omega$

In parallel connection

$$R = R_1 + R_2 = 6 + 12 = 18\Omega$$

$$R=\frac{R_1R_2}{R_1+R_2}=\frac{6\times 12}{6+12}=\frac{\not{6}^{1}\times \not{12}^{4}}{\not{18}_{3}}=4\Omega$$

In parallel connection

18. Are the headlights of a car connected in series or parallel? Why?

A. The headlights of a car are connected in parallel.

Reason :

1. When they are connected in parallel, same voltage (P.D) will be maintained in the two lights.
2. If one of the light damaged, the other will work without any disturbance.

4 Marks Questions

1. Define the heating effect of current. State Joule's law of heating.

(or)

State the law that explains the heating effect of current with respect to the measurable properties in a electrical circuit.

A. When an electric current passes through a high-resistance wire, the wire becomes hot and produces heat. This is called the heating effect of electric current.

Joule's law of heating: Joule's law of heating states that the heat Produced in a resistor is:

1. Directly proportional to the square of current, H α I²
2. Directly proportional to resistance for a given current, H α R
3. Directly proportional to the time for which current flows through the conductor, H α t $\therefore H = I^2Rt$

8 Marks Questions

1. Deduce the expression for the equivalent resistance of three resistors connected in series.

A. ***Series combination of resistors:*** Two or more resistors are said to be connected in series if same current flows through them.

i) Consider three resistors R_1, R_2, R_3 are connected in series.

ii) V_1, V_2 and V_3 are the potential difference across the resistances R_1, R_2 and R_3 respectively.

iii) Let I be the current flowing through each of the resistance.

iv) 'V' is the total potential difference in the circuit.

$\therefore V = V_1+V_2+V_3$ ....(1)



By Ohm's law $V_1 = iR_1$;

$V_2 = iR_2$; $V_3= iR_3$

Substitute the values of V_1, V_2 and V_3 in equation (1)

$V= iR_1+ iR_2+ iR_3$...... (2)

Now replace the three resistors with a single resistor R_{eq} such that the current does not change.

$V_{eq} = I\ R_{eq}$

From equation (2)

$i_{Req} = iR_1 + iR_2 + iR_3$

$i_{Req} = I\ (R_1+ R_2+ R_3)$

$\therefore R_{eq} = R_1+ R_2+ R_3$

When two more resistors are connected in series combination then the equivalent resistance is equal to the sum of the individual resistors.

AV Sudhakar
School Assistant (PS),
ZPPHS Chennarayunipalem,
Bogole (M), SPSR Nellore

Daily Quiz

1. In which type of circuit does the electric current have only one path to follow?
   A) Parallel Circuit B) Series Circuit
   C) Short Circuit D) Open Circuit

2. According to Ohm's Law, if the resistance in a circuit is doubled while the voltage remains constant, the current will:
   A) Double B) Stay the same
   C) Be reduced to half D) Quadruple

3. What is the SI unit of Electric Power?
   A) Ohm (Ω) B) Volt (V)
   C) Ampere (A) D) Watt (W)

4. The "work done to move a unit charge from one point to another" is the definition of:
   A) Resistance
   B) Electric Current
   C) Potential Difference
   D) Resistivity

5. Which device is used to measure several different electrical functions like voltage, current, and resistance in one unit?
   A) Voltmeter B) Ammeter
   C) Multi-meter D) Galvanometer

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

● వ్యక్తిత్వం

వ్యక్తిత్వ వికాసం అంటే... గెలుస్తూ ఉండటమే అనే భావన పూర్తిగా స్థిరపడింది. అయితే సైకిల్‌కు గాలి కొట్టినట్టుగా ఇలా ఎప్పుడూ పాజిటివ్ యాటిట్యూడ్‌తో ఉండటాన్ని 'టాక్సిక్ పాజిటివిటి' అంటారనీ ఇది మంచిది కాదని నిపుణులు అంటున్నారు. 'హెల్దీ ఆప్టిమిజమ్' (వాస్తవిక ఆశావాదం) కలిగి ఉండి... నిరాశ, ఓటములను అంగీకరించే మానసిక పరిణితి ఉంటే మేలని వారు సూచిస్తున్నారు. 'టాక్సిక్ పాజిటివిటీ' ఎందుకు వద్దో చదవండి.

శ్రుతి మించిన ఆశావాదం

టాక్సిక్ పాజిటివిటీ

మన దగ్గర 'అంతా మన మంచికే' అనే తాత్త్వికత ఉంది. అంటే మంచైనా చెడైనా మంచికే దారి తీస్తుందనే ఒక ఆశావాదాన్ని ఇది కలిగిస్తుంది. దీనిచుట్టూ ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాగే చైనాలో 'ఇన్ యాంగ్' అనే భావన ఉంది. అంటే దుఃఖం-సంతోషం, ఆశ-నిరాశ, గెలుపు-ఓటమి ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని, ఇంకా చెప్పాలంటే ఒకదానిలోనే మరొకటి ఉంటాయని వారు నమ్ముతారు.

జీవితంలో ముందుకు సాగాలంటే లక్ష్యం, గెలుపు మీద దృష్టి ఉండాల్సిందే. అయితే ఆ దారిలో కలిగి ఉండాల్సింది 'వాస్తవిక ఆశావాదమే' తప్ప 'కేవల గెలుపువాదం' మాత్రం కాదు. ఈ సృష్టిలో అంతా గెలుపునకే అవకాశాలు ఉన్నాయని ప్రయత్నిస్తే అన్ని వేళలా గెలుపు అందుకోవచ్చని, ఆ విధంగా పాజిటివ్ యాటిట్యూడ్‌ను కలిగి ఉండాలని ఆధునిక వ్యక్తిత్వ వికాసం ప్రబోధిస్తుంది.

అయితే దీనివల్ల మంచి కంటే చెడు ఎక్కువని అంటున్నారు మానసిక నిపుణులు.

ఆనందం శాశ్వతం కాదు...

పాజిటివ్ థింకింగ్‌లో ఉన్న మరో ప్రధాన సమస్య ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకోవడం. మనిషికి సహజంగా ఆనందంతోపాటు దుఃఖం, కోపం, చిరాకు, అలసట వంటివి వస్తుంటాయి. అయితే పాజిటివ్ థింకింగ్ కారణంగా కేవలం ఆనందంగా మాత్రమే ఉండాలని అనుకుంటే మిగిలిన భావాలు లోలోపలే పేరుకుపోయి మానసిక సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యమైన సందర్భాల్లో భావోద్వేగాలు బయటకు రాక ఇబ్బంది పడుతుంటారు. ఇటీవల కాలంలో ఈ ధోరణి ఎక్కువైందని మానసిక నిపుణులు అంటున్నారు. బలవంతంగా సంతోషాన్ని నటించడం వల్ల ఇబ్బందులు తప్ప ఫలితాలు ఉండవని హెచ్చరిస్తున్నారు.

హద్దుల్లేని ఆశావాదం

ఒక విద్యార్థి యావరేజ్ మార్కులతో ఉన్నా 'నువ్వు జెఇఇలో ర్యాంకు సాధించగలవు' అనే పాజిటివ్ యాటిట్యూడ్ నూరిపోసినా, ఆ పాజిటివ్ యాటిట్యూడ్‌తో ర్యాంకు వస్తుందని విద్యార్థి నమ్మినా చివరకు ఫలితాలు భంగపరిచే తీరుతాయి. అప్పుడు ఓటమి, నిరాశను తట్టుకోవడం కష్టమవుతుంది. సమయానికి చేరుకుంటే ఫ్లయిట్ అందుకుంటాం గానీ మనం లేటవుతూ 'ఏం పర్లేదు.. ఫ్లయిట్ దొరుకుతుంది లే' అనుకోవడం శ్రుతి మించిన ఆశావాదమే. మనల్ని మనం మోసం చేసుకోవడమే. లోకంలో గెలుపు, వెలుతురు ఉంటాయి. అలాగే మనం వద్దనుకున్నా ఓటమి, చీకటి కూడా ఉంటాయి. వాటిని యాక్సెప్ట్ చేయడం ముఖ్యమని అంటున్నారు మానసిక నిపుణులు. టాక్సిక్ పాజిటివిటీ వల్ల నిరంతరం సంతోషంగా ఉండాలేమో, సంతోషంగా ఉంటే తప్ప జీవితానికి విలువ లేదేమో అనేది కండీషనింగ్‌గా మారి సమస్యలకు దారి తీస్తోందని అంటున్నారు.

ఆరు రుచులు... అన్ని భావాలు

ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం. ఉప్పు, పులుపు, తీపి, చేదు, కారం, వగరులతో కలిపిన పదార్థం. జీవితంలో కూడా అటువంటి అన్ని అంశాలు కలిసే ఉంటాయని చెప్పేందుకు ఉగాది పచ్చడి తినిపిస్తుంటారు. అయితే జీవితంలో పాజిటివిటీ ఎక్కువైపోతే కేవలం తీపిని తప్ప చేదుని రుచి చూడలేని పరిస్థితి తలెత్తుతుందని, దీని వల్ల చిన్న విషయాలకే మనసును తీవ్రంగా గాయపరుచుకుంటున్నారని నిపుణులు అంటున్నారు. అన్ని రకాల భావాలకూ మనసులో చోటివ్వకుండా, కేవలం మంచి మాత్రమే జరగాలని కోరుకోవడం వల్ల భిన్న దృక్కోణాల్లో సమస్యను పరిశీలించి, పరిశోధించే అవకాశం దక్కడం లేదని అంటున్నారు. ఈ కారణంగానే కొందరు తొందరగా డిప్రెషన్ బారిన పడుతున్నారంటున్నారు.

పాజిటివ్‌గా ఆలోచించడం తప్పా?

ఇదంతా విన్నాక 'పాజిటివ్‌గా ఆలోచించడం తప్పా? అలా ఆలోచించడం ముప్పు తెస్తుందా?' అనే సందేహం రావచ్చు. పాజిటివ్‌గా ఆలోచించడం తప్పు కాదు. అందులో దోషం లేదు. అయితే పాజిటివిటీతోపాటు జీవితంలో నెగిటివిటీ కూడా ఉంటుందని గుర్తించకుండా నిర్ణయాలు తీసుకుంటే అవి చివరకు సమస్యలుగా పరిణమిస్తాయి. కొందరు ఎల్లప్పుడూ పాజిటివ్‌గా ఆలోచిస్తుంటారు. ఏదైనా చిన్న కష్టం వచ్చినా 'ఇంత బాగా ఆలోచించే నాకు ఎందుకీ కష్టం వచ్చింది? నాకెందుకు ఇలా జరిగింది?' అని ఆలోచించి ఆలోచించి మరింత మధనపడుతుంటారు. రాన్రానూ ఇదొక తీవ్ర సమస్యగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వినువీధిలో సారథులు

ప్రపంచంలోనే అధిక శాతం మహిళా పైలట్లు ఉన్న దేశంగా భారత్ మారుతోంది. ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, నిబంధనల సరళీకరణ మన దేశాన్ని మహిళా పైలట్ల హబ్‌గా మార్చాయి. విమానయాన రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వేసిన అడుగులే భారత్‌ను నేడు ప్రపంచానికి ఆదర్శంగా నిలబెట్టాయి.

పలు ఎయిర్‌లైన్స్‌లో మహిళా పైలట్ల శాతం

అలయన్స్ ఎయిర్... అత్యధికంగా **17.36%** మంది మహిళా పైలట్లు ఉన్నారు.

ఇండిగో... గరిష్ట సంఖ్యలో మహిళా పైలట్లను (సుమారు 791 మంది) కలిగి ఉన్న సంస్థ.

స్పైస్‌జెట్... 16.39% మహిళాపైలట్లతో రెండో స్థానంలో ఉంది.

ఎయిర్ ఇండియా... 15.62% మహిళా పైలట్లు ఉన్నారు.

ఇటీవల పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం..

● 2021 నుంచి 2025 మధ్యకాలంలో మహిళా పైలట్ల సంఖ్య **90%** మేర పెరిగింది. ఇది కేవలం ఒక గణాంకం మాత్రమే కాదు, భారతీయ మహిళల ఆత్మవిశ్వాసానికి నిదర్శనం.

● 2021లో మహిళలకు 243 లైసెన్సులు జారీ చేయగా, 2025 నాటికి ఆ సంఖ్య **461**కి పెరిగింది. అంటే ఈ నాలుగేళ్లలో సుమారుగా **89.71%** వృద్ధిని సూచిస్తోంది.

● డిసెంబర్ 31, 2025 నాటికి భారతదేశంలో మొత్తం మహిళా పైలట్ల సంఖ్య **3,327.**

● ప్రపంచవ్యాప్తంగా మహిళా పైలట్ల సగటు కేవలం 5% నుంచి 6% మాత్రమే ఉండగా, భారతదేశంలో ఇది 15% గా ఉంది. అంటే ప్రపంచ సగటు (5%) కంటే మూడు రెట్లు ఎక్కువ. అమెరికా, బ్రిటన్ వంటి దేశాల కంటే కూడా భారత్ ఈ విషయంలో ఎంతో ముందుంది.

● ఒక్క ఏడాదిలోనే అంటే 2025 లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు **61** కొత్త శిక్షణ విమానాలను ప్రవేశపెట్టడం విమానయాన రంగంలో ఒక పెద్ద అడుగు. ప్రస్తుతం దేశంలో మొత్తం **385** శిక్షణ విమానాలు ఉన్నాయి.

● సాంకేతిక విభాగాల్లోనూ మహిళల ప్రాధాన్యత పెరుగుతోంది. గ్రౌండ్ స్టాఫ్, క్యాబిన్ క్రూ విభాగాల్లో మహిళల వాటా 14% వరకు ఉంది.

● ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్‌లో మహిళల సంఖ్య సుమారు 2.6% మాత్రమే ఉన్నప్పటికీ, ఇటీవల ఇండిగో వంటి సంస్థలు కేవలం మహిళలతో కూడిన మెయింటెనెన్స్ బృందాలను కూడా ఏర్పాటు చేస్తున్నాయి.

● 2025 నాటికి విమానయాన రంగంలో మహిళల వాటాను 25 శాతానికి పెంచాలని పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డిజిసిఏ) లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం మహిళలకు ప్రత్యేక హ్యూమన్ రిసోర్స్ పాలసీలు, ప్రసూతి సెలవులు, శిక్షణ తర్వాత తిరిగి విధుల్లో చేరేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని నిర్ణయించింది.

అంతర్జాతీయంగానూ..

చాలా మంది భారతీయ మహిళా పైలట్లు ఇప్పుడు అంతర్జాతీయ రూట్లలో కూడా విమానాలను నడుపుతున్నారు. దీనివల్ల రాబోయే కాలంలో విమానయాన రంగంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదగనున్నారు.

● ఇంటిప్స్



● వెల్లుల్లిని దంచి నీటిలో కలిపి, బొద్దింకలు ఎక్కువగా ఉండే చోట చల్లితే వాటి బారి నుంచి తప్పించుకోవచ్చు.

● బట్టలపై పడిన ఇంకు మరకలు తొలగించాలంటే నిమ్మరసం లేదా టూత్ పేస్ట్ రాసి.. కొంత సమయం తర్వాత ఉతకాలి.

● కూరలో నూనె ఎక్కువైతే రెండు బ్రెడ్ ముక్కలను పొడిచేసి వేయడం వల్ల నూనెను పీల్చుకోవడంతో పాటు కూర రుచిగా ఉంటుంది.

● చేతులకు కొబ్బరి నూనె రాసుకొని పచ్చిమిర్చి కట్ చేస్తే చేతులు మండవు.

● బట్టలపై పడిన టీ మరకలు తొలగించడానికి.. కొన్ని కప్పుల నీటిలో చెంచా వెనిగర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మరకపై పోసి నెమ్మదిగా రుద్దితే.. మరక క్రమంగా వదులుతుంది.

● రెండు కప్పుల నీళ్లలో చెంచా వాము వేసి మరిగించి నోరు పుక్కిలిస్తే గొంతు సమస్యలను నివారించవచ్చు.

● రోజూ రెండు ఉసిరికాయలను తింటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

● బ్యూటిప్స్

ముఖం ఫ్రెష్‌గా ఉండాలంటే...

రెండు వాల్‌నట్స్‌ను తీసుకుని పొడిచేసుకోవాలి. ఈ పొడిలో మూడు టీస్పూన్లు తేనె వేసి పేస్టులా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పదిహేను నిమిషాలు ఆరాక నీటితో కడిగేయాలి. వాల్‌నట్స్‌లోని ఔషధ గుణాలు చర్మానికి పోషణ అందించడంతోపాటు, చర్మంపై ఉన్న జిడ్డుని తొలగించి ముఖాన్ని తాజాగా ఉంచుతాయి.

కాఫీ స్క్రబ్

నాలుగు టీస్పూన్ల కాఫీ పొడిలో రెండు టీస్పూన్ల బ్రౌన్ సుగర్, టీస్పూను తేనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, చేతులకు అప్లై చేసి పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఆరాక నీటితో కడిగేయాలి. కాఫీ పొడిలోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మాన్ని లోతుగా శుభ్ర పరిచి ఫ్రెష్‌గా ఉంచుతాయి.

హెల్త్

ఆల్కహాల్ → ఫ్యాటీలివర్ / ఓరల్ క్యాన్సర్

ఆల్కహాల్‌తో ఫ్యాటీలివర్ ముప్పు ఉందన్న విషయం తెలిసిందే. అయితే నిత్యం తాగేవారిలోనే ఈ ఫ్యాటీ లివర్ ముప్పు ఎక్కువ అనే అపోహ గతంలో ఉండేది. తాజా తార్కాణాలూ, అనేక అధ్యయనాల ప్రకారం ఎప్పుడో ఒకసారి (అకేషనల్‌గా) తాగేవారికీ ఫ్యాటీలివర్ ముప్పు తప్పదని తెలుస్తోంది. దీనికి తోడు మగవాళ్లకు దీటుగా తాము ఆల్కహాల్‌కు ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్న మహిళల్లో ఈ ముప్పు మరింత ఎక్కువ అంటూ పేర్కొంటున్నారు అధ్యయనవేత్తలు. సోషల్ డ్రింకింగ్, వీకెండ్ కాక్‌టెయిల్ పార్టీస్ అంటూనో లేదా ఇంట్లోనైనా ఎప్పుడో ఒకసారి అంటూ తాగేవారికి సైతం ఫ్యాటీలివర్ ముప్పు తప్పదని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలేమిటో చూద్దాం...

అప్పుడప్పుడైనా ముప్పే!

చాలామందిలో ఓ అపోహ ఉంటుంది. అదేమిటంటే... చాలా కొద్దిమోతాదులో అంటే ప్రతి రోజూ 30 మి.లీ.కు మించకుండా ఆల్కహాల్... అందులోనూ రెడ్‌వైన్ తీసుకునే వారిలో గుండెజబ్బులు నివారితమవుతాయనీ, రక్తనాళాల్లోని కొవ్వు కొట్టుకుపోతుందనీ, అంత తక్కువ మోతాదులో ఆల్కహాల్ తీసుకుంటే అది ఫ్యాటీలివర్‌కు దారితీయదనీ... ఇలాంటి అపోహలు ఎక్కువే ఉన్నాయి. అవన్నీ వాస్తవం కాదంటూ ఇటీవలి అనేక అధ్యయనాల్లో తేలింది. ఆల్కహాల్ ఎంత తక్కువ మోతాదులో తాగినా... అది కూడా చాలా అడపాదడపా (అకేషనల్‌గా) తీసుకున్నప్పటికీ ఫ్యాటీలివర్ ముప్పు తప్పదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనికి తోడు ఇటీవలే మన దేశంలోని మహిళలూ ఆల్కహాల్‌కు దగ్గరవుతున్న నేపథ్యంలో వాళ్లలో ఈ ముప్పు మరింత ఎక్కువగా ఉందంటూ వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

డాక్టర్ పవన్ కె. అడ్డాల
సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్

ఫ్యాటీలివర్ అంటే?

మన రోజువారీ కార్యకలాపాలకు అవసరమైన శక్తి కోసం రక్తంలోని చక్కెర ఉపయోగపడుతుంది. అటు తర్వాత మిగతా చక్కెర కొవ్వురూపంలో కాలేయంలో నిల్వ అవుతుంటుంది. ఒకవేళ మనం తీసుకున్న ఆహారం కంటే మన రోజువారీ కార్యకలాపాలు తగ్గుతూ పోతున్న కొద్దీ ఈ కొవ్వు నిల్వలు అలా పేరుకుపోతూ ఉండటంతో పాటు కాలేయ కణాలూ కొవ్వు కణాల్లా మారుతూ ఉంటాయి. ఇలా కాలేయ కణాల్లో కొవ్వు మోతాదులు పెరుగుతూ పోవడాన్ని 'ఫ్యాటీ లివర్' అంటారు. ఇందుకు ప్రధానంగా రెండు అంశాలు కారణమవుతాయి. అందులో మొదటిది ఆల్కహాల్ వినియోగం. రెండోది ఆల్కహాల్ కాకుండా ఇతరత్రా అంశాలు ఫ్యాటీలివర్‌కు కారణం కావడం. ఈ కారణాలను బట్టి ఫ్యాటీలివర్‌లోని రకాలివి...

● **ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్ (ఏఎఫ్ఎల్‌డీ) :** ఆల్కహాల్ వినియోగం వల్ల కాలేయంలో కొవ్వు చేరి 'ఫ్యాటీలివర్'కు దారితీయడం.

● **నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్ (ఎన్ఏఎఫ్ఎల్‌డీ) :** దీనికి ఆల్కహాలిక్ ప్రధాన కారణం కాదు. అయితే జీవక్రియల తేడా కారణంగా వచ్చే వ్యాధులు (మెటబాలిక్ సిండ్రోమ్స్), స్థూలకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ వంటి కారణాల వల్ల ఈ ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది.

లక్షణాలు

ఆల్కహాలిక్ లివర్ డిసీజ్‌లో పొట్ట బాగా పెరిగిపోతుంటుంది. ఆల్కహాలిక్ లివర్ డిసీజ్‌లో ఇలా కొద్దిమేరకు లక్షణాలు కనిపించవచ్చేమోగానీ... నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్‌లో చాలావరకు లక్షణాలు కనిపించవు. అయితే కొన్ని అంశాలు నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్‌ను సూచిస్తాయి. ఉదాహరణకు వీళ్లలోనూ పొట్ట బాగా పెరిగి, సెంట్రల్ ఒబేసిటీతో ముందుకు వచ్చి కనిపిస్తుంది. ● కొద్దిమందిలో కుడివైపు పొట్ట పైభాగంలో (ఉరఃపంజరం / రిబ్‌కేజ్ కింద) పొడుస్తున్నట్లుగా నొప్పి వస్తుంటుంది. క్రమంగా కాలేయం పెరుగుతుండటం వల్ల ఇలా జరుగుతుంటుంది.

మహిళల్లో మరింత ఎక్కువ ముప్పు ఎందుకంటే...

ఆల్కహాలిక్ ఫాటీలివర్ ముప్పు మహిళల్లో మరింత ఎక్కువ. ఎందుకంటే వీళ్లలో పురుషులతో పోలిస్తే వాళ్ల కాలేయం సైజు తక్కువ. అలాగే వాళ్ల ఒంట్లోని నీటి మోతాదులు కూడా తక్కువే. ఇక మహిళల్లో స్రవించే ఈస్ట్రోజెన్ కారణంగా ఆల్కహాల్ వాళ్ల రక్తంలో చాలా ఎక్కువగా గాఢతతో చాలాసేపు ఉంటుంది. అలా అరుదుగానే అప్పుడప్పుడూ తాగినా ఆ ఇంటర్‌మిట్టెంట్ ఆల్కహాల్ వల్ల ఆక్సిడేటివ్ స్ట్రెస్ పెరగడం, కొవ్వులు పేరుకుపోవడంతో పాటు ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్ కూడా పెరుగుతుందని ఈ అంశాలన్నీ మహిళల్లో ఫ్యాటీలివర్‌ను పెంచడంతో పాటు లివర్ ఫైబ్రోసిస్ ముప్పునూ చాలా ఎక్కువగా పెంచేస్తాయి. అందుకే 20 – 35 ఏళ్లున్న మహిళల్లో వాళ్ల ఆల్కహాల్ తీసుకునే మోతాదు ఎంత తక్కువైనప్పటికీ లివర్ ఫైబ్రోసిస్ రేటు చాలా పెరిగిపోతోంది. అందుకే పురుషులూ జాగ్రత్తగా ఉండాలి. వాళ్లతో పోలిస్తే మహిళలు ఇంకాస్త అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే ఆల్కహాల్ దుష్ప్రభావాలు మహిళల్లో కేవలం కాలేయాన్ని దెబ్బతీయడమే కాకుండా వాళ్ల రుతుక్రమం దెబ్బతినడం, హార్మోనల్ బ్యాలెన్స్ అతలా కుతలం కావడం, సంతానలేమి వంటి అనేక సమస్యలకు దారితీయవచ్చు.



నిర్ధారణ

● బాధితుల స్థూలకాయం, పొట్ట (సెంట్రల్ ఒబేసిటీ) చూసి డాక్టర్లు పరిస్థితిని కొంత తెలుసుకోగలరు.

● కొన్ని రక్తపరీక్షలు, వాటితో పాటు డయాబెటిస్, కొలెస్ట్రాల్ మోతాదులు, ట్రైగ్లిజరైడ్ స్థాయులు పెరిగాయా అన్నది చూడాలి.

● అల్ట్రా సౌండ్ స్కానింగ్‌లో ఫ్యాటీలివర్ కండిషన్ బయటపడుతుంది.

● కొందరిలో లివర్ బయాప్సీ (అంటే కాలేయం తాలూకు చిన్న ముక్కను సేకరించి చేసే) పరీక్ష అవసరం. లివర్ బయాప్సీతో ఎన్ఏఎఫ్ఎల్‌డీలో అది నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ (ఎన్ఏఎఎఫ్ఎల్) కండిషనా, లేక నాన్ ఆల్కహాలిక్ స్టియటో-హెపాటిక్ (నాశ్) కండిషనా అన్నది నిర్ధారణ చేయవచ్చు.

● ఇప్పుడు 'ఫైబ్రోస్కాన్' అనే వైద్యపరీక్ష ద్వారా లివర్‌లో ఏ మేరకు కొవ్వు పేరుకుంది, ఫైబ్రోసిస్ ఎంత ఉందన్న విషయంతో పాటు, మూడు నెలల తర్వాత మళ్లీ సమీక్షించి, కొవ్వు మోతాదులు పెరిగాయా, తగ్గాయా కూడా తెలుసుకోవచ్చు.

నివారణ / చికిత్స

● ఆల్కహాల్ అలవాటును పూర్తిగా మానేయడం.

● **డైట్ :** ఆరోగ్యకరమైన సమతులాహారం తీసుకోవడం. ఇందులో చక్కెర, కొవ్వుల మోతాదులను చాలా పరిమితంగా మాత్రమే తీసుకోవడం, షుగర్-స్వీటెన్‌డ్ డ్రింక్స్ వంటి కూల్‌డ్రింక్స్ దూరగా ఉండటం. అలాగే పొట్టుతో ఉండే ధాన్యాలూ (హోల్ గ్రెయిన్స్), తాజా పండ్లు, కూరగాయల వంటి పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం.

● **వ్యాయామం :** రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. దేహానికి వారంలో కనీసం 150 నిమిషాల వ్యాయామాన్ని ఇవ్వడం.

నివారణ నియమాలు పాటించడంతో పాటు ఫ్యాటీ లివర్ దశను బట్టి డాక్టర్లు సూచించిన మందులు వాడాల్సి ఉంటుంది.

పైన పేర్కొన్న జాగ్రత్తలతో పాటు క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు (అల్ట్రా సౌండ్, మెటబాలిక్ మార్కర్ పరీక్షలు) చేయించుకుంటూ ఉండటం.

చివరగా... సోషల్ డ్రింకింగ్ లేదా వీకెండ్ పార్టీస్ అంటూ పార్టీ కల్చర్ పేరిట పరిమితంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల దేహానికి అత్యంత కీలకమైన భాగమైన కాలేయంపై పడే దుష్ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, ఈ అవగాహనను అందరిలోనూ కల్పించడం అన్నది ఆరోగ్యకరమైన సమాజానికి ఎంతైన అవసరమని గుర్తించాలి.

ఆల్కహాల్ ఎంత తక్కువ మోతాదులో తీసుకున్నప్పటికీ... దాంతో ముప్పు తప్పదంటూ ఇటీవలి తాజా అధ్యయనాలు తెలుపుతున్నాయి. చాలా కొద్దిమోతాదులో ఆల్కహాల్ తీసుకున్నప్పటికీ నోటిలోని చర్మపు పొరల్లో (బక్కల్ మ్యూకోజల్) క్యాన్సర్ వచ్చేందుకు అవకాశాలు చాలా బలంగా ఉంటాయని ఇటీవలి పరిశోధనల తాలూకు ఫలితాలను 'బీఎమ్‌జే గ్లోబల్ హెల్త్' జర్నల్ ప్రచురించింది.

ఎంత తక్కువైనా తప్పే!

ఆ జర్నల్‌లో ప్రచురితమైన వివరాల ప్రకారం రోజూ కేవలం తొమ్మిది గ్రాముల ఆల్కహాల్ తీసుకున్నా నోటి క్యాన్సర్ వచ్చే ముప్పు 50 శాతం పెరుగుతుందనీ, అయితే దీనికి తోడు పొగాకు నలమడం కూడా తోడైతే ఆ ముప్పు 62 శాతానికి చేరుకుంటుందని ఆ అధ్యయన వివరాలు తెలుపుతున్నాయి.

అందరూ 25-45 ఏళ్ల మధ్యవారే...

ఈ నోటి క్యాన్సర్లే వరకే తీసుకుంటే మన దేశంలో ప్రతి ఏడాదీ 1,43,759 కొత్త కేసులు నమోదువుతున్నాయి. అంతేకాదు... ప్రతి ఏడాది ఈ క్యాన్సర్లతో 80,000 మంది మృత్యువాత పడుతున్నారని తేలింది. ఈ క్యాన్సర్ బాధితులందరిలోనూ 45 శాతం మంది 25 నుంచి 45 ఏళ్ల మధ్య వారే ఉంటున్నారని తెలిసింది.



ఇక విదేశీమద్యం నాణ్యమైనదనీ, అది తాగేవారిలో ఈ ముప్పు తక్కువని అనుకో డానికి వీల్లేదు. ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తాగేవారికి దాదాపు 72 శాతం ముప్పు ఉంటే... అదే దేశీ మద్యం తాగేవారిలో క్యాన్సర్ ముప్పు 82 శాతానికి పెరుగుతుంది.

నిర్వహణ యాసీన్

'గత్యంతరం లేక' ఆడటం లేదు! ఐసీసీకి పీసీబీ వివరణ

దుబాయ్: టి20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు పాకిస్తాన్ తిరస్కరించిన వ్యవహారాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అంత సులువుగా వదిలిపెట్టేలా లేదు. నిబంధనలు అనుసరిస్తూ అన్ని రకాలుగా పాక్‌ను ఇరుకున పెట్టేందుకు ఐసీసీ సిద్ధమైంది. భారత్‌తో మ్యాచ్ ఆడే అంశం తమ చేతుల్లో లేదని, తమ ప్రభుత్వ ఆదేశం ప్రకారం నడుచుకుంటున్నాం కాబట్టి 'గత్యంతరం లేని పరిస్థితుల్లో' తప్పుకోవచ్చని ఐసీసీ నిబంధన (ఫోర్స్ మెజూ)ను వర్తింపజేయాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) వివరణ ఇచ్చింది. అయితే ఐసీసీ దీనికి సరైన రీతిలో స్పందించింది. యుద్ధం, ప్రకృతి వైపరీత్యాలులాంటి అనూహ్య పరిణామాలు సంభవించినప్పుడే ఈ నిబంధనన వర్తిస్తుందని, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడ వచ్చిందని ఐసీసీ ప్రశ్నించింది. అసలు ఇలాంటి సమస్య వచ్చినప్పుడు దానికి పరిష్కార మార్గాలు చూడటంలో కానీ, ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నించడంలో గానీ పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకుందో కూడా స్పష్టం చేయాలని ఐసీసీ కోరింది. అవి సరైన కారణాలు కాకపోతే చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. దాంతో ఇరకాటంలో పడ్డ పీసీబీ కాస్త వెనక్కి తగ్గి ఈ నెల 15న భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించే అవకాశాలూ కనిపిస్తున్నాయి!

సమ్తృప్తికర ఆరంభం

ప్రపంచ కప్ తొలి పోరులో భారత్ విజయం

29 పరుగులతో ఓడిన అమెరికా ● సూర్యకుమార్ మెరుపు ఇన్నింగ్స్
బౌలర్ల సమష్టి ప్రదర్శన ● గురువారం నమీబియాతో టీమిండియా మ్యాచ్

అభిషేక్ శర్మ డకౌట్... పవర్‌ప్లే ముగిసేసరికి 46/4... ఒకదశలో వరుసగా 26 బంతుల పాటు బౌండరీనే రాలేదు... 12.4 ఓవర్లు ముగిసేసరికి 77/6... పరిస్థితి చూస్తే అమెరికా సంచలన విజయానికి పునాది వేసుకున్నట్లు అనిపించింది. కానీ సూర్యకుమార్ అసలు సమయంలో తన స్థాయిని ప్రదర్శించాడు. ఒంటి చేత్తో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టును మెరుగైన స్థితికి చేర్చాడు. మిగిలిన 44 బంతుల్లో భారత్ మరో 84 పరుగులు జోడిస్తే వీటిలో సూర్య ఒక్కడే 7 ఫోర్లు, 4 సిక్స్‌లు సహా 63 పరుగులు సాధించాడు. ఛేదనలో ఆరంభం నుంచే తడబడిన అమెరికా ఆతిథ్య జట్టు సవాల్ ముందు నిలవలేకపోయింది. భారత బౌలర్లు సిరాజ్, అర్ష్‌దీప్, అక్షర్ పటేల్ సమష్టిగా రాణించడంతో లక్ష్యానికి చాలా దూరంలో నిలిచిపోయింది. బలహీన జట్టుతో మ్యాచ్‌లో చివరకు గట్టెక్కినా... ఈ మ్యాచ్ భారత బ్యాటింగ్‌కు చిన్న హెచ్చరికను జారీ చేసింది.

ముంబై: టి20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ శుభారంభం చేసింది. చిన్న జట్టు చేతిలో కాస్త పోటీ ఎదురైనా చివరకు పైచేయి సాధించింది. శనివారం జరిగిన గ్రూప్ 'ఎ' పోరులో భారత్ 29 పరుగుల తేడాతో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ)పై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. సహచరులంతా విఫలమైనా... 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్ యాదవ్ (49 బంతుల్లో 84; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడి జట్టుకు మెరుగైన స్కోరును అందించారు. అమెరికా బౌలర్లలో వాన్ షాల్క్‌విక్ 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం అమెరికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 132 పరుగులకే పరిమితమైంది. శుభమ్ రంజనే (22 బంతుల్లో 37; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), సంజయ్ కృష్ణమూర్తి (31 బంతుల్లో 37; 1 ఫోర్, 2 సిక్స్‌లు), మిలింద్ కుమార్ (34 బంతుల్లో 34; 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. సిరాజ్ 3 వికెట్లు పడగొట్టగా... అర్ష్‌దీప్, అక్షర్ చెరో 2 వికెట్లు తీశారు. అనారోగ్యం కారణంగా భారత టాప్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్ బరిలోకి దిగలేదు. భారత్ తమ తర్వాతి పోరులో గురువారం న్యూఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది.

సూర్యకుమార్‌కు లైఫ్...

హిట్టర్ అభిషేక్ శర్మ (0) తాను ఆడిన తొలి బంతికే అనూహ్యంగా 'డకౌట్' కాగా... ఇషాన్ కిషన్ (16 బంతుల్లో 20; 1 ఫోర్, 2 సిక్స్‌లు), తిలక్ వర్మ (16 బంతుల్లో 25; 3 ఫోర్లు, 1 సిక్స్) కలిసి కొన్ని చక్కటి షాట్లతో ఇన్నింగ్స్‌ను నడిపించారు. నేత్రావల్కర్ ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్‌తో తిలక్ ధాటిని ప్రదర్శించగా, అలీఖాన్ ఓవర్లో ఇషాన్ వరుసగా 4, 6 కొట్టాడు. అయితే షాల్‌విక్ వేసిన ఇన్నింగ్స్ ఐదో ఓవర్లో ఒక్కసారిగా ఆట మలుపు తిరిగింది. రెండో బంతికి ఇషాన్ కిషన్ వెనుదిరగ్గా, ఓవర్లోని చివరి రెండు బంతుల్లో వరుసగా తిలక్, శివమ్ దూబే (0) అవుటయ్యారు. పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 49/4 వద్ద నిలిచింది. లెగ్‌స్పిన్నర్ మొహసిన్ బౌలింగ్‌లో వరుసగా ఏడు బంతుల పాటు సింగిల్ కూడా తీయలేకపోయిన రింకూ సింగ్ (6) అసహనంతో తర్వాతి బంతికి భారీ షాట్‌కు ప్రయత్నించి అవుట్ కాగా, హార్దిక్ పాండ్యా (5) కూడా ప్రభావం చూపలేకపోయాడు. ఇలాంటి స్థితిలో సూర్యకుమార్ బాధ్యత తీసుకున్నాడు. 15 పరుగుల వద్ద శుభమ్ తన బౌలింగ్‌లోనే సూర్య ఇచ్చిన క్యాచ్‌ను అందుకోవడంలో విఫలం కావడంతో భారత కెప్టెన్‌కు లైఫ్ లభించింది. దీనిని అతను సమర్థంగా వాడుకుంటూ చకచకా పరుగులు రాబట్టాడు. నేత్రావల్కర్ ఓవర్లో సూర్య, అక్షర్ పటేల్ (11 బంతుల్లో 14; 2 ఫోర్లు) కలిసి 3 ఫోర్లు, సిక్స్‌తో మొత్తం 21 పరుగులు రాబట్టారు. 36 బంతుల్లో సూర్య అర్ధసెంచరీ పూర్తయింది. నేత్రావల్కర్ వేసిన ఆఖరి ఓవర్లో సూర్య వరుస బంతుల్లో 4, 6, 6, 4 బాది ఇన్నింగ్స్‌ను ఘనంగా ముగించాడు.

సిరాజ్‌కు 3 వికెట్లు..

ఛేదనలో అమెరికాకు సరైన ఆరంభం లభించలేదు. తొలి 20 బంతుల్లో 5 పరుగుల వ్యవధిలో జట్టు 3 వికెట్లు కోల్పోయింది. సిరాజ్ వరుస ఓవర్లలో గూస్ (6), సాయితేజ ముక్కామల (2)లను వెనక్కి పంపగా, మోనాంక్ పటేల్ (0) వికెట్ అర్ష్‌దీప్ ఖాతాలో చేరింది. ఈ దశలో మిలింద్, కృష్ణమూర్తి కలిసి కొన్ని చక్కటి షాట్లతో ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 52 బంతుల్లో 58 పరుగులు జోడించారు. అయితే మిలింద్‌ను అవుట్ చేసి వరుణ్ ఈ జోడీని విడగొట్టగా... 29 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన స్థితిలో అక్షర్ వరుస బంతుల్లో కృష్ణమూర్తి, హర్మీత్ సింగ్ (0)లను అవుట్ చేశాడు. దాంతో అమెరికా గెలుపు ఆశలు కోల్పోయింది. చివర్లో శుభమ్ కొంత పోరాడినా లాభం లేకపోయింది. 2024 జూలైలో భారత్ తరఫున చివరి టి20 ఆడి జట్టుకు దూరమైన సిరాజ్... అనూహ్యంగా వరల్డ్ కప్ అవకాశం దక్కించుకొని తొలి మ్యాచ్‌లోనే 3 వికెట్లతో సత్తా చాటాడు.

టోర్నీ ప్రారంభోత్సవంలో ప్రముఖ నటి నోరా ఫతేహి నృత్య ప్రదర్శన

వరల్డ్ కప్ ట్రోఫీని మైదానంలోకి తీసుకొస్తున్న టోర్నీ బ్రాండ్ అంబాసిడర్ రోహిత్ శర్మ

సొంతగడ్డపై ముగ్గురు ముంబైకర్లు...

అమెరికా జట్టులో సభ్యులైన సౌరభ్ నేత్రావల్కర్, శుభమ్ రంజనే, హర్మీత్ సింగ్‌లకు ముంబైతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ ముగ్గురూ ముంబైలోనే ఓనమాలు నేర్చుకొని ఇక్కడే కెరీర్‌ను మలచుకున్నారు. ముగ్గురు కూడా జూనియర్, అండర్–19 క్రికెట్‌ను ముంబై తరఫునే ఆడటంతో పాటు రంజీ ట్రోఫీలో కూడా అదే జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. రంజనే చివరి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ ఆడినప్పుడు జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు. తర్వాతి రోజుల్లో యూఎస్‌కు వలస వెళ్లి వీరు అక్కడి జాతీయ జట్టులో కీలక సభ్యులుగా ఎదిగారు. అయితే వాంఖెడే మైదాన్‌లో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ అయినా ఆడాలనేది వీరి చిరకాల కోరిక! అది ఈ మ్యాచ్‌తో నెరవేరింది. మ్యాచ్‌లో ముగ్గురూ చెప్పుకోదగ్గ ప్రదర్శన ఇవ్వకపోయినా... సొంతగడ్డపై వరల్డ్ కప్ ఆడిన జ్ఞాపకం వారికి ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (సి) మిలింద్ (బి) షాల్‌విక్ 20; అభిషేక్ (సి) కృష్ణమూర్తి (బి) అలీ ఖాన్ 0; తిలక్ వర్మ (సి) మోనాంక్ (బి) షాల్‌విక్ 25; సూర్యకుమార్ (నాటౌట్) 84; దూబే (సి) నేత్రావల్కర్ (బి) షాల్‌విక్ 0; రింకూ (సి) మిలింద్ (బి) మొహసిన్ 6; పాండ్యా (సి) ముక్కామల (బి) హర్మీత్ 5; అక్షర్ (సి) మొహసిన్ (బి) హర్మీత్ 14; అర్ష్‌దీప్ (సి) మిలింద్ (బి) షాల్‌విక్ 4; వరుణ్ (రనౌట్) 0; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం** (20 ఓవర్లలో 9 వికెట్లకు) 161. **వికెట్ల పతనం:** 1–8, 2–45, 3–46, 4–46, 5–72, 6–77, 7–118, 8–140, 9–161. **బౌలింగ్:** సౌరభ్ నేత్రావల్కర్ 4–0–65–0, అలీ ఖాన్ 2–0–13–1, షాల్‌విక్ 4–0–25–4, మొహసిన్ 4–0–16–1, శుభమ్ 2–0–16–0, హర్మీత్ 4–0–26–2. **అమెరికా ఇన్నింగ్స్:** గూస్ (సి) తిలక్ (బి) సిరాజ్ 6; సాయితేజ ముక్కామల (సి) వరుణ్ (బి) సిరాజ్ 2; మోనాంక్ (సి) దూబే (బి) అర్ష్‌దీప్ 0; మిలింద్ (స్టంప్డ్) ఇషాన్ కిషన్ (బి) వరుణ్ 34; కృష్ణమూర్తి (సి) రింకూ (బి) అక్షర్ 37; శుభమ్ (ఎల్బీ) (బి) సిరాజ్ 37; హర్మీత్ (సి) సిరాజ్ (బి) అక్షర్ 0; మొహసిన్ (సి) తిలక్ (బి) అర్ష్‌దీప్ 8; షాల్‌విక్ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం** (20 ఓవర్లలో 8 వికెట్లకు) 132. **వికెట్ల పతనం:** 1–8, 2–11, 3–13, 4–71, 5–98, 6–98, 7–110, 8–132. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4–0–18–2, సిరాజ్ 4–0–29–3, వరుణ్ 4–0–24–1, అక్షర్ 4–0–24–2, పాండ్యా 4–0–34–0.

టి20 ప్రపంచకప్‌లో నేడు

న్యూజిలాండ్ X అఫ్గానిస్తాన్
వేదిక: చెన్నై; ఉదయం 11 గంటల నుంచి

ఇంగ్లండ్ X నేపాల్
వేదిక: ముంబై; మధ్యాహ్నం 3 గంటల నుంచి

శ్రీలంక X ఐర్లాండ్
వేదిక: కొలంబో; రాత్రి 7 గంటల నుంచి

స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

గట్టెక్కిన పాకిస్తాన్

గెలిపించిన ఫహీమ్ అష్రఫ్ ● 3 వికెట్లతో నెదర్లాండ్స్ ఓటమి

కొలంబో: టి20 ప్రపంచకప్‌లో మాజీ విజేత పాకిస్తాన్ గెలుపు బోణీ కొట్టడానికి తీవ్రంగా శ్రమించింది. గ్రూప్ 'ఎ'లో భాగంగా శనివారం జరిగిన తొలి పోరులో పాకిస్తాన్ మూడు వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌పై నెగ్గింది. సాధారణ 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు పాకిస్తాన్ ఏడు వికెట్లు కోల్పోవడంతోపాటు ఆఖరి ఓవర్లో మూడు బంతులు ఉండగా నెగ్గి ఊపిరి పీల్చుకుంది. మొదట నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (29 బంతుల్లో 37; 3 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్. బాస్ డీ లీడ్ (30; 4 ఫోర్లు), మిచెల్ లెవిట్ (24; 3 ఫోర్లు, 1 సిక్స్), అకెర్‌మన్ (20; 4 ఫోర్లు) తలా కొన్ని పరుగులు చేశారు. పాకిస్తాన్ బౌలర్లలో సల్మాన్ మీర్జా 3 వికెట్లు పడగొట్టగా... సయీమ్ అయూబ్, అబ్రార్ అహ్మద్, నవాజ్ తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనలో పాకిస్తాన్ 19.3 ఓవర్లలో 7 వికెట్లకు 148 పరుగులు చేసింది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (31 బంతుల్లో 47;4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. 18 ఓవర్లు ముగిసేసరికి పాక్ జట్టు 119/7తో ఓటమి అంచున నిలిచింది. కెప్టెన్ సల్మాన్ ఆఘా (12), బాబర్ ఆజమ్ (15), ఉస్మాన్ ఖాన్ (0), షాదాబ్ ఖాన్ (8), నవాజ్ (6) విఫలమయ్యారు. విజయానికి చివరి 12 బంతుల్లో 29 పరుగులు చేయాల్సిన దశలో... 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఫహీమ్ అష్రఫ్ (11 బంతుల్లో 29 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) భారీ షాట్లతో విజృంభించాడు. ఇన్నింగ్స్ 19 ఓవర్లో అతడు 6, 2, 6, 6, 4తో 24 పరుగులు రాబట్టడంతో లక్ష్యం చిన్నబోయింది. నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వ్యాన్ మీకెరెన్ చెరో 2 వికెట్లు తీశారు.

స్కోరు వివరాలు

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్: లెవిట్ (సి) షాహీన్ (బి) నవాజ్ 24; మ్యాక్స్ ఓడౌడ్ (సి) ఉస్మాన్ (బి) సల్మాన్ 5; బాస్ డి లీడ్ (సి) బాబర్ (బి) నవాజ్ 30; అకెర్‌మన్ (బి) అబ్రార్ 20; ఎడ్వర్డ్స్ (సి) ఫర్హాన్ (బి) అబ్రార్ 37; కాచెట్ (సి) నవాజ్ (బి) అయూబ్ 9; వ్యాన్ బీక్ (సి) సల్మాన్ (బి) అయూబ్ 0; ఆర్యన్ (సి) ఫర్హాన్ (బి) సల్మాన్ 13; వ్యాన్ డెర్ మెర్వ్ (సి) సల్మాన్ (బి) షాహీన్ 4; క్లెయిన్ (నాటౌట్) 2; మీకెరెన్ (సి) ఉస్మాన్ (బి) సల్మాన్ 0; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం** (19.5 ఓవర్లలో ఆలౌట్) 147. **వికెట్ల పతనం:** 1–28, 2–31, 3–65, 4–105, 5–127, 6–128, 7–129, 8–139, 9–147, 10–147. **బౌలింగ్:** షాహీన్ అఫ్రిది 3–0–28–1; సల్మాన్ మీర్జా 3.5–0–24–3; నవాజ్ 4–0–38–2; షాదాబ్ 4–0–26–0; అబ్రార్ 4–0–23–2; అయూబ్ 1–0–7–2. **పాకిస్తాన్ ఇన్నింగ్స్:** సాహిబ్‌జాదా (సి) వ్యాన్ డెర్ మెర్వ్ (బి) మీకెరెన్ 47; అయూబ్ (సి) మెర్వ్ (బి)ఆర్యన్ 24; సల్మాన్ (సి) లెవిట్ (బి) ఆర్యన్ 12; బాబర్ (సి) క్లెయిన్ (బి) మెర్వ్ 15; ఉస్మాన్ (బి) మీకెరెన్ 0; షాదాబ్ (సి) ఎడ్వర్డ్స్ (బి) వ్యాన్ బీక్ 8; నవాజ్ (సి) ఎడ్వర్డ్స్ (బి) క్లెయిన్ 6; ఫహీమ్ అష్రఫ్ (నాటౌట్) 29; షాహీన్ అఫ్రిది (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం** (19.3 ఓవర్లలో 7 వికెట్లకు) 148. **వికెట్ల పతనం:** 1–27, 2–53, 3–98, 4–98, 5–100, 6–114, 7–114. **బౌలింగ్:** ఆర్యన్ దత్ 4–0–33–2; వ్యాన్ బీక్ 4–0–46–1; క్లెయిన్ 3–0–23–1; వ్యాన్ డెర్ మెర్వ్ 3–0–13–1; మీకెరెన్ 4–1–20–2; బాస్ డి లీడ్ 1.3–0–13–0.



షెఫర్డ్ 'హ్యాట్రిక్'

5 బంతుల్లో 4 వికెట్లు ● స్కాట్లాండ్‌పై వెస్టిండీస్ జయభేరి

కోల్‌కతా: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన వెస్టిండీస్ జట్టు టి20 వరల్డ్‌కప్‌లో శుభారంభం చేసింది. గ్రూప్ 'సి'లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో విండీస్ 35 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌పై గెలిచింది. బ్యాటింగ్‌లో హెట్‌మైర్ (36 బంతుల్లో 64; 2 ఫోర్లు, 6 సిక్స్‌లు) అర్ధశతకంతో ఆకట్టుకోగా... బౌలింగ్‌లో రొమారియో షెఫర్డ్ 'హ్యాట్రిక్'తో సహా 5 వికెట్లు పడగొట్టాడు. అతడు ఐదు బంతుల్లో నాలుగు వికెట్లు పడగొట్టడం విశేషం. మొదట బ్యాటింగ్‌కు దిగిన ప్రపంచ మాజీ చాంపియన్ వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 182 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హెట్‌మైర్ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా... బ్రాండన్ కింగ్ (35; 4 ఫోర్లు, 1 సిక్స్), రూథర్‌ఫోర్డ్ (26; 4 ఫోర్లు, 1 సిక్స్), రావ్‌మన్ పావెల్ (24; 1 ఫోర్ 2 సిక్స్‌లు) తలా కొన్ని పరుగులు చేశారు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్ కర్రీ 2 వికెట్లు తీశాడు. అనంతరం స్కాట్లాండ్ 18.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బెరింగ్టన్ (24 బంతుల్లో 42; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), టామ్ బ్రూస్ (35; 1 ఫోర్, 2 సిక్స్‌లు) కాస్త పోరాడారు. విండీస్ బౌలర్లలో షెఫర్డ్ 20 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టగా... హోల్డర్ 3 వికెట్లు తీశాడు. ఇన్నింగ్స్ 17వ ఓవర్ రెండో బంతికి మాథ్యూ క్రాస్ (11)ను అవుట్ చేసిన షెఫర్డ్ మూడో బంతికి మిచెల్ లీస్క్ (0)ను వెనక్కి పంపాడు. నాలుగో బంతికి ఒలీవర్ డేవిడ్‌సన్ (0)ను పెవిలియన్ బాట పట్టించాడు. దీంతో 'హ్యాట్రిక్' పూర్తి కాగా... ఇదే ఓవర్ చివరి బంతికి షరీఫ్ (0)ను కూడా అవుట్ చేశాడు. టి20ల్లో షెఫర్డ్ 'హ్యాట్రిక్' పడగొట్టడం ఇది రెండోసారి కాగా... ఐదు వికెట్ల ప్రదర్శన మొదటిది.

10 టి20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ తీసిన పదో బౌలర్‌గా షెఫర్డ్ నిలిచాడు. బ్రెట్‌లీ (2007లో బంగ్లాదేశ్‌పై), కర్టిస్ కాంఫెర్ (2021లో నెదర్లాండ్స్‌పై), హసరంగ (2021లో దక్షిణాఫ్రికాపై), రబడ (2021లో ఇంగ్లండ్‌పై), కార్తీక్ మయప్పన్ (2022లో శ్రీలంకపై), జోష్ లిటిల్ (2022లో న్యూజిలాండ్‌పై), కమిన్స్ (2024లో బంగ్లాదేశ్‌పై), కమిన్స్ (2024లో అఫ్గానిస్తాన్‌పై), జోర్డాన్ (2024లో అమెరికాపై) ఈ జాబితాలో ఉన్నారు.

స్కోరు వివరాలు

వెస్టిండీస్ ఇన్నింగ్స్: బ్రాండన్ కింగ్ (సి) జార్జ్ మున్సే (బి) డేవిడ్‌సన్ 35; హోప్ (బి) లీస్క్ 19; హెట్‌మైర్ (సి) మెక్‌ముల్లెన్ (బి) షరీఫ్ 64; పావెల్ (సి) జోన్స్ (బి) బ్రాడ్ కర్రీ 24; రూథర్‌ఫోర్డ్ (సి) జోన్స్ (బి) బ్రాడ్ కర్రీ 26; షెఫర్డ్ (నాటౌట్) 6; ఫోర్డ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం** (20 ఓవర్లలో 5 వికెట్లకు) 182. **వికెట్ల పతనం:** 1–54, 2–58, 3–139, 4–175, 5–175. **బౌలింగ్:** బ్రాండన్ మెక్‌ముల్లెన్ 1–0–7–0; బ్రాడ్ కర్రీ 4–0–23–2; మార్క్ వాట్ 4–0–38–0; షరీఫ్ 4–0–46–1; డేవిడ్‌సన్ 3–0–23–1; లీస్క్ 4–0–42–1. **స్కాట్లాండ్ ఇన్నింగ్స్:** జార్జ్ మున్సే (సి) హెట్‌మైర్ (బి) జోసెఫ్ 19; జోన్స్ (సి) రూథర్‌ఫోర్డ్ (బి) హోల్డర్ 1; మెక్‌ముల్లెన్ (బి) షెఫర్డ్ 14; బెరింగ్టన్ (సి) జోసెఫ్ (బి) హోల్డర్ 42; బ్రూస్ (ఎల్బీ) (బి) మోతీ 35; మాథ్యూ క్రాస్ (సి) రూథర్‌ఫోర్డ్ (బి) షెఫర్డ్ 11; మార్క్ వాట్ (సి) పావెల్ (బి) హోల్డర్ 15; లీస్క్ (సి) పావెల్ (బి) షెఫర్డ్ 0; డేవిడ్‌సన్ (బి) షెఫర్డ్ 0; షరీఫ్ (సి) హోల్డర్ (బి) షెఫర్డ్ 0; బ్రాడ్ కర్రీ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం** (18.5 ఓవర్లలో ఆలౌట్) 147. **వికెట్ల పతనం:** 1–7, 2–31, 3–37, 4–115, 5–122, 6–133, 7–133, 8–133, 9–133, 10–147. **బౌలింగ్:** మాథ్యూ ఫోర్డ్ 2–0–15–0; హోల్డర్ 3.5–0–30–3; షెఫర్డ్ 3–0–20–5; జోసెఫ్ 4–0–26–1; మోతీ 4–0–29–1; హుసేన్ 2–0–26–0.

ప్రపంచ 88వ ర్యాంకర్‌పై దక్షిణేశ్వర్ విజయం



బెంగళూరు: సొంతగడ్డపై జరుగుతున్న డేవిస్ కప్ పురుషుల టీమ్ టెన్నిస్ వరల్డ్ గ్రూప్ క్వాలిఫయర్స్‌లో తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. నెదర్లాండ్స్ జట్టుతో జరుగుతున్న ఈ పోరులో మొదటి రోజు భారత నంబర్‌వన్ సుమిత్ నగాల్ ఓటమి చవిచూడగా... భారత నాలుగో ర్యాంకర్ దక్షిణేశ్వర్ సురేశ్ సంచలన విజయం సాధించాడు. దాంతో తొలి రోజు ముగిశాక భారత్, నెదర్లాండ్స్ 1–1తో సమంగా నిలిచాయి. నేడు మూడు మ్యాచ్‌లు (డబుల్స్, రెండు సింగిల్స్) జరుగుతాయి. ప్రపంచ 162వ ర్యాంకర్ గయ్ డెన్ ఉడెన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ప్రపంచ 281వ ర్యాంకర్ సుమిత్ నగాల్ 0–6, 6–4, 3–6తో ఓడిపోయాడు. 2 గంటల 30 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ తన సర్వీస్‌ను ఐదుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేశాడు. ప్రపంచ 88వ ర్యాంకర్ జెస్పెర్ డి జాంగ్‌తో జరిగిన రెండో సింగిల్స్‌లో ప్రపంచ 465వ ర్యాంకర్ దక్షిణేశ్వర్ అద్భుత ఆటతీరుతో మెరిపించాడు. 88 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో దక్షిణేశ్వర్ 6–4, 7–5తో జెస్పెర్‌ను బోల్తా కొట్టించాడు. దక్షిణేశ్వర్ తొమ్మిది ఏస్‌లు సంధించడంతోపాటు ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేశాడు. నేడు జరిగే డబుల్స్ మ్యాచ్‌లో సాండెర్ అరెండ్స్–డేవిడ్ పెల్ జోడీతో యూకీ బాంబ్రీ–శ్రీరామ్ బాలాజీ ద్వయం ఆడుతుంది. అనంతరం రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లో జెస్పెర్‌తో సుమిత్, ఉడెన్‌తో దక్షిణేశ్వర్ తలపడతారు.

ఇలవేనిల్‌కు రెండు స్వర్ణాలు

న్యూఢిల్లీ: ఆసియా సీనియర్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో ఒలింపియన్ ఇలవేనిల్ వలారివన్ రెండు స్వర్ణ పతకాలతో మెరిసింది. శనివారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో ఇలవేనిల్ వ్యక్తిగత విభాగంలో, టీమ్ విభాగంలో బంగారు పతకాలు సొంతం చేసుకుంది. ఎనిమిది మంది మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో ఇలవేనిల్ 252 పాయింట్లు సాధించి విజేతగా నిలిచింది. భారత్‌కే చెందిన మేఘన సజ్జనార్ 229.5 పాయింట్లతో కాంస్య పతకాన్ని సంపాదించింది. ఇలవేనిల్, మేఘన, ఆర్యా బోర్సెలతో కూడిన భారత బృందం 1892.6 పాయింట్లతో పసిడి పతకాన్ని దక్కించుకుంది.

హుసాముద్దీన్‌కు కాంస్యం

లా నూసియా (స్పెయిన్): బాక్సమ్ ఎలైట్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో తెలంగాణ బాక్సర్ మొహమ్మద్ హుసాముద్దీన్‌కు కాంస్య పతకం దక్కింది. పురుషుల 60 కేజీల వెయిట్ కేటగిరీలో అతను సెమీఫైనల్లో ఓడిపోయాడు. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గొహైన్, ప్రపంచకప్ చాంపియన్ సచిన్ సివాచ్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. వీరితో కలుపుకొని మొత్తం 12 మంది బాక్సర్లు స్వర్ణం వేటలో పడ్డారు. ఇందులో 8 మంది మహిళా బాక్సర్లున్నారు. దీంతో భారత్‌కు కనీసం 12 రజతాలు ఖాయమైనట్లే! దీనికి అదనంగా మరో స్వర్ణం కూడా కచ్చితంగా భారత్ ఖాతాలో పడనుంది. ఎందుకంటే మహిళల 54 కేజీల కేటగిరీలో ఆసియా క్రీడల కాంస్య విజేత ప్రీతి పవార్, పూనమ్ ఇద్దరు భారత బాక్సర్లే తుదిపోరుకు అర్హత సాధించారు. సెమీస్‌లో పూనమ్ 4–1తో ఇవి జేన్ స్మిత్ (ఇంగ్లండ్)పై, ప్రీతి 5–0తో అయ హమ్ది (ఫ్రాన్స్)పై గెలుపొందారు. మహిళల 75 కేజీల కేటగిరీ సెమీస్‌లో లవ్లీనా 5–0తో వేల్స్‌కు చెందిన రోజీ ఎక్లెస్‌పై ఏకపక్షమైన విజయాన్ని సాధించింది. మంజు రాణి (48 కేజీలు), నీతూ (51 కేజీలు), ప్రియా (60 కేజీలు) అరుంధతి (70 కేజీలు), నైనా (80 కేజీలు) కూడా సెమీఫైనల్లో గెలిచి పసిడి పతక రేసులో నిలిచారు. పురుషుల 60 కేజీల సెమీఫైనల్లో సచిన్ సివాచ్ 5–0తో జాక్ డ్రైడెన్ (ఇంగ్లండ్)పై గెలుపొందారు. సచిన్‌తో పాటు దీపక్ (70 కేజీలు), ఆకాశ్ (75 కేజీలు), అంకుశ్ (80 కేజీలు)లు కూడా స్వర్ణ పతక బౌట్‌కు అర్హత సంపాదించారు.

ఆంధ్ర 295 ఆలౌట్

కల్యాణి (బెంగాల్): రంజీ ట్రోఫీలో బెంగాల్‌తో జరుగుతున్న క్వార్టర్ ఫైనల్లో ఆంధ్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 295 పరుగులకే ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోరు 264/6తో రెండో రోజు ఆట కొనసాగించిన ఆంధ్ర కేవలం 31 పరుగులే చేసి 4 వికెట్లను కోల్పోయింది. బెంగాల్ బౌలర్లలో ముకేశ్‌కు 5, ఆకాశ్‌దీప్‌కు 4 వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన బెంగాల్ ఆట నిలిచే సమయానికి 199/5 స్కోరు చేసింది. సుదీప్ (112; 15 ఫోర్లు) అజేయ శతకం సాధించాడు. జంషెడ్‌పూర్ వేదికగా జార్ఖండ్‌తో మరో క్వార్టర్స్‌లో ఉత్తరాఖండ్ తొలి ఇన్నింగ్స్‌లో 47 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. కర్ణాటకతో క్వార్టర్స్ పోరులో రెండో రోజు ఆట ముగిసేసరికి ముంబై 136 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఇండోర్‌లో మధ్యప్రదేశ్‌తో జరుగుతున్న క్వార్టర్ ఫైనల్లో జమ్మూకశ్మీర్ బౌలర్ అఖిబ్ నబీ (7/40) నిప్పులు చెరిగాడు. దీంతో మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకే కుప్పకూలింది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను

38 సం.గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు కుల ప్రసక్తి లేదు నో డోరి. ఫోన్: 8008440189, 6301943220 [HA-807]

క్రిస్టియన్ మాల/కట్నప్రసక్తి లేదు B.Tech, MBA/C.Govt అకౌంటెంట్ ఆఫీసర్/ రైల్వేస్/ 5'11" ఎత్తు/29 సంగల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-15924]

రజక/ కట్న ప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt. ఇన్‌స్పెక్టర్/కస్టమ్స్ Dept/ 80,000–PM 6' ఎత్తు/ 30 సంగల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9550166072 [HA-15924]

క్రిస్టియన్ మాదిగ/ 50 లక్షల ఆస్తి/ M.Sc/ C.Govt. మెకానికల్ ఇంజినీర్ / రైల్వేస్/ 1 Lakh. PM/ 5'10" ఎత్తు/30 సంగల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-15924]

ఆర్యవైశ్య/ కులప్రసక్తి లేదు/ 30/5'10" సాఫ్ట్‌వేర్/ 45 Lakhs. PA కోట్ల స్థిరాస్తి/ స్వల్ప దృష్టి సమస్య గల వరుడికి పేద అమ్మాయి అయినా అర్థం చేసుకొనే సాంప్రదాయ వధువు కావలెను. Ph: 8555072557 [HA-15924]

SC మాదిగ & క్రిస్టియన్ / కట్నప్రసక్తిలేదు/ B.Tech, MBA/C.Govt.Sr. ఇంజినీర్ / రైల్వే/14 Lakhs PA / 5'8" ఎత్తు/28 సంగల వరునికి వధువు కావలెను. Ph: 6304407230 [HA-15924]

యాదవ/ కట్నప్రసక్తిలేదు/ B.Tech/Govt. AEE ఇరిగేషన్ Dept/20 Lakhs PA / 5'8" ఎత్తు/29 సంగల వరునికి వధువు కావలెను. Ph: 9515755529, 9676995093 [HA-15924]

ఆర్యవైశ్య/28,5'8" B.Tech/Software Job (100 Cr బిజినెస్ Own Company Proposal) గల అందమైన వరునికి, సాంప్రదాయ కులప్రసక్తి లేని డిగ్రీ చదివిన అందమైన వధువు కావలెను. 8341742398 (డైరెక్ట్) [H-821112]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818, + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Business, BE, MS, 27, 6' 1", Very Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6', Engineer, 300 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MBA, 6' 1", Engineer, 100 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

రెడ్డి MS, MBA (ISB), 32, 5' 11", Manager, 36 L P/A, Hyd, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి Australia, BE, MS, 28, 5' 6", 100 K, 6 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 29, 5' 10", Doctor, 70 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 33, 5' 8", Quality Engineer, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Business, BS, 25, 5' 6", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 25, 5' 5", Doctor, 20 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE M Tech (BITS), 27, 5' 7", Engineer, 20 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MSc, MBA, PhD, 27, 5' 4", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 28, 5' 6", Software Engineer, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MBA, 33, 5' 6", 17 L P/A, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యాట్రిమోని

The Ultimate Reddy's [VIPS & ELITE Matches]
Pro : G.P.R - 9966808059, 9059189869
- రెడ్డీస్ ప్రత్యేకం -

వధువు కావలెను

రెడ్డి : 1993/ 5'9" / DM Cardiology / 30Crs ప్రాపర్టీ గల వరుడుకి డాక్టర్ వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1993/ 5'10/DM Gastro/20 Crs ప్రాపర్టీ గల వరుడుకి డాక్టర్ లేక సాఫ్ట్‌వేర్ వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1997 /5'11/ DM Cardiology / 200 Crs/ Doctors Family/ Own Hospital గల వరుడుకి డాక్టర్ వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1991 / 5'8" / DM Gastro / Middle Class వరుడు కి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1996 / 5'11"/ MS General Surgery/ 500Crs ప్రాపర్టీ గల వరుడుకి Well Settled Doctors or Business వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1988/ 6 feet/ M. Tech/Soft Ware Job or Business/Salary 70 Lakhs గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి డైవర్సీ : 1994 / MS Engg / USA/ USD 400K/50 Crs ప్రాపర్టీ గల వరుడుకి 1వ 2వ వధువు కావలెను. 9059189869.

రెడ్డి డైవర్సీ : 1996 / M.Tech/200 Crs/ Own Colleges గల వరుడుకి 1వ, 2వ వధువు కావలెను. 9059189869.

రెడ్డి డైవర్సీ : 1993/5.11/B.Tech/ Soft Ware Job/Salary 40 Lakhs/ Own Business Family గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1995/5.9/MBA/ 2000 Crs/ Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

వరుడు కావలెను

రెడ్డి : 1996 / 5'8" / MBBS / 150 Crs / Business Family గల వధువుకి Job or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 2002 / 5'2" / B.Tech/150 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled Business or Politician Family నుండి వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 2001/ 5'4"/ MBA/20 Crs ప్రాపర్టీ గల వధువుకి Govt Employee నుండి వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 1996/ 5'6" / B.Tech MBA/ 20 Crs ప్రాపర్టీ గల వధువుకి Group I or Govt Employee వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 1996/5'4" / B.Arch/ 300 Crs/ Own Business చేస్తున్న వధువుకి Well Settled Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 1999 / 5'7" / MS Engg / 200Crs Own Colleges గల వధువుకి Own schools or Colleges గల వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 1997 / 5'5"/MS Enggin USA/ USD/ 200K/ 50Crs ప్రాపర్టీ గల వధువుకి India or USAలో వున్న వరుడు కావలెను. 9059189869.

రెడ్డి: 1994 / 5'4" / MD Community Medicine/30 Crs ప్రాపర్టీ గల వధువుకి 1వ, 2వ డాక్టర్ వరుడు కావలెను. 9059189869.

రెడ్డి డైవర్సీ : 1995 /5'5"/ B.Tech MBA/ Soft Ware JOb/20L P/A, 10Crs ప్రాపర్టీ గల వధువుకి 1వ 2వ వరుడు కావలెను. 9059189869.

రెడ్డి డైవర్సీ : 1996 /5'6" / MS Enggin USA/10Crs ప్రాపర్టీ గల వధువుకి USA లో వున్న 1వ 2వ వరుడు కావలెను. 9059189869. [D-000]

బ్రాహ్మణ 46/5'6"/SWE, Hyd.6L PA, వరునికి విడో, డైవర్సీ/ఇంటర్, డిగ్రీ చదివిన 40–42 సంగల బ్రాహ్మణ వధువు కావలెను. డైరెక్ట్ Ph: 9030137017, 9000323935 [H-801313]

డైరెక్ట్ /కుల ప్రసక్తి లేదు. H55 డిగ్రీ మిడిల్ క్లాస్ 2వ వరునికి NRI ఫ్యామిలీలో డైవర్సీ, లేటు, హ్యాండిక్యాప్ లావుగా ఉన్న (పిల్లలు/ఇల్లరికం Yes or No) వధువు కావలెను. Ph: 9305559998 [H-801313]

కట్నం, కులప్రసక్తి లేదు. 36 సం:/ రికార్డ్ అసిస్టెంట్ గా జాబ్ చేస్తూ, అనంతపురం టౌన్ లో స్థిరపడిన, అంగవైకల్యం కలిగిన అబ్బాయికి వధువు కావలెను.79819 22022. [A-779587]

హిందూ Age 34, 5'7", హైదరాబాద్ లో బిజినెస్ చేసే, కట్నం ఆశించని, అందమైన వరునికి, 1 వ, పిల్లలు లేని 2 వ మంచి సంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను ✆ 93928 18189 [B-755620]

★★

డైరెక్ట్: 45 / ప్రభుత్వ ఉద్యోగం/ ఒంటరి వరుడికి కుల, మత, వయస్సు ప్రసక్తి లేని వధువు పెళ్ళి / తోడు / ఇల్లరికం అయినా ఓకే. సెల్ : 85199 34926. [SCA26011680]

రెడ్డి/48Y/Govt Rtd పెన్షనర్ రైల్వే జాబ్/సొంత అపార్ట్‌మెంట్స్/ ఆంధ్రాలో పొలాలు/రైస్ ఫ్యాక్టరీ/ కోట్ల ప్రాపర్టీ గల వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను, కుల ఆస్తి ప్రసక్తి లేదు. 7095001526 [HA-821232]

రెండో పెళ్ళి/విడో/52Y/గుంటూరు/ Own House (రెంట్స్), Well సెటిల్డ్ 1పాప బెంగళూరులో సెటిల్డ్ బాధర బంధీ లేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను(ఇల్లరికం OK) 8519803423 [HA-821232]

నాయుడు/విడో/ 50Y/ 1L/- PM ప్రాపర్టీస్ కలిగిన వధువుకి కుల, ధన ప్రసక్తి లేని వరుడు కావలెను. 6281735930 [HA-821232]

SC హిందూ మాల: B.Tech/ Govt.Asst ఇంజనీర్/ట్రాన్స్‌కో/ 1,30,000/-pm/ 5'4" ఎత్తు/26 సంగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-15924]

గౌడ/ ఏకైక కుమార్తె/ B.Tech/Govt. Asst. ఇంజనీర్/ఇరిగేషన్* Dept/ 65,000/- pm/5'5" ఎత్తు/25 సంగల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9550166072 [HA-15924]

కాపు/CNB/ MD,MS/ డాక్టర్ /30/5'4"/20 Lakhs PM/ 25Cr ఆస్తి. *2వ పెళ్ళి/పిల్లలు లేరు /39/5'5"/PG/2 Lakhs PM/20Cr. ఆస్తి వధువులకు రిచ్ వరులు కావలెను.అర్జెంట్ వాట్సప్: 8187053655, 6303293337 [HA-15924]

SC మాల & క్రిస్టియన్/B.Tech/Govt. AEE/ ట్రాన్స్‌కో/14 Lakhs PA/5'4" ఎత్తు/26 సంగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-15924]

రెడ్డి విడో/కుల,ఆస్తి పట్టింపు లేదు 45Yrs, డిగ్రీ/Govt. Job & స్థిర ఆస్తి గల వధువుకి వరుడు కావలెను.(ఇల్లరికం Ok) / 1st & 2nd అన్ని వయస్సుల వారికి సంబంధాలు మా వద్దన కలవు. Ph: 9063558878 [H-801313]

రెడ్డి 2nd (కుల,ఆస్తి) పట్టింపు లేదు Age:42, Q: డిగ్రీ, Own Business & Property's వధువుకి వరుడు కావలెను.(ఇల్లరికం Ok) అన్ని వయస్సుల వారికి 1వ లేదా 2వ సంబంధాలు మా వద్ద కలవు. Ph: 9030062353 [H-801313]

రెడ్డి: విడో/కుల,ఆస్తి ప్రసక్తి లేదు Age:35, Qly:Degree. Job కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) Ph: 6304161315 [H-801313]

వరుడు కావలెను



కమ్మ/50Y/విడో/Govt Job/ Glass Show Room/28 Acres Land/కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 9030505826 [HA-821232]

వేదికలు



శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సంII S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-8212054]

★★

యాదవ ఉచిత వివాహ వేదిక: బయోడేటా 2 ఫొటోలు పంపవలెను. తాడిబోయిన వసంతరావు, మాజీ తహశీల్దార్, #27-2-15/1, రెడ్లబజార్, తెనాలి. 9849609475 [SCA26011644]

1వ,2వ,తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 803954]

చారిత్రక సంఘటనలకు కాపీ రైట్స్ కోరే హక్కు లేదు

తమిళనాడు చిత్ర నిర్మాతల వర్గం

తమిళ సినిమా (చెన్నై): నటుడు శివకార్తికేయన్ కథానాయకుడిగా నటించిన పరాశక్తి చిత్రం గత నెల 10న విడుదలైన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని తన చెమ్మొళి అనే కథను కాపీ చేసి రూపొందించారని ఆరోపిస్తూ రాజేందర్ అనే సహాయ దర్శకుడు మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేసి పరాశక్తి చిత్రాన్ని నిషేధించాలని పేర్కొన్నారు. దీంతో చిత్ర నిర్మాతల వర్గం దాఖలు చేసిన పిటిషన్‌లో చారిత్రక సంఘటనల తోనో, వాస్తవ సంఘటనలతో కూడిన కథా చిత్రాలకు కాపీ రైట్స్ గానీ, వ్యక్తిగత హక్కులను గానీ కోరరాదని పేర్కొంది. పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం పరాశక్తి చిత్రంపై స్టే విధించకుండా విచారణను ఈ నెల 9కి వాయిదా వేసింది. కాగా, పరాశక్తి చిత్రం శనివారం నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది.

నటిపై హోటల్ ఉద్యోగి అసభ్య ప్రవర్తన

తమిళసినిమా (చెన్నై) : హోటల్‌లో ఓ నటిపై యువకుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన చెన్నైలో జరిగింది. కేరళకు చెందిన నటి (26) చెన్నైలోని ఒక హోటల్‌లో బస చేసింది. ఆమె భోజనం ఆర్డర్ చేయడానికి ఇంటర్‌కమ్ ద్వారా రిసెప్షన్‌కు ఫోన్ చేయగా... అది పనిచేయలేదు. దీంతో రిసెప్షనిస్ట్ వద్దకు వెళ్లి ఇంటర్‌కమ్ పని చేయడం లేదని చెప్పింది. దీంతో సిబ్బందిలోని ఓ యువకుడు నటి రూమ్‌కు వెళ్లి ఇంటర్‌కమ్‌ను సరిచేశాడు. అనంతరం ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె కేకలు వేయడంతో హోటల్ సిబ్బంది వచ్చి యువకుడిని బయటకు తీసుకెళ్లే ప్రయత్నం చేయగా, అప్పుడు కూడా ఆమెను ఉద్దేశిస్తూ యువకుడు అవమానకరంగా మాట్లాడాడు. దీంతో ఆమె పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయగా.. పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు స్థానిక ఆలందూర్‌కు చెందిన కళాశాల విద్యార్థి (20) అని, హోటల్‌లో 6 నెలలుగా పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాడని తేలింది.

సాక్షి సినిమా

డీ 55కి క్లాప్

● సాయిపల్లవి, ధనుష్, శ్రీలీల

ధనుష్ హీరోగా నటిస్తున్న 'డీ 55' (వర్కింగ్ టైటిల్) చిత్రానికి శనివారం క్లాప్ కొట్టారు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల, సాయిపల్లవి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ధనుష్ వండర్‌బార్ ఫిల్మ్స్ ఆర్ టెక్ స్టూడియోస్ సంస్థలు నిర్మిస్తున్నాయి. చెన్నైలో జరిగిన ఈ మూవీ ప్రారంభోత్సవానికి దర్శకుడు శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'మారి 2' (2018) చిత్రంలో ధనుష్, సాయి పల్లవి జోడీగా నటించిన సంగతి తెలిసిందే. 'డీ 55'తో ఈ జోడీ రిపీట్ అవుతోంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన 'పరాశక్తి' మూవీ ద్వారా తమిళ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన శ్రీలీలకి 'డీ 55' రెండో సినిమా. పీరియాడిక్ డ్రామాగా ఈ మూవీ రూపొందుతోంది.

మార్చిలో కాక్రోచ్



● సునీల్ కుమార్

ప్రముఖ దర్శకుడు పి. సునీల్ కుమార్ రెడ్డి తెరకెక్కించిన తాజా చిత్రం 'కాక్రోచ్'. 'సొంత ఊరు' మూవీ ఫేమ్ తీర్థ ముఖ్య పాత్ర పోషించగా, అభిలాష్ సుంకర, ప్రేమసన్, నవీన్ ఇతర పాత్రల్లో నటించారు. బి. బాపి రాజు, ముతుకి నాగ సత్యనారాయణ నిర్మించిన ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు 'ఎ' సర్టిఫికెట్ మంజూరు చేసినట్లు యూనిట్ పేర్కొంది. ''సమాజం చీత్కరించుకొనే కొందరు మనుషుల మధ్య నడిచే అందమైన ప్రేమకథ 'కాక్రోచ్'. అడ్డరోడ్‌లో ఉండే వేశ్యకి, ఒక కిరాయి హంతకుడికి మధ్య సాగే స్వచ్ఛమైన స్నేహం ఇది. అవినీతి సమాజపు చీకటిని పరిచయం చేసే మంచి సినిమా. ఈ చిత్రంలో ఉన్న హింసాత్మక పోరాటాలను సహజంగా చూపించడానికి రియల్ ఫైటర్స్‌ని నటులుగా ఎన్నుకున్నాం. సున్నిత మనస్కులు, పిల్లలు ఈ సినిమా చూడొద్దు. మార్చి మొదటి వారంలో మా సినిమాని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం'' అని మేకర్స్ తెలిపారు.

రెజ్లింగ్ రెడీ

రోషన్ మాథ్యూ, విశాఖ్ నాయర్, ఇషాన్ ప్రధాన పాత్రల్లో నటించిన మలయాళ సినిమా 'చథా పచ్చ'. 'ది రింగ్ ఆఫ్ రౌడీస్' అనేది క్యాప్షన్. అద్వైత్ నాయర్ దర్శకత్వంలో షిహాన్ షౌకత్, రితేష్ ఎస్. రామకృష్ణన్ నిర్మించిన ఈ చిత్రం మలయాళంలో విడుదలైంది. ఈ సినిమాను అదే టైటిల్‌తో ఈ నెల 13న తెలుగులో సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ విడుదల చేస్తోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రోషన్ మాథ్యూ మాట్లాడుతూ– ''ఈ సినిమా కోసం మేం నాలుగు నెలలు రెజ్లింగ్‌లో శిక్షణ తీసుకున్నాం. ఈ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన మమ్ముట్టీగారికి ధన్యవాదాలు. ఆయన పాత్ర ఓ టర్నింగ్ పాయింట్‌లా ఉంటుంది'' అన్నారు. ''స్పోర్ట్స్ డ్రామాతో రూపొందిన ఈ సినిమా ఆడియన్స్‌ను అలరిస్తుంది'' అన్నారు విశాఖ్ నాయర్, ఇషాన్, సురేష్ ప్రొడక్షన్స్ ప్రతినిధి ప్రవీణ్.

● ప్రవీణ్, రోషన్ మాథ్యూ, విశాఖ్ నాయర్, ఇషాన్

నవ్విస్తూనే ఉంటుంది - విశ్వక్ సేన్

''మిమ్మల్ని (ఫ్యాన్స్) కలిసి దాదాపు ఏడాది అవుతోంది. మంచి సినిమా అందించాలనే ఉద్దేశంతోనే ఈ విరామం తీసుకున్నాను. 'ఫంకీ' సినిమా రెండు గంటల పది నిమిషాల పాటు మిమ్మల్ని నవ్విస్తూనే ఉంటుంది. ఫోన్ పట్టుకోవాలనే ఆలోచనే రాదు. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్‌కి రండి... కడుపుబ్బా నవ్వుకుంటారు'' అని విశ్వక్ సేన్ తెలిపారు. ఆయన హీరోగా, కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఫంకీ'. 'జాతి రత్నాలు' మూవీ ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న విడుదల కానుంది. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఫంకీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కేవీ అనుదీప్ మాట్లాడుతూ– ''మా మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందనుకుంటున్నాను. సినిమా మీ అందరికీ కచ్చితంగా నచ్చుతుంది'' అని పేర్కొన్నారు. సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ – ''జాతి రత్నాలు'తో అనుదీప్ ఎలా ఆకట్టుకున్నాడో... 'ఫంకీ'తో కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటాడు'' అని చెప్పారు. ''ట్రైలర్ ఎంత కామెడీగా ఉందో... సినిమా దీనికి వంద రెట్లు ఎక్కువగా ఉంటుంది'' అని కయాదు లోహర్ పేర్కొన్నారు.

● కయాదు లోహర్, విశ్వక్ సేన్

లిఫ్ట్ అడిగితే ఓకే అన్నాను!

● నిరంజన్, ఐశ్వర్య

'అతను లిఫ్ట్ అడిగితే ఓకే అన్నాను... ఇప్పుడు అతను నా పక్కనే కూర్చున్నాడు' అనే డైలాగ్‌తో 'సీతా పయనం' మూవీ ట్రైలర్ ఆరంభం అయింది. హీరో అర్జున్ సర్జా కుమార్తె ఐశ్వర్య, నిరంజన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీకి అర్జున్ దర్శకత్వం వహించడంతో పాటు అతిథి పాత్రలో నటించారు. సత్యరాజ్, ప్రకాశ్‌రాజ్, కోవై సరళ, అర్జున్ మేనల్లుడు ధ్రువ సర్జా ఇతర పాత్రలు పోషించారు. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ఈ నెల 14న తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ''మాస్ యాక్షన్, లవ్ స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్... ఇలా అన్ని రకాల అంశాలతో రూపొందిన చిత్రం 'సీతా పయనం'. కుటుంబ సమేతంగా చూడదగ్గ మూవీ ఇది'' అని మేకర్స్ తెలిపారు.

సీతా పరశురామ్ ఐపీఎస్

● రెబా మోనికా జాన్

శ్రీవిష్ణు హీరోగా నటించిన తాజా చిత్రం 'మృత్యుంజయ్'. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటించారు. 'సామజ వరగమన' (2023) వంటి హిట్ చిత్రం తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటించిన ద్వితీయ సినిమా ఇది. రమ్య గుణ్ణం సమర్పణలో సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ మూవీలో ఐపీఎస్ ఆఫీసర్ సీతా పరశురామ్‌గా రెబా మోనికా జాన్ నటించారు. శనివారం ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ''ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందిన 'మృత్యుంజయ్'లో రెబా మోనికా జాన్ తనదైన నటనతో ప్రేక్షకులను థ్రిల్ చేస్తారు'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

కొత్త టీమ్‌ని హిట్ చేశారు - చింతా గోపాలకృష్ణా రెడ్డి

''కొత్త టీమ్‌తో చేసిన 'శ్రీ చిదంబరం గారు' సినిమాకు వస్తున్న స్పందన చూసి, ఆశ్చర్యమేసింది. సినిమా చూసినవాళ్లు బాగుందని ఫోన్ చేస్తున్నారు. ఈ హిట్‌కి కారణమైన అందరికీ థ్యాంక్స్'' అని చింతా గోపాల కృష్ణా రెడ్డి తెలిపారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్ రత్నం దర్శకత్వం వహించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 6న రిలీజ్ అయింది. ఈ చిత్రం థ్యాంక్స్ మీట్‌లో వినయ్ రత్నం మాట్లాడుతూ– ''నా సక్సెస్‌కు కారణం నా టీమ్'' అని అన్నారు. ''నా మొదటి సినిమాకే ఇంత మంచి అభినందనలు రావడం హ్యాపీగా ఉంది'' అన్నారు వంశీ తుమ్మల. ''నేను చేసిన లీల పాత్ర అందరికీ నచ్చుతున్నందుకు ఆనందంగా ఉంది'' అని సంధ్య వశిష్ఠ పేర్కొన్నారు.

● వినయ్ రత్నం, సంధ్య, గోపాలకృష్ణా రెడ్డి, వంశీ

ఓటీటీ ఇది చూడొచ్చు

ఈ దెయ్యంతో ఇట్టే ప్రేమలో పడతారు

ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో మలయాళ చిత్రం సర్వం మాయ ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.

జాగ్రత్త... ఈ సినిమాలో దెయ్యం ఉంది, ఇదో హారర్ సినిమా. అయినా కంగారు పడకుండా సరదాగా సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ సినిమా 'సర్వం మాయ'. హారర్ సినిమా అంటే దెయ్యం, అస్థిపంజరం, స్మశానం... ఇవే ఇప్పటి ప్రేక్షకులకు గుర్తుకు వచ్చే తరుణంలో దర్శకుడు అఖిల్ సత్యన్ ఓ మాయ చేసి ఈ 'సర్వం మాయ' హారర్ సినిమాలోని దెయ్యాన్ని ప్రేక్షకులు ఇష్టపడేలా చేశారు. నిజానికి ఇది గొప్ప ప్రయోగమనే చెప్పాలి. ఆ ప్రయోగంలో దర్శకుడు పూర్తిగా విజయం సాధించారు. అంతలా ఏముందో ఈ సినిమాలో ఓసారి చూద్దాం. 'సర్వం మాయ' ఓ మలయాళ సినిమా. ఈ సినిమాలో కథానాయకుడైన ప్రబేందు స్వతహాగా నాస్తికుడైనా కుల వృత్తి ప్రకారం అర్చకాలు, పూజా పునస్కారాలు చేస్తుంటాడు. అంతే కాదు... ప్రబేందు గిటారిస్టు కూడా. ప్రబేందు తన బంధువైన రూపేష్ ఒత్తిడి చేయడంతో అనుకోకుండా ఓ రోజు దెయ్యం వదిలించే పూజను ఒప్పుకుంటాడు. ఆ పూజలో తాను వదిలించిన దెయ్యం తననే వెంటాడు తుంటుంది. ఇక అక్కడ నుండి కథ రసరంజకంగా సాగుతుంది. దెయ్యం అంటే ఆషా మాషీ దెయ్యం కాదు. ఆ దెయ్యాన్ని చూస్తే ప్రేక్షకులు కూడా తమకూ అలాంటి దెయ్యం కనిపిస్తే బాగుండును అని అనుకోక మానరు. అన్నట్టు ఆ దెయ్యానికి ఓ పేరు కూడా ఉంటుంది... అదే డెలలూ. ఈ కథలో ప్రబేందును కలిసిన ఆ డెలలూ చేసే అల్లరి, చిలిపితనం ప్రేక్షకులను బాగా అలరిస్తాయి. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆ డెలలూ తాను ఎవరినో, ఎందుకు చనిపోయి దెయ్యం అయిందో అన్న సమాధానం కోసం వెతుకుతూ ప్రబేందుని పట్టుకుంటుంది. మరి... డెలలూ ఆచూకీ కనిపెట్టడంలో ప్రబేందు తనకు సాయపడతాడా? అలాగే డెలలూ వల్ల ప్రబేందుకి కలిగిన ఇబ్బందులు ఏంటి? అనేవి మాత్రం హాట్‌స్టార్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమ్ అవుతున్న 'సర్వం మాయ'లో చూడాల్సిందే. ఈ సినిమా కాస్త నెమ్మదిగా ప్రారంభమైనా దెయ్యం వచ్చినప్పటి నుండి మహా సరదాగా సాగిపోతుంది. కాకపోతే క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను కాస్త కన్ఫ్యూజన్‌లో పడేస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఈ సినిమాని డెలలూ కోసం ఓసారి చూడాల్సిందే. ఇంకెందుకు ఆలస్యం... ఈ వీకెండ్ డెలలూతో జత కట్టండి.

– హరికృష్ణ ఇంటూరు

2 గంటలకో స్కామ్ మెసేజ్

ఆన్‌లైన్ వినియోగం విపరీతంగా పెరుగుతుండడంతో డిజిటల్ మోసాలు ఆందోళనకర స్థాయిలో అధికమవుతున్నాయి. నమ్మదగిన సందేశాలు, డీప్‌ఫేక్ వాయిస్, క్యూఆర్ కోడ్స్‌తో సైబర్ నేరగాళ్లు వల వేస్తున్నారు. తమను మోసగాళ్లు లక్ష్యంగా చేసుకున్న విషయం అత్యధికులు గ్రహించడం లేదు. నష్టం జరిగాకే తాము మోసపోయినట్టు గుర్తిస్తున్నారు. కొత్త నంబర్లు, మెసేజ్‌ల ద్వారా మొబైల్‌కు వచ్చే లింక్స్‌ను తెరవకూడదని ఆర్‌బీఐ, బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు హెచ్చరిస్తున్నా, నేరాల సంఖ్య తగ్గడం లేదు.

- సాక్షి, స్పెషల్ డెస్క్

- సందేశం, మెయిల్, సోషల్ మీడియా రూపంలో రాక
- లింక్ లేకుండా మెసేజ్‌లతో వల వేస్తున్న నేరగాళ్లు
- బాధితులను మళ్లీ లక్ష్యంగా చేసుకుంటున్న స్కామర్స్

రోజుకు సగటున 13 మెసేజ్‌లు..: సందేశం, ఈ–మెయిల్ రూపంలో, సోషల్ మీడియా యాప్స్‌లో సగటున రోజుకు 13 మోసపూరిత (స్కామ్) మెసేజ్‌లను భారతీయులు అందుకుంటున్నారు. అంటే రెండు గంటలకో స్కామ్ సందేశం వస్తోందన్న మాట. ఆన్‌లైన్‌లో ఏది నిజమైనదో, ఏది నకిలీదో తెలుసుకోవడానికి సగటున ఒక్కో వ్యక్తి సంవత్సరానికి 102 గంటలు సమయం వెచ్చిస్తున్నారని ఆన్‌లైన్ ప్రొటెక్షన్ సేవలు అందిస్తున్న అంతర్జాతీయ దిగ్గజం మ్యాకఫీ '2026 స్టేట్ ఆఫ్ ద స్కామివర్స్' నివేదిక వెల్లడించింది. స్కామర్స్ కేవలం 30 నిమిషాలు లేదా అంతకంటే తక్కువ సమయంలోనే స్కామ్ పూర్తి చేస్తున్నారని తెలిపింది. బాధితులు సగటున రూ.93,915 నష్టపోయినట్టు వెల్లడించింది.

లింక్ లేకుండానే..

డెలివరీ నోటీసులు, సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, బ్యాంక్ అలర్ట్ వంటి సందేశాలు కష్టమర్ల నమ్మకాన్ని పొందడానికి సైబర్ నేరగాళ్లు ఉపయోగించే సాధారణ వ్యూహాలుగా మారాయి. కొత్త ఎత్తుగడ ఏమంటే అనుమానాస్పద సోషల్ మీడియా సందేశాలలో 20% ఎటువంటి లింక్ లేకుండా వస్తున్నాయి. 66% మంది వినియోగదారులు ఈ లింక్ రహిత సందేశాలకు స్పందించారు. స్కామర్ల ఉచ్చులో పడడానికి ఈ అంశం కూడా కారణమైంది. రోజుకు కనీసం నాలుగు డీప్‌ఫేక్ వీడియోలు తమకు ఎదురవుతున్నట్టు వినియోగదారులు చెబుతున్నారు. డీప్‌ఫేక్ వీడియోల్లో 65% ఇన్‌స్ట్రాగామ్ వేదికగా దర్శనమిస్తున్నాయి. ప్రతి ఐదుగురిలో ఒకరు వాయిస్–క్లోన్ స్కామ్‌ను ఎదుర్కొన్నారు. వాయిస్–క్లోన్ అంటే కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బ్యాంక్ లేదా ప్రభుత్వ అధికారుల గొంతును అనుకరిస్తూ చేసే వాయిస్ మెసేజ్ అన్నమాట.

అధునాతన వ్యూహాలతో..

సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 70% మంది గత సంవత్సరం తమ సోషల్ మీడియా ఖాతాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లాయని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన సందేశాలను తెరవడంలో ఏడాది క్రితం కంటే ఎక్కువ జాగ్రత్తగా ఉన్నామని 82% మంది చెప్పారు. అయినా, స్కామర్లు అధునాతన వ్యూహాల ద్వారా ఇటువంటి వినియోగదారులను కూడా బోల్తా కొట్టిస్తున్నారు. నెటిజన్లను నమ్మించేందుకు సైబర్ నేరగాళ్లు ఏఐ, అధునాతన డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తూ ఆర్‌బీఐ, బ్యాంకులు, ట్రాయ్, ఆధార్, ఇతర ప్రభుత్వ సంస్థల పేర్లతో సందేశాలను పంపడంతోపాటు సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుతున్నారు.

సర్వే గురించి..

- నివేదిక పేరు: మ్యాకఫీ 2026 స్టేట్ ఆఫ్ ద స్కామివర్స్
- ఎందుకు: ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి నేరగాళ్ల వైఖరి, ప్రవర్తన, బాధితుల అనుభవాలను తెలుసుకోవడానికి
- ఏఏ దేశాలు: భారత్, యూఎస్, ఆస్ట్రేలియా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్
- ఎప్పుడు: 2025 నవంబర్‌లో సర్వే నిర్వహణ
- ఎవరెవరు: 18 ఏళ్లు పైబడిన 7,592 మందిపై
- విధానం: ఆన్‌లైన్ వేదికగా

సర్వేలో పాల్గొన్న 87% మంది భారతీయులు తాము వ్యక్తిగతంగా ఆన్‌లైన్ స్కామ్‌ను అనుభవించామని చెబుతున్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా నష్టపోయినట్టు 51% మంది వెల్లడించారు.

ఒక స్కామర్ తన లక్ష్యాన్ని మోసం చేసి డబ్బు లేదా సమాచారాన్ని దొంగిలించడానికి పట్టిన సమయం కేవలం 5 నిమిషాలే.

ఒక సంవత్సరం క్రితం కంటే నేడు తమ వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో ఉందని 63% మంది నమ్ముతున్నారు.

స్కామ్ బాధితుల్లో 24% మందిని ఏడాదిలోపే సైబర్ నేరగాళ్లు మళ్లీ లక్ష్యంగా చేసుకున్నారు.

90% మంది మోసపూరిత క్యూఆర్ కోడ్ అందుకున్నారు. స్కాన్ చేయగానే ప్రమాదకర స్థాయికి 38% మంది చేరుకున్నారు.

డీప్‌ఫేక్ స్కామ్‌ను గుర్తిస్తామన్న నమ్మకం లేదని, తమను తాము రక్షించుకోలేమని మూడింట ఒక వంతుకుపైగా మంది తెలిపారు.

డీప్‌ఫేక్ వీడియోలకు అడ్డా..

వేదిక	వీడియోల శాతం
ఇన్‌స్ట్రాగామ్	65
ఫేస్‌బుక్	59
యూట్యూబ్	48
టెలిగ్రామ్	44
వాట్సాప్	41

క్లుప్తంగా...

పుల్లయ్యకు సేవా మెడల్ అలంకరిస్తున్న ఆర్మీ అధికారి

సిపాయి పుల్లయ్యకు ఆర్మీ సేవామెడల్

కంభం: ఆర్మీలో సాహసోపేత, అత్యుత్తమ సేవలందించినందుకు గాను అందించే సేవా మెడల్‌ను ప్రకాశం జిల్లా కంభం మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన దర్రె సింగరయ్య కుమారుడు దర్రె పుల్లయ్య అందుకున్నాడు. 9 ఏళ్ల క్రితం ఆర్మీలో చేరిన పుల్లయ్య మద్రాస్ రెజిమెంట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. 2024 సంవత్సరంలో నార్తన్ గ్లాసియార్‌లో ఇద్దరు సిబ్బంది 200 అడుగుల లోతు ఉన్న మంచు పర్వతంలో పడిపోగా అక్కడే విధుల్లో ఉన్న సిపాయి దర్రె పుల్లయ్య ఒక్కడే ధైర్యంగా మంచు పర్వతంలోకి దిగి ఆ ఇద్దరినీ కాపాడారు. ప్రాణాలకు తెగించి ఇద్దరు సిపాయిలను కాపాడిన పుల్లయ్యకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన సేవామెడల్‌ను అహ్మదాబాద్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆర్మీ అధికారులు శనివారం అందజేశారు. ఈ అవార్డు అందుకోవడం గర్వకారణమని పలువురు సైనికులు, మాజీ సైనికులు సిపాయిని అభినందించారు.

ఈఎన్‌సీ చీఫ్‌తో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ భేటీ

దేశ భద్రతా చర్యలు పటిష్టంపై సమీక్ష

జనరల్ ద్వివేదీకి జ్ఞాపిక అందిస్తున్న వైస్ అడ్మిరల్ భల్లా

సాక్షి, విశాఖపట్నం: తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో శనివారం చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్(సీవోఏఎస్) జనరల్ ఉపేంద్ర ద్వివేది భేటీ అయ్యారు. ఐఎఫ్‌ఆర్, మిలాన్–2026, ఐవోఎన్ఎస్ కాంక్లేవ్ నిర్వహిస్తున్న తరుణంలో విశాఖలోని తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంలో వీరి సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.దేశ భద్రతను బలోపేతం చేసేందుకు ఇంటర్ సర్వీస్ సినర్జీ, ఉమ్మడి కార్యాచరణను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలపై చర్చించారు. భారత వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడడానికి సాయుధ దళాలను మరింత బలోపేతం చేయడం, శత్రు దేశాల నుంచి పొంచి ఉన్న ముప్పును సంయుక్తంగా ఎదుర్కొనేందుకు ఇరు సైన్యాలకు ఉమ్మడి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు నౌకాదళ వర్గాలు వెల్లడించాయి.

వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో అమ్మాయిలే టాప్

సాక్షి, అమరావతి: యూజీ వైద్యవిద్యకు సంబంధించి 2025–26 అన్ని కోర్సుల్లో అధిక శాతం సీట్లు అమ్మాయిలే సాధించినట్టు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఓ నివేదికలో వెల్లడించింది. డెంటల్, ఆయుష్ వైద్య విద్యలో ప్రవేశాలు పొందిన వారిలో 76.17 నుంచి 85శాతం, ఎంబీబీఎస్ సీట్లలో 60.72శాతం ఉన్నట్టు వర్సిటీ వీసీ చంద్రశేఖర్ నివేదించారు. కన్వీనర్ కోటాతో పాటు యాజమాన్య కోటాలోని సీట్లను కూడా అమ్మాయిలే అత్యధికంగా దక్కించుకున్నట్టు తెలిపారు. బీడీఎస్‌లో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో 1,519 సీట్లకు 1,157 సీట్లు, హోమియోలో మొత్తం 526 సీట్లలో 380, ఆయుర్వేదంలో 98 సీట్లకు 74, యునానిలో మొత్తం 42 సీట్లకు 34 సీట్లు అమ్మాయిలు దక్కించుకున్నట్టు వివరించారు.

ఆక్రమణదారులు పరిహారానికి అనర్హులు

- చట్టబద్ధ యాజమాన్య పత్రాలు లేకుంటే 2013 భూసేకరణ చట్టం కింద పరిహారం కోరలేరు
- దీర్ఘకాలం నివాసం ఉన్నంతమాత్రాన యాజమాన్య హోదా రాదు
- ప్రభుత్వ భూమిలో ఎంత కాలం ఉన్నా వారు ఆక్రమణదారులే
- విజయవాడ రైల్వే ఓవర్ బ్రిడ్జి భూ సేకరణ కేసులో హైకోర్టు తీర్పు



సాక్షి, అమరావతి: చట్టబద్ధ యాజమాన్య పత్రాలు లేకుండా ప్రభుత్వ భూమిలో ఎన్ని దశాబ్దాలు ఉన్నా.. వారు ఆక్రమణదారులుగానే పరిగణించబడతారని హైకోర్టు స్పష్టం చేసింది. దీర్ఘకాలిక నివాసం ఆధారంగా భూయజమాని హోదా రాదని తేల్చి చెప్పింది. ఆక్రమణదారులు 2013 భూసేకరణ చట్టం కింద 'భూయజమానులు' నిర్వచన పరిధిలోకి రారని, పరిహారానికి అర్హులు కాలేరని కుండబద్దలు కొట్టింది. భూమిపై లేదా ఆస్తిపై చెల్లుబాటయ్యే యాజమాన్య హక్కులు కలిగి ఉన్న వారు మాత్రమే 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారానికి అర్హులని వివరించింది. పిటిషనర్లు కోరినట్టు భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇప్పటికే ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయ గృహ వసతి కల్పించిన విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం తమ అధీనంలో ఉన్న భూములు తీసుకున్నందున తమకు పరిహారం చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను తోసిపుచ్చింది. అలాగే అధికారులపై వారు దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్లనూ కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఇటీవల తీర్పు వెలువరించారు.

పూర్వీకుల కాలం నుంచి ఆ భూముల్లోనే ఉంటున్నాం

తాము ఉంటున్న భూమిని ప్రభుత్వం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం తీసుకుంటున్నందున తమకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరుతూ విజయవాడలోని గుణదల ప్రాంతానికి చెందిన పలువురు 2020,21,22 సంవత్సరాల్లో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ భూమిలో తాము తమ పూర్వీకుల కాలం నుంచి నివసిస్తున్నామని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లిస్తున్నామని, విద్యుత్, మునిసిపల్ నీటి కనెక్షన్లు కూడా ఉన్నాయని వివరించారు. తాము భూమిలేని పేదలమని, అక్కడే షాపులు నడుపుకుంటూ జీవిస్తున్నామని, తమకు న్యాయం చేయాలని కోరారు. అయితే పిటిషనర్లు ఆక్రమించిన భూమి ప్రభుత్వ కాలువ, శ్మశాన వాటిక భూమిగా రికార్డుల్లో ఉందని అధికారులు హైకోర్టుకు నివేదించారు. పిటిషనర్ల వద్ద ఎటువంటి యాజమాన్య పత్రాలు లేవని, కేవలం పన్నులు కట్టినంత మాత్రాన యాజమాన్య హక్కులు రావని వివరించారు. అయినప్పటికీ, పిటిషనర్లతో పాటు ఇతర బాధితులకు మానవతా దృక్పథంతో ప్రత్యామ్నాయంగా 114 ఇళ్లు కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చింది. వీరు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం పొందలేరని స్పష్టంచేసింది.

ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య!

- పుత్తూరులో కలకలం రేపిన ఘటన
- పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పద్మజ (ఫైల్)

లాస్య, తేజశ్రీ (ఫైల్)

పుత్తూరు: తిరుపతి జిల్లా పుత్తూరు పట్టణం కృష్ణానగర్ 3వ వీధిలో శనివారం రాత్రి ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి డీఎస్పీ జి.రవికుమార్ తెలిపిన వివరాలు.. కృష్ణానగర్‌లో నివసిస్తున్న శివశంకర్, పద్మజ (27) ఒకే కళాశాలలో డిగ్రీ చదువుతూ ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి తేజశ్రీ (7), లాస్య (4)ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రైవేటు పాఠశాలలో తేజశ్రీ 2వ తరగతి, లాస్య యూకేజీ చదువుతోంది. శివశంకర్ నిరుద్యోగి కావడంతో శనివారం ఉదయం శ్రీసిటీలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకి వెళ్లాడు. అయితే పిల్లలను విడిచిపెట్టామని మధ్యాహ్నం 2.30 గంటలకు పాఠశాల నుంచి శివశంకర్‌కు ఫోన్ వచ్చింది. నేను ఇంటర్వ్యూలో ఉన్నానని తెలిసిన వారికి పిల్లలను తీసుకెళ్లాలని చెప్పాడు. వారు తీసుకువస్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వచ్చిన పద్మజ పిల్లలను తీసుకెళ్లింది. అయితే సాయంత్రం ఇంటికి చేరుకున్న శివశంకర్ తలుపు కొట్టినా ఎంతకూ తీయకపోవడంతో కిటికిలోనుంచి చూడగా అమ్మాయి వేలాడుతూ కనిపించింది.దీంతో ఇరుగుపొరుగువారిని తీసుకువచ్చి తలుపు పగలగొట్టి లోపలకు వెళ్లగా తల్లీ కుమార్తెలు విగత జీవులుగా వేలాడుతూ కనిపించారు. వారు అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. కాగా, శివశంకర్‌ను పెళ్లి చేసుకున్న పాపానికి తాను ఎన్నో కష్టాలపాలయ్యానని, ఊరంతా అప్పులే ఉన్నాయని.. పద్మజ సూసైడ్ లేఖలో పేర్కొంది.

పెదవేగి గురుకుల విద్యార్థి ఆత్మహత్య

- ఏలూరు కలెక్టరేట్ వద్ద బాధిత కుటుంబం ఆందోళన
- విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్

అజిత్ కుమార్ (ఫైల్)

ఏలూరు కలెక్టరేట్‌లో బైఠాయించిన బంధువులు, విద్యార్థి సంఘ నాయకులు

పెదవేగి: ఏలూరు జిల్లా పెదవేగి మండలంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఈపుచర్ల అజిత్ (15) శనివారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భీమడోలు మండలం పూళ్ళ గ్రామానికి చెందిన అజిత్ లక్ష్మీపురం పంచాయతీ ఎంఆర్‌సీ కాలనీలోని ఈ గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. హాస్టల్లో అజిత్ ఉరేసుకుని ఉండటాన్ని గమనించిన ఉపాధ్యాయులు వెంటనే అతడిని ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతిచెందినట్టు తెలిపారు. పెదవేగి ఎస్ఐ హరిగోపాల్ గురుకులానికి వెళ్లి వివరాలు సేకరించారు. పూళ్ళ గ్రామానికి చెందిన ఈపుచర్ల రమేష్, విజయ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు. చిన్న కుమారుడు అజిత్. రెక్కలు ముక్కలు చేసుకుంటూ పిల్లల్ని చదివించుకుంటున్నామని, తమ కుమారుడు విగతజీవిగా కనిపిస్తున్నాడని రమేష్, విజయ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదంటూ ఆవేదన చెందుతున్నారు. విచారణ జరిపి న్యాయం చేయాలంటూ అజిత్ కుటుంబసభ్యులు ఏలూరు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.హరిగోపాల్ చెప్పారు.

అనారోగ్యంతో గిరిజన విద్యార్థిని మృతి

గుమ్మలక్ష్మీపురం: అనారోగ్యంతో మరో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతిచెందింది. అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్(ఏటీడబ్ల్యూవో) రజిని తెలిపిన వివరాల ప్రకారం... పార్వతీపురం మన్యం జిల్లా గదబోల గ్రామానికి చెందిన నిమ్మక అప్పలస్వామి, నిమ్మాలు దంపతులకు నలుగురు సంతానం. పెద్ద కుమార్తె రూప (13) రేగిడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 30 న రూప పాఠశాలకు వచ్చింది. ఆ తర్వాత జ్వరం రావడంతో పాఠశాల సిబ్బంది ఈ నెల 3న రేగిడి పీహెచ్‌సీలో చేర్పించారు. జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు సూచనతో ఈ నెల 6న కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి కురుపాం సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ బాలికకు ఫిట్స్ రావడంతో పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి, అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కి పంపారు. న్యూమోనియా, బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కారణంగా రూప శనివారం మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

కన్నడ నాట మళ్లీ 'సీఎం కుర్చీ'పై చర్చ

- సీఎం తనయుడు యతీంద్రే తమ హైకమాండ్ అని డీకే శివకుమార్ వ్యంగ్యోక్తి
- ఎమ్మెల్యేలందరి మద్దతు డీకేకేనన్న ఎమ్మెల్యే బసవరాజ శివగంగ

డీకే శివకుమార్, యతీంద్ర

శివాజీనగర : కర్ణాటకలో ముఖ్యమంత్రి స్థానంపై మళ్లీ చర్చ మొదలైంది. ఐదేళ్లూ మా నాన్నే సీఎంగా ఉంటారని సిద్దరామయ్య కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర శుక్రవారం చెప్పగా, అందుకు ప్రతిగా డీకే శివకుమార్ స్పందిస్తూ.. 'అవును.. యతీంద్ర మా అధిష్టానం.. ఆయన చెబితే అది కరెక్టే' అని వ్యంగ్యోక్తి విసరడం తెలిసిందే. ఈ విషయమై శనివారం మంగళూరులో పర్యటించిన డీకే శివకుమార్ వద్ద విలేకరులు ప్రస్తావించారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. తాను సీఎం కావాలనే ఆకాంక్ష ప్రజల్లో, ఎమ్మెల్యేల్లో ఉందన్నారు. 'పార్టీ ఏమి చెబుతుందో వేచి చూడాలి. కొందరు మంత్రులు కూడా సీఎం కుర్చీని కోరుతున్నారు. అందులో తప్పేమీ లేదు. దీనిపై కాలమే సమాధానం చెబుతుంది' అని చెప్పారు. యతీంద్ర మాటలను గౌరవంగా స్వీకరిస్తానన్నారు. ఇదిలా ఉండగా డీకే శివకుమార్‌కు మద్దతుగా దావణగెరె జిల్లా చన్నగెరి కాంగ్రెస్ ఎమ్మెల్యే బసవరాజ శివగంగ గళమెత్తారు. సీఎం మార్పిడి గురించి ఒప్పందం ఉందనేది అందరికీ తెలుసన్నారు. డీకే శివకుమార్‌కు కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేలందరి మద్దతు ఉందని తెలిపారు. డీకే కోసం తమ ప్రాణాలైనా ఇస్తామని స్పష్టం చేశారు. సీఎం మార్పిడి ఒప్పందంపై పార్టీ హైకమాండ్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టెన్త్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు

- మార్చి 20న జరగాల్సిన ఇంగ్లిష్ పరీక్ష మర్నాటికి వాయిదా

సాక్షి, అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో ప్రభుత్వం స్వల్ప మార్పు చేసింది. మార్చిలో నిర్వహించనున్న పబ్లిక్ పరీక్షల్లోని ఇంగ్లిష్ పరీక్ష తేదీని మార్చింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్‌లో ప్రకారం మార్చి 20న (శుక్రవారం) ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. ఆ రోజు రంజాన్ పండుగ సెలవు కావడంతో ఇంగ్లిష్ పరీక్షను ప్రభుత్వం వాయిదా వేసింది. ఆ మరుసటి రోజు 21వ తేదీన ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించనుంది. ఈ మేరకు పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసుల రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిగిలిన అన్ని పరీక్షలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం యథావిధిగా జరుగుతాయని తెలిపారు. అయితే, గత డిసెంబర్ 4న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం మార్చి 20న (ఈద్–ఉల్–ఫితర్) రంజాన్ పండుగ సెలవు ప్రకటించారు. అయినా పాఠశాల విద్యాశాఖ ఆలస్యంగా తేరుకుని ఇప్పుడు పరీక్ష తేదీని మార్చడం గమనార్హం.

విశాఖ జూకి 'పెద్ద పులి' తరలింపు

ఆరిలోవ: రాజమండ్రి పరిసరాల్లో అటవీశాఖాధికారులు పట్టుకున్న పెద్ద పులిని ప్రత్యేక వ్యానులో విశాఖలో ఇందిరాగాంధీ జూ పార్కుకు శనివారం తరలించారు. ఇక్కడ ఆ పులిని జూ అధికారులు జంతు పునరావాస కేంద్రం(ఏఆర్‌సీ)లో పెట్టి వైద్య సేవలు అందిస్తున్నారు. విశాఖ అటవీశాఖ సీఎఫ్ దివాన్ మైదీన్ మాట్లాడుతూ..మూడున్నర ఏళ్ల వయసున్న ఈ పులి మగదని నిర్ధారించినట్లు తెలిపారు. ఇక్కడ 24 గంటలు సంరక్షించిన అనంతరం అధికారుల సమావేశం నిర్వహించి దీన్ని అడవుల్లో విడిచిపెట్టాలా, లేదంటే జూలో ఉంచాలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

కొబ్బరి చెట్టుపై చిరుత

తుమకూరు: కర్ణాటకలోని తుమకూరు గుబ్బి తాలూకా నిట్టూరు సమీపంలోని హరనహళ్లి గ్రామంలోకి చిరుత పులి చొరబడి ఓ తోటలో కొబ్బరి చెట్టు ఎక్కి కూర్చుంది. శనివారం తోట యజమాని పని చేసుకుంటున్న సమయంలో గాండ్రింపులు వినబడడంతో తలెత్తి చూడగా చిరుత కనిపడింది. గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకునే సరికి చిరుతపులి పారిపోయింది.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

- ఇంజిన్ నుంచి మంటలు వ్యాపించటంతో ప్రమాదం
- బస్సులో ఇద్దరు డ్రైవర్లతోపాటు 39 మంది ప్రయాణికులు
- డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ముప్పు
- హైదరాబాద్ నుంచి గుంటూరు వస్తుండగా ఎన్టీఆర్ జిల్లాలో ఘటన

మంటల్లో కాలిపోతున్న బస్సు

కంచికచర్ల: హైదరాబాద్ నుంచి గుంటూరు వెళుతున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వద్ద అగ్ని ప్రమాదానికి గురైంది. ఇంజిన్‌లో మంటలు చెలరేగి క్షణాల్లోనే బస్సు దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. గుంటూరుకు చెందిన బస్సు డ్రైవర్ చంద్రమౌళి తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ కొండాపూర్ నుంచి ఇంటర్ సిటీ వరుణ్ ట్రావెల్స్ బస్సు 39 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి 10.30 గంటలకు గుంటూరుకు బయలు దేరింది. శనివారం ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని కీసర టోల్ గేట్ దాటిన తర్వాత నాగార్జునసాగర్ కెనాల్ వద్దకు చేరుకోగా, బస్సు వెనుక భాగంలో ఉన్న ఇంజిన్ నుంచి పొగలు రావడాన్ని డ్రైవర్ చంద్రమౌళి గమనించారు. వెంటనే బస్సును రోడ్డు పక్కన నిలిపివేసి వెళ్లి చూడగా, పొగలు పెద్దగా వస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ బస్సులోని 39 మంది ప్రయాణికులను కేకలు వేస్తూ కిందకు దించారు. ఆ తర్వాత కొద్ది నిమిషాలకు మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ వెంటనే స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. అనంతరం ప్రయాణికులను ఇతర వాహనాల ద్వారా పంపించారు.

రెండు గంటల్లో గుంటూరు చేరుకునేవాళ్లం: డ్రైవర్

మరో రెండు గంటల్లో గుంటూరుకు చేరుకునేవాళ్లమని, ఇంతలోనే ప్రమాదం జరిగిందని డ్రైవర్ చంద్రమౌళి చెప్పారు. బస్సులో మొత్తం 39 మంది ప్రయాణికులు ఉన్నారని, వారిలో 15 మంది విజయవాడలో, 24 మంది గుంటూరులో దిగాల్సి ఉందని తెలిపారు. తనతోపాటు మరో డ్రైవర్ కూడా బస్సులో ఉన్నారని చెప్పారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

హజ్ యాత్రికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు

సాక్షి, అమరావతి: హజ్–2026 యాత్రకు వెళ్లే వారికి ఆరోగ్య పరీక్షలు, వ్యాక్సినేషన్ ఇచ్చేందుకు రాష్ట్రంలో శనివారం నుంచి వైద్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఆరోగ్య పరీక్షల్లో ఫిట్ అయిన వారికి మాత్రమే వ్యాక్సినేషన్ ఇస్తారు. ఏపీ నుంచి సుమారు 2,000 మంది హజ్‌కు వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నారు. వైజాగ్, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, శ్రీసత్యసాయి, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, కర్నూలు, నెల్లూరు, అన్నమయ్య, కడప, నంద్యాల ఆస్పత్రుల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీ(సోమవారం) వరకు వైద్య శిబిరాలు కొనసాగుతాయి.

'హెడ్మాస్టర్ అకౌంటు టెస్ట్ తేదీలను పునఃసమీక్షించాలి'

సాక్షి, అమరావతి: ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు నిర్వహించే హెడ్మాస్టర్ అకౌంటు టెస్ట్ తేదీలను పునఃసమీక్షించాలని టీచర్స్ గిల్డ్ శనివారం డిమాండ్ చేసింది. 15న మహాశివరాత్రి అయినందున 14, 15 తేదీల్లో జరిగే పరీక్షల్లో మార్పు చేయాలని కోరింది.

బీసీ గురుకులాల నిర్మాణానికి నిధులు కేటాయించాలి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో బీసీ గురుకులాల నిర్మాణానికి బడ్జెట్‌లో ఏటా రూ.వెయ్యి కోట్లు చొప్పున కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. కనీసం ఏడాదికి 24 గురుకులాల నిర్మాణం చేపట్టాలని కోరారు. వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు గురుకులాలను తక్కువ కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి
సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఆర్.లక్ష్మయ్య

పెదకాకాని: ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఆర్.లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార బృందం శనివారం గుంటూరు జిల్లా పెదకాకాని చేరింది. ఈ ప్రచార జాత బృందానికి సిఐటియు, ఎఐటియుసి ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు సవరణ చేసి 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి యజమానులకు, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా చట్టాలు మార్పు చేసిందన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా చట్టాల్లో మార్పు చేశారని.. దీనివలన కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు.

మద్దిలో అభిషేక సేవ

జంగారెడ్డిగూడెం: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి అభిషేక సేవ నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో స్వామి ఉత్సవ విగ్రహానికి అర్చకులు, వేద పండితులు పంచామృతాలతో అభిషేకం చేశారు.

ఎంత తాటి ఘనతో..

ఇదో గ్రామీణ సౌరభం.. అమృతం దాచిన అద్భుత ఫలం.. ప్రకృతి సిగ నుంచి వచ్చిన ఆరోగ్యకర ఆహారం.. అలాంటి తాటి పండు రుచి అమోఘం..
ఈ పండ్లతో పాటు కాయలు, తేగలు, నీరా వంటి వాటితో ఆహార ఉత్పత్తుల తయారీలో అగ్రస్థానంలో నిలిచింది పందిరిమామిడి డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం.. మూడు దశాబ్దాలకు పైగా పరిశోధనలతో తనదైన ముద్ర వేసింది. ఆ వివరాలు తెలుసుకుందామా..

- తాటితో 30 రకాల ఆహార ఉత్పత్తుల తయారీ
- ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్తల కృషి
- హెచ్ఆర్ఎస్‌లో 1993 నుంచి పరిశోధనలు

పందిరిమామిడి హెచ్ఆర్ఎస్‌లో తాటి చెట్లు

రంపచోడవరం: కాలం మారినా.. తాటి రుచి మరువలేనిది. అలాంటి ఫలం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ తాటితో ఆహార ఉత్పత్తుల తయారీపై పోలవరం జిల్లా పందిరిమామిడి డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం (హెచ్ఆర్ఎస్) చేపట్టిన పరిశోధనలు సత్ఫలితాలను ఇచ్చాయి. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఆర్థిక సహకారంతో అఖిల భారత తాటి సమన్వయ పరిశోధన పథకంలో భాగంగా 1993 నుంచి ఈ పరిశోధనలు ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తాటి మొక్కలను సేకరించి హెచ్ఆర్ఎస్ పెంచడం ద్వారా పరిశోధనలకు శ్రీకారం చుట్టారు.

చెట్లు.. 272 రకాలు

దేశంలో మేలైన తాటి మొక్కల సేకరణలో భాగంగా ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌తో పాటు అన్ని రాష్ట్రాల నుంచి తాటి మొక్కలను సేకరించారు. ఇలా సేకరించిన 272 రకాల తాటి మొక్కలను హెచ్ఆర్ఎస్ వ్యవసాయ క్షేత్రంలో పెంచారు. ఇందులో తక్కువ ఎత్తు గలవి, తక్కువ వయసులో కాపునకు వచ్చేవి, పెద్ద సైజు కాయలు వచ్చే 50 రకాలను గుర్తించారు. పరిశోధనలకు వాటి నుంచి సేకరించిన తాటి కాయలు, తేగలు, నీరాతో ప్రయోగాలు చేశారు. తాటి చెట్ల నుంచి కల్లు కంటే నీరా సేకరణ ద్వారా అధికంగా లాభాలు ఉంటాయని గుర్తించిన శాస్త్రవేత్తలు మొదటి దశలో కల్లు కుండలకు సున్నం రాసి నీరా సేకరించేవారు. ఈ పద్ధతి శాస్త్రీయం కావడంతో కూల్ బాక్స్‌లో నీరా సేకరణ ద్వారా విజయం సాధించారు. తాటి బెల్లాన్ని నీరాతోనే తయారు చేస్తారు.

మార్కెటింగ్, ఉత్పత్తిపై దృష్టి

సుదీర్ఘ కాలం పరిశోధనల తర్వాత తాటితో అనేక రకాల ఆహార ఉత్పత్తులు తయారు చేశారు. ప్రస్తుతం తాటి పండ్లతో ఎక్కువ స్థాయిలో ఆహార పదార్థాలు ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాం. ఇప్పటి ఐటీడీఏ అటవీ శాఖ సహకారంతో నీరా కేఫ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. గ్రామ స్థాయిలో తాటి చెట్ల ద్వారా వచ్చే లాభాలపై రైతులను చైతన్యపరుస్తున్నాం. గిరిజన రైతుల నుంచి నీరా సేకరిస్తున్నాం. మార్కెట్‌లో తాటి బెల్లం, నీరాకు మంచి డిమాండ్ ఉంది. అలాగే తేగలతో తయారు చేసిన పిండిలో మంచి ఫైబర్, పోషకాలు ఉంటాయి.

–డాక్టర్ పీసీ వెంగయ్య, హెచ్ఆర్ఎస్ కోఆర్డినేటర్, పందిరిమామిడి

తాటి తాండ్ర

పరిశోధన.. శిక్షణ

2010 సంవత్సరం నుంచి పందిరిమామిడి హెచ్ఆర్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పీసీ వెంగయ్య తాటితో సహజమైన ఆహార ఉత్పత్తుల తయారీపై పరిశోధనలు ప్రారంభించారు. తాటి తాండ్ర, నీరా, తేగల పిండి, జెల్లీ, బుర్ర గుజ్జు ఫ్లోర్, తాటి ముంజుల క్యాండీ, చాక్లెట్లు, బిస్కెట్లు, తాటి పండు జ్యూస్ వంటివి 30 రకాల ఆహార పదార్థాలు తయారు చేశారు. 2020లో ఆశ స్వచ్ఛంద సంస్థ–హెచ్ఆర్ఎస్ సహకారంతో తేగల పిండిని లండన్‌కు సరఫరా చేశారు. రెండు రకాల ఆహార ఉత్పత్తులకు పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేశారు. 2025లో అఖిల భారత స్థాయిలో ఉత్తమ పరిశోధన స్థానంగా గుర్తించారు. తాటికి సంబంధించిన ఆహార ఉత్పత్తుల తయారీలో ఇప్పటి వరకూ 5 వేల మందికి శిక్షణ ఇచ్చారు. 1993 నుంచి తాటి పరిశోధనల్లో శాస్త్రవేత్తలు డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ రాఘవరావు, డాక్టర్ విజయపద్మ, డాక్టర్ కేటీవీ రమణ, డాక్టర్ సత్తిరాజు, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పాలుపంచుకున్నారు. ప్రస్తుతం డాక్టర్ పీసీ వెంగయ్య హెచ్ఆర్ఎస్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు.

కూల్ బాక్స్ టెక్నాలజీ ద్వారా..

నీరా సేకరణలో కూల్ బాక్స్ టెక్నాలజీని ఇక్కడి శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. తాటిచెట్టు నుంచి కల్లు గీత మాదిరిగానే, అయితే గాలి తగలకుండా కూల్ బాక్స్‌లో సేకరించే దానినే నీరా అంటారు. వంద శాతం సహజంగా తయారయ్యే ద్రవం ఇది. కొబ్బరి నీళ్ల కంటే తియ్యగా ఉంటుంది. ఇందులో పోషక విలువలు ఎక్కువ. ఐరన్ ఎక్కువగా ఉండడంతో రక్తహీనత నివారణకు బాగా ఉపయోగపడుతోంది. ఇందులో ఖనిజ లవణాలు పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి.

→ తాటి చెట్టు నుంచి కూల్ బాక్స్ ద్వారా నీరా సేకరణ

తాటి పిండి చేద్దామా..

తేగల పిండి

తాటి తేగలను ఉడికించి ముక్కలు చేసి ఆరబెట్టాలి. తరువాత హీటర్ బాయిలర్ స్టీమ్‌లో ఉంచి తేమ పూర్తిగా తొలగిస్తారు. అనంతరం పౌడర్ చేస్తారు. మైదాకు బదులుగా అన్ని రకాల ఆహార పదార్థాల తయారీలో దీనిని ఉపయోగించవచ్చు. ఫైబర్ ఎక్కువగా ఉండడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు.

బెల్లం.. ప్రియం

తాటి బెల్లం

నీరాను రెండు నుంచి మూడు గంటల వరకూ మరగబెట్టడం ద్వారా నీరాలోని నీరు తొలగిపోయి తాటి బెల్లం తయారవుతోంది. దీనిని ఇంటి వద్ద, పరిశ్రమల ద్వారా తయారు చేసేందుకు ప్రత్యేక యంత్రాలను కూడా రూపొందించారు. ఇలా తయారైన బెల్లం పొడిని కిలో రూ.వెయ్యికి అమ్ముతుండడం విశేషం.

చాక్లెట్‌ల తయారీ ఇలా..

సాధారణ చాక్లెట్‌లు ఎలా తయారు చేస్తారో అదే విధంగా తాటి బెల్లంతో చాక్లెట్లు చేస్తారు. ఈ చాక్లెట్లలో పంచదారకు బదులుగా తాటి బెల్లం వాడతారు. అలాగే కోకో పౌడర్, బటర్‌ను వినియోగిస్తారు. ఇందులో తక్కువ గ్లైసిమిన్ ఉండడంతో డయాబెటిక్ ఫ్రెండ్లీగా ఉంటుంది.



చాక్లెట్‌లు

తాటి బెల్లం సిరప్

మట్టిని జల్లెడ పడుతూ..

కాలువలోని వ్యర్థాలను తీసి వెతుకుతూ..

ఉండు ఉండు.. అక్కడున్నట్టుంది..

చిన్నారి పొట్ట నిండాలంటే ఈ పని చేయాల్సిందే..

మురుగులో మెరుపులు.. ఆకలిలో ఆశలు

ముక్కు పుటరాలు అదిరే మురుగులో స్వర్ణ రేణువుల కోసం.. నిత్యం ఆకలి ఆశలు జల్లెడ పడుతుంటాయి. ఈ విభిన్న జీవన వాస్తవాలకు అద్దం పట్టే దృశ్యం నెల్లూరులోని కాపువీధిలో నిత్యం కనిపిస్తోంది. ఇక్కడ బంగారు ఆభరణాలు తయారు చేసే దుకాణాలు వరుసగా ఉంటాయి. మెరిసే ఉంగరాలు, కంఠహారాలు సిద్ధమైన తర్వాత మిగిలిపోయే సూక్ష్మ బంగారు రేణువులు వేస్ట్‌గా కాలువల్లోకి వెళ్లిపోతాయి. అవే నగరానికి చెందిన కొన్ని కుటుంబాలకు జీవనాధారం. ఆ పేదలు పొట్ట నింపుకోవడానికి రోజూ ఆకలి పోరాటం చేస్తుంటారు. మురుగు కాలువ వెంబడి నడిచే వారు ముక్కు మూసుకునే వెళ్లేవారెందరో... అయితే అదే కాలువల్లో పేరుకుపోయిన మట్టిని చేతులతో తీసి, జల్లెడ పట్టి, అందులో బంగారపు కణాలు చిక్కుతాయేమోనని వెతుకుతుంటారు. ఈ దృశ్యాలు వారి ఆకలి పోరాటాని, జీవిత వాస్తవానికి దర్పణంగా నిలుస్తాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

చిత్తూరు తోటపాళ్యంలో కొత్తగా ఓ ఆస్పత్రి ఏర్పాటైంది. ఆస్పత్రి రిజిస్ట్రేషన్ ఉన్నా ఆస్పత్రిలో ఏర్పాటు చేసి మందుల దుకాణానికి ఎలాంటి అనుమతి లేదు. అనుమతి లేకుండానే ఏడాదిగా మందులు, మాత్రలు విక్రయిస్తున్నారు. ఈ విషయం తెలిసినా అధికారులు పట్టించుకోకపోడంపై విమర్శలకు తావిస్తోంది. అలాగే చిత్తూరు నగరం పొన్నియమ్మ గుడివీధిలోని ఓ మందుల షాపులో అబార్షన్ల కిట్లు విక్రయిస్తున్నారని ఆరు నెలల క్రితం అధికారులు చేపట్టిన తనిఖీలో తేలింది.

ఏ మాత్ర అనుమతి లేదు

కాణిపాకం: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో విచ్చలవిడిగా మెడికల్ షాపులు పుట్టుకొచ్చాయి. అనుమతులు లేకుండా ఆస్పత్రుల్లో మందులు, మాత్రలను విక్రయిస్తున్నారు. ఆర్ఎంపీలు యథేచ్ఛగా మందుల ను అమ్ముకుంటున్నారు. విక్రయాలకు ప్రభుత్వ చట్టాలు, ఔషధ నియంత్రణ నిబంధనలు కాగితాలకే పరిమితమైపోయాయి. లైసెన్సులు లేకుండా, ఫార్మసిస్ట్ అర్హతలు లేకుండానే వందలాది మెడికల్ షాపులు బహిరంగంగానే పనిచేస్తూ ప్రజారోగ్యాన్ని తాకట్టు పెడుతున్నాయి. గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అక్రమ మెడికల్ షాపులు విస్తరించాయి.

అడిగేవారు లేరని.. ఎవరూ అడ్డురారని మందుల దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఔషధ నియంత్రణ శాఖ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా విక్రయాలు.. కాలం చెల్లినవైనా.. స్టెరాయిడ్స్ అయినా అడ్డే లేకుండా మూడు పువ్వులు, ఆరు కాయల చందంగా మందుల వ్యాపారం సాగిస్తున్నారు. వెరసి ప్రజారోగ్యం గాలిలో దీపంలా మారింది.

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మందుల దుకాణాలు
- ఆస్పత్రుల్లో అనుమతులు లేకుండా మాత్రల విక్రయం
- చిత్తూరు, తిరుపతి జిల్లాలో విచ్చలవిడిగా మెడికల్‌షాపులు
- రిజిస్ట్రేషన్ లేకుండా ప్రైవేటు ఆస్పత్రుల్లో షాపులు
- ఆర్ఎంపీలు సైతం మాత్రల విక్రయాలు
- కాలం చెల్లినవి, స్టెరాయిడ్స్ అమ్మకాలు

ఆర్ఎంపీలే డాక్టర్లు

అర్హతలేని ఆర్ఎంపీలు డాక్టర్లుగా మారిపోయారు. స్టెతస్కోప్ మెడకు వేసుకుని, బోర్డులపై పెద్ద అక్షరాలతో పేర్లు రాసుకుని, మందుల షాపుల్ని కూడా నడుపుతున్నారు. ప్రిస్క్రిప్షన్ అనే మాటే లేకుండా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, నొప్పి మందులు పంచిపెడుతున్నారు. ఫలితంగా యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ వంటి ప్రమాదకర సమస్యలు పెరుగుతున్నాయి.

ఆస్పత్రులే అక్రమాల అడ్డా..



ప్రైవేటు ఆస్పత్రుల ప్రాంగణాల్లోనే నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు నడుస్తున్నాయి. చాలా వరకు ప్రైవేటు ఆస్పత్రులు ఆవరణలోనే మెడికల్ షాపులను సైతం ఏర్పాటు చేసుకున్నాయి. చిత్తూరు నగరం, జీడీనెల్లూరు, పలమనేరు, కుప్పం, నగరి, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, చంద్రగిరి, సత్యవేడు, పుత్తూరు తదితర ప్రాంతాల్లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో అనుమతి లేకుండా మెడికల్ షాపులు టేర్పాటు చేసుకున్నారు. రోగి బయటకు అడుగు పెట్టకుండానే మందుల విక్రయాలు సాగుతున్నాయి. ఒకే ఆస్పత్రిలో పరీక్షలు, ప్రిస్క్రిప్షన్, మందుల అమ్మకం మూడు ఒకే చోట జరుగుతున్నా, నియంత్రణ మాత్రం శూన్యం.

అనధికారికంగా 1200 దుకాణాలు

చిత్తూరు, తిరుపతి జిల్లాలో 2500 మెడికల్ షాపులున్నాయి.

అనధికారికంగా సుమారు 1200 వరకు మెడికల్ షాపులున్నాయి.

ప్రధానంగా ప్రైవేటు ఆస్పత్రులు 2700 వరకు ఉండగా వీటిల్లో 1500 వరకు అనుమతులు లేకుండా మందుల షాపులను నడుపుతున్నారు.

అలాగే ఆర్ఎంపీలు సుమారు 2 వేల మంది ఉండగా వీరు నిబంధనలకు విరుద్ధంగా మందులు, మాత్రలు విక్రయిస్తూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

స్టెరాయిడ్స్, అబార్షన్ కిట్లు బహిరంగ వ్యాపారం



డాక్టర్ సూచన తప్పనిసరిగా ఉండాల్సిన స్టెరాయిడ్స్‌ను ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. అబార్షన్ కిట్ల విక్రయం జోరుగా సాగుతోంది. ఇది కేవలం చట్ట ఉల్లంఘన మాత్రమే కాదు మహిళల ప్రాణాలతో ఆటలాడడమేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అ బార్షన్ల కిట్ల విక్రయం కూడా జోరుగాసాగుతోంది. ఇందుకు చిత్తూరులోని పొన్నియమ్మ గుడివీధి, సుందరయ్యవీధి అడ్డగా మారాయి. అలాగే తిరుపతి జిల్లాలో పలు ప్రాంతాల్లో అబార్షన్ కిట్లువిక్రయిస్తున్నారు.

డాక్టర్ చీటి విలువ జీరో

డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌కు విలువ లేకుండా పోయింది. ''ఏ మందైనా ఇస్తాం'' అన్న ధోరణితో మెడికల్ షాపులు వ్యవహరిస్తున్నాయి. ఇది వైద్యవృత్తికే మచ్చగా మారుతోంది. రోగులు అడగ్గానే మెడికల్ షాపుల నిర్వాహకులు ప్రాణాంతకమైన నిద్రమాత్రలు, స్టెరాయిడ్స్ ఇస్తున్నారు. అది కూడా డాక్టర్ చీటీ లేకుండానే. డాక్టర్ ఒక మాత్ర రాస్తే మెడికల్ షాపుల్లో మరొకటి ఇచ్చి, అదే కాంబినేషన్ అని చెబుతారు. కాంబినేషన్ ఒకటే అయినా.. అది తక్కువ ధర, ఎక్కువ కమీషన్ ఇచ్చే మాత్ర అయి ఉంటుంది. ఇలా చాలా మందుల దుకాణాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఔషధ నియంత్రణ అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అక్రమ వ్యాపారులకు ఇదే బలంగా మారింది. మొత్తంగా చూస్తే చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ప్రజారోగ్యం గాల్లో దీపంలా మారింది. ఔషధ నియంత్రణ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మాఫియా ముసుగులో పడి..తనిఖీలకు అంటిముట్టనట్టు తిరుగుతున్నారు.

నిబంధనలకనుగుణంగానే విక్రయాలు



నిబంధనలుకు అనుగుణంగానే మందుల విక్రయించాలి. వైద్యులు సిఫార్సు లేకుండా అబార్షన్ కిట్, అనస్థీషియా పరిధిలోకి వచ్చే మందులను విక్రయించడం చట్టరీత్యా తీవ్ర నేరం. ఇతర ఏ మందులైనా వైద్యులు సిఫార్సు తప్పనిసరి. మెడికల్ షాపుల లైసెన్సులను సకాలంలో పునరుద్ధరించుకోవాలి. లైసెన్సు లేకపోయినా, అందులో ఏవైనా లోటుపాట్లు ఉన్నా, లైసెన్సు ప్రకారం సంబంధిత ఫార్మసిస్ట్ లేకపోయినా తీవ్ర చర్యలు ఉంటాయి. నిబంధనలు అనుసరించి మెడికల్ షాపులను నిర్వహించుకోవాలి.

– హరిప్రసాద్, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్, ఔషధ నియంత్రణ శాఖ

సాక్షి సినిమా

● ఇమాన్వీ ఎస్మాయిల్

● సాత్విక వీరవల్లి

● ఐశ్వర్యా అర్జున్

● వీణా రావు

● 'ది రాజాసాబ్' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు హీరోయిన్ మాళవికా మోహనన్. ప్రభాస్ హీరోగా మారుతి డైరెక్షన్‌లో రూపొందిన ఈ చిత్రంలో భైరవి అనే పాత్రలో కనిపించారు మాళవిక. ఈ చిత్రంలో భైరవిగా ఓ యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశారు మాళవిక. టీజీ విశ్వ ప్రసాద్, కృతీప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ సంక్రాంతి సందర్భంగా జనవరి 9న విడుదలైన సంగతి తెలిసిందే. ఈ సంగతి ఇలా ఉంచితే... 'ది రాజా సాబ్' సినిమా కంటే ముందే మాళవికా మోహనన్ ఎంట్రీ తెలుగులో జరగాల్సింది. విజయ్ దేవర కొండ, మాళవికా మోహనన్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కాల్సిన ఓ సినిమా క్యాన్సిలైంది. ఆ తర్వాత ప్రభాస్ 'సలార్' సినిమాలోని హీరోయిన్ పాత్ర కోసం మాళవికా మోహనన్ పేరును ఈ చిత్రదర్శకుడు ప్రశాంత్ నీల్ పరిశీలించారు. కానీ ఈ ప్రాజెక్ట్‌లో మాళవిక పేరు ఫైనలైజ్ కాలేదు. ఈ చాన్స్ శ్రుతీహాసన్‌కు దక్కింది. ఇలా... మాళవిక టాలీవుడ్ రాక కాస్త ఆలస్యమైంది.

● మాళవికా మోహనన్

తెలుగు తెరపై కొత్తందం

ప్రతి ఏడాది తెలుగు తెరపై కొత్త అమ్మాయిలు మెరుస్తుంటారు. కొత్త కథానాయికలు ఎందరొచ్చినా అందరికీ తెలుగు తెర చోటు కల్పిస్తూనే ఉంటుంది. ఈ ఏడాది వెండితెరను మెరిపించేందుకు, తమలోని నటనా నైపుణ్యంతో తెలుగు ప్రేక్షకులను మెప్పించేందుకు టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న కొంతమంది కథానాయికల వివరాలపై ఓ లుక్ వేద్దాం.

● త్రిప్తి దిమ్రి

లక్కీ చాన్స్

ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్‌తో తొలి సినిమా అంటే ఏ హీరోయిన్‌కు అయినా లక్కీ చాన్స్ అనే చెప్పొచ్చు. ఈ లక్కీ చాన్స్ ఇమాన్వీ ఇస్మాయిల్‌కు దక్కింది. 'సీతారామం' వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ సినిమా 'ఫౌజి'. ఈ చిత్రంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా చేస్తున్నారు. దేశభక్తి, ప్రేమ, కర్తవ్యం వంటి అంశాల మేళవింపుతో 1940 నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భానుచందర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తొలి సినిమాయే ప్రభాస్ వంటి టాప్ హీరోతో నటిస్తుండటం, పైగా జయప్రద, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ వంటి సీనియర్ నటీనటులతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అంటే ఇమాన్వీకి కెరీర్ పరంగా ఇది బంపర్ ఆఫర్ అనే చెప్పుకో వచ్చు. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న 'ఫౌజి' చిత్రం ఈ దసరాకు విడుదల కానుంది. ఈ సినిమాకు సహ-నిర్మాతగా శివ చనన వ్యవహరిస్తుండగా, విశాల్ చంద్ర శేఖర్ సంగీతం అందిస్తున్నారు.

వెల్‌కమ్ జోయా

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలోని 'యానిమల్' చిత్రం 2023లో విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో గీతాంజలి పాత్రలో రష్మికా మందన్నా హీరోయిన్‌గా నటించగా, కథలో కీలక మైన జోయా పాత్రధారిగా త్రిప్తీ దిమ్రి నటించారు. జోయా పాత్రలో త్రిప్తి నటనకు ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభించింది. ఈ 'యానిమల్' సినిమా తెలుగులో కూడా విడుదల కావడంతో తెలుగు ప్రేక్షకుల దృష్టిలో కూడా పడ్డారు త్రిప్తి. అప్పట్నుంచి ఈ బ్యూటీ టాలీవుడ్ ఎంట్రీ ఫలానా హీరోతో ఉంటుందనే ప్రచారం సాగింది. కానీ ఫైనల్‌గా ప్రభాస్ హీరోగా చేస్తున్న 'స్పిరిట్' చిత్రంతో త్రిప్తీ దిమ్రి టాలీవుడ్‌కు వస్తున్నారు. ఈ యంగ్ బ్యూటీ చేస్తున్న తొలి స్ట్రయిట్ తెలుగు ఫిల్మ్ 'స్పిరిట్' కావడం విశేషం. అంతేకాదు... 'యానిమల్' సినిమాతో త్రిప్తీకి పాపులారిటీ తెచ్చిపెట్టిన సందీప్ రెడ్డివంగాయే 'స్పిరిట్' చిత్రానికీ దర్శకత్వం వహిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. భూషణ్ కుమార్, క్రిషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ వంటి భారతీయ భాషలతో పాటు జపాన్ వంటి విదేశీ భాషల్లోనూ 'స్పిరిట్' సినిమా రిలీజ్ కానుంది. ఈ సినిమాలో ప్రభాస్ తొలిసారి పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. డాక్టర్ పాత్రలో నటిస్తున్నారట త్రిప్తీ దిమ్రి. ప్రభాస్, త్రిప్తి ఈ చిత్రంలో భార్యాభర్తలుగా నటిస్తున్నారని సమాచారం. ప్రభాస్ క్యారెక్టరైజేషన్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయని తెలిసింది. ప్రకాశ్‌రాజ్, కాంచన, వివేక్ ఓబెరాయ్ ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

సీతా పయనం

యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్యా అర్జున్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలోకి వస్తున్నారు. అర్జున్ స్వీయ దర్శకత్వంలో నిర్మించి, నటించిన బహుభాషా చిత్రం 'సీతా పయనం' ఈ నెల 14న విడుదల కానుంది. ఈ చిత్రంలోనే ఐశ్వర్యా అర్జున్ హీరోయిన్‌గా నటించారు. ఐశ్వర్యకు తొలి తెలుగు స్ట్రయిట్ ఫిల్మ్ ఇదే. ఇలా తన తండ్రి డైరెక్షన్ వహించి, నటించిన సినిమాతో ఐశ్వర్య తెలుగులోకి వస్తుండటం విశేషం. ఇక ఈ సినిమాలో కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర అన్న కొడుకు నిరంజన్ హీరోగా నటించారు. ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాశ్‌రాజ్, కోవై సరళ ఇతర ప్రధాన పాత్రల్లో నటించగా, ధ్రువ సర్జా గెస్ట్ రోల్ చేశారు.

ఆకాశంలో ఒక తార

'ఆకాశంలో ఒక తార' సినిమాతో సినీ తారగా తెలుగుకి వస్తున్నారు సాత్విక వీరవల్లి. ఈ సినిమాలో ఓ చాలెంజింగ్ రోల్ చేస్తున్నారు సాత్విక. ఓ మారుమూల పల్లె నుంచి వచ్చి, తన కలలను సాకారం చేసుకోవాలని తాపత్రయపడే అమ్మాయి పాత్రలో సాత్విక నటిస్తున్నారని తెలిసింది. 'ఆకాశంలో ఒక తార' సినిమాలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తుండగా, సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా చేస్తున్నారు. మరో హీరోయిన్ శ్రుతీహాసన్ ఈ సినిమాలోని ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సమర్పణలో పవన్ సాధినేని దర్శకత్వంలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ఆల్రెడీ 80 శాతం పూర్తయింది. ఈ వేసవిలోనే ఈ సినిమాను రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ఈ పీరియాడికల్ ఎమోషనల్ అండ్ ఫీల్ గుడ్ మూవీకి జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

● రషా తడానీ

శ్రీను-మంగల లవ్‌స్టోరీ

బాలీవుడ్‌లో వన్నాఫ్ ది టాప్ హీరోయిన్స్ అయిన రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ టాలీవుడ్ ఎంట్రీ ఖరారైంది. 'ఆర్‌ఎక్స్ 100, మంగళవారం' వంటి సినిమాలను తెరకెక్కించిన అజయ్ భూపతి డైరెక్షన్‌లో రానున్న ఇంటెన్స్ లవ్‌స్టోరీ సినిమా 'శ్రీనివాస మంగాపురం'. సూపర్ స్టార్ కృష్ణ, మహేశ్‌బాబుల నటవారసత్వాన్ని కొనసాగిస్తూ, జయకృష్ణ ఘట్టమనేని ఈ చిత్రంతో హీరోగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమాలోనే రషా తడానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ పీరియాడికల్ లవ్‌స్టోరీ చిత్రంలో శ్రీను పాత్రలో జయకృష్ణ ఘట్టమనేని నటిస్తుండగా, మంగ పాత్రలో రషా తడానీ నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా నుంచి మంగ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా రెండో షూటింగ్ షెడ్యూల్ జరుగుతోంది. సి. అశ్వినీదత్ సమర్పణలో చందమామ కథలు పతాకంపై పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ ఏడాదే రిలీజ్ కానుందని తెలిసింది. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్ స్వరకర్త.

● సారా అర్జున్

● పదేళ్ల క్రితం

రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్‌లో నటించిన 'దాగుడు మూత దండాకోర్' సినిమాలో చైల్డ్ ఆర్టిస్టుగా నటించారు సారా అర్జున్. అయితే మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'పొన్నియిన్ సెల్వన్' సినిమాలో నందిని (నందిని రోల్‌ను ఐశ్వర్యా రాయ్ చేయగా, ఈ రోల్ యంగ్‌గా ఉన్నప్పటి సీన్స్‌లో సారా అర్జున్ నటించారు) పాత్రలో నటించి, యంగ్ యాక్టర్‌గా పాపులర్ అయ్యారు సారా. కాగా ఈ ఫిబ్రవరి 6న థియేటర్స్‌లో విడుదలైన 'యుఫోరియా' సినిమాతో ఓ లీడ్ యాక్టర్‌గా తెలుగు చిత్రపరిశ్రమకు సారా అర్జున్ పరిచయం అయ్యారు. గుణశేఖర్ దర్శకత్వంలో నీలిమ గుణ నిర్మించిన ఈ చిత్రంలోని సారా నటన తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తోంది. అలాగే సారా అర్జున్ ఓ లీడ్ రోల్‌లో నటించిన ద్విభాషా (తెలుగు, తమిళం) చిత్రం 'మ్యాజిక్' విడుదల కావాల్సి ఉంది. ఈ సినిమాకు 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఇంకా రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన 'ధురంధర్' సినిమా గత ఏడాది డిసెంబరులో విడుదలై, ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే. ఈ చిత్రంలోని హీరోయిన్ పాత్ర యాలినా జమాలిగా సారా నటించారు. హీరోయిన్‌గా హిందీలో సారా అర్జున్‌కు ఇది తొలి చిత్రం కావడం విశేషం.

● ఏక్తా రాథోడ్

లెగసీ

'లెగసీ' అనే పొలిటికల్ మూవీతో టాలీవుడ్‌కి వస్తున్నారు కన్నడ హీరోయిన్ ఏక్తా రాథోడ్. విశ్వక్ సేన్ హీరోగా సాయికిరణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న పొలిటికల్ థ్రిల్లర్ మూవీ 'లెగసీ'. 'పాలిటిక్స్ ఈజ్ పర్సనల్' అనేది ఉపశీర్షిక. ఈ న్యూ ఇయర్ సందర్భంగా ఈ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఈ చిత్రంతోనే ఏక్తా రాథోడ్ టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు. గతంలో 'సిలికాన్ సిటీ, మాస్టర్ పీస్' వంటి చిత్రాల్లో నటించారు ఏక్తా రాథోడ్. విశ్వక్ సేన్ రాజకీయ నాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ఆల్రెడీ మొదలైంది. యశ్వంత్ దగ్గుమాటి, సాయికిరణ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

తెలుగు అమ్మాయి

హరికృష్ణ మనవడు, జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. 'సీతయ్య, దేవదాసు, లాహిరి లాహిరి లాహిరిలో, యువరాజు' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన వైవీఎస్ చౌదరి కొంత గ్యాప్ తర్వాత ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాతో తెలుగు అమ్మాయి వీణా రావు హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు. వీణ మంచి కూచిపూడి డ్యాన్సర్ కూడా. నటనలో దాదాపు ఏడాదిన్నర కాలం శిక్షణ తీసుకున్న తర్వాత హీరోయిన్‌గా ఈ సినిమాలో యాక్ట్ చేస్తున్నట్లుగా వీణ చెప్పారు. అయితే ఈ సినిమా చిత్రీకరణ, రిలీజ్ వంటి అంశాలపై అప్‌డేట్ రావాల్సి ఉంది.

ఇలా ఈ ఏడాది తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయం కానున్న హీరోయిన్లు మరికొంతమంది ఉన్నారు.

– ముసిమి శివాంజనేయులు

డేట్ ఫిక్స్

ఈ వేసవిలో 'భూత్ బంగ్లా' తలుపులు తెరుచుకుంటాయని అంటున్నారు అక్షయ్ కుమార్. హీరో అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న హారర్ కామెడీ సినిమా 'భూత్ బంగ్లా'. ఈ చిత్రంలో టబు, వామికా గబ్బి, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అక్షయ్ కుమార్, శోభా కపూర్, ఏక్తా కపూర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాను తొలుత ఏప్రిల్ 2న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ ఆ తర్వాత మే 15న రిలీజ్ చేయనున్నట్లుగా ప్రకటించారు. రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్ 2' సినిమా మార్చి 19న రిలీజ్‌కు సిద్ధమైన కారణంగానే, ఏప్రిల్ 2 నుంచి మే 15కు అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా' సినిమా రిలీజ్ వాయిదా పడిందనే టాక్ బాలీవుడ్‌లో వినిపించింది. అయితే తాజాగా 'భూత్ బంగ్లా' సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేయనున్నట్లుగా శనివారం మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. మరి... మరోసారి కూడా 'భూత్ బంగ్లా' విడుదల తేదీ మారుతుందా? లేక ఏప్రిల్ 10నే ఈ సినిమా థియేటర్స్‌లోకి వస్తుందా? అనేది చూడాలి. ఇక పద్నాలుగు సంవత్సరాల తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ 'భూత్ బంగ్లా' సినిమాపై బాలీవుడ్‌లో అంచనాలు ఏర్పడ్డాయి.

● అక్షయ్ కుమార్

యానిమేషన్ వెర్షన్‌లో ఆర్‌ఆర్‌ఆర్



● ఆర్‌ఆర్‌ఆర్ పోస్టర్

రామ్‌చరణ్, ఎన్టీఆర్ హీరోలుగా రూపొందిన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఆర్‌ఆర్‌ఆర్'. రాజమౌళి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఆలియా భట్, అజయ్ దేవగణ్, ఒలీవియా మోరిస్ ఇతర పాత్రలు పోషించారు. డీవీవీ దానయ్య నిర్మించిన ఈ సినిమా 2022 మార్చి 24న విడుదలై, ప్రపంచవ్యాప్తంగా తన సత్తా చాటింది. ఈ సినిమాని యానిమేషన్ వెర్షన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు రాజమౌళి. ఇటీవల హాలీవుడ్ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడిన రాజమౌళి.. ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వం వహించిన 'బాహుబలి' తరహాలోనే 'ఆర్‌ఆర్‌ఆర్'ని యానిమేషన్ వెర్షన్‌లో రిలీజ్ చేయనున్నట్లు తెలిపారాయన. ఈ ప్రాజెక్ట్ గురించి ప్రస్తుతం జపనీస్ స్టూడియోలతో చర్చలు జరుపుతున్నారట. అన్నీ కుదిరితే 'ఆర్‌ఆర్‌ఆర్' యానిమేటెడ్ మూవీ త్వరలోనే ట్రాక్ ఎక్కే అవకాశం ఉంది. ఈ సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి.



'మిరాయ్' నటుడు సునీల్ థాపా మృతి

నేపాలీ ప్రముఖ నటుడు సునీల్ థాపా (68) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. శనివారం ఉదయం ఆయన హార్ట్ ఎటాక్‌కి గురి కావడంతో కుటుంబ సభ్యులు ఖాట్మండ్‌లోని థాపాతలిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 7.44 గంటల సమయంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నేపాల్‌లోని డాంగ్‌లో జన్మించిన సునీల్ థాపాకి మొదటి నుంచి కళపై మక్కువ. సుమారు 40 సంవత్సరాలకు పైగా చిత్ర పరిశ్రమలో కొనసాగారు ఆయన. నేపాలీ, బాలీవుడ్, భోజ్‌పురితో పాటు పలు భాషల్లో 300లకు పైగా సినిమాల్లో నటించి, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. తేజ సజ్జా హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన 'మిరాయ్' చిత్రంలోనూ సునీల్ థాపా నటించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించిన ఈ మూవీ 2025 సెప్టెంబరు 12న విడుదలైంది. సునీల్ థాపా మరణం పట్ల నేపాల్ తాత్కాలిక ప్రధాన మంత్రి సుశీల కార్కీతో పాటు పలువురు సినీ ప్రముఖులు, 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' సంస్థ సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించింది.

బిజినెస్ రీల్

టెల్కోల ఏజీఆర్ బాకీలు @ రూ. 1.77 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2024–25) నాటికి టెలికం కంపెనీలు సవరించిన స్థూల రాబడిపరంగా (ఏజీఆర్) ప్రభుత్వానికి కట్టాల్సిన బాకీలు రూ. 1.77 లక్షల కోట్లకు చేరాయి. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపయిన వొడాఫోన్ ఐడియా రూ. 89,952 కోట్లు, భారతి గ్రూప్ రూ. 51,091 కోట్లు, టాటా గ్రూప్ రూ. 20,426 కోట్లు, ఎంటీఎన్ఎల్ రూ. 14,462 కోట్లు, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ రూ. 1,984 కోట్లు కట్టాల్సి ఉంది. పార్లమెంటుకు సమర్పించిన అధికారిక డేటాలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. వొడాఫోన్ ఐడియా కేసులో 2006–2018 ఆర్థిక సంవత్సరాల మధ్యకాలంలో కట్టాల్సిన బాకీలను రూ. 87,695 కోట్ల స్థాయికి పరిమితం చేసి, చెల్లించేందుకు మరింత గడువును ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఏఐతో టెక్ సర్వీసుల్లో సరికొత్త మార్పులు

నాస్కామ్ అంచనా

న్యూఢిల్లీ: అధునాతన కృత్రిమ మేధ (ఏఐ) రాకతో దేశీ టెక్నాలజీ సర్వీసుల రంగంలో విపత్కర పరిణామాలు ఉంటాయన్న ఆందోళనలను ఐటీ సంస్థల సమాఖ్య నాస్కామ్ తోసిపుచ్చింది. ఇది పరిశ్రమను సరికొత్తగా తీర్చిదిద్దుతుందని పేర్కొంది. దేశీ ఐటీ కంపెనీలు సంక్లిష్టమైన టెక్నాలజీలపై అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేస్తుంటాయని వివరించింది. ఏఐ నుంచి సిసలైన ప్రయోజనాలు పొందాలంటే మనుషులతో కూడా సమన్వయం చేసుకోవడం కీలకంగా ఉంటుందని తెలిపింది. వారికి పరిశ్రమపైన, నిర్దిష్ట వ్యాపారాలపైన లోతైన అవగాహన అవసరమని నాస్కామ్ పేర్కొంది. ఏఐని ప్రయోగాత్మకంగా పరీక్షించడం నుంచి భారీ స్థాయిలో వినియోగంలోకి తేవడం వైపు మళ్లించడంలో టెక్నాలజీ సేవల సంస్థలు తోడ్పడతాయని వివరించింది.

రీట్, ఇన్విట్‌ల్లో లిక్విడ్ ఫండ్స్ పెట్టుబడులు

సెబీ తాజా సవరణ ప్రతిపాదనలు

న్యూఢిల్లీ: రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఇనివ్‌ట్)ల నియంత్రణల్లో కీలక మార్పులను సెబీ ప్రతిపాదించింది. వీటిల్లో లిక్విడ్ ఫండ్స్ పెట్టుబడులకు అనుమతించడం ఇందులో కీలకమైనది. ఇతర పెట్టుబడుల' కింద 20 శాతం పరిమితికి లోబడి లిక్విడ్ ఫండ్స్ రీట్‌లు, ఇన్విట్‌లలో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఇన్విట్‌లు స్పెషల్ పర్పస్ వెహికల్స్ (ఎస్‌పీవీలు)ను వాటి రాయితీ కాలం ముగిసిన తర్వాత కూడా కొనసాగించేందుకు అనుమతించనుంది. ప్రైవేటు ఇన్విట్‌లు తమ ఆస్తుల్లో 10 శాతం వరకు గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు సైతం ప్రతిపాదించింది. అలాగే ఇన్విట్‌ల ఆస్తుల విలువలో నికర రుణ భారం 49 శాతం మించినప్పుడు, తాజా రుణాల వినియోగ పరిధినీ విస్తృతం చేయాలన్నది మరో ప్రతిపాదన. ఆస్తుల కొనుగోలు, అభివృద్ధి కోసమే కాకుండా... మూలధన విస్తరణ, ఆస్తుల నిర్వహణ కోసం సైతం ఇన్విట్‌లు తాజా రుణ సమీకరణకు అనుమతించనుంది. ఇందుకు సంబంధించి చర్చా పత్రాన్ని సెబీ విడుదల చేసింది. దీనిపై ఈ నెల 26 వరకు అభిప్రాయాలు తెలియజేయాలని సెబీ కోరింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

8-2-2026

విశాఖ	490–00
చిత్తూరు	563–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	485–00
విజయవాడ	515–00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	495–00
వరంగల్	497–00
రిటైల్ ధర	5.55

లిస్టింగ్‌కు 8 కంపెనీలు రెడీ

సెబీ తాజాగా గ్రీన్ సిగ్నల్
- జాబితాలో ఇన్‌క్రెడ్ హోల్డింగ్స్
- మన్ ఫ్లీట్ పార్ట్‌నర్స్ వెనకడుగు

ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, భౌగోళిక అనిశ్చితులు కొనసాగుతున్న నేపథ్యంలోనూ దేశీయంగా ప్రైమరీ మార్కెట్లు దూకుడు చూపుతున్నాయి. ఓవైపు సెకండరీ మార్కెట్లు ఆటుపోట్ల మధ్యనే కదులుతున్నప్పటికీ పలు కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యేందుకు క్యూ కడుతున్నాయి. తాజాగా 8 కంపెనీల ప్రాస్పెక్టస్‌లకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వివరాలు చూద్దాం..

ఐపీవో స్ట్రీట్

న్యూఢిల్లీ: ఐపీవో చేపట్టేందుకు వీలుగా గతేడాది(2025) సెప్టెంబర్–నవంబర్ మధ్య కాలంలో సెబీకి 9 కంపెనీలు ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేశాయి. వీటిలో మన్ ఫ్లీట్ పార్ట్‌నర్స్ ప్రాస్పెక్టస్‌ను వెనక్కి తీసుకోగా.. మిగిలిన 8 కంపెనీలకు సెబీ ఆమోద ముద్ర వేసింది. జాబితాలో ఇన్‌క్రెడ్ హోల్డింగ్స్‌సహా.. ఆర్వీ ఇంజినీరింగ్, ఎలివేట్ క్యాంపసస్, శంకేష్ జ్యువెలర్స్, ఆర్మీ ఇన్ఫోటెక్, ఆర్డీ ఇండస్ట్రీస్, సెడెమాక్ మెకట్రానిక్స్, లేజర్ పవర్ అండ్ ఇన్‌ఫ్రా చేరాయి. ప్రాస్పెక్టస్‌ల ప్రకారం ఇవన్నీ కలసి ఉమ్మడిగా రూ. 10,000 కోట్లవరకూ సమీకరించే ప్రణాళికల్లో ఉన్నాయి. ఇప్పటికే కొత్త ఏడాది(2026)లో భారత్ కోకింగ్ కోల్, షాడో ఫ్యాక్స్ టెక్నాలజీస్, అమాగి మీడియా ల్యాబ్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టకాగా.. మొత్తం రూ. 4,766 కోట్లు సమీకరించిన విషయం విదితమే.

ఎన్‌బీఎఫ్‌సీ నుంచి..

ఎన్‌బీఎఫ్‌సీ ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనుబంధ సంస్థ ఇన్‌క్రెడ్ హోల్డింగ్స్ గోప్యతా మార్గంలో సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు చేసి అనుమతి పొందింది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం ఇష్యూ ద్వారా రూ. 3,000–4,000 కోట్ల మధ్య సమీకరించే ప్రణాళికల్లో ఉంది.

ఎడ్యుకేషన్ ద్వారా

విద్యార్థుల వసతి(స్టూడెంట్ ఎకామడేషన్), కే–12 ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ ఎలివేట్ క్యాంపసస్ ఐపీవో ద్వారా రూ. 2,550 కోట్లు సమకూర్చుకోవాలని భావిస్తోంది. దీనిలో భాగంగా కొత్తగా ఈక్విటీ జారీతోపాటు.. ప్రస్తుత వాటాదారులు షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. కే–12 సంస్థల కొనుగోలు, క్యాంపస్‌ల ఏర్పాటు, రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు నిధులు వెచ్చించనుంది.

కేబుళ్ల తయారీ

కేబుళ్లు, కండక్టర్ల తయారీ కంపెనీ లేజర్ పవర్ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఐపీవో ద్వారా రూ. 1,200 కోట్లు అందుకోవాలని చూస్తోంది. ఇందుకు అనుగుణంగా రూ. 800 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 400 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు ఆఫర్ చేయనున్నారు. నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.

ఆటో విడిభాగాలు

పవర్‌ట్రెయిన్ నియంత్రిత వ్యవస్థలు, ఆటో విడిభాగాల తయారీ కంపెనీ సెడెమాక్ మెకట్రానిక్స్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 800–1,000 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు 80,43,300 షేర్లను విక్రయానికి ఉంచనున్నారు.

లెడ్ అలాయ్స్

లెడ్ స్మెల్టర్ కంపెనీ ఆర్డీ ఇండస్ట్రీస్ ఐపీవోలో భాగంగా రూ. 320 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో 3.76 కోట్ల షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. ఈక్విటీ జారీ నిధులను వర్కింగ్ క్యాపిటల్, కార్పొరేట్ అవసరాలు, రుణ చెల్లింపులకు వెచ్చించనుంది. కంపెనీ ప్రధానంగా అత్యున్నత నాణ్యతగల లెడ్ అలాయ్స్‌ను తయారు చేస్తోంది.

ఐటీ ఇన్‌ఫ్రా..

ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్లు అందించే ఆర్మీ ఇన్ఫోటెక్ ఐపీవో ద్వారా రూ. 250 కోట్లు సమీకరించాలని ఆశిస్తోంది. ఇందుకు అనుగుణంగా రూ. 250 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొత్తగా జారీ చేయనుంది. ఐపీవో నిధులను రుణ చెల్లింపులు, వర్కింగ్ క్యాపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.

ఇన్‌ఫ్రా కన్సల్టెన్సీ

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్టెన్సీ సర్వీసుల కంపెనీ ఆర్వీ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ. 203 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. మరో 67.5 లక్షల ఈక్విటీ షేర్లను ప్రమోటర్ విక్రయానికి ఉంచనున్నారు.

బంగారు ఆభరణాలు

బంగారు ఆభరణాల తయారీ కంపెనీ శంకేష్ జ్యువెలర్స్ ఐపీవోలో భాగంగా రూ. 3 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. మరో కోటి షేర్లను ప్రస్తుత వాటా దారులు విక్రయానికి ఉంచనున్నారు. ఈక్విటీ జారీ నిధులలో రూ. 158 కోట్లు రుణ చెల్లింపులకు, రూ. 38 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు వెచ్చించనుంది.

హార్లే డేవిడ్సన్ బైకులపై పన్ను సున్నా శాతమే

భారీగా తగ్గనున్న ధరలు

న్యూఢిల్లీ: భారత్–అమెరికాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారుతో యూఎస్‌కు చెందిన ప్రీమియం బైకుల తయారీ సంస్థ హార్లే డేవిడ్సన్‌కు భారీ ప్రయోజనం చేకూరనుంది. ట్రేడ్ డీల్‌లో భాగంగా 800–1600 సీసీతో పాటు అంతకు మించి ఇంజిన్ సామర్థ్యం కలిగిన అమెరికా మోటార్‌సైకిళ్లపై దిగుమతి సుంకం సున్నా(జీరో టాక్స్) శాతానికి తగ్గాయి. దీంతో తమ కంపెనీకి భారీ ఊరట లభించిందని హార్లే డేవిడ్సన్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ''ఒప్పందం అమలు రోజు నుంచి మోటార్ సైకిళ్లపై ఎలాంటి సుంకాలు ఉండవు. ప్రీమియం బైక్‌ల విభాగంలో భారత్ చిన్న మార్కెట్ అయినప్పటికీ, ఈ నిర్ణయం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచుతుంది'' అన్నారు. హార్లే డేవిడ్సన్‌కు గతేడాదిలోనూ ప్రభుత్వం ఊరట కల్పించింది. 1,600 సీసీ వరకు ఇంజిన్ సామర్థ్యం ఉన్న మోటార్‌సైకిళ్లపై దిగుమతి సుంకాన్ని 50 %నుంచి 40 శాతానికి, 1,600 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న కస్టమ్స్ డ్యూటీ 50% నుంచి 30 శాతానికి సవరించింది. భారత్–అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైనట్లు ఇరుదేశాలు ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఈ డీల్ 2026 మార్చిలో చట్టబద్ధం కానుంది. తాజాగా ట్రేడ్ డీల్ భాగంగా అమెరికా నుంచి దిగుమతయ్యే 3000 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన పెట్రోల్ కార్లు, 2500 సీసీ ఇంజిన్ కలిగిన డిజిల్ కార్లపై సుంకాలను భారత్ తగ్గించింది.

ఎంఎస్ఎంఈలకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు

న్యూఢిల్లీ: భారత్–అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈలు)కు అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తి, సరఫరా, మార్కెటింగ్ వ్యవస్థల్లో అవకాశాలు లభిస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తెలిపారు. వ్యాపారాలు, కస్టమర్లపై వ్యయాల భారం గణనీయంగా తగ్గుతుందన్నారు. ట్రేడ్ డీల్‌తో పశుపోషణ, మసాల, ప్రధాన ఆహార ఉత్పత్తులకు పూర్తి రక్షణ కల్పించడంతో భారతీయ రైతుల ఆదాయాలు పెరుగుతాయన్నారు. ఇరు దేశాల మధ్య పరస్పర సాంకేతిక సహకారం ద్వారా కృత్రిమ మేధ (ఏఐ), డేటా, డిజిటల్ సేవల కేంద్రంగా భారత్ స్థానం మరింత సుస్థిరం అవుతుందని సీతారామన్ అభిప్రాయపడ్డారు.

ఎస్‌బీఐ లాభాలకు 'డివిడెండ్' దన్ను

- రికార్డు స్థాయిలో రూ.21,317 కోట్ల నికర లాభం
- వార్షిక ప్రాతిపదికన 13.06% వృద్ధి నమోదు

ముంబై: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) డిసెంబర్ త్రైమాసికంలో రికార్డు లాభాలు నమోదు చేసింది. తన అసెట్ మేనేజ్‌మెంట్ అనుబంధ సంస్థ ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ రూ.2,200 కోట్ల ప్రత్యేక డివిడెండ్ కలుపుకొని... కన్సాలిడేషన్ ప్రాతిపదికన రూ.21,317 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది క్యూ3లో నమోదైన రూ.18,853 కోట్ల నికర లాభంతో పోలిస్తే 13.06 శాతం వృద్ధి నమోదైంది. బ్యాంకు చరిత్రలోనే ఒక క్వార్టర్‌లో ఇదే అత్యధిక నికర లాభం కావడం విశేషం. మొత్తం వయ్యాలు రూ.1.04 లక్షల కోట్ల నుంచి రూ.1.08 లక్షల కోట్లకు చేరాయి. ఇదే క్యూ3లో నికర వడ్డీ ఆదాయం 9.04% పెరిగి రూ.41,446 కోట్ల నుంచి రూ.45,190 కోట్లకు చేరింది. దేశీయ నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) స్వల్పంగా 0.03% తగ్గి 3.12 శాతంగా నమోదైంది. డివిడెండ్‌ను కలుపుకొని వడ్డీయేతర ఆదాయం 15.65% పెరిగి రూ. 8,404 కోట్లకు చేరింది.

→ ఆస్తుల నాణ్యతలో బ్యాంకు మెరుగైన పనితీరు కనబరిచింది. డిసెంబర్ 31 నాటికి స్థూల ఎన్‌పీఏ(మొండి బకాయిలు)లు 2.2% నుంచి 1.57 శాతానికి పరిమితమయ్యాయి. కాగా, సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ స్థూల ఎన్‌పీఏలు 1.74% గా ఉన్నాయి. స్లిప్పేజీలు రూ.3,823 కోట్ల నుంచి రూ.4,458 కోట్లకు పెరిగినప్పటికీ.., మొత్తం ఎన్‌పీఏలు నియంత్రణలోనే ఉన్నాయని బ్యాంకు చెప్పుకొచ్చింది.

→ మొండి బకాయిలకు కేటాయింపులు (ప్రొవిజన్లు) రూ.911 నుంచి రూ.4,507 కోట్లకు పెరిగాయి. భవిష్యత్తు అనిశ్చితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఈ కేటాయింపులు చేసినట్లు బ్యాంకు తెలిపింది.

→ డిసెంబర్ త్రైమాసికంలో రుణాలు 15.14 శాతం పెరిగాయి. ఇందులో కార్పొరేట్ రుణాలు 13.3% వృద్ధి సాధించగా, రిటైల్ రుణ విభాగం కూడా నిలకడగా కొనసాగింది. డిపాజిట్లు 9.02% పెరిగాయి. క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తి 72 శాతంగా అనువైన స్థితిలో ఉంది.

ఆర్థిక ఫలితాల ప్రకటన సందర్భంగా ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి మాట్లాడుతూ.... ''రుణవృద్ధి గణనీయంగా పెరగడం, ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ రూ.2,200 కోట్ల ప్రత్యేక డివిడెండ్ అంశాలు బ్యాంకు నికర లాభాల వృద్ధికి దోహదపడ్డాయి. కార్పొరేట్ రుణాలు తిరిగి పుంజుకోవడం, రిటైల్ రుణ విభాగం నిలకడైన ప్రదర్శనతో ప్రస్తుత ఆర్థిక సంవత్సర రుణాల వృద్ధి లక్ష్యాన్ని 13–15 శాతానికి పెంచుతున్నాము. భారత్–అమెరికా ట్రేడ్ డీల్ ఖరారుతో బ్యాంకులు రుణ వృద్ధి మరింత పుంజుకోవచ్చు. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్(రీట్స్)కు రుణాలిచ్చేందుకు బ్యాంకులను అనుమతించాలనే ఆర్‌బీఐ ప్రతిపాదనను, మోసాలకు గురైన ఖాతాదారులకు రూ. 25,000 వరకు పరిహారం చెల్లింపు నిర్ణయాలను స్వాగతిస్తున్నాము. ఎస్‌బీఐ ''డిజిటల్–ఫస్ట్'' బ్యాంకుగా మారే దిశగా ముందుకెళ్తోంది'' అన్నారు.

క్యూ3 ఫలితాలు

కల్యాణ్ జ్యుయలర్స్ లాభం 90% అప్

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జ్యుయలరీ రిటైలింగ్ సంస్థ కల్యాణ్ జ్యుయలర్స్ ఇండియా రూ. 416 కోట్ల లాభం ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో నమోదైన రూ. 219 కట్లోతో పోలిస్తే ఇది 90 శాతం అధికం. సమీక్షాకాలంలో కం ఆదాయం 42 శాతం వృద్ధి చెందింది. రూ. 7,278 కోట్ల నుంచి రూ. 10,343 కోట్లకు చేరింది. అంతర్జాతీయ కార్యకలాపాల నుంచి ఆదాయం 38 శాతం వృద్ధితో రూ. 842 కోట్ల నుంచి రూ. 1,164 కోట్లకు పెరిగింది. లాభం రూ. 8 కోట్ల నుంచి రూ. 12 కోట్లకు చేరింది. బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నప్పటికీ ఈ త్రైమాసికం ఆశావహంగానే ప్రారంభమైనట్లు కల్యాణ్ జ్యుయలర్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కల్యాణరామన్ తెలిపారు.

ఎంఆర్‌ఎఫ్ లాభం రూ. 692 కోట్లు..

రూ. 3 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో టైర్ల తయారీ దిగ్గజం ఎంఆర్‌ఎఫ్ నికర లాభం గణనీయంగా పెరిగింది. రూ. 692 కోట్లుగా నమోదైంది. గత క్యూ3లో ఇది రూ. 315 కోట్లు. భారీ అమ్మకాల దన్నుతో ఆదాయం రూ. 7,001 కోట్ల నుంచి రూ. 8,050 కోట్లకు చేరింది. మూడో త్రైమాసికంలో ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ (ఓఈ) సంస్థలకు అమ్మకాలతో పాటు రిప్లేస్‌మెంట్ విక్రయాలు కూడా గణనీయంగా పెరిగినట్లు కంపెనీ తెలిపింది. ఇందుకు జీఎస్టీ తగ్గింపు దోహదపడినట్లు వివరించింది. అటు మెరుగైన వర్షపాతంతో గ్రామీణ ఎకానమీ కూడా పుంజుకుందని పేర్కొంది. జీఎస్టీ తగ్గింపునకు సంబంధించిన సానుకూల ప్రభావాలు నాలుగో త్రైమాసికంలో కూడా కొనసాగుతాయని ఆశిస్తున్నట్లు ఎంఆర్‌ఎఫ్ పేర్కొంది. క్యూ4లో అమ్మకాలు ఎక్కువగా ఉంటాయనే అంచనాలతో ఓఈఎంలు ఉత్పత్తిని పెంచడం వల్ల కూడా తమ ఉత్పత్తులకు డిమాండ్ పెరగొచ్చని తెలిపింది.

సన్ టీవీ లాభం 11 శాతం డౌన్

న్యూఢిల్లీ: సన్ టీవీ నెట్‌వర్క్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ. 355 కోట్ల లాభం ప్రకటించింది. ఇది క్రితం క్యూ3లో నమోదైన రూ. 364 కోట్లతో పోలిస్తే సుమారు 11 శాతం తక్కువ. మరోవైపు, ఇతరత్రా ఆదాయాలు కూడా కలిపి మొత్తం ఆదాయం 3 శాతం వృద్ధి చెంది రూ. 999 కోట్లకు చేరింది. క్రికెట్ ఫ్రాంచైజీల నుంచి వచ్చిన ఆదాయం కూడా ఇందులో ఉన్నట్లు సంస్థ వివరించింది. సన్ టీవీ నెట్‌వర్క్‌కి తమిళం, తెలుగు సహా ఏడు భాషల్లో శాటిలైట్ టీవీ చానళ్లు, ఎఫ్ఎం రేడియో స్టేషన్లు మొదలైనవి ఉన్నాయి.

లాభాల్లోకి జేఎస్‌డబ్ల్యూ సిమెంట్

క్యూ3లో రూ. 131 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ కంపెనీ జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నష్టాలను వీడి రూ. 131 కోట్ల నికర లాభం ప్రకటించింది. అమ్మకాల పరిమాణం పుంజుకోవడం, నిర్వహణ లాభం(ఇబిటా) ఇందుకు సహకరించాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 80 కోట్ల నికర నష్టం నమోదైంది. తాజా సమీక్షా కాలంలో కొత్త కార్మిక చట్టాల అమలుకు రూ. 34 కోట్లు కేటాయించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 1,433 కోట్ల నుంచి రూ. 1,621 కోట్లకు బలపడింది. ఇది 13 శాతం వృద్ధికాగా.. ఇబిటా 32 శాతం ఎగసి రూ. 285 కోట్లను అధిగమించింది. సిమెంట్ అమ్మకాలు 4 శాతం పుంజుకుని 3.56 మిలియన్ టన్నులను తాకాయి. అయితే మొత్తం వ్యయాలు 2 శాతం పెరిగి రూ. 1,504 కోట్లకు చేరాయి. ఈ కాలంలో రూ. 491 కోట్ల పెట్టుబడి వ్యయాలు వెచ్చించింది.

పెరిగిన స్పెన్సర్స్ రిటైల్ నష్టాలు

క్యూ3లో రూ. 58 కోట్లు

న్యూఢిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన స్పెన్సర్స్ రిటైల్ నష్టం మరింతగా పెరిగి రూ. 58 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో నష్టం రూ. 47 కోట్లు. తాజా క్యూ3లో ఆదాయం రూ. 517 కోట్ల నుంచి 3 శాతం క్షీణతతో రూ. 503 కోట్లకు తగ్గింది. పండుగల సీజన్ రెండో త్రైమాసికం, మూడో త్రైమాసికం మధ్య రావడంతో ఆదాయ గణాంకాలు మారినట్లు కంపెనీ తెలిపింది. క్యూ3లో స్పెన్సర్స్ రిటల్ వ్యయాలు స్వల్పంగా తగ్గి రూ. 563 కోట్లకు పరిమితమయ్యాయి. సీఈవో, ఎండీగా అనుజ్ సింగ్ పునర్నియామకానికి బోర్డు ఆమోదముద్ర వేసినట్లు సంస్థ పేర్కొంది. మార్చి 22 నుంచి మరో మూడేళ్ల పాటు ఆయన పదవిలో కొనసాగుతారని తెలిపింది.

ఎన్‌హెచ్‌పీసీకి రూ.1.40 డివిడెండ్

క్యూ3లో రూ.320 కోట్ల లాభం

న్యూఢిల్లీ: జల, సోలార్ విద్యుదుత్పత్తిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీ డిసెంబర్ త్రైమాసికానికి (2025–26 క్యూ3) రూ.320 కోట్ల లాభాన్ని ప్రకటించింది. అంతక్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.330 కోట్ల కంటే 3 శాతం తక్కువ. ఆదాయం సైతం ఇదే కాలంలో రూ.2,776 కోట్ల నుంచి రూ. 2,493 కోట్లకు తగ్గింది. వ్యయాలు రూ.2,217 కోట్ల నుంచి రూ.2,776 కోట్లకు పెరిగిపోవడం నికర లాభంపై ప్రభావం చూపించింది. ఒక్కో షేరుకు రూ.40 చొప్పున మధ్యంతర డివిడెండ్ పంపిణీకి కంపెనీ బోర్డు నిర్ణయించింది. గ్రీన్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఒడిశా లిమిటెడ్ (జెడ్కాల్)తో జాయింట్ వెంచర్ ఏర్పాటుకు చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలన్న ప్రతిపాదనకు సైతం బోర్డు పచ్చ జెండా ఊపింది.

కాగ్నిజెంట్ లాభం జూమ్

క్యూ4లో 64.8 కోట్ల డాలర్లు



న్యూఢిల్లీ: సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం కాగ్నిజెంట్ గత ఆర్థిక సంవత్సరం(2025) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 19 శాతం జంప్‌చేసి 64.8 కోట్ల డాలర్లను తాకింది. అంతక్రితం ఏడాది(2024) ఇదే కాలంలో కేవలం 54.6 కోట్ల డాలర్లు ఆర్జించింది. కంపెనీ కేలండర్ ఏడాదిని ఆర్థిక సంవత్సరంగా పరిగణించే సంగతి తెలిసిందే. మొత్తం ఆదాయం సైతం 5 శాతం ఎగసి 533.3 కోట్ల డాలర్లకు చేరింది. అంతక్రితం క్యూ4లో 508.2 కోట్ల డాలర్ల టర్నోవర్ అందుకుంది. ఈ కాలంలో 12 భారీ డీల్స్ కుదుర్చుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. కాగా.. డిసెంబర్‌తో ముగిసిన పూర్తిఏడాది(2025)కి ఆదాయం 7 శాతం వృద్ధితో 21.1 బిలియన్ డాలర్లను తాకింది.

ఆదాయ అంచనాలు గుడ్

ప్రస్తుత ఏడాది(2026)కి కాగ్నిజెంట్ 5–7.4 శాతం అధికంగా 22.14–22.66 బిలియన్ డాలర్ల ఆదాయ అంచనాలు(గైడెన్స్) ప్రకటించింది. ఈ బాటలో తొలి క్వార్టర్(జనవరి–మార్చి)కు 5.36–5.44 బిలియన్ డాలర్ల ఆదాయం ఆశిస్తున్నట్లు తెలియజేసింది. 2.7–4.2 శాతం వృద్ధి అంచనాలివి. ఫలితాల విడుదల సందర్భంగా 2025లో పటిష్ట పనితీరుకు కారణమైన 3.5 లక్షల మంది సిబ్బందిని కంపెనీ సీఈవో రవి కుమార్ ఎస్. ప్రశంసించారు. నాస్‌డాక్ లిస్టెడ్ కంపెనీ దేశీయంగా భారీ స్థాయిలో ఉద్యోగులను కలిగి ఉన్న విషయం విదితమే. డిసెంబర్31కల్లా కంపెనీ సిబ్బంది సంఖ్య 14,800 పెరిగి 3.51 లక్షలకు చేరింది.

జర్మనీలోని స్కార్‌బ్యూట్జ్ సమీపంలో గడ్డకట్టిన బాల్టిక్ సముద్రం.. వంతెనపై నడిచి వెళ్తున్న జనం

ఫిన్లాండ్‌లోని కజాని ప్రాంతంలో ఆర్మీలో చేరిన ఈ పౌరులు మంచుమయమైన అటవీ ప్రాంతంలో వెచ్చదనం కోసం చలి మంట వేశారు

జూన్ నాటికి యుద్ధం ఆగిపోవాలి

- ఉక్రెయిన్, రష్యాలకు అమెరికా అల్టిమేటం
- త్వరలో అమెరికాలో త్రైపాక్షిక చర్చలు
- డోన్బాస్‌పై నిర్ణయం మారదు
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టీకరణ

కీవ్: నాలుగేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి జూన్‌కల్లా ఎట్టి పరిస్థితుల్లోనూ ముగింపు పలకాలని రష్యా–ఉక్రెయిన్‌లకు అమెరికా గడువు విధించింది. అప్పటివరకు శాంతి ఒప్పందం కుదరాలని స్పష్టం చేసింది. లేనిపక్షంలో రెండు దేశాలను దారికి తెచ్చేందుకు తగు రీతిలో ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శుక్రవారం కీవ్‌లో మీడియాకు ఈ విషయాలను వెల్లడించారు. 'వచ్చే జూన్ కల్లా యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా గట్టిగా కోరుతోంది. ఈ షెడ్యూల్ ప్రకారం యుద్ధం ఆగిపోయేలా రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది'అని ఆయన పేర్కొన్నారు. 'యుద్ధాన్ని నిలువరించేందుకు అమెరికా పక్కాగా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందుకోసం కాల్పుల విరమణ, సైన్యాల ఉపసంహరణ, శాంతి ఒప్పందం వంటివి అన్నీ జూన్‌నాటికి పూర్తయిపోవాలని కోరుకుంటోంది'అని ఆయన వివరించారు. 'అదేవిధంగా, తదుపరి త్రైపాక్షిక చర్చలు వచ్చే వారం మియామీలో జరుపుతామంటూ అమెరికా ప్రతిపాదన పంపించింది. అందుకు, మేం సిద్ధంగా ఉన్నామని బదులిచ్చాం'అని తెలిపారు. ఇటీవల అబూధాబిలో జరిగిన త్రైపాక్షిక చర్చల సందర్భంగా రష్యా ప్రతినిధి కిరిల్ దిమిత్రియేవ్ అమెరికాకు 12 లక్షల కోట్ల డాలర్ల విలువైన ఆర్థిక ప్రతిపాదనలను అందజేశారని జెలెన్‌స్కీ చెప్పారు. చర్చల్లో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కూడా ఒక భాగంగా ఉన్నాయన్నారు.

యథాతథ పరిస్థితి ఉండాలన్నాం

అబుధాబిలో గత వారం జరిగిన త్రైపాక్షిక చర్చల సందర్భంగా 'మేం ఎక్కడ ఉన్నామో అక్కడే ఉంటాం'అని ప్రతిపాదించినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. ప్రస్తుతం ఏ దేశ సైన్యం ఏ స్థానాల్లో ఉందో, అక్కడితో యుద్ధాన్ని ఆపేయడం దీనర్థమని వివరించారు. పారిశ్రామికంగా అత్యంత కీలకంగా ఉన్న డోన్బాస్ ప్రాంతాన్ని రష్యా గట్టిగా కోరడంపై స్పందిస్తూ...డోన్బాస్ విషయంలో సార్వభౌమాధికారాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. 'డోన్బాస్‌ను స్వేచ్ఛాయుత ఆర్థిక మండలి(ఎఫ్ఈజెడ్)గా మార్చాలని అమెరికా ప్రతిపాదించింది. తద్వారా ఈ ప్రాంతంలో రష్యా, ఉక్రెయిన్‌లు రెండూ వ్యాపారం చేసుకోవచ్చు. అయితే, రష్యా ఆక్రమించాలనుకుంటున్న ప్రాంతంలో ఇలాంటిది ఆచరణ సాధ్యం కాదు'అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న అతిపెద్ద జపొరిఝియా అణు విద్యుత్ కేంద్రం నిర్వహణపై ఎటువంటి ఏకాభిప్రాయం ఇంకా కుదరలేదన్నారు. యుద్ధం ఆపిన తర్వాత, రెండు దేశాలు కాల్పుల విరమణను పాటించేలా పర్యవేక్షణ బాధ్యతల్లో కీలకంగా ఉంటామని అమెరికా హామీ ఇచ్చిందని జెలెన్‌స్కీ చెప్పారు.

ఉక్రెయిన్‌లో తీవ్ర విద్యుత్ సంక్షోభం

రష్యా ఆర్మీ శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు 400కు పైగా డ్రోన్లు, మరో 40 క్షిపణులను ఉక్రెయిన్ ఇంధన మౌలిక వనరులే లక్ష్యంగా ప్రయోగించిందని జెలెన్‌స్కీ చెప్పారు. 'దీని ఫలితంగా విద్యుత్ గ్రిడ్ దెబ్బతింది. విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడ్డాయి. సరఫరా వ్యవస్థలు ధ్వంసమయ్యాయి'అని ఆయన అన్నారు. రష్యా భారీ దాడుల కారణంగా దేశంలోని 8 ప్రాంతాల్లో ఉన్న 8 అణు విద్యుత్ ప్లాంట్లు మూతబడ్డాయని ఉక్రెయిన్ విద్యుత్ సంస్థ ఉక్రెనెర్గో ప్రకటించింది. అన్ని ప్రాంతాల్లోనూ గంటల వారీగా విద్యుత్ కోతలను అమలు చేస్తున్నామని తెలిపింది.

ఈసారి మంత్రి వంతు!

బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హిందువుల మరణాలు

- కస్టడీలో మాజీ మంత్రి రమేశ్ చంద్రసేన్ అనుమానాస్పద మృతి

రమేశ్ (ఫైల్‌ఫొటో)

ఢాకా: పదవీచ్యుత షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలాక బంగ్లాదేశ్‌లో హిందువులపై మూకదాడులు సర్వసాధారణమైపోగా ఇప్పుడా బాధితుల జాబితాలో ఏకంగా కేంద్ర మాజీ మంత్రి చేరిపోయారన్న వార్త స్థానికంగా కలకలం రేపింది. అవామీ లీగ్ నేత, సీనియర్ హిందూ నాయకుడు రమేశ్ చంద్రసేన్ శనివారం పోలీస్ కస్టడీలో అనుమానాస్పద స్థితిలో మరణించారు. విద్యార్థి సంఘాలు, అతివాద కూటముల సారథ్యంలో మొహమ్మద్ యూనుస్ నేతృత్వంలో కొలువుతీరిన తాత్కాలిక ప్రభుత్వం ఇన్నాళ్లూ అధికార పార్టీగా కొనసాగిన అవామీ లీగ్ నేతలనూ లక్ష్యంగా చేసుకుందన్న వాదనలకు తాజాగా చంద్రసేన్ మరణం మరింత బలం చేకూర్చింది. హత్య, ఇతర ఆరోపణలపై జల వనరుల శాఖ మాజీ కేంద్ర మంత్రి రమేశ్‌ను అరెస్ట్‌చేసి దినాజ్‌పూర్ జిల్లా జైలుకు తరలించిన యూనుస్ ప్రభుత్వం ఆయనకు ఉద్దేశపూర్వకంగా జైలుగదిలో కనీస సౌకర్యాలు కల్పించలేదని గతంలోనే విమర్శలు వెల్లువెత్తాయి. వైద్య వసతులు లేకపోవడంతో 85 ఏళ్ల రమేశ్ తీవ్ర అనారోగ్యంపాలయ్యారని, చివరకు శనివారం ఉదయం ప్రాణాపాయ స్థితిలో దినాజ్‌పూర్ వైద్యబోధనాస్పత్రికి తరలించినా కేవలం పావుగంటకే ప్రాణాలు కోల్పోయారని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సాధారణ హిందువులపై బెదిరింపులు, చోరీల వంటి తప్పుడు ఆరోపణలతో చితకబాది, నిప్పంటించి అల్లరిమూకలు చంపేస్తుంటే యూనుస్ సర్కార్ ఇలా హిందూ నేతలను కస్టడీలో ప్రాణాలు తీస్తోందని ఆరోపణలు వెల్లువెత్తాయి. రమేశ్ బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో ఐదుసార్లు విజయం సాధించారు. 2024 ఎన్నికల్లోనూ ఎంపీగా గెలిచారు. రమేశ్‌తో కలిపి ఇప్పటిదాకా ఐదుగురు అవామీ లీగ్ నేతలను కస్టడీలోనే చంపేశారని బంగ్లాదేశీయులు త సామాజిక మాధ్యమాల్లో వార్తలను షేర్‌చేస్తున్నారు. '' రమేశ్ అజాత శత్రువు. ఎంతో మందికి సాయపడ్డారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ముఖ్యనేత మిర్జా ఫక్రూల్ ఇస్లాం ఆలాంగిర్‌ను ఎదిరించి రమేశ్ పెద్ద నేతగా ఎదిగారు. అది వాళ్లకు నచ్చలేదు. ఇలాంటి నేతనూ అతివాద తాత్కాలిక సర్కార్ పొట్టనపెట్టుకుంది. నేతలనే కాదు సాధారణ అవామీలీగ్ కార్యకర్తలు వేలాదిగా ఇటీవల బలయ్యారు. 2024 ఆగస్ట్‌లో హసీనా ప్రభుత్వం గద్దెదిగాక ఈ హత్యల పరంపర మొదలైంది'' అని బంగ్లాదేశ్‌లో కంటెంట్ క్రియేటర్ ప్రదీప్ చౌదరి తన 'ఫేస్‌బుక్' ఖాతాలో రాసుకొచ్చారు.

పదేళ్ల బాలుడిపై 150 దెబ్బలు

హోమ్‌వర్క్ చేయలేదని రెండో క్లాస్ విద్యార్థిపై ప్రైవేట్ టీచర్ దాష్టీకం

- ఉత్తరప్రదేశ్‌లో ఘటన

గోండా(యూపీ): రెండో తరగతి చదువుతున్న విద్యార్థి హోమ్‌వర్క్ చేయకపోతే ఎందుకు చేయలేదు? మర్చిపోయావా? నిర్లక్ష్యమా? ఇంకేదైనా కారణమా? అని ముందు ఆరా తీయాల్సిందిపోయి ఉన్నపళంగా బెత్తంతో విరుచుకుపడి బాలుడిని ప్రైవేట్ స్కూల్ టీచర్ చితకబాదిన వైనం ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. ఇంగ్లిష్ టీచర్ ప్రఖార్ సింగ్ ఏకధాటిగా 150 సార్లు బెత్తంతో పిల్లాడిని కొట్టాడు. దెబ్బల ధాటికి పదేళ్ల పిల్లాడి కాళ్ల నిండా బెత్తం గాయాల బొబ్బలు తేలాయి. గోండా జిల్లాలోని కర్నేల్‌గంజ్ గ్రామ పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో శనివారం ఈ దారుణం జరిగింది. పిల్లాడిని ఇష్టారీతిగా కొట్టిన ఘటనలో టీచర్‌పై కేసు నమోదైంది. ఈ వివరాలను పిల్లాడి తండ్రి మీడియాతో పంచుకున్నారు. ''ఇంటికొచ్చిన పిల్లాడు కనీసం నడవలేకపోయాడు. కుంటుతూ రావడంతో ఏం జరిగిందని ఆరాతీశా. 105 సార్లకుపైగా టీచర్ కొట్టాడని మా అబ్బాయి చెప్పాడు. కాళ్లు మొత్తం వాచిపోయి బొబ్బలొచ్చాయి. కొట్టిన విషయం ఎవరికైనా చెబితే మళ్లీ కొడతానని టీచర్ బెదిరించాడు. ఏడ్వడం ఆపేయాలని మావాడికి టీచర్ బిస్కెట్లు కూడా ఇచ్చాడు. రెండో తరగతి విద్యార్థిని ఎవరైనా ఇంతలా కొడతారా? వెంటనే ఈ విషయమై పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదుచేశా. తర్వాత వెంటనే పోలీస్‌స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చా'' అని తండ్రి వెల్లడించారు. తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదురావడంతో ఇంగ్లిష్ టీచర్‌ను విధుల నుంచి తప్పించామని ఎంఆర్‌జీ పాఠశాల ప్రిన్సిపల్ మీడియాకు స్పష్టం చేశారు. ''భారతీయ న్యాయసంహితలోని 115(2), 351(3), 352 సెక్షన్ల ప్రకారం ఉపాధ్యాయుడిపై కేసు నమోదుచేశాం. కేసు దర్యాప్తు మొదలుపెట్టాం. ఈ అంశంలో ప్రత్యేక చట్టపర చర్యలు తీసుకుంటాం'' అని కర్నేల్‌గంజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అభిషేక్ దబాఛా చెప్పారు.

ఉపాధ్యాయురాలిపై విద్యార్థి చెంపదెబ్బ

పంచమహల్(గుజరాత్): పాధ్యాయులంటే భయంభక్తిలేకుండా పిల్లలను పెంచితే వాళ్లు చివరకు ఎలా ప్రవర్తిస్తారో ఓ విద్యార్థి పాఠశాల సాక్షిగా చేసి చూపించాడు. ఉపాధ్యాయురాలిని తోటి పరీక్షార్థుల ఎదుటే ఒక విద్యార్థి చాచి చెంపదెబ్బ కొట్టాడు. పరీక్షకు ఎందుకు ఇంత ఆలస్యంగా వచ్చావని ప్రశ్నించినందుకు పట్టరాని ఆగ్రహంతో ఇంతటి దుస్సాహసానికి తెగించాడు. విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయురాలితో ఎలా ప్రవర్తించాలనే కనీస ఇంగితజ్ఞానం లేని ఆ 18 ఏళ్ల విద్యార్థిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేయగా వెనువెంటనే బెయిల్‌పై బయటికిరావడం వ్యవస్థలోని లోపాలనూ కళ్లకు కట్టింది. గుజరాత్‌లోని పంచమహల్ జిల్లా షెహ్రా పట్టణంలోని ఎస్‌జే దేవ్ హైస్కూల్‌లో గత నెల 24న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ అంకుర్ చౌదరి తెలిపిన వివరాల ప్రకారం ఆరోజు ఉదయం స్కూల్‌లో 12 తరగతి సెకండ్ ప్రిలిమినరీ టెస్ట్‌కు 18 ఏళ్ల విద్యార్థి మొహమ్మెద్ ఖాన్ అన్సారీ చాలా ఆలస్యంగా వచ్చాడు. ఎగ్జామ్‌హాల్‌లోకి అడుగుపెట్టగానే ఆలస్యమెందుకైందని టీచర్ ప్రశ్నించగా పెళ్లున ఆమె చెంప పగలగొట్టాడు. ''నేనేం చేసినా ఇంట్లో ఎవరూ అడగరు. అలాంటిది నువ్వెవరు నన్ను అడగడానికి?'' అని ప్రశ్నించాడు. మూణ్రోజుల తర్వాత తండ్రి, 15–20 మంది స్నేహితులతో కలిసి స్కూల్‌కొచ్చి ''టౌన్‌లో ఒక్కదానివే ఉంటున్నావు. జాగ్రత్త'' అని టీచర్‌ను బెదిరించారు. బెదిరింపులపై ఫిర్యాదు అందటంతో పోలీసులు ఫిబ్రవరి మూడో తేదీన కేసు నమోదుచేసి పిల్లాడిని అరెస్ట్‌చేశారు. తర్వాత బెయిల్‌పై బయటికొచ్చాడు.

బస్తర్‌లో అభివృద్ధి పొద్దు పొడిచింది

ప్రభుత్వ చర్యతో మావోల భయానక వాతావరణం సమసిపోయింది

బస్తర్ జిల్లాలో సంప్రదాయ పండుమ్ వేడుకలో రాష్ట్రపతి ముర్ము వ్యాఖ్య

శనివారం జగ్దల్‌పూర్‌లో గిరిజనులతో మాట్లాడుతున్న రాష్ట్రపతి ముర్ము

జగ్దల్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాత్మక చర్యలతో మావోల భయానక వాతావరణం సమసిపోయి అభివృద్ధి పొద్దు పొడిచిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. శనివారం బస్తర్ జిల్లా కేంద్రమైన జగ్దల్‌పూర్‌లో మూడ్రోజుల డివిజనల్ స్థాయి సంప్రదాయ బస్తర్ పండుమ్ వేడుకను ఆమె ప్రారంభించి అక్కడి కళాకారులు, వందలాది మంది ప్రేక్షకులు, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. '' హింసను విడనాడి ప్రజా స్రవంతిలో కలిసిపోయిన వాళ్లు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంచండి. మరెప్పుడూ మళ్లీ ఆ అశాంతియుత మార్గం వైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండండి. బస్తర్ సహజ సౌందర్యం, గణమైన సాంస్కృతిక సంప్రదాయాలు అందర్నీ ఇట్టే ఆకట్టుకుంటాయి. ఇలాంటి ప్రాంతం దశాబ్దాలుగా మావోయిజం కారణంగా అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోయింది. నక్సలిజం అనేది ఇక్కడి యువత, గిరిజనులు, దళితులను అన్నిరకాలుగా నష్టపోయేలా చేసింది. మావోయిస్ట్ కార్యకలాపాల్లో నిమగ్నమైన వాళ్లు సైతం ఇప్పుడు హింసను విడనాడారు. దీంతో ఇక్కడ మళ్లీ శాంతివనాలు వృద్ధిచెందుతున్నాయి. భయం, అవిశ్వాస మబ్బులు మటుమాయం కావడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మక వైఖరే కారణం. పెద్ద సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయి సాధారణ జీవితం గడుపుతున్నారు. వాళ్లు గౌరవప్రదంగా బతికేందుకు ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ఇక్కడి గ్రామాలు సాధికారత సాధించేందుకు నియాద్ నెల్లనార్ సహా ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఎంతో సంక్షేమ పథకాలను అమలుచేస్తోంది. గ్రామాలకు కొత్తగా విద్యుత్, రహదారులు, తాగునీటి సదుపాయాలొచ్చాయి. ఇదంతా మనసుకు హత్తుకునే సజీవచిత్రంగా తోస్తోంది. ప్రభుత్వ కృషి, ప్రజల తోడ్పాటుతో బస్తర్‌లో కొత్త అభివృద్ధి శకం మొదలవుతోంది. దీనికి కేంద్ర ప్రభుత్వ పీఎం జన్‌మన్, ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ యోజన వంటి పథకాలు దన్నుగా నిలుస్తున్నాయి. గిరిజన చిన్నారులకు విద్యను మరింత చేరువ చేసేందుకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాట్లు పూర్తయి అవన్నీ అందుబాటులోకి వస్తున్నాయి'' అని రాష్ట్రపతి అన్నారు.

ఎవ్వరికీ వ్యతిరేకం కాదు.. అధికారం కోరుకోదు

సమాజ ఐక్యతే ఆర్ఎస్ఎస్ ఏకైక లక్ష్యం ● మోహన్ భగవత్ స్పష్టీకరణ

ముంబై: సమాజాన్ని ఐక్యంగా ఉంచాలన్నదే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) లక్ష్యమని సంస్థ చీఫ్ మోహన్ భగవత్ చెప్పారు. అంతేతప్ప, ఆర్ఎస్ఎస్ ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదు, అధికారాన్ని కోరుకోదు, ప్రభావాన్ని చూపాలనీ అనుకోదు అని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో ఉన్న అనైక్యత తదితర అనేక బలహీనతలను గమనించిన డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ 1925లో ఆర్ఎస్ఎస్‌ను స్థాపించారన్నారు. సంస్థ అవతరించి వందేళ్లయిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాజాన్ని ఐక్యంగా ఉంచడమనే కర్తవ్యాన్ని మినహా మరే పనినీ ఆర్ఎస్ఎస్ చేపట్టబోదన్నారు. ఆ లక్ష్యం నెరవేరిన తర్వాత ఇక మరే ఇతర ఎజెండా ఆర్ఎస్ఎస్‌కు ఉండదని భగవత్ చెప్పారు. 'అన్ని మతాలను గౌరవించాలని నిర్ణయించుకోవడానికి కారణం మనం హిందువులం కావడమే. హిందూ ధర్మంలో ఉన్న సహనం వల్లే భారత్ ఇప్పటికీ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతోంది. హిందూ భావ విస్మరణ వల్లే దేశం ముక్కలైంది. అంటే, హిందువులు తమ సాంస్కృతిక, ధార్మిక మూలాలను లేదా ఐక్యతను మర్చిపోవడం వల్లే విభజన అడ్డుకోలేకపోయాం'అని ఆయన వివరించారు. దేశంలో ఇస్లాం, క్రైస్తవ మతాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, అక్కడక్కడా చిన్న చిన్న ఘర్షణలు జరుగుతున్నప్పటికీ, దేశం మాత్రం ఐక్యంగానే ఉందన్నారు. ఈ ఐక్యతకు కారణం మన దేశ ప్రాథమిక హిందూ స్వభావమేనని ఆయన నొక్కి చెప్పారు. ఆర్ఎస్ఎస్ వల్లే నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారంటూ కొందరు భావిస్తున్నారన్న ఆయన.. మోదీ రాజకీయ పార్టీకి నాయకత్వం వహిస్తుండగా ఆర్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నారన్న విషయం గమనించాలని కోరారు. ఆర్ఎస్ఎస్‌కు రాజకీయాలతో ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. అదేవిధంగా, హిందూభావాన్ని మర్చిపోయిన ఫలితంగానే దేశ విభజన జరిగిందని భగవత్ అభిప్రాయపడ్డారు. చర్చలు జరపనిదే ఆర్ఎస్ఎస్ గురించి అర్థం కాదని పేర్కొన్నారు.

గొడ్డలితో చిరుతను చంపిన రైతు

జైపూర్: తనపై దాడికి దిగిన చిరుతపులిని ఓ రైతు ఆత్మరక్షణ కోసం గొడ్డలితో నరికి చంపాడు. ఈ ఘటన రాజస్తాన్‌లోని కొట్‌పుట్లీ–బెహ్రోర్ జిల్లాలో చోటుచేసుకుంది. నారాయణ్‌పూర్ ప్రాంతంలోని ఖర్కాడీ గ్రామానికి చెందిన శ్రావణ్ గుర్జార్(48) శనివారం తన గొర్రెలకు మేత కోసం పొలానికి వెళ్లాడు. పొలంలో చెట్టు కొమ్మలను నరుకుతుండగా సమీపంలోని పొదల్లో నుంచి వచ్చిన చిరుత కూన ఒకటి అకస్మాత్తుగా అతడిపై దాడి చేసింది. పంజా విసరడంతోపాటు కోరపళ్లతో కొరకడంతో అతడి వళ్లంతా గాయాలయ్యాయి. చిరుతతో పెనుగులాడుతూ తన చేతిలోని గొడ్డలితో దానిపై తలపై గట్టిగా మోదాడు. దీంతో, అది అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. శ్రావణ్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిరుత కళేబరాన్ని స్వాధీనం చేసుకుని, దర్యాప్తు చేపట్టినట్లు అటవీ అధికారి మనోజ్ నాగా తెలిపారు.

కేరళలో భారీగా పేలుడు పదార్థాలు పట్టివేత

మలప్పురం: కేరళలోని మలప్పురంలో మరోసారి భారీ మొత్తంలో తరలిస్తున్న పేలుడు పదార్థాలు పట్టుబడ్డాయి. తిరుంగది పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెమ్మాడ్ గ్రామం సమీపంలో ఉన్న ఇటుకల ఫ్యాక్టరీ వద్దకు ఉల్లి గడ్డల లోడుతో కూడిన లారీ ఒకటి శుక్రవారం రాత్రి వచ్చింది. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వారిని చూసి, అప్పటికే ఉల్లిగడ్డలను కిందికి దించుతున్న కూలీలు, సిబ్బంది అక్కడి నుంచి పరారయ్యారు. లారీని తనిఖీ చేయగా, అందులో ఉల్లిగడ్డల బాక్సులతోపాటు 10,500 జెలాటిన్ స్టిక్స్, డెటోనేటర్లు, వైర్లు కలిగిన మొత్తం 245 బాక్సులు బయటపడ్డాయి. క్వారీని కూడా నడుపుతున్న లారీ యజమాని అయిన ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని, ప్రశ్నిస్తున్నారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాల కోసమే పేలుడు పదార్థాలను తీసుకువచ్చినట్లు అనుమానిస్తున్నారు. దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. ఈ నెల 4వ తేదీన పుచ్చకాయల లోడుతో వస్తున్న పికప్ వ్యాన్‌ను తనిఖీ చేయగా 18 వేల జెలాటిన్ స్టిక్స్, 4,200 డిటొనేటర్లు బయటపడటం తెల్సిందే.

మహారాష్ట్రలో రూ.13 కోట్ల హెరాయిన్ సీజ్

థానె: మహారాష్ట్రలోని థానె నగరంలో పెద్ద మొత్తంలో డ్రగ్ పట్టుబడింది. నగర క్రైం బ్రాంచిలోని యాంటీ–నార్కోటిక్స్ సెల్ అధికారులు రూ.13 కోట్ల విలువైన 4 కిలోలకు పైగా హెరాయిన్‌ను సీజ్ చేశారు. ముంబై అండర్ వరల్డ్‌తో సంబంధాలున్న నిందితుడు సహా ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 3వ తేదీన దివా ఏరియాలో వజాహత్ సయీద్(47)ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడి వద్ద రూ.6.9 కోట్ల విలువైన హెరాయిన్ లభించింది. ఇతడిచ్చిన సమాచారంతో డ్రగ్స్ సరఫరా చేసే మహ్మద్ మహాదిక్(67)ను పట్టుకున్నారు. మహాదిక్ పేరు 1993 పేలుళ్ల సమయంలోనే వెలుగులోకి వచ్చింది. హత్యలు, కిడ్నాప్‌లు, బలవంతపు వసూళ్లు తదితర కేసులున్న ఇతడికి దావూద్ ఇబ్రహీం సహా పలువురు మాఫియా నేతలతో దగ్గరి సంబంధాలున్నాయి. ఇతడు 22 ఏళ్లుగా తప్పించుకు తిరుగుతూ ఒమన్ దేశంలో మారుపేర్లతో గడిపి, అక్కడి నుంచి కొంతకాలం క్రితం గుట్టుచప్పుడు కాకుండా తిరిగి ముంబైకి వచ్చినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. అదేవిధంగా, ఈ నెల ఒకటో తేదీన రిక్షా డ్రైవర్‌గా పనిచేసే ఘోడ్‌బందర్ రోడ్డులో ఉండే ఫర్దిన్ గుల్జార్ ముల్లా(50)ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి 2.288 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ(క్రైం) అమర్‌సింగ్ జాదవ్ వివరించారు. దీని విలువ సుమారు రూ.6.68 కోట్లని చెప్పారు. ముల్లా వెల్లడించిన వివరాల ఆధారంగా అతడి ముఠాలోని ఇతరులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

సూడాన్‌లో డ్రోన్ దాడి..24 మంది మృతి

కైరో: సూడాన్‌లో దాదాపు మూడేళ్లుగా కొనసాగుతున్న ఆధిపత్య పోరులో 8 మంది చిన్నారులు సహా మరో 24 మంది సామాన్యులు సమిధలయ్యారు. నార్త్ కొర్డొఫాన్ ప్రావిన్స్‌లోని రహాద్ నగరానికి సమీపంలో శనివారం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్(ఆర్ఎస్ఎఫ్) బస్సుపై జరిపిన డ్రోన్ దాడిలో వీరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు శిశువులు కూడా ఉన్నారని సూడాన్ డాక్టర్స్ గ్రూప్ తెలిపింది. అంతర్యుద్ధం కారణంగా ప్రాణభయంతో వీరు సురక్షిత ప్రాంతానికి వెళ్తుండగా ఘటన చోటుచేసుకుందని పేర్కొంది. తీవ్రంగా గాయపడిన వారికి రహాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామంది. కాగా, శుక్రవారం ఒబెయిద్ నగరంలోని శరణార్థుల కోసం ఆహార పదార్థాలతో వెళ్తున్న ప్రపంచ ఆహార సంస్థకు చెందిన ట్రక్కులపై డ్రోన్ దాడి జరిగింది. ఒకరు చనిపోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు.

షియాల మసీదుపై దాడి మాపనే: ఐఎస్

ఇస్లామాబాద్: పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో షియాలకు చెందిన మసీదులో శుక్రవారం జరిగిన భారీ ఆత్మాహుతి దాడికి తామే కారణమని ఉగ్ర సంస్థ ఇస్లామిక్ స్టేట్(ఐఎస్)శనివారం ప్రకటించుకుంది. ఘటనలో 36 మంది ప్రాణాలు కోల్పోగా, 169 మంది గాయపడటం తెల్సిందే. తమ బాంబర్‌ను మసీదు వద్ద భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో, వారిపైకి కాల్పులు జరిపి లోపలున్న వారికి సమీపంలోకి వెళ్లి పేల్చేసుకున్నాడని తెలిపింది. సిరియాలో షియా సాయుధ గ్రూపులకు పాకిస్తాన్ మానవ వనరుగా మారిందని, ఇక్కడి నుంచే రిక్రూట్లు జరుగుతున్నాయని ఆరోపించింది. అందుకే తాము పాకిస్తాన్‌లోని షియాలను లక్ష్యంగా చేసుకుంటున్నామని తెలిపింది. ఇలా ఉండగా, శుక్రవారం నాటి ఆత్మాహుతి దాడికి కీలక సూత్రధారి సహా నలుగురిని ఖైబర్ ప్రావిన్స్‌లోని పెషావర్, నౌషేరాల్లో అరెస్ట్ చేసినట్లు పాక్ అధికారులు తెలిపారు. ఘటనాస్థలిలో లభ్యమైన గుర్తింపు కార్డు ఆధారంగా ఆత్మాహుతి బాంబర్‌ను పెషావర్‌కు చెందిన యాసిర్‌గా గుర్తించామన్నారు. ఇతడు ఐదు నెలలపాటు అఫ్గానిస్తాన్‌లో ఉండి ఆయుధాల వినియోగంతోపాటు ఆత్మాహుతి దాడులకు శిక్షణ తీసుకున్నాడన్నారు.

ఒబామాపై జాత్యహంకార పోస్ట్

తీవ్ర విమర్శలు రావడంతో తొలగించిన ట్రంప్

వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ఆయన భార్య మిషెల్‌ను చింపాంజీలతో పోలుస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో చివరకు ఆ పోస్ట్‌ను తొలగించారు. అయితే తానేమీ తప్పు చేయలేదంటూ సర్ది చెప్పుకునే ప్రయత్నం చేశారు. గురువారం రాత్రి చేసిన ట్రంప్ పోస్ట్‌పై సొంత రిపబ్లికన్లతోపాటు డెమొక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అయితే, అది అధ్యక్షుడు ట్రంప్ పెట్టిన పోస్ట్ కాదంటూ వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ ప్రకటించారు. ఓ ఉద్యోగి పొరపాటున ఆ పోస్ట్ చేశారని సర్ది చెప్పారు. అనంతరం ఆ పోస్ట్‌ను తొలగించారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చినా, కోర్టులు ధ్రువీకరించినా, తానెలాంటి తప్పూ చేయలేదని అటార్నీ జనరల్ చెప్పినా పదవి దక్కకుండా చేశారంటూ బరాక్, మిషెల్‌ల ముఖాలతో ఉన్న చింపాంజీల ఫొటోలను పోస్ట్ చేశారు.

రష్యా వర్సిటీ హాస్టల్‌లో కత్తిపోట్లు..

నలుగురు భారతీయులు సహా 8 మందికి గాయాలు

మాస్కో: రష్యాలోని బష్కోర్టొస్తాన్ రిపబ్లిక్‌లో చోటుచేసుకున్న కత్తిపోట్ల ఘటనలో నలుగురు భారతీయులు సహా 8 మంది గాయపడ్డారు. ఉఫాలోని స్టేట్ మెడికల్ యూనివర్సిటీ హాస్టల్‌లో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. కత్తితో ప్రవేశించిన ఓ 15 ఏళ్ల బాలుడు అక్కడ కనిపించిన వారినల్లా పొడిచాడు. అతడి దాడిలో కనీసం 8 మంది గాయపడ్డారు. పట్టుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనా దాడికి దిగాడు. దీంతో పోలీసులూ గాయపడ్డారు. దాడిలో ఇద్దరు పాల్గొన్నట్లు వార్తలొచ్చాయి. క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించారు.

తెగిన లిఫ్ట్ కేబుల్.. తప్పిన భారీ ప్రమాదం

నాశిక్: మాలెగావ్ మున్సిపల్ కార్పొరేషన్ భవనంలో శనివారం పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. సామర్థ్యానికి మించి 18 మందితో వెళ్తున్న లిఫ్ట్ కేబుల్ తెగిపోయింది. అయితే, వేగంగా నేలను ఢీకొనకుండా, అదృష్టవశాత్తు గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్‌ల మధ్య చిక్కుకుని ఆగిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఐదంతస్తుల కార్పొరేషన్ భవనంలో రెండు లిఫ్టులున్నాయి. ఇందులో ఒకటి అధికారుల కోసం, మరొటి సామాన్యుల కోసం. 'శనివారం మున్సిపల్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ముగిసిన తర్వాత ఇస్లాం పార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ షేక్ నాలుగో అంతస్తులో కామన్ లిఫ్టు ఎక్కారు. ఆయన వెంట కొందరు జర్నలిస్టులు కూడా ఉన్నారు. మరికొందరు కూడా లిఫ్టులోకి వచ్చారు. లిఫ్టు సామర్థ్యం పది మంది మాత్రమేకాగా అందులో 18 మంది ఉన్నారు. అధిక బరువు కారణంగా లిఫ్టు కేబుల్ తెగి లిఫ్ట్ కార్ వేగంగా కిందికి దూసుకొచ్చింది.

పోలో ఆడుతూ మరణించిన సుల్తాన్ ఎవరు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

రాజపుత్ర వంశాలు (క్రీ.శ. 760 - 1142)

రాజపుత్ర వంశానికి చెందిన రాజులు బెంగాల్, బిహార్ ప్రాంతాలను పాలించారు. వాస్తవానికి వీరు రాజపుత్రులు కారు. 'పాల' వంశస్థులు. ఈ వంశ స్థాపకుడు గోపాలుడు. వీరిలో 'దేవపాలుడు' గొప్పవాడు. ఇతడు తూర్పు ఈశాన్య దేశాలైన జావా, సుమత్రాతో సత్సంబంధాలు కొనసాగించాడు.

ఈ వంశీయులు సుమారు 400 ఏళ్లు పాలించారు. వీరిలో చాలా మంది బౌద్ధమతాన్ని అనుసరించారు. ధర్మపాలుడు విక్రమశిల విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ఉద్ధంతపురం, జగద్దల విశ్వవిద్యాలయాలను పాలరాజుల కాలంలోనే ఏర్పాటు చేశారు. వీరు అనేక విహారాలను పునర్నిర్మించారు.

గూర్జార ప్రతీహారులు - 'కనౌజ్' (క్రీ.శ. 800 -1036)

ఈ వంశస్థాపకుడు నాగభట్టు. మహేంద్రపాలుడు గొప్పవాడు. ఇతడి ఆస్థానంలో రాజశేఖరుడు అనే ప్రముఖ కవి ఉండేవాడు. మహేంద్రపాలుడు అరబ్ సైన్యాలపై విజయం సాధించాడు. అరబ్ బాటసారి సులేమాన్ మిహిరభోజుడి సామ్రాజ్యం గురించి వర్ణించాడు. మిహిరభోజుడి కుమారుడు మహేంద్రపాలుడు. ఇతడి తర్వాత ప్రతీహారుల సామ్రాజ్యం క్షీణించింది.

గహడ్వాల్ వంశం - కనౌజ్ (క్రీ.శ. 1080-1194)

ఈ వంశ స్థాపకుడు చంద్రదేవుడు (1085–1100). ఈ పాలకుల్లో గొప్పవాడు జయచంద్రుడు. మహమ్మద్ ఘోరీ 1193లో జయచంద్రుడిని ఓడించడంతో అవమానం భరించలేక అతడు ఆత్మహత్య చేసుకున్నాడు.గహడ్వాలులు శతాబ్ద కాలం పాటు తురుష్క దండయాత్రల నుంచి మధ్యదేశాన్ని రక్షించారు.

చందేలులు - బుందేల్ ఖండ్ క్రీ.శ. 916-1203

చందేలుల రాజధాని ఖజురహో. ఈ వంశ మూలపురుషుడు జయశక్తి. క్రీ.శ. 950 ప్రాంతంలో యశోవర్మ స్వతంత్రంగా చందేల రాజ్యాన్ని స్థాపించాడు. చందేల రాజుల్లో విద్యాధరుడు ప్రసిద్ధుడు. మధ్యప్రదేశ్‌లోని 'ఖజురహో' దేవాలయాలను నిర్మించింది వీరే. అల్లావుద్దీన్ ఖిల్జీ 1309లో చందేలులను తుదముట్టించి బుందేల్‌ఖండ్‌ను ఢిల్లీ సామ్రాజ్యంలో కలిపాడు.

కాలచూరులు (క్రీ.శ. 950 - 1195)

కాలచూరి వంశస్థుల రాజధాని త్రిపుర (మధ్యప్రదేశ్). ఈ వంశ స్థాపకుడు కోకల్లుడు (845 – 880). కాలచూరుల్లో గంగయదేవుడు ప్రసిద్ధుడు. ఇతడికి 'విక్రమాదిత్య', 'త్రికళింగాధిపతి' అనే బిరుదులు ఉన్నాయి. క్రీ.శ. 1212లో చందేల త్రైలోక్యమల్లుడు కాలచూరి చివరి పాలకుడైన విజయసింహుడిని ఓడించాడు.

చౌహానులు క్రీ.శ. 973-1192

వీరినే చహమాణులు అని కూడా అంటారు. ఈ వంశానికి మూలకర్త సింహరాజు. వీరి రాజధాని 'శాకంబరి'. అజయరాజు అజ్మీర్‌ను నిర్మించాడు. సోమదేవ మహాకవి విశాలదేవుడి ఆస్థానంలో ఉండేవాడు. ఇతడు 'లలిత విగ్రహరాజ' నాటకాన్ని రచించాడు. ఈ వంశస్థుల్లో మూడో పాలకుడైన పృథ్వీరాజు చాలా గొప్పవాడు. పృథ్వీరాజ్ చౌహాన్ 1191లో మహమ్మద్ ఘోరీని మొదటి 'తరైన్' యుద్ధంలో ఓడించి క్షమించి వదిలేశాడు. కానీ మహమ్మద్ ఘోరీ మళ్లీ దండెత్తి వచ్చి పృథ్వీరాజ్‌ను 1192లో రెండో తరైన్ యుద్ధంలో ఓడించాడు.

గుజరాత్ చాళుక్యులు (క్రీ.శ. 974-1238)

గుజరాత్ చాళుక్య వంశస్థుల రాజధాని 'అన్హిల్‌వాడ్' (గుజరాత్). వీరినే సోలంకీలు అంటారు. ఈ వంశస్థాపకుడు మూలరాజు. మొదటి భీమరాజు కాలంలో (1022–64) ఘజనీ మహమ్మద్ 1024లో సోమనాథ ఆలయాన్ని ధ్వంసం చేశాడు. భీమరాజు మనవడైన జయసింహుడి కాలంలో సోలంకీ రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉంది. జైనకవి హేమచంద్రుడు ఇతడి మంత్రి. జయసింహుడి తర్వాత సామంతులైన వాఘేల వంశస్థులు సోలంకీలను జయించి రాజ్యాన్ని ఆక్రమించారు.

పరమారులు - మాల్వా, మధ్యప్రదేశ్ (క్రీ.శ. 974 - 1233)

పరమార వంశ స్థాపకుడు 'సియక'. వీరిలో ముంజరాజు గొప్పవాడు. ఇతడినే 'వాక్పతి రాజు'గా వ్యవహరిస్తారు. ఇతడి ఆస్థానంలో ధనంజయ, హలాయుధ, ధనిక, పద్మ గుప్త తదితర మహాకవులు ఉండేవారు. వాక్పతిరాజు 'ముంజేశ్వరం' తటాకాన్ని నిర్మించాడు. ఇతడి కుమారుడైన భోజరాజుకు ఈ వంశంలో మంచి పేరు ఉంది. భారతదేశ చరిత్రలో ఇతడికి ప్రత్యేక స్థానం ఉంది. భోజరాజుకు 'కవిరాజ మాళ్వా చక్రవర్తి' అనే బిరుదు ఉంది. ఇతడు థాన్ నగరాన్ని నిర్మించాడు.

సేన వంశస్థులు (క్రీ.శ. 1119 -1190)

వీరు బెంగాల్‌ను పాలించారు. సేన వంశీయుల్లో లక్ష్మణసేనుడు ప్రసిద్ధుడు. ఇతడు విజయ యాత్రలు చేసి పూరీ, కాశీ, ప్రయాగలో విజయస్తంభాలు స్థాపించాడు. ఇతడు స్వయంగా కవి. ఇతడి ఆస్థానంలో పంచరత్నాలు అనే ప్రసిద్ధ కవులు ఉండేవారు. వీరిలో థోయి, జయదేవుడు ముఖ్యమైనవారు. జయదేవుడి 'గీత గోవిందం' ప్రసిద్ధి చెందిన రచన.

కర్కోటక వంశం (క్రీ.శ. 630-955)

ఈ వంశం కశ్మీర్ ప్రాంతాన్ని పాలించింది. 'కర్కోటక వంశ' స్థాపకుడు దుర్లభవర్ధనుడు. కల్హణుడి 'రాజ తరంగిణి' వీరి చరిత్రకు ప్రధాన ఆధారం. ఈ వంశంలో ముక్తాపీడ లలితాదిత్య గొప్పరాజు. ఇతడు కశ్మీర్ రాజ్యాన్ని ఆసియాలోని పెద్ద రాజ్యాల్లో ఒకటిగా రూపొందించాడు. 'మార్తాండ', 'సూర్య' దేవాలయాలను నిర్మించాడు.

లోహారులు (క్రీ.శ. 939 -1339)

ఈ రాజ్యస్థాపకుడు పర్వగుప్తుడు. కశ్మీర్‌ను పరిపాలించిన లోహారులందరిలో 'రాణి దిద్దా'కు ప్రత్యేక స్థానం ఉంది. 1139లో షామీర్ (షామ్స్ ఉద్దీన్) అనే ముస్లిం వీరుడు 'శ్రీ సంస్థినా' బిరుదుతో కశ్మీర్‌ను ఆక్రమించాడు. లోహారుల కాలంలో సంస్కృతం రాజభాషగా ఉండేది. బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాబల్యం ఉండేది.

షాహీలు (క్రీ.శ. 883-1026)

షాహీలు కాబూల్, పంజాబ్ ప్రాంతాలను పాలించారు. వీరినే హిందూషాహీలుగా వ్యవహరిస్తారు. రాజ తరంగిణి, అల్‌బెరూనీ గ్రంథం వీరి చరిత్రకు ముఖ్యమైన ఆధారాలు. వీరి రాజధాని కాబూల్. అల్‌బెరూనీ ఈ వంశంలో మొదటివారిని హిందూ తురుష్కులుగా పేర్కొన్నాడు. కుషాన్ వంశంలో చివరి రాజు 'లగితూర్మానే'ను అతడి మంత్రి కల్లర్ తొలగించి, హిందూషా వంశాన్ని స్థాపించాడు. షాహీ రాజ్యాన్ని ముస్లింలు ఆక్రమించారు. అరబ్బు యాత్రికుడైన అల్‌బెరూనీ భారతదేశంలో 'కితాబ్–ఉల్–హింద్' గ్రంథం రాశాడు.

అరబ్బుల దండయాత్రలు (క్రీ.శ. 712)

అరబ్బులు సింధూ ప్రాంతంపై దండయాత్ర చేశారు. భారతదేశంపై దండయాత్రల వల్ల అరబ్బులకు పరిమిత ఫలితాలు లభించాయి. ఎడారి వల్ల సింధూ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలపైకి దాడి చేయడానికి వీలు కలుగలేదు. అరబ్బుల పాలనలో సింధ్, గుజరాత్ రాష్ట్రాలు విదేశీ వాణిజ్యాన్ని విస్తృతంగా సాగించి ఐశ్వర్యవంతమయ్యాయి. అరబ్బుల ద్వారా ఐరోపా దేశాలకు భారతీయ సంస్కృతి వ్యాపించింది.

మహమ్మద్ ఘజనీ దండయాత్రలు (క్రీ.శ. 1000–27): ఇతడు భారతదేశంపై 17 సార్లు దండెత్తాడు. ఘజనీ 1026లో సోమ్‌నాథ్ దేవాలయాన్ని ధ్వంసం చేశాడు. ఇది గుజరాత్‌లోని కథియవార్‌లో ఉంది. ఇతడు రాజపుత్ర రాజ్యాల సిరిసంపదలను కొల్లగొట్టాడు. వారి సైన్యాలు చాలా వరకు క్షీణించాయి. ఘజనీ మహమ్మద్ భారతదేశంలో ముస్లిం రాజ్య స్థాపనకు అనుకూల పరిస్థితులను కల్పించాడు.

మహమ్మద్ ఘోరీ దండయాత్రలు (క్రీ.శ. 1175-1206): ఇతడిని భారతదేశంలో తురుష్క అఫ్గాన్ సామ్రాజ్య స్థాపకుడిగా పేర్కొంటారు. ఘోరీ మరణానంతరం అతడు జయించిన భూభాగాలన్నింటితో అతడి బానిస అయిన కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీలో స్వతంత్ర ముస్లిం రాజ్యాన్ని స్థాపించాడు. మహమ్మద్ ఘోరీ.. పృథ్వీరాజ్ చౌహాన్‌తో 1191లో మొదటి, 1192లో రెండో తరైన్ యుద్ధాలు చేశాడు. బిహార్, బెంగాల్‌ను జయించడంలో భక్తియార్ ఖిల్జీ (1197) అనే అఫ్ఘాన్ సాహసయోధుడు ఘోరీకి సహాయపడ్డాడు. ఘోరీని 1206లో పంజాబ్‌లోని భోఖర్లు అనే తెగకు చెందినవారు హత్య చేశారు.

ఢిల్లీ సుల్తాన్‌లు (క్రీ.శ. 1206-1210)

కుతుబుద్దీన్ ఐబక్: ఇతడు భారతదేశంలో తురుష్క – అఫ్గాన్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు ఇల్బారీ వంశానికి చెందిన తురుష్కుడు. ఇతడు 1206లో ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. ఢిల్లీకి మొదటి ముస్లిమ్ సుల్తాన్ ఇతడే. ఇతడిని బానిస వంశ స్థాపకుడిగా పేర్కొంటారు. 1210లో ఇతడు 'పోలో' ఆడుతూ గుర్రంపై నుంచి పడి మరణించాడు. ఐబక్ 'కుతుబ్ మినార్' నిర్మాణాన్ని ప్రారంభించగా, ఇల్‌టుట్ మిష్ పూర్తి చేశాడు. కుతుబుద్దీన్ ఐబక్‌కు 'లక్‌బక్ష్' అనే బిరుదు ఉంది.

ఇల్‌టుట్ మిష్ (క్రీ.శ. 1211–1236): ఇల్‌టుట్‌మిష్ తురుష్కుల్లో ఇల్బారీ తెగకు చెందినవాడు. రాజ్య రక్షణ కోసం ఇతడు 40 మందితో బానిసల దళం (చిహాల్‌గనీ) ఏర్పాటు చేశాడు. ఇల్‌టుట్‌మిష్ మంగోలుల దాడుల నుంచి భారతదేశాన్ని కాపాడాడు. స్వతంత్రంగా అరబ్బీ నాణేలను ముద్రించడం ప్రారంభించాడు. వెండి టంకా, రాగి జిటాల్ ఇతడి కాలం నుంచే వాడుకలోకి వచ్చాయి. తురుష్క సామ్రాజ్యాన్ని స్థిరపరిచాడు. కుతుబ్‌మినార్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు.

సుల్తాన్ రజియా (క్రీ.శ. 1236–1240): ఈమె ఇల్‌టుట్ మిష్ కుమార్తె. యాకుబ్‌ఖాన్ అనే అబిసీనియన్‌ను వివాహం చేసుకున్నారు. ఈమె మధ్యయుగానికి చెందిన మొదటి, చివరి సుల్తానా (రాణి). ఇల్‌టుట్ మిష్ తన కుమారులు అసమర్థులవ్వడం వల్ల కూతురైన రజియాను వారసురాలిగా ప్రకటించాడు. ఈమె మంచి పాలనాదక్షురాలు. ఈమె కాలంలో చిహాల్‌గనీలు బలవంతులై ఆమెను ఎదిరించారు. వీరిని అడ్డుకునే ప్రయత్నంలో రజియా ప్రాణాలను కోల్పోయారు.

సుల్తాన్ నసీరుద్దీన్ మహమ్మద్ (క్రీ.శ. 1246 – 1265): ఇతడు ఇల్‌టుట్ మిష్ కుమారుడు. అసమర్థుడు. భోగలాలసుడు. అమీర్‌ల చేతిలో కీలుబొమ్మగా మారాడు.

సుల్తాన్ ఘియాసుద్దీన్ బాల్బన్ (క్రీ.శ. 1265 – 1285): ఇతడు సుల్తాన్ నసీరుద్దీన్‌కు 1246–65 మధ్య ప్రధానమంత్రిగా సర్వాధికారాలు చెలాయించాడు. ఇతడి మరణానంతరం సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. 40 మంది బానిసల దళాన్ని రద్దు చేశాడు. శత్రువుల రహస్యాలు తెలుసుకునేందుకు గూఢచార దళాన్ని ఏర్పాటు చేశాడు. సాష్టాంగపడి సుల్తాన్ పాదాలను లేదా సింహాసనాన్ని ముద్దు పెట్టుకోవడం లాంటి పారశీక రాచ మర్యాదలను బాల్బన్ ప్రవేశపెట్టాడు. సర్దార్లను అణచి వేయడానికి మద్యపానం, జూదం, అతిగా మాట్లాడటం లాంటివాటిని నిషేధించాడు.

- వెనిస్ యాత్రికుడైన 'మార్కోపోలో' భారతదేశాన్ని సందర్శించాడు. రాణి రుద్రమదేవి ఆస్థానానికి వచ్చాడు.

ఖిల్జీ వంశం (క్రీ.శ. 1290-1320)

ఇది ఢిల్లీని పాలించిన రెండో తురుష్క వంశం. వీరి పాలనా కాలం క్రీ.శ. 1290–1320.

జలాలుద్దీన్ (క్రీ.శ. 1290–1296): ఇతడు బాల్బన్ కొలువులో చేరిన ఖిల్జీ వంశానికి చెందిన తురుష్క తెగకు చెందిన వ్యక్తి. 1290లో బానిస వంశ చివరి పాలకుడైన కైకోబాద్‌ను వధించి ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. ఇతడి అన్న కొడుకు అల్లాఉద్దీన్ ఖిల్జీ. జలాలుద్దీన్ తన కూతురిని అల్లాఉద్దీన్‌కు ఇచ్చి వివాహం చేశాడు. ఇతడి కాలంలో ఇస్లామ్ మతాన్ని స్వీకరించిన మంగోలులు నయా ముస్లింలుగా చెలామణి అయ్యారు. వీరు ప్రభుత్వానికి బెడదగా తయారయ్యారు.

అల్లాఉద్దీన్ ఖిల్జీ (క్రీ.శ. 1296–1316): ఇతడు 1299లో గుజరాత్‌ను జయించాడు. కాకతీయ, యాదవ, హోయసాల, పాండ్య రాజ్యాలపై అల్లాఉద్దీన్ సేనాని మాలిక్‌కపూర్ దండెత్తి జయించాడు. 1312లో మాలిక్‌కపూర్ దేవగిరి రాజైన శకదేవుడిని వధించి ఆ రాజ్యాన్ని ఢిల్లీ రాజ్యంలో కలిపాడు. 1303లో మంగోలుల దాడుల నుంచి రక్షించుకోవడానికి దుర్గాలను నిర్మించాడు.

అల్లాఉద్దీన్ ఖిల్జీకి 'సికిందర్' అనే బిరుదు ఉంది. ఇతడు జాగీర్లను రద్దు చేశాడు. ఇతడి కాలంలో సైన్యం పోషణ బాధ్యత ప్రభుత్వ పరిధిలోనే ఉండేది. గుర్రాలపై ముద్రలు వేసే పద్ధతి ప్రవేశపెట్టాడు. జీతాలను నగదు రూపంలో చెల్లించేవాడు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు వ్యాపారులు సరకులు అమ్మాలని శాసించాడు. ఇతడు 'సిరి', 'అలైదర్వాజా' కట్టడాలను నిర్మించాడు. అమీర్‌ఖుస్రూ అనే పర్షియన్ కవిని పోషించాడు. అల్లాఉద్దీన్ 'నయాముస్లిం'లను అణచివేశాడు. అలైదర్వాజా తురుష్క వాస్తు రీతికి ప్రతీక.

అల్లాఉద్దీన్ షియాబుద్దీన్ ఉమర్, కుతుబుద్దీన్ ముబారక్ ఖిల్జీ వంశం చివరి పాలకులు. నసీరుద్దీన్ ఖుస్రూతో ఖిల్జీ వంశ పాలన పూర్తిగా అంతమైంది.

భూకంపాల రాకను మొదటగా గుర్తించే జీవి?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

ఫిజికల్ సైన్స్

ధ్వని

ప్రకంపన స్థితిలో ఉన్న వస్తువు నుంచి వెలువడే శబ్దాన్ని 'ధ్వని' అంటారు. ధ్వని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'అకౌస్టిక్స్' అంటారు.

ధ్వని ప్రసారానికి..

1) కంపించే గుణం ఉన్న కణాలు
2) స్థితిస్థాపకత, జడత్వ స్వభావం ఉన్న యానకం అవసరం.

ధ్వని ప్రసారం జరిగే పదార్థాలు: ఇనుము, రాగి, అల్యూమినియం, ఉక్కు మొదలైనవి.

ధ్వని ప్రసారం జరగని పదార్థాలు: రబ్బర్, పొట్టు, దూది, దుస్తులు మొదలైనవి.

యానకం: శక్తి స్వరూపం ప్రయాణించడానికి వీలైన భౌతిక అంశాన్ని యానకం అంటారు.

- రాబర్ట్ బాయిల్ శూన్యంలో ధ్వని ప్రయాణించదని గంటజాడీ ప్రయోగం ద్వారా వివరించాడు. ఇతడిని రసాయన శాస్త్ర పితామహుడిగా పేర్కొంటారు.
- చంద్రుడిపై వాతావరణం లేనందువల్ల అక్కడ ధ్వని వేగం శూన్యం.
- చంద్రుడి శాస్త్రీయనామం సెలిని. చంద్రుడి గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని సెలినాలజి అంటారు.

పౌనపున్యం: ఒక సెకన్ కాలంలో చేసే కంపనాల సంఖ్యను 'పౌనపున్యం' అంటారు.

పౌనపున్యం $= \frac{1}{T}$

ప్రమాణాలు: sec^{-1}, cycle/sec, Hz.

- పౌనపున్యం ఆధారంగా ధ్వనులు 3 రకాలు. **అవి:** 1) పరశ్రావ్యాలు, 2) శ్రవ్య అవధి ధ్వనులు, 3) అతిధ్వనులు

పరశ్రావ్యాలు: 20 Hz కంటే తక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులను పరశ్రావ్యాలు అంటారు.ఈ ధ్వనులను వినగలిగే జీవులు పాము,తిమింగలం.

- ఖడ్గమృగాలు 5 Hz పౌనపున్యం ఉన్న ధ్వనులను విడుదల చేస్తూ భావ వ్యక్తీకరణ చేసుకుంటాయి.
- భూకంపాల రాకను మొదటగా పసిగట్టే జీవి పాము.
- భూకంపాలను అంచనా వేసే పరికరాలు – భూకంపలేఖిని, భూకంపదర్శిని.
- భూకంపలేఖినిని ఉపయోగించి సెస్మిక్ తరంగాలను కొలుస్తారు.

సెస్మిక్ తరంగాలు: భూ అంతర్భాగంలోని కదలికలు భూ ఉపరితలంపై తరంగాలను విడుదల చేస్తాయి. వీటినే సెస్మిక్ తరంగాలు అంటారు.

- భూకంప తీవ్రతను కొలిచే పరికరాలు – రిక్టర్ స్కేలు, భ్రామక పరిమాణ స్కేలు.
- భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో మట్టి, కలప వినియోగించి నిర్మాణాలు చేయాలి.
- తెలంగాణ రాష్ట్రంలో భూకంపం సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతం – హైదరాబాద్.

శ్రవ్య అవధి: 20 Hz – 20,000 Hz (20 KHz) పౌనపున్యం ఉన్న ధ్వనులను శ్రవ్య అవధి (లేదా) శ్రవ్యాలు అంటారు. మానవుడు వినగలిగే ధ్వనులు ఇవే.

- చిన్నపిల్లలు వినగలిగే శ్రవ్య అవధి – 30,000 Hz.
- వృద్ధులు వినగలిగే ధ్వని అవధి 10 KHz - 12 KHz.
- చెవి వెలుపలి భాగమైన 'పిన్నా' ధ్వని కంపనాలను గ్రహిస్తుంది. ఈ కంపనాలు చెవిలోపలి కర్ణభేరికి తాకి కంపింపజేసినప్పుడు మనం ధ్వనిని వినగలుగుతాం.
- మానవ శరీరంలో అతిచిన్న ఎముక 'స్టెపిస్', అతిపెద్ద ఎముక ఫీమర్ (తొడ ఎముక).

అతిధ్వనులు: 20,000 Hz కంటే ఎక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులను 'అతిధ్వనులు' అంటారు. ఈ ధ్వనులను వినగలిగే జీవులు – కుక్క, గబ్బిలం, ఏనుగు.

- కుక్క వినగలిగే ధ్వని పౌనపున్య అవధి – 50,000 Hz (50 KHz).
- గబ్బిలం వినగలిగే ధ్వని పౌనపున్య అవధి 1,00,000 Hz.

అతిధ్వనుల అనువర్తనాలు:

1. పాలు, నీటిలోని బ్యాక్టీరియాను నశింపజేయడానికి ఉపయోగిస్తారు. పాలను 62°C నుంచి 67°C వరకు వేడిచేసి బ్యాక్టీరియాను నశింపజేస్తారు.

→ పాల స్వచ్ఛతను కొలవడానికి ఉపయోగించే పరికరం 'లాక్టోమీటర్'.

→ పాలలో రైబోఫ్లేవిన్ ఉండటం వల్ల పసుపు వర్ణంలో కనిపిస్తాయి.

2. సముద్రాల లోతును కొలవడానికి ఉపయోగించే సోనార్ పరికరం అతిధ్వనుల ఆధారంగా పనిచేస్తుంది. సోనార్‌ను కనుగొన్న శాస్త్రవేత్త – నిక్సన్.
   SONAR → Sound Navigation and Ranging
3. సోల్డరింగ్ (Pb + Sn), వెల్డింగ్‌లలో; చేపలను ఆకర్షించడానికి, దోమలను పారదోలడానికి అతిధ్వనులను వాడతారు.
4. స్కానింగ్ ప్రక్రియలోనూ అతిధ్వనులను ఉపయోగిస్తారు. శరీర భాగాలను స్కానింగ్ చేయడాన్ని 'సోనోగ్రఫీ' అంటారు.
5. విరిగిన దంతాలను తొలగించడం, కీళ్ల నొప్పుల నివారణ, కిడ్నీలోని రాళ్లను కరిగించడంలోనూ వీటిని వినియోగిస్తారు.
   కిడ్నీలోని రాళ్ల రసాయన నామాలు..
   1. కాల్షియం ఆగ్జలేట్ స్ఫటికాలు
   2. కాల్షియం ఫాస్ఫేట్ స్ఫటికాలు
6. వస్తువులను కావాల్సిన ఆకారాల్లో కోయడం, రంధ్రాలు చేయడంలో అతిధ్వనులు ఉపయోగిస్తారు.
7. వస్తువులను శుభ్రపరచడానికి, కంటిలోని శుక్లాలను తొలగించడానికి వీటిని వినియోగిస్తారు.

తరంగాలు-రకాలు

ప్రసార స్వభావం ఆధారంగా తరంగాలు రెండు రకాలు.

1. **యాంత్రిక తరంగాలు:** యానక ప్రమేయం ఆధారంగా ప్రయాణించే తరంగాలను 'యాంత్రిక తరంగాలు' అంటారు.
   ఉదా: ధ్వని తరంగాలు.
2. **విద్యుత్ అయస్కాంత తరంగాలు:** యానక ప్రమేయం లేకుండానే ప్రయాణించే తరంగాలను 'విద్యుత్ అయస్కాంత తరంగాలు' అంటారు.
   ఉదా: కాంతి తరంగాలు, రేడియో తరంగాలు, మైక్రో తరంగాలు.

యాంత్రిక తరంగాలు ప్రధానంగా రెండు రకాలు.

1. **పురోగామి తరంగాలు:** అలజడి ప్రారంభమైన బిందువు నుంచి తరంగాలు ముందు దిశల్లో చలిస్తూ మళ్లీ వెనక్కి రాని తరంగాలను 'పురోగామి తరంగాలు' అంటారు.
   ఉదా: ఒక తాడు చివరను పట్టుకొని లాగి వదిలినప్పుడు ఏర్పడే తరంగాలు, నిశ్చల స్థితిలో ఉన్న నీటిలో రాయిని వేసినప్పుడు ప్రయాణించే తరంగాలు.

పురోగామి తరంగాలు రెండు రకాలు. **అవి:**

ఎ) **అనుదైర్ఘ్య తరంగాలు:** యానకంలోని కణాలు తరంగ ప్రసార దిశకు సమాంతరంగా కంపిస్తూ ఉంటే వాటిని 'అనుదైర్ఘ్య తరంగాలు' అంటారు.
ఉదా: వాయు పదార్థాల్లో ధ్వని తరంగాలు, స్ప్రింగ్‌లో ఏర్పడే తరంగాలు.
వీటిలో i) సంపీడనం,
ii) విరళీకరణం ఉంటాయి.

- కణాల సాంద్రత గరిష్ఠంగా ఉండే బిందువును 'సంపీడనం' అంటారు. రెండు వరుస సంపీడనాల మధ్య దూరం λ.
- కణాల సాంద్రత కనిష్ఠంగా ఉండే బిందువును 'విరళీకరణం' అంటారు. రెండు వరుస విరళీకరణాల మధ్య దూరం λ.

బి) **తిర్యక్ తరంగాలు:** యానకంలోని కణాలు తరంగ ప్రసార దిశకు లంబంగా కంపిస్తూ ఉంటే వాటిని 'తిర్యక్ తరంగాలు' అంటారు.
ఉదా: కాంతి తరంగాలు, ద్రవ పదార్థాల్లో ఏర్పడే తరంగాలు.
తిర్యక్ తరంగాల్లో శృంగాలు, ద్రోణులు ఏర్పడతాయి.

- తరంగ ప్రసార దిశకు పైభాగాన ఏర్పడే బిందువును 'శృంగం' అంటారు. రెండు వరుస శృంగాల మధ్యదూరం λ.
- తరంగ ప్రసార దిశకు దిగువన ఏర్పడే బిందువును 'ద్రోణి' అంటారు. రెండు వరుస ద్రోణుల మధ్యదూరం λ.

2. **స్థిర తరంగాలు:** రెండు స్థిర బిందువుల మధ్య బంధించిన తరంగాలను స్థిరతరంగాలు అంటారు.

ఉదా: మూసి ఉన్న గొట్టాల్లో ఏర్పడే తరంగాలు.

స్థిర తరంగాల లక్షణాలు:

i) ఒకే కంపన పరిమితి,
ii) ఒకే తరంగదైర్ఘ్యం,
iii) ఒకే పౌనపున్యం కలిగి ఉంటాయి.

- స్థిర తరంగాల్లో అస్పందన, ప్రస్పందన స్థానాలు ఉంటాయి.
- అత్యల్ప స్థానభ్రంశం ఉన్న బిందువును 'అస్పందన స్థానం', గరిష్ఠ స్థానభ్రంశం ఉన్న బిందువును 'ప్రస్పందన స్థానం' అంటారు.
- రెండు వరస అస్పందన లేదా ప్రస్పందన బిందువుల మధ్య దూరం $= \frac{\lambda}{2}$.
- అస్పందన, ప్రస్పందన బిందువుల మధ్య దూరం $= \frac{\lambda}{4}$.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. అకౌస్టిక్స్ అనేది దేనికి సంబంధించిన అధ్యయనం?
   ఎ) ఉష్ణం
   బి) అంతరిక్ష ప్రయాణం
   సి) ధ్వని డి) కాంతి
2. కిందివాటిలో ధ్వని అతి నెమ్మదిగా దేనిలో ప్రయాణిస్తుంది?
   ఎ) గాలి బి) గాజు
   సి) నీరు డి) చెక్క
3. రెండు క్రమానుసార బిందువుల మధ్యదూరం ఒకే దిశలో ఉంటే అది దేన్ని సూచిస్తుంది?
   ఎ) తరంగదైర్ఘ్యం
   బి) కంపన పరిమితి
   సి) కాంతి తీవ్రత
   డి) పౌనపున్యం
4. ధ్వని దేని ద్వారా ప్రయాణించదు?
   ఎ) శూన్యం బి) ఉదజని
   సి) నీరు డి) ఉక్కు
5. సముద్రం లోతును కొలిచే పరికరం ఏది?
   ఎ) రాడార్ బి) సోనార్
   సి) లేజర్ డి) పైవేవీకావు
6. మహాసముద్రాల లోతులు కొలవడానికి వేటిని ఉపయోగిస్తారు?
   ఎ) ఆల్ట్రాసోనిక్ కిరణాలు
   బి) పరశ్రావ్యాలు
   సి) ఆల్ట్రాసోనిక్ ధ్వనులు
   డి) హైడ్రో కెమెరా
7. కిందివాటిలో దేనిలో ధ్వని వేగంగా ప్రయాణిస్తుంది?
   ఎ) గాలి బి) నీరు
   సి) ఉక్కు డి) శూన్యం
8. చంద్రునిపై ధ్వని లేకపోవడానికి కారణం?
   ఎ) వాతావరణం లేకపోవడం
   బి) కాంతి లేకపోవడం
   సి) స్వయం ప్రకాశం కానందువల్ల
   డి) పైవన్నీ
9. నీటి ఉపరితలంపై ఏర్పడే అలలు ఏ రకమైనవి?
   ఎ) తిర్యక్ తరంగాలు
   బి) దైర్ఘ్య తరంగాలు
   సి) స్థిర తరంగాలు
   డి) పురోగామి తరంగాలు
10. గబ్బిలాలు రాత్రివేళలో వేటి సహాయంతో సంచరిస్తాయి?
    ఎ) పరారుణ కిరణాలు
    బి) అతిధ్వని తరంగాలు
    సి) అతినీలలోహిత కిరణాలు
    డి) పైవేవీకావు
11. భూకంప తీవ్రతను కొలిచే సాధనాన్ని ఏమంటారు?
    ఎ) టోక్యోమీటరు
    బి) స్టీరియోస్కోప్
    సి) ఎపిటియోస్కోప్
    డి) సిస్మోగ్రాఫ్
12. ధ్వని కిరణాలు వేటికి ఉదాహరణ?
    ఎ) అనుదైర్ఘ్య తరంగాలు
    బి) తిర్యక్ తరంగాలు
    సి) విద్యుత్ తరంగాలు
    డి) స్థిర తరంగాలు
13. ధ్వనివేగం ఏ పదార్థాల్లో అధికం?
    ఎ) ద్రవ బి) ఘన
    సి) వాయు డి) పైవన్నీ

సమాధానాలు

1) సి; 2) డి; 3) ఎ; 4) ఎ; 5) బి; 6) సి; 7) సి; 8) ఎ; 9) ఎ; 10) బి; 11) డి; 12) ఎ; 13) బి.

విపత్తు నిర్వహణలో నిర్మూలనే శ్రీరామరక్ష!!

పర్యావరణ సమస్యలు

విపత్తు

భారీ ప్రాణ, ఆస్తి, పర్యావరణ నష్టాన్ని కలిగించే ఆకస్మిక ప్రమాదమే విపత్తు. వీటి ద్వారా భారీ స్థాయిలో నష్టం సంభవిస్తుంది. విపత్తు రకం, తీవ్రత, సంభవించే ప్రాంతంపై నష్ట తీవ్రత ఆధారపడి ఉంటుంది. తరచు సంభవించే విపత్తుల వల్ల ఒక దేశ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య స్థితిగతులు పూర్తిగా అస్తవ్యస్తమవుతాయి. శీతోష్ణస్థితి మార్పు ప్రభావంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వరదలు, తుపాన్లు, కరవు లాంటి విపత్తుల తీవ్రత పెరిగింది.

పోటీ పరీక్షల్లో.. విపత్తు, విపత్తు రకాలు, తాజా సంఘటనలు

(**ఉదా:** మక్కా తొక్కిసలాట, నేపాల్ భూకంపం), వాటి గల కారణాలు, నిర్వహణ వ్యవస్థలు, ఒప్పందాలు, సమావేశాలపై ఎక్కువగా ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుంది.

విపత్తులు ప్రధానంగా రెండు రకాలు..

1. సహజ(Natural)
2. మానవ జనిత(Anthropogenic)

వీటిని భారీ, స్వల్ప అనే రెండు రకాలుగా విభజిస్తారు.

సహజ భారీ విపత్తులు: వరద, తుపాను, కరవు, భుకంపం, సునామీ, అగ్నిపర్వతాల విస్ఫోటం.

సహజ స్వల్ప విపత్తులు: అత్యల్ప శీతాకాల ఉష్ణోగ్రతలు, అధిక వేసవి ఉష్ణోగ్రతలు, కొండ చరియలు, మంచు చరియలు విరిగిపడటం.

మానవ జనిత భారీ విపత్తులు: యుద్ధాలు, భారీ అగ్ని ప్రమాదాలు, వ్యాధుల ప్రబలత, శీతోష్ణస్థితి మార్పు ప్రభావాలు.

మానవ జనిత స్వల్ప విపత్తులు: రోడ్డు, రైళ్ల, విమాన ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు, ఆహార విషపూరితం కావడం, తొక్కిసలాట, పర్యావరణ కాలుష్యం.

విపత్తు నిర్వహణ చక్రం

ఒక సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు ద్వారా మాత్రమే విపత్తుల ద్వారా జరిగే నష్టాన్ని తగ్గించడం వీలవుతుంది. సాధారణంగా విపత్తు నిర్వహణలో మూడు అంశాలు ఉంటాయి.

1. విపత్తు పూర్వ నిర్వహణ (Pre - Disaster Management)
2. విపత్తు స్పందన(Disaster Response)
3. విపత్తు అనంతర నిర్వహణ (Post - Disaster Management)

విపత్తు పూర్వ నిర్వహణ

ఇందులో నిర్మూలన, సంసిద్ధత ముఖ్య అంశాలు.

నిర్మూలన: విపత్తు సంభవించే ప్రాంతాన్ని ముందుగానే గుర్తించి, భవిష్యత్తులో విపత్తు రాకుండా చేపట్టే చర్యలను నిర్మూలనగా పిలుస్తారు. సక్రమైన నిర్మూలన చర్యల ద్వారా విపత్తు సంభవించే పరిస్థితులను పూర్తిగా అరికట్టడానికి వీలవుతుంది. నిర్మూలన చర్యల ద్వారా విపత్తు నష్టం తగ్గుతుంది.

ఉదా: రుతుపవనాలకు ముందు నదులు, కాలువలు, రిజర్వాయర్లలో పూడికతీత కార్యక్రమాలు నిర్వహించడం. రైల్వేట్రాక్‌ల తనిఖీ. కొండ చరియలు విరిగిపడే ప్రాంతాల్లో అటవీకరణను ప్రోత్సహించడం.

సంసిద్ధత: విపత్తు పూర్వ నిర్వహణలో ఇది చాలా కీలకం. ఇందులో భాగంగా విపత్తు సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అనేక నివారణ చర్యలను తీసుకోవాలి.

ఉదా:

- వరద సంభవించే ప్రమాదమున్న ప్రాంతాల్లో వేగవంతమైన హెచ్చరిక జారీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి.
- విపత్తు ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టే అంచనా వ్యవస్థలను ఆధునిక సాంకేతికత సహాయంతో ఏర్పాటు చేయాలి.
- సంసిద్ధతలో ప్రభుత్వరంగ సంస్థలు, ఎన్జీవోలు, సాంకేతిక బృందాలు, స్వయం సహాయక బృందాలు పాల్గొనాలి.

విపత్తు స్పందన

విపత్తు సంభవించిన సమయంలో నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ 'స్పందన' అంటారు. విపత్తు సమయంలో నష్టాన్ని నివారించడానికి 'ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్'(ఈఆర్ఎస్) ఏర్పాటు తప్పనిసరి. స్వల్ప వ్యవధిలో ప్రజలందరికీ హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ, సత్వర ఆరోగ్య సేవలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించే (సెర్చ్ అండ్ రెస్క్యూ) సేవలన్నీ ఈఆర్ఎస్ లో భాగంగా ఉంటాయి.

విపత్తు అనంతర నిర్వహణ

విపత్తు సంభవించిన తర్వాత నిర్వహించే స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలన్నింటినీ కలిపి 'విపత్తు అనంతర నిర్వహణ' అంటారు. అత్యవసర సేవల పునరుద్ధరణ, దెబ్బతిన్న కమ్యూనికేషన్స్ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పునరావాస సేవల కల్పన, ఆరోగ్య సేవలు మొదలైనవి విపత్తు అనంతర నిర్వహణలో ముఖ్య అంశాలు. విపత్తు రకం, తీవ్రతను బట్టి పునరావాసం, పునరుద్ధరణ సమయం ఉంటుంది. ఈ చర్యలు కొన్ని వారాలు లేదా నెలలపాటు కొనసాగుతాయి.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

...

భారత్‌లో విపత్తు నిర్వహణ వ్యవస్థ

భారతదేశంలో 2005కు ముందు ఒక సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థ అంటూ ఏదీలేదు. 1994లో జపాన్‌లోని యెకొహోమ నగరంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సదస్సులో తొలిసారిగా 'విపత్తు సంసిద్ధత'ను చర్చించారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతోన్న పేద దేశాల్లో విపత్తు నిర్వహణ చాలా పేలవంగా ఉందని ఈ సదస్సులో గుర్తించారు. కాబట్టి ప్రతి సభ్యదేశం తమ పౌరుల రక్షణ కోసం విపత్తు నివారణ, నిర్మూలన, సంసిద్ధత చర్యలను నిర్వహించాలి. దీంతో విపత్తు ద్వారా సంభవించే నష్టాన్ని తగ్గించాలని నిర్ణయించారు. దీని కోసం అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ స్థాయిలో సహకరించుకోవాలని సూచించారు. ఇదే సదస్సులో 1991–2000 దశకాన్ని 'ఇంటర్నేషనల్ డికేడ్ ఫర్ నేచురల్ డిజాస్టర్ రిడక్షన్'గా గుర్తించారు. యొకొహోమ సదస్సు స్ఫూర్తితో 1999లో భారత్ ఒక 'హై పవర్డ్ కమిటీ'(హెచ్‌పీసీ)ని ఏర్పాటు చేసింది. 2001 జనవరిలో గుజరాత్‌లో సంభవించిన భూకంపం తర్వాత జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు, నిర్మూలన చర్యలను సూచించడానికి ఒక జాతీయ కమిటీ ఏర్పాటు చేశారు. 10వ పంచవర్ష ప్రణాళికలో తొలిసారిగా విపత్తు నిర్వహణ అంశాన్ని చేర్చారు. 2005 డిసెంబర్ 23న భారత ప్రభుత్వం 'జాతీయ విపత్తు నిర్వహణ చట్టా'న్ని తీసుకొచ్చింది. ఈ చట్టంలో భాగంగా దేశంలో ఎత్తుల నిర్వహణకు మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశారు. జాతీయ స్థాయిలో విపత్తు నిర్వహణ విధానాలను రూపొందించి, మార్గదర్శకాలను విడుదల చేసే లక్ష్యంతో 'జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ' (ఎన్‌డీఎంఏ) ఏర్పాటైంది. ప్రధాని ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి యంత్రాంగం ఎన్‌డీఎంఏ విధులను నిర్వహిస్తుంది. రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఎంఏ) ఏర్పాటైంది. అదేవిధంగా జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా విపత్తు నిర్వహణ సంస్థ (డీడీఎంఏ) కృషి చేస్తుంది.

విపత్తు నిర్వహణపై పూర్తి స్థాయిలో పరిశోధనలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్ఐడీఎం)ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. యొకొహోమ సదస్సు అనంతరం 1995లో నేషనల్ సెంటర్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్‌సీడీఎం)ను ఏర్పాటు చేశారు. దీన్నే 2003 అక్టోబర్ 16న ఎన్ఐడీఎంగా అభివృద్ధి చేశారు.

ఎన్ఐడీఎం ప్రధాన విధులు

- విపత్తు నిర్వహణలో వివిధ శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం.
- విపత్తు నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాల్లో మానవ వనరులను అభివృద్ధి చేసే ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం.
- జాతీయ స్థాయి విపత్తు ప్రణాళికలను రూపొందించడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలివ్వడం.
- విపత్తు నిర్వహణలో శిక్షణతోపాటు ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సులను రూపొందించి నిర్వహించడం. దేశంలో, దేశం వెలుపల విపత్తు నిర్వహణపై సెమినార్‌లను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహను కల్పించడం.
- పాఠశాల, కళాశాల స్థాయిల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణులకు విపత్తు నిర్మూలన, సంసిద్ధతలపై అవగాహన కల్పించడం.

జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్)

విపత్తు సంభవించిన సమయంలో తక్షణ సహాయ కార్యక్రమాలను అందించి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని వేగవంతంగా రక్షించే ఉద్దేశంలో జాతీయ విపత్తు నిర్వహణలో భాగంగా 2006లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్‌డీఆర్ఎఫ్) ఏర్పాటైంది.

ఇందులో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ)లకు చెందిన 8 బెటాలియన్లు ఉన్నాయి. పై వాటికి అదనంగా సశస్త్ర సీమాబల్‌కు చెందిన రెండు బెటాలియన్లు ఉన్నాయి. ఒక్కో బెటాలియన్‌లో 1149 సిబ్బంది ఉంటారు.

మాదిరి ప్రశ్నలు

1. 1994 లో వరల్డ్ కాన్ఫరెన్స్ ఆన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సదస్సు జరిగిన యెకొహోమ నగరం ఏ దేశంలో ఉంది?
   ఎ) చైనా
   బి) తైవాన్
   సి) జపాన్
   డి) దక్షిణ కొరియా
2. దేశంలో ఏటా వరదకు గురయ్యే ప్రమాదమున్న ప్రాంతం?
   ఎ) 80 మిలియన్ హెక్టార్లు
   బి) 45 మిలియన్ హెక్టార్లు
   సి) 100 మిలియన్ హెక్టార్లు
   డి) 150 మిలియన్ హెక్టార్లు
3. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ ఏ నగరంలో ఉంది?
   ఎ) చెన్నై
   బి) హైదరాబాద్
   సి) బెంగుళూరు
   డి) విశాఖపట్నం
4. హుద్‌హుద్ తుపాను ఏ రకమైన విపత్తు?
   ఎ) పెను తుపాను
   బి) తీవ్ర పెను తుపాను
   సి) సూపర్ సైక్లోన్
   డి) అల్పపీడనం
5. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సిస్టం(ఐఎన్‌సీవోఐఎస్) ఏ నగరంలో ఉంది?
   ఎ) హైదరాబాద్ బి) చెన్నై
   సి) గోవా
   డి) ముంబై
6. విపత్తు నిర్వహణలో ఏయే అంశాలు ఉంటాయి?
   ఎ) నివారణ
   బి) సంసిద్ధత
   సి) నిర్మూలన
   డి) పైవన్నీ
7. 1999లో ఏ రాష్ట్ర తీరంలో ప్రమాదకర భారీ సూపర్ సైక్లోన్ సంభవించింది?
   ఎ) ఒడిశా
   బి) ఆంధ్రప్రదేశ్
   సి) తమిళనాడు
   డి) మహారాష్ట్ర
8. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
   ఎ) హొనోలులు బి) గోవా
   సి) జకార్తా డి) మాల్దీవులు
9. సైక్లోన్ అనేది ఏ భాష నుంచి వచ్చింది?
   ఎ) గ్రీకు బి) లాటిన్
   సి) జపనీస్ డి) ఫ్రెంచ్
10. హిందు మహాసముద్రంలో తుపానుకు తొలిసారిగా ఎప్పుడు నామకరణం చేశారు?
    ఎ) 2001 బి) 2002
    సి) 2003 డి) 2004
11. కుండ్స్ అనే భూగర్భ ట్యాంకులను ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు?
    ఎ) మేఘాలయ
    బి) మధ్యప్రదేశ్
    సి) రాజస్థాన్
    డి) తెలంగాణ
12. ఏ దేశంలోని తియాంజిన్ అనే ప్రాంతం లో 2015 ఆగస్టు 12న సయనైడ్ లీకేజి ఘటన జరిగింది?
    ఎ) జపాన్
    బి) చైనా
    సి) దక్షిణ కొరియా
    డి) ఉత్తర కొరియా
13. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో సర్టిఫికెట్ కోర్సును అందించేది?
    ఎ) ఇగ్నో
    బి) బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ
    సి) నలందా ఓపెన్ యూనివర్సిటీ
    డి) వర్ధమాన్ మహావీర్ యూనివర్సిటీ
14. గుజరాత్ తీరంలో సునామీ సంభవించిన సంవత్సరం?
    ఎ) 1945 బి) 1962
    సి) 2004 డి) 2006
15. ఇటీవల మక్కాలో జరిగిన విపత్తు ఏ రకమైంది?
    ఎ) బాంబు పేలుడు
    బి) తొక్కిసలాట
    సి) భూకంపం
    డి) వరదలు

సమాధానాలు

1) సి	2) బి	3) ఎ	4) బి
5) ఎ	6) డి	7) ఎ	8) ఎ
9) ఎ	10) డి	11) సి	12) బి
13) ఎ	14) ఎ	15) బి	

When the needle enters the red zone..

BANK EXAMS

GENERAL ENGLISH

Directions (Q. No.1-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. Mark (5) as your answer, if there is 'No error'.

1. She didn't (1)/ even take the trouble (2)/ to find out how to (3)/ spelling my name. (4)/ No error (5)

2. The escaped prisoners (1)/ were eventually trapped (2)/ in an underground garage (3)/ as recaptured. (4)/ No error (5)

3. He was (1)/ weakly, (2)/ cowardly and (3)/ treacherous. (4)/ No error (5)

4. The director transposes (1)/ Shakespeare's play (2)/ to 16th century Venice (3)/ to present day England. (4)/ No error (5)

5. We need to (1)/ ensure a smooth transition (2)/ between the old system (3)/ and new. (4)/ No error (5)

6. I think you'll have to (1)/ tweak these figures (2)/ a little before you shown (3)/ them to the boss. (4)/ No error (5)

7. These days it seemed (1)/ we must all submit (2)/ to the tyranny (3)/ of the motor car. (4)/ No error (5)

8. The political situation remains (1)/ highly unstable in many remote areas (2)/ even though the curfew (3)/ is lifted. (4)/ No error (5)

9. If society (1)/ is to exist as a unity, (2)/ its members may have (3)/ shared values. (4)/ No error (5)

10. The universal geriatric problems (1)/ projected in the movie (2)/ catched the attention of (3)/ the people across the world. (4)/ No error (5)

Directions (Q. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ceremony was transmitted ____ by satellite to ____ 50 countries.
1) open; above 2) online; around
3) streaming; almost 4) live; over
5) latest; approximately

12. The police reforms will ensure greater ____ and ____.
1) law; care 2) security; safe
3) transparency; accountability
4) trepidation; tumult
5) flexibility; reach

13. She had set a ____ for him and he had walked straight into it.
1) goal
2) objective
3) vision
4) mission
5) trap

14. A restaurant has to ____ the tricky path between maintaining ____ and keeping prices down.
1) treat; quantity
2) meet; demand
3) tread; quality
4) expect; stock
5) maintain; inventory

15. The aircraft is designed to ____ turbulent conditions.
1) withstand 2) resist
3) change 4) modify
5) oversea

Directions (Q. No. 16 - 20): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? Mark (5) No correction required as your answer, if there is no error.

16. The city's crime rate is a serious turn down to potential investors.
1) Turn on 2) turn in
3) turn off 4) turn up
5) no correction required

17. The rise in violent crime will may go unchecked.
1) must go 2) would go
3) must not go 4) shall go
5) No correction required

18. Planes passed overhead with unceasing regularity.
1) over sky 2) over and above
3) outcast 4) over flown
5) No correction required

19. My son's 13 but he's younger for his age.
1) youngest 2) youth
3) older 4) young
5) No correction required

20. When the needle enters the red zone the engine is indicator hot.
1) too 2) much
3) becomes 4) left
5) No correction required

Directions (Q. No. 21-25): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in **bold** to help you locate them while answering some of the questions.

For decades, Chinese economic policymakers have drawn praise for keeping their economy growing strongly through **turbulence**, such as the Asian financial crisis of 1997-1998 and the worldwide financial tumult of 2008. But investors have begun to lose faith in Beijing's economic management. As China's economy slowed, the government decided to **deploy** the stock market to ease the pain. State-run media talked up stocks, and individual investors responded by buying shares and igniting a 150 per cent run-up in the Shanghai Composite stock index in the year through June. The hope was that Chinese companies could issue shares into a rising market and use the proceeds to **shrink** debts. But the stock bubble burst June 12. Shanghai stocks plummeted 37 per cent. The government sought futilely to intervene, suspending trading in hundreds of companies and banning big investors from selling stakes for six months. The intervention undermined Beijing's pledge to give market forces a bigger say in the economy and left policymakers looking clumsy and ineffectual.

On August 12, China surprised investors by marking down the value of its currency, the yuan. The government said it was responding to market forces: Investors had signaled that the yuan was overvalued. But skeptics worried that the devaluation was a desperate move to jolt the economy - a sign that the economy was weaker than thought. The move followed a report that exports had plunged in July. A cheaper yuan gives Chinese companies a price advantage in foreign markets. Since the devaluation, China has intervened to keep the yuan from falling too fast, confusing markets and renewing doubts about Beijing's commitment to market forces.

Chinese economic statistics have long been viewed as **dubious**. Premier Li Keqiang once acknowledged that the statistics on economic output were "man-made" and worthless. China watchers tended to shrug off the uncertainty as long as it was clear that the economy was **booming**. But now there's concern about what's really happening. Economists are looking at alternative measures of economic performance, such as electricity consumption. The London firm Consensus Economics asked several economists for forecasts based on the unconventional measures. These forecasters saw the Chinese economy growing just 5.3 per cent in the year up to the fourth quarter of 2015. Conventional forecasts have the economy growing closer to 7 per cent.

21. The Chinese economic policy makers have drawn praise during
1)The government's intervention which suspended trading
2) Selling of stock prices and upkeeping the market value
3) Undermining the value of the stock and trading stopped by the government
4) Tough times like Asian financial crisis and the worldwide financial tumult
5) individual investors responded by buying shares and igniting a 150 per cent run-up

22. What led the investors to lose faith in the Beijing's economy?
1) Praise for keeping their economy growing strongly through turbulence
2) State-run media boosted the sales by investing in more stocks
3) The government suspending trading in hundreds of companies and banned big investors from selling stakes for six months
4) Chinese companies issued shares into a rising market
5) individual investors bought shares and reinvested

23. The effect of government's intervention
1) Damaged the promise to give the market forces a bigger say in the economy
2) policy makers looked cooperative and favourable
3) effective measures to curb the slowdown boosted confidence
4) stock brokers had visualized a steady decline
5) there is an uprise in the sale of stocks

24. Devaluation of the currency
1) Was to respond to the stock and inventory
2) was in response to market forces
3) was a desperate move to jolt the economy
4) Was to respond positively to international market
5) To bring back the faith in the international trade

25. The result of devaluation of Yuan as stated in the passage is
1) exports had plunged after the move of devaluation
2) in confusing markets and renewing doubts about Beijing's commitment
3) to surprise investors by marking down the value of its currency
4) to go for alternative measures of economic performance
5) to burst the bubble of uncertainty prevalent in the minds of the investors

Directions (Q. No. 26-28): Choose the word which is MOST SIMILAR in meaning to the word given from the five options.

26. Turbulence
1) Turmoil 2) Stability
3) Confident 4) Organize
5) Segregate

27. Deploy
1) Cluster 2) Entangle
3) Install 4) Huddle
5) Disperse

28. Booming
1) Thriving 2) Striving
3) Demotivated 4) Annoyed
5) Provoked

Answers

1) 4	2) 4	3) 2	4) 3	5) 4
6) 3	7) 1	8)5	9) 3	10) 3
11) 4	12) 3	13) 5	14) 3	15) 1
16) 3	17) 3	18) 5	19) 4	20) 1
21) 4	22) 3	23) 1	24) 2	25) 1
26) 1	27) 3	28) 1		